సాహితీ గత వారంలోల్లై నిలిచ్ఛో
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
గుంటూరు
: fb.com/vaartha Digital
Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Ongole, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
9-8-2026 ఆదివారం సంపుటి: 32 సంచిక: 190 పేజీలు: 12 వెల: 8.00

**లోయలో పడిన బస్సు: ఏడుగురు మృతి**

**భారత్‌పై అమెరికా 100% టారిఫ్‌ల భారం**

9లో

# రెండు మెగా ప్రాజెక్టులు ఈ నెలలోనే

## వెలుగొండ, ఉత్తరాంధ్ర సుజల స్రవంతి నెలాఖరులోగా ఆరంభం

## అమరావతికి చెందిన రెండు ప్రాజెక్టులు కూడా ఈ నెలలోనే

## ఉన్మాద చర్యలను చూస్తూ ఊరుకోం

## ఎమ్మెల్యే క్వార్టర్స్‌కూడా త్వరలో అందుబాటులోకి: సిఎం చంద్రబాబు



**విజయవాడ ఆగస్టు8, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రజాస్వామ్య బద్ధంగా నిరసనలు చేసుకునే హక్కు ఎవరికైనా ఉందని సిఎం నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. హక్కు అనే సాకుతో ప్రజల్ని ఇబ్బంది పెట్టేలా చేసే నిరసనలను ఏమాత్రం సహించమని వైసీపీ నేతలను ఆయన హెచ్చరించారు. చట్ట వ్యతిరేకంగా ఏం చేసినా ఉపేక్షించబోమన్నారు. డిఎస్సీలో అవకతవకలు జరిగాయంటూ తప్పుడు ప్రచారాన్ని ప్రత్యర్ధి రాజకీయపక్షం చేస్తుందన్నారు. ఆధారాలు చూపిస్తే విచారిస్తామంటే ఈ వ్యవహారంతో సంబంధంలేని రౌడీ మూకలతో ఆందోళనలు చేస్తూ, శాంతిభద్రతలకు భంగం కలిగిస్తున్నారన్నారు. ఈ రకమైన ఉన్మాద చర్యలనుచట్టం చూస్తూ ఊరుకోదు కదా అన్నారు. శనివారం తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో చంద్రబాబు ఇష్టాగోష్టిలో మాట్లాడారు. "చట్ట వ్యతిరేకంగా ఏం చేసినా ఉపేక్షించాం అన్నారు., ప్రజలను ఇబ్బంది పెట్టేలా నిరసనలు ప్రభుత్వం ఒప్పుకోదు. బస్టాండ్లు, రహదారుల వెంబడి నిరసనలుఅంటే ప్రభుత్వం ఊరుకోదు. గొడ్డలి పార్టీ నిరసనల్లో రౌడీలు, గంజాయి బ్యాచ్‌లే ఉన్నారు. రౌడీలు, గంజాయి బ్యాచ్‌లు తప్ప ఒక్కరైనా డిఎస్సీ అభ్యర్థి ఉన్నారా. కర్నూలులో ఇవాళ కదం తొక్కిన వారంతా మెగా డిఎస్సీ ద్వారా ఎంపికైన టీచర్లే. గొడ్డలి పార్టీ చేసే నష్టం వల్ల, ఐక్యంగా టీచర్లు తమ ఆత్మగౌరవం చాటారు" అని సిఎం చంద్రబాబు అన్నారు. రేయింబవళ్లు కష్టపడి ఉద్యోగం తెచ్చుకున్న వారిపై విషప్రచారం చేస్తూ మానసిక వేధింపులకు గొడ్డలిపార్టీ గురి చేయడాన్ని నిరసిస్తూనే ఐక్యంగా గళమెత్తారన్నారు. పారదర్శకంగా జరిగిన మెగా డీఎస్సీని రాజకీయ స్వార్థం కోసం ఉపయోగించుకుంటున్న వారిపై ఇదో తిరుగుబాటని వివరించారు.

ఈ ఆగస్టు నెలాఖరులోగా రెండు ప్రధాన ప్రాజెక్టులు ప్రారంభిస్తామని సిఎం చంద్రబాబు వివరించారు. వెలుగొండ, ఉత్తరాంధ్ర సుజల స్రవంతి అనకాపల్లి వరకూ ఈ నెలలోనే సాకారమవుతాయని పేర్కొన్నారు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతిని వచ్చే యేడాది విశాఖ వరకూ తీసుకెళ్తామని ధీమా వ్యక్తం చేశారు. అలాగే ఈ నెలలోనే అమరావతికి సంబంధించి రెండు కీలక ప్రాజెక్టులు ప్రారంభవుతాయని సిఎం చంద్రబాబు వివరించారు. సీడ్ యాక్సిస్ రహదారి ప్రారంభంతో పాటు ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ క్వార్టర్స్ కూడా అందుబాటులోకి వస్తాయని తెలిపారు. వర్షాకాలంలోనూ రాజధాని అమరావతి నిర్మాణ పనులు వేగంగా సాగుతున్నాయని చెప్పారు. ఎగువ ప్రాంతాల్లో వర్షాల వల్ల రెండు రోజుల్లో శ్రీశైలం జలాశయం నిండే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఆ తర్వాత నాగార్జున సాగర్‌కూ నీరు వచ్చే అవకాశంఉందని సిఎం చంద్రబాబు వివరించారు. ఆర్థిక వ్యవహారాలపై విడుదల చేసిన శ్వేత >>2



# యుపిఐ చెల్లింపులపై ఛార్జీలుండవు..

## కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడి

**న్యూఢిల్లీ:** యుపిఐ లావాదేవీలపై భవిష్యత్తులో మర్చంట్ డిస్కౌంట్ రేట్ (ఎండిఆర్) విధించినా ఆ భారం వినియోగదారులపై ఉండదని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ స్పష్టం చేశారు. ఎండిఆర్ అమలుపై ఇప్పటివరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని ఆమె వెల్లడించారు. కాంగ్రెస్ నేత జైరాం రమేశ్ చేసిన విమర్శలకు ఎక్స్ వేదికగా స్పందించిన సీతారామన్ ఎండిఆర్ కేవలం వ్యాపారులకే వర్తిస్తుందని, కస్టమర్ల నుంచి వసూలు చేయబోమని పేర్కొన్నారు. బ్యాంకులు, ఫిన్‌టెక్ సంస్థలు డిజిటల్ చెల్లింపుల మౌలిక వసతులు, భద్రత, సాంకేతికతలో మరిన్ని పెట్టుబడులు పెట్టేందుకు ఎండిఆర్ తోడ్పడుతుందని తెలిపారు. యుపిఐపై ఎండిఆర్ విధించే అంశాన్ని పార్లమెంట్‌లో పన్నుల మరియు ఇతర చట్టాల (సవరణ) బిల్లు2026 ఆమోదం పొందిన తర్వాత పరిశీలిస్తామని మంత్రి చెప్పారు. నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పిసిఐ) నేతృత్వంలోని యుపిఐ అండ్ సర్వీసెస్ స్టీరింగ్ కమిటీ ఈ అంశంపై చర్చిస్తుందని వివరించారు. >>2

# జలధార, జలహారతి నిరంతరం

## మంచినీటికి ఇబ్బంది లేకుండా ముందస్తు ప్రణాళిక

## వర్షపాతం 39% మేర లోటు

## ఎల్‌నినోపై ప్రజలకు అవగాహన కల్పించాలి: సిఎం చంద్రబాబు

**విజయవాడ ఆగస్టు 8,ప్రభాతవార్తప్రతినిధి:** జలధార, జలహారతి కార్యక్రమాన్ని నిరంతర కార్యక్రమంగా చేపట్టాలని సిఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. ఎల్‌నినో ప్రభావం అంచనాలకు మించి ఉన్నందున నీటి వనరుల పరిరక్షణ, తాగు నీటి సరఫరా, పంటల రక్షణపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. జలధార, జలహరతి కార్యక్రమంపై శనివారం క్యాంప్ కార్యాలయం నుంచి సిఎం చంద్రబాబు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. జలధార- జలహారతి కింద మొత్తంగా 82,865 పనులను గుర్తించగా..79,826 పనులు పూర్తి చేసినట్టు అధికారులు సిఎంకు వివరించారు. మొత్తం రూ.3,409.35 కోట్ల పనులు మంజూరు చేసినట్లు తెలిపారు. చెరువులు, ఫీడర్ ఛానళ్లు, ఫార్మ్ పాండ్లు, ట్రెంచ్‌ల తవ్వకం వంటి పనులను చేపట్టినట్టు స్పష్టం చేశారు. ఈ యేడాది ఎల్‌నినో తీవ్ర స్థాయిలో ప్రభావం చూపుతుందని అంచనాలు ఉన్నాయని తద్వారా వర్షపాతం సాధారణం కంటే 39 శాతం తక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. జూన్-డిసెంబర్ మధ్య సాధారణ వర్షపాతం 867 మిల్లీ మీటర్ల మేర నమోదు అవుతుందని ప్రస్తుతం 525 మి.మీ. మాత్రమే నమోదు అవుతుందన్న అంచనాలు వస్తున్నాయని అధికారులు తెలిపారు. ఆగస్టులో 56 శాతం మేర లోటు వర్షపాతం ఉండే ప్రమాదం ఉందని చెప్పారు. రాష్ట్రంలోని వివిధ బేసిన్లల్లో ప్రస్తుతం 563.05 టిఎంసిల నీటి నిల్వలు మాత్రమే ఉన్నాయని...గత యేడాది ఇదే సమయానికి 825.67 టిఎంసిల నీరు నిల్వ ఉన్నట్లు వివరించారు. ఆగస్టు నుంచి భూగర్భజల మట్టాలు మరింత పడిపోయే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ఎల్ నినో ప్రభావం తీవ్రంగా ఉండే సూచనలు ఉండటంతో తాగు నీటి నిల్వలు, సరఫరాపై పక్కాగా ప్రణాళికలు చేయాలని సిఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. వెలుగోడు, గోరకల్లు, అవుకు, జీడిపల్లి, చెర్లోపల్లి తదితర రిజర్వాయర్లలో తాగు నీటి అవసరాల కోసం నీటిని నిల్వ చేయాలని సూచించారు. నాగార్జునసాగర్ కాలువల ద్వారా వివిధ జిల్లాల తాగునీటి అవసరాలకు నీటి కేటాయింపులను సిద్ధం చేసుకోవాలని ముఖ్యమంత్రి చెప్పారు.

**అందుబాటులోకి వచ్చిన నీటిని ఒడిసి పట్టండి..**

ఎగువ ప్రాంతాల నుంచి వరద నీరు వస్తున్నప్పటికీ రాష్ట్రంలో ఆశించిన స్థాయిలో వర్షాలు కురవడం లేదని..ప్రాజెక్టుల్లోకి వస్తున్న నీటిని సమర్థంగా వినియోగించుకుని రిజర్వాయర్లను వీలైనంత మేర నింపాలని సూచించారు. ఇప్పటికే అందుబాటులో ఉన్న నీటివనరులను జాగ్రత్తగా వినియోగించుకోవడంతో పాటు భూగర్భ జలాలను సద్వినియోగం చేసుకోవాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. మంచి నీటి వసతి పూర్తిస్థాయిలో అందుబాటులోలేని ప్రాంతాలనుగుర్తించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని సూచించారు. అవసరమైన ప్రాంతాలకు నీటిని సరఫరాచేసేందుకు ట్యాంకర్లను ముందుగానే సిద్ధం చేసుకోవాలని చెప్పారు. వర్షాభావ పరిస్థితులు ఉన్నప్పటికీ ఇప్పటికే సాగులో ఉన్న పంటలను కాపాడేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సిఎం సూచించారు. అందుబాటులో ఉన్న నీటిని ప్రాధాన్యతల మేరకు వినియోగిస్తూ పంటలకు అవసరమైన నీటి సరఫరా జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు. నీటి లభ్యత తగ్గిన పరిస్థితుల్లోనూ పరిశ్రమలకు అవసరమైన నీటిని అందించేలా చర్యలు తీసుకోవాలని సిఎం చంద్రబాబు తెలిపారు. నీటి వినియోగంపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని సిఎం సూచించారు.

**పశుగ్రాసం కొరత రాకుండా చర్యలు**

వర్షాభావ పరిస్థితుల కారణంగా పశుగ్రాసం కొరత ఏర్పడకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సిఎం ఆదేశించారు. పశువులకు అవసరమైన మేత, నీటి లభ్యతను నిర్ధారించడంతో పాటు అవసరమైన చోట్ల గోకులాలను సిద్ధం చేయాలని సూచించారు.

అధికారులు సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని సిఎం ఆదేశించారు. ఈ సమావేశంలో మంత్రి నిమ్మల రామానాయుడు, ఇరిగేషన్, వ్యవసాయ, పంచాయతీరాజ్ శాఖల ఉన్నతాధికారులు, వివిధ జిల్లాల కలెక్టర్లు పాల్గొన్నారు.

# అసెంబ్లీ, హైకోర్టు భవనాల డిజైన్లకు రూ. 206 కోట్లు

**విజయవాడ, ఆగస్టు 8,ప్రభాతవార్త ప్రతినిధి:** రాజధాని పరిధిలో నిర్మిస్తున్న అసెంబ్లీ, హైకోర్టు భవనాల్లో మార్పులు, కన్సల్టెంట్ల నియామకం కోసం ఫాస్టర్స్ పార్టనర్సు అదనంగా రూ.38.18 కోట్లు చెల్లించేందుకు పట్టణాభివృద్ధి శాఖ ఆమోదం తెలిపింది. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సిఆర్డిఏ అథారిటీ 64వ సమా వేశంలో 682వ తీర్మానంపై తీసుకున్న నిర్ణయం మేరకు ఈ చర్య తీసుకుంటున్నట్లు ఉత్తర్వులలో పేర్కొన్నారు. అమరావతి గవర్నమెంట్ కాంప్లె క్స్‌లో హైకోర్టు బిల్డింగ్ బిల్ట్‌అప్ విస్తీర్ణం పెరగడం వల్ల కన్సల్టెన్సీ పరిధి పెరిగిందని తెలిపారు. అలాగే అదనపు స్పెషలిస్ట్ కన్సల్టెంట్ల నియామకం కోసం సవరించిన ప్రాజెక్ట్ షెడ్యూల్ ప్రకారం కాంట్రాక్ట్ మారకపు రేటు వ్యత్యాసం, జిఎస్టీ కోసం అదనపు బడ్జెట్ కేటాయింపు చేసినట్లు తెలిపారు. ఫాస్టర్ పార్ట్నర్స్ లిమిటెడ్ కంపెనీకి చెల్లించాల్సి న కాంట్రాక్టు బాధ్యతపై మారకపు రేటు రూ.109 నుండి రూ.128కి పెరిగిందని అందువల్ల రూ.3.67 కోట్ల అదనపు బడ్జెట్ కేటాయించినట్లు పేర్కొన్నారు. మొత్తంగా విదేశీమారకద్రవ్య వ్యత్యా సంకలిపి జిఎస్టీ కాకుండా అదనంగా రూ.38.18 కోట్ల భారం పడుతుందని >>2



# విద్యా సర్టిఫికెట్లకు విలువ ఉందా?

## ఉద్యోగాలు లేనప్పుడు ఏం ప్రయోజనం?

## ఛాత్రోంకి గూంజ్ కార్యక్రమంలో రాహుల్ ఫైర్

**ప్రయాగ్‌రాజ్, ఆగస్టు 8:** దేశంలో విద్యా సర్టిఫికెట్లకు ప్రస్తుతం పెద్దగా విలువ లేకుండా పోతోందని కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ విమర్శించారు. ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో శనివారం నిర్వహించిన ఛాత్రోంకీ గూంజ్ కార్యక్రమంలో విద్యార్థులు, పోటీ పరీక్షల అభ్యర్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు.విద్యా అర్హతలు ఉద్యోగాలు కల్పించలేకపోతున్నప్పుడు వాటికి అర్థం >>2

# ఫీజు కట్టలేదనే అవమానంతో ఇంటర్ విద్యార్థి ఆత్మహత్య

2లో



శనివారం విజయవాడలో నాటక అకాడెమీ నూతన సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవంలో ప్రసంగిస్తున్న మంత్రి దుర్గేష్

# కళాకారుల ఆత్మగౌరవం నిలబెడతాం

## పౌరాణిక, సాంఘిక నాటకాలకు పూర్వ వైభవం తెస్తాం

## బాధ్యతలు స్వీకరించిన నాటక అకాడెమీ కొత్త సభ్యులు

## కళాకారుల పెన్షన్ పునరుద్ధరణకు చర్యలు

**విజయవాడ,ఆగస్టు 8,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగు నాటక రంగానికి, ప్రాచీన పద్య నాటకాలు, జానపద కళారూపాలకు పూర్వవైభవం తీసుకురావడమే కూటమి ప్రభుత్వ ముఖ్యలక్ష్యమని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. విజయవాడలోని ఘంటసాల ప్రభుత్వ సంగీత, నృత్య కళాశాల ప్రాంగణంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మకత, సాంస్కృతిక సమితి ఆధ్వర్యంలోని నాటక అకాడమీ నూతన సభ్యుల పదవీ బాధ్యతల స్వీకార మహోత్సవం వైభవంగా జరిగింది. నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ సమక్షంలో నూతనంగా నియమితులైన 22 మంది సభ్యులు ఈ వేదికపై బాధ్యతలు స్వీకరించారు. ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి కందుల దుర్గేష్ సభ్యులందరినీ శాలువాలతో ఘనంగా సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ పదవీ బాధ్యతలు స్వీకరించిన ప్రతీ సభ్యుడు సాంస్కృతిక కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ, తెలుగు కళా సంస్కృతిని దశదిశలా వ్యాప్తి చేయడంలో ఆదర్శంగా నిలవాలని సూచించారు. గతంలో 13 మంది ఉన్న సభ్యుల సంఖ్యను 22కి పెంచుతూ జీవో సవరించడం వల్లే ఈ ప్రమాణ స్వీకారం కొంత ఆలస్యమైందని, "కొన్నిసార్లు రావడం లేట్ అవ్వచ్చు ఏమో కానీ రావడం మాత్రం పక్కా" అని చలోక్తి విసురుతూ, కమిటీకి త్వరలోనే అవసరమైన ఆర్థిక వనరులను సమకూరుస్తామని హామీ ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వ జాతీయ అవార్డు సాధించిన నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణను ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ ప్రత్యేకంగా అభినందించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, స్వయంగా కళాకారుడైన ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌లతో చర్చించి, కళాకారుల విజ్ఞప్తి మేరకు వారి గుర్తింపు కోసం ప్రత్యేక కళాకారుల పెన్షన్‌ను పునరుద్ధరించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అకాడమీ చైర్మన్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యాచరణ రూపొందించి, గ్రామస్థాయినుండి లబ్ధప్రతిష్ఠులైన కళాకారులను ఆదుకుంటామని వెల్లడించారు. అకాడమీలోని ప్రతి సభ్యునికి, కళాకారులకు అవసరమైన ప్రత్యేక వసతులు, సౌకర్యాల కల్పనకు ప్రభుత్వంతో >>2



వరద నీటితో పరవళ్లు తొక్కుతున్న తుంగభద్ర జలాశయం

# తుంగభద్ర పరవళ్లు

## 72 టిఎంసిలకు చేరిన డ్యామ్ నీటిమట్టం

**బళ్లారి, ఆగస్టు8 ప్రభాతవార్త:** ఎగువన కురుస్తున్న వర్షాలతో వరద నీరు చేరి పరవళ్లు తొక్కుతున్న తుంగభద్ర జలాశయం భర్తీకి కేవలం 10 అడుగులే మిగిలి ఉంది. వర్షాల కొరతతో ఆందోళన చెందుతున్న రైతాంగం ఊపిరి పీల్చుకున్నట్లు అయింది. ఆలస్యంగా నైనా ఖరీఫ్ పంటల సాగుకు మార్గం సుగమమైంది. తుంగభద్ర జలాశయం కాలువలకు పూర్తిస్థాయిలో నీరు వదిలే నేపథ్యంలో డ్యాం వద్ద మునిరాబాద్ కార్యాలయంలో ఈ నెల 11న ఐసిసి సభ జరగనుంది. ఎల్ఎల్‌సి, రైట్ బ్యాంక్, విజయనగర కాలువలకు సాగునీరు పూర్తిస్థాయిలో అందించేందుకు ప్రజాప్రతినిధులు, టిబి బోర్డు అధికారులు సంయుక్తంగా చర్చించి తుంగభద్ర జలాల సద్వినియోగంపై నిర్ణయం ప్రకటించనున్నారు. బళ్లారి, కొప్పళ, రాయచూర్ మరియు విజయనగర జిల్లాలతో సహా మూడు రాష్ట్రాల్లోని 8 జిల్లాలకు జీవనాధారంగా ఉన్న తుంగభద్ర జలాశయంలో ప్రస్తుతం >>2

# కృష్ణపై మరో ఐకానిక్ 'సిగ్నేచర్' వంతెన

**విజయవాడ,ఆగస్టు8,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ - అమరావతి మధ్య రాకపోకలను మరింత వేగవంతం చేయడమే లక్ష్యంగా కృష్ణా నదిపై మరో కొత్త ఐకానిక్ 'సిగ్నేచర్' వంతెన రూపుదిద్దుకోనుంది. ఈ నిర్మాణం పూర్తయితే సీతానగరం ఘాట్ మీదుగా అమరావతి సీడ్ యాక్సెస్ రోడ్డుకు చేరుకోవడం వాహనదారులకు ఎంతో సులువవుతుంది. మొత్తం 1.10 కిలోమీటర్ల పొడవున నిర్మించనున్న ఈ బ్రిడ్జిని కనకదుర్గ ఫ్లై ఓవర్‌కు సులువుగా కలిపేందుకు వీలుగా ఎలివేటెడ్ విధానంలో డిజైన్ చేస్తున్నారు. సీతానగరం ఘాట్ నుంచి కనకదుర్గ ఫ్లై ఓవర్‌ను, మచిలీపట్నం-హైదరాబాద్ జాతీయ రహదారిని (ఎన్‌హెచ్65) అనుసంధానిస్తూ ఈ ప్రాజెక్టును చేపడుతోంది. అమరావతి గ్రోత్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ లిమిటెడ్ ఈ బ్రిడ్జి ఫీజిబిలిటీ రిపోర్టు, డిపిఆర్ తయారీకి కన్సల్టెన్సీ ఎంపిక కోసం ఇప్పటికే టెండర్లు ఆహ్వానించింది. రాజధానికి గేట్‌వేగా, ప్రముఖ పర్యాటక ఆకర్షణగా నిలిచేలా ఈ ప్రాజెక్టును 6 వరుసలతో అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసింది. కొత్త సిగ్నేచర్ బ్రిడ్జి నిర్మాణానికి కావలసిన భారీ నిధుల కోసం ప్రపంచ బ్యాంకు, ఆసియా అభివృద్ధి బ్యాంకు, ఇతర అంతర్జాతీయ ఆర్థిక సంస్థల నుంచి రుణాలు సమీకరించనున్నారు. అమరావతికి ఒక ప్రధాన ముఖద్వారంలా (గేట్‌వే) నిలిచేలా అత్యంత అధునాతన సాంకేతికతతో ఈ వంతెనను తీర్చిదిద్దనున్నారు.

సిగ్నేచర్ బ్రిడ్జి నిర్మాణం అమరావతి-విజయవాడ మధ్య రవాణా స్వరూపాన్నే మార్చివేసే అవకాశముందని అధికారులు భావిస్తున్నారు. ట్రాఫిక్ కష్టాలకు శాశ్వత పరిష్కారం చూపుతూనే, ఆర్థిక, పర్యాటక రంగాల పురోగతికి బలమైన పునాదిగా నిలుస్తుందని అంటున్నారు. ప్రకాశం బ్యారేజీపై రోజురోజుకూ పెరుగుతున్న ట్రాఫిక్ ఒత్తిడిని తగ్గించడంలో ఈ నూతన సిగ్నేచర్ బ్రిడ్జి అత్యంత కీలక పాత్ర పోషించనుంది. విజయవాడ నగర సౌందర్యాన్ని పెంచడంతో పాటు పర్యాటకులను విశేషంగా ఆకట్టుకునేలా దీని డిజైన్లను రూపొందించనున్నారు.

# శ్రీశైలంలో విద్యుదుత్పత్తి ఆరంభం

**శ్రీశైలం ప్రాజెక్ట్ ఆగస్టు 8,ప్రభాతవార్త:** శ్రీశైలం కుడి,ఎడమ రెండు జల విద్యుత్ కేంద్రాల్లో ఉత్పత్తిని జెన్కో అధికారులు ప్రారంభించారు. కుడి గట్టువిద్యుత్ కేంద్రంలో ఉత్పత్తి అనంతరం 27,178 క్యూసెక్కుల నీరు ఎడమ గట్టు విద్యుత్ కేంద్రంలో ఉత్పత్తి అనంతరం 35,315 తీసుకులనీరు దిగువకు విడుదల చేయడం జరుగుతుంది. కాగా శ్రీశైలం జలాశయంకు వరద నీటి చేరికలు కొనసాగుతున్నాయి. జూరాల స్పిల్ వే నుండి 1,38,495 క్యూసెక్కుల నీరు, విద్యుత్ ఉత్పత్తి ద్వారా 29,5625 క్యూసెక్కుల నీరు ఇన్ఫ్లో గా శ్రీశైలం డ్యామ్ కు వచ్చి చేరుతుంది. వరద నీటి ప్రవాహ వేగంతో జలాశయంలో నీటిమట్టం పెరుగుతుంది.

# కర్నూలులో కదంతొక్కిన టీచర్లు



శనివారం కర్నూలులో ర్యాలీ తీస్తున్న ఉపాధ్యాయులు

- మెగా డిఎస్సీపై దుష్ప్రచారం తగదంటూ ఉపాధ్యాయుల ఆత్మగౌరవ ర్యాలీ
- నియామకాలపై ఆరోపణలు సహించబోమని హెచ్చరిక
- వైసిపి నాయకులు దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపణ

**కర్నూలు, ఆగస్టు 8, ప్రభాతవార్త :** మెగా డిఎస్సీపై వైఎస్సార్సీ చేస్తున్న దుష్ప్రచారాన్ని ఖండిస్తూ కడప, కర్నూలు, అనంతపురం జిల్లాల ఉపాధ్యాయులు భారీ నిరసన కార్యక్రమం చేపట్టారు. మూడు జిల్లాల నుంచి కర్నూలుకు చేరుకున్న టీచర్లు ఆత్మగౌరవ ప్రదర్శన పేరుతో కదం తొక్కారు. కొండారెడ్డి బురుజు నుంచి జిల్లా పరిషత్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహిస్తున్నారు. మెగా డిఎస్సీ 2025పై వైఎస్సార్సీ చేస్తున్న తప్పుడు ఆరోపణలపై ఉపాధ్యాయులు భగ్గుమన్నారు. కడప, కర్నూలు, అనంతపురం జిల్లాల నుంచి కర్నూలుకు భారీగా తరలివచ్చిన టీచర్లు కొండారెడ్డి బురుజు వద్ద వైఎస్సార్సీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కొండారెడ్డి బురుజు ఎక్కి తమ నియామకాలపై చేస్తున్న దుష్ప్రచారాన్ని ఖండించారు. మెగా డిఎస్సీ-2025 నియామకాలపై జరుగుతున్న తప్పుడు ప్రచారాన్ని ఖండిస్తూ నూతన ఉపాధ్యా యులు కర్నూలులో భారీ ఆత్మగౌరవ ర్యాలీ నిర్వహించారు. కొండారెడ్డి బురుజు వద్ద >>2

9-8pg2exHMNWJQE_9-8pg2exHMNWJQE.qxd 08/Aug/26 11:47 PM Page 1






శనివారం న్యూఢిల్లీలో 'ఇండియా మెడికల్ డివైజెస్- 2026' కార్యక్రమంలో పాల్గొన్న కేంద్రమంత్రి జెపి నడ్డా

# డిజైన్లకు రూ. 206 కోట్లు

>> వివరించారు. ఈ మొత్తాన్ని కలపడం ద్వారా రూ.175.08 కోట్ల నుండి రూ.206.59 కోట్లు అవుతుందని జిఓలో పేర్కొన్నారు.

**క్వాంటం టవర్ల కోసం రూ.1002 కోట్లు**

అమరావతి క్వాంటమ్ వ్యాలీలో అమరావతి క్వాంటమ్ కంప్యూటింగ్ సెంటర్‌కు ఇరువైపులా ట్విన్ ఆఫీస్ టవర్స్ నిర్మాణం కోసం ఎల్ అండ్ టికి పనులు అప్పగించారు. దీనికోసం రూ.1002 కోట్లు కేటాయిస్తూ ఉత్తర్వులు జారీచేశారు. వాస్తవ అంచనా వ్యయం రూ.958.40 కోట్లని 4.60 శాతం ఎక్కువకు కేటాయించడం వల్ల వ్యయం పెరిగిందని పేర్కొన్నారు.

**అమరావతి ఐకి భూ కేటాయింపులు పెంపు.**

పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్షిప్, డిజైన్, బిల్డ్, ఫైనాన్స్, ఆపరేట్ ట్రాన్స్ఫర్ ప్రాతిపదికన అమరావతిలో చేపట్టనున్న "అమరావతి ఐ (అబ్జర్వేషన్ వీల్) అభివృద్ధి" కోసం భూ కేటాయింపులను పెంచారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీచేశారు. సాంకేతిక అవసరాలను తీర్చడానికి ఎక్కువ వ్యాసం కలిగిన అబ్జర్వేషన్ వీల్స్‌ను ఎంచుకునే బిడ్డర్లకు అదనపు భూమి కేటాయింపుతో రీటెండర్ పిలవడానికి ఎజిఐసిఎల్‌కు అనుమతి ఇచ్చారు. గరిష్టంగా 10 ఎకరాల పరిమితికి లోబడి అవసరమైనంత అదనపు భూమిని కేటాయించాలని నిర్ణయించారు. 28 మీటర్ల నుండి 175 మీటర్ల కంటే తక్కువ వ్యాసం ఉన్న వీల్‌కు ఆరు ఎకరాలు, 175 మీటర్ల నుండి 200 మీటర్ల కంటే తక్కువ వ్యాసం ఉన్న వీల్‌కు ఎనిమిది ఎకరాలు, 200 మీటర్ల నుండి 250 మీటర్ల వరకు వ్యాసం ఉన్న వీల్‌కు తొమ్మిది ఎకరాలు 250 మీటర్లు అంతకంటే ఎక్కువ వ్యాసం ఉన్న వీల్‌కు పది ఎకరాలు కేటాయించవచ్చని తెలిపారు. దీనిలో సగం వీల్‌కోసం సగం వాణిజ్య అవసరాల కోసం వాడుకోవచ్చని తెలిపారు. ఈ పద్ధతిలో ఇప్పటికే పిలిచిన టెండర్లను రద్దు చేసి అవసరమైతే కొత్త టెండర్లు పిలవడానికి అవకాశం కల్పించినట్లు జిఓలో పేర్కొన్నారు.

# సిఎం విజయ్ ప్లాన్‌కు డిఎంకె చెక్!

**చెన్నై, ఆగస్టు 8:** తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్‌కు ఏదీ కలిసి రావడంలేదు. తాజాగా త్రిష వ్యవహారంలో విపక్ష నేత ఉదయనిధి స్టాలిన్‌ను అరెస్టు చేసి, తిరిగి కోర్టులో ఆయన్ను విచారించి వదిలేస్తామని చెప్పుకోవాల్సి వచ్చింది. ఆ తర్వాత డీలిమిటేషన్ బిల్లు విషయంలో రాష్ట్ర ఎంపీల్ని ఏకం చేసి తమిళనాడు ప్రతినిధిగా కేంద్రం దగ్గర మార్కులు కొట్టేద్దామని విజయ్ వేసిన భారీ ప్లాన్ కాస్తా అట్టర్ ఫ్లాప్ అయ్యేలా కనిపిస్తోంది. తాజాగా చోటు చేసుకుంటున్న పరిణామాలే ఇందుకు నిదర్శనం. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో డీలిమిటేషన్ మహిళా బిల్లు సహా పలు కీలక బిల్లుల్ని ఆమోదింపచేసుకునేందుకు కేంద్రం తీవ్రంగా ప్రయత్నిస్తోంది. కానీ విపక్షాలు మాత్రం అమిత్ షాను సభకు వచ్చి విద్యార్థులపై పోలీసులు చేసిన దాడులపై సమాధానం ఇవ్వాలంటూ పట్టుబడుతున్నాయి.

అదే సమయంలో డీలిమిటేషన్ బిల్లుతో పాటు ఇతర బిల్లుల్ని కలిపి ఇదే సమావేశాల్లో ఆమోదింపచేసుకుందామని అనుకుంటే, డీలిమిటేషన్ బిల్లుకు మద్దతిస్తున్న ఎంపీలు, ఇతర బిల్లులకు మద్దతివ్వడం లేదు. దీంతో డీలిమిటేషన్‌మహిళా బిల్లుల్ని పక్కనబెట్టి మిగతా బిల్లులు ఆమోదింపచేసుకుంటున్న కేంద్రం వాటి కోసం ఈ నెల 16,18 తేదీల మధ్య ప్రత్యేక సమావేశాల నిర్వహణకు సిద్ధమవుతోంది. ఇంత కీలకమైన డీలిమిటేషన్ బిల్లుకు విపక్షాల మద్దతు కీలకంగా మారింది. ఇప్పటికే తమిళనాడులో రాజకీయ పార్టీలమధ్య ఉన్న విభేదాల్ని సొమ్ము చేసుకుంటూ డీలిమిటే షన్ బిల్లును నెగ్గించుకోవాలని కేంద్రం చూస్తోంది. దీన్ని అడ్డుకునేందుకు తమిళనాడు పార్టీల్ని ఏకతాటిపైకి తెచ్చేందుకు, తద్వారా కేంద్రం వద్ద తన సత్తా చాటుకునేందుకు విజయ్ భారీ ప్లాన్ చేశారు. తమిళనాడు ఎంపీల్ని పార్టీలకతీతంగా ఏకతాటిపైకి వచ్చి డీలిమిటేషన్ బిల్లును వ్యతిరేకించేలా ఓ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి రావాలని డీఎంకే, అన్నాడీఎంకేతో పాటు అన్ని పార్టీల ఎంపీలకు ఆహ్వానాలు పంపారు. ఇలా తమిళనాడులో లోక్ సభ, రాజ్యసభ కలిపి మొత్తం 57 మంది ఎంపీలు ఉండగా వీరిలో కేవలం 20 మంది మాత్రమే వస్తామని చెప్పారు. డీలిమిటేషన్ ను వారు కూడా వ్యతిరేకిస్తున్నా విజయ్‌కు క్రెడిట్ ఇవ్వడం ఇష్టం లేక వారు దూరంగా ఉండబోతున్నారు. దీంతో విజయ్ ప్లాన్ కాస్తా ఫ్లాప్ అవుతోంది.

# చెల్లింపులపై ఛార్జీలుండవు

>> ప్రస్తుతం యుపిఐ, రూపే లావాదేవీలపై జీరోఎండిఆర్ విధానం అమల్లో ఉంది. ప్రతిపాదిత బిల్లు పేమెంట్ అండ్ సెటిల్‌మెంట్ సిస్టమ్స్ యాక్ట్ 2007లోని సెక్షన్ 10(ఏ)లో మార్పులు చేయనుంది. దీని ద్వారా భవిష్యత్తులో జీరోఎండిఆర్ విధానాన్ని మార్చే అధికారం కేంద్రానికి లభిస్తుంది.అయితే బిల్లులో ఎండిఆర్‌ను తప్పనిసరిగా విధించాలని పేర్కొనడం లేదు. ఎలాంటి రుసుము ఎంత ఉండాలనే విషయాన్నీ నిర్దేశించలేదు. భవిష్యత్తులో ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటే ఎండిఆర్ అమలు చేసేందుకు అవసరమైన చట్టపరమైన వ్యవస్థను మాత్రమే కల్పిస్తోంది.

**యుపిఐ ఉచితంగానే కొనసాగుతుంది: పేమెంట్స్ కౌన్సిల్**

యుపిఐపై జరుగుతున్న చర్చ నేపథ్యంలో పేమెంట్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (పిసిఐ) కూడా స్పష్టత ఇచ్చింది. 2016లో ప్రారంభమైనప్పటి నుంచి వినియోగదారులకు యుపిఐ ఉచితంగానే ఉందని, ఇకపై కూడా తక్షణ డిజిటల్ చెల్లింపులకు వినియోగదారుల నుంచి లావాదేవీ రుసుము వసూలు చేయబోరని తెలిపింది. చిన్న వ్యాపారాలు, కిరాణా దుకాణాలు యుపిఐ చెల్లింపులను స్వీకరించేందుకు ప్రస్తుతం ఎండిఆర్ చెల్లించాల్సిన అవసరంలేదని పిసిఐపేర్కొంది. చిన్నవ్యాపారులకు డిజిటల్ చెల్లింపులను అందుబాటులోకి తీసుకురావడమే యుపిఐ లక్ష్యమని వివరించింది. యుపిఐపై చర్చకు స్పందించిన ఫోన్‌పే సిఇఒ సమీర్ నిగమ్ కూడా వినియోగదారులకు యుపిఐ ఉచితంగానే కొనసాగుతుందని స్పష్టం చేశారు. భారతీయ వినియోగదారులు యుపిఐ చెల్లింపులు చేయడానికి ఎలాంటి ఛార్జీలు చెల్లించాల్సిన అవసరం ఉండదని ఆయన పేర్కొన్నారు.

# మెగా ప్రాజెక్టులు ఈ నెలలోనే

>> పత్రం ప్రజల్లోకి బాగా వెళ్లిందన్నారు.ఈ పత్రం ప్రజెంటేషన్‌పై 10 గంటలు అధ్యయనం చేసినట్లు చెప్పారు. ఆర్థిక పరిస్థితి ప్రజలకు వివరిస్తేనే అర్థం చేసుకుంటారని తెలిపారు.

**పార్టీ విధానాలకు వ్యతిరేకంగా వెళ్లే వారి విషయంలో జీరో టాలరెన్స్ పాటిస్తాం**

ప్రభుత్వం చేపడుతున్న మంచి పనులను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లగలిగితే, గొడ్డలి పార్టీ కుట్రలను ప్రజలే అడ్డుకుంటారని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో నిర్వహించిన యూనిట్ ఇంఛార్జ్‌ల శిక్షణా తరగతులకు ముఖ్యమంత్రి, టిడిపి అధినేత చంద్రబాబు హాజరై పార్టీశ్రేణులకు దిశానిర్దేశం చేశారు. డిఎస్సీ పరీక్షల నిర్వహణపై జరుగుతున్న దుష్ప్రచారాన్ని సమర్థవంతంగా తిప్పికొట్టామన్నారు. కార్యకర్తలను నిర్లక్ష్యం చేసినా, పార్టీ విధానాలకు వ్యతిరేకంగా వెళ్లినా సహించేది లేదని 'జీరో టాలరెన్స్' హెచ్చరిక జారీ చేశారు. భవిష్యత్తులో ఏ ఎన్నికలు జరిగినా ప్రతి బూత్‌లో గతంలో వచ్చిన ఓట్ల కంటే ఎక్కువ సాధించేలా శ్రమించాలని శ్రేణులకు చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వ విజయాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని, అదే సమయంలో గొడ్డలి పార్టీ చేస్తున్న కుట్రలు, దుష్ప్రచారాలను ఎప్పటికప్పుడు సమర్థంగా తిప్పికొట్టాలని సిఎం చంద్రబాబు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో యూనిట్ ఇంఛార్జ్‌ల కోసం నిర్వహించిన శిక్షణా తరగతులకు ఆయన హాజరై ప్రసంగించారు. కార్యకర్తల్లో నాయకత్వ లక్షణాలను పెంపొందించేందుకే ఈ శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, పార్టీ భావజాలాన్ని అర్థం చేసుకుని ముందుకు సాగాలని సూచించారు.

మంచి పనులు చేస్తే ప్రజలు సహకరించి భాగస్వాములు అవుతారనడానికి భోగాపురం విమానాశ్రయ ప్రారంభోత్సవమే ఉదాహరణ అని పేర్కొన్నారు.పార్టీ క్రమశిక్షణపై మాట్లాడుతూ, సాధారణ కార్యకర్త నుంచి అగ్ర నాయకుడి వరకు అందరికీ పార్టీనే సుప్రీం అని చంద్రబాబు స్పష్టం చేశారు. కార్యకర్తలను పట్టించుకోని వారిని, పార్టీ విధానాలకు వ్యతిరేకంగా వెళ్లే వారి విషయంలో జీరో టాలరెన్స్ పాటిస్తామని హెచ్చరించారు. గొడ్డలి పార్టీ రాష్ట్రంలో మళ్లీ అధికారంలోకి వచ్చే ప్రసక్తే లేదని ధీమా వ్యక్తం చేశారు. ప్రభుత్వ అధికారి, ప్రజాప్రతినిధి, నాయకుడి ప్రవర్తన ఓట్లపై ప్రభావం చూపుతుందని, యూనిట్, క్లస్టర్ ఇంఛార్జ్‌లకు, మండల అధ్యక్షులకు తగిన గౌరవం దక్కేలా చూస్తామని హామీ ఇచ్చారు.

# అసెంబ్లీ వర్షాకాల సమావేశాల నోటిఫికేషన్ జారీ

**విజయవాడ.ఆగస్టు8,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి అసెంబ్లీ వర్షాకాల సమావేశాల నోటిఫికేషన్‌ను గవర్నర్ అబ్దుల్ నజీర్ జారీ చేశారు. ఈ నెల 17న ఉదయం 9 గంటలకు శాసనసభ, ఉదయం 10 గంటలకు శాసన మండలి ప్రారంభం కానున్నాయి. సభను ఎన్ని రోజులపాటు నిర్వహించాలనేది బిఎసిలు ఖరారు చేయనున్నారు. శాసనసభ వర్షాకాల సమావేశాలు 4 రోజులపాటు జరిగే అవకాశం ఉంది. ఈ నాలుగు రోజులు కుడా అసెంబ్లీ పలు కీలక తీర్మానాలపై చర్చించి ఆమోదం చేయనున్నారు.

# హిమాచల్‌లో భారీ ఎత్తున తిరంగా యాత్ర

**సిమ్లా, ఆగస్టు 8:** స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సన్నద్ధతతో హిమాలయ రాష్ట్రం ముందువరుసలో నిలిచింది. హిమాచల్ ప్రదేశ్ రాజధాని సిమ్లాలో శనివారం మధ్యాహ్నం తిరంగా యాత్ర అత్యంత వైభవంగా జరిగింది. బీజేపీ రాష్ట్రశాఖ ఈ వేడుక నిర్వహించింది. ప్రతిపక్ష నేత, మాజీ ముఖ్యమంత్రి జైరామ్ ఠాకూర్ దీనికి నేతృత్వం వహించారు. స్వాతంత్ర్య పోరాటంలో ప్రాణాలు అర్పించిన అమరవీరులకు నివాళులర్పించారు. ప్రజల్లో దేశభక్తిని పెంపొందించడమే ఈ యాత్ర ముఖ్య ఉద్దేశమని తెలిపారు. సిమ్లాలోని సీటీఓ జంక్షన్ వద్ద ఈ తిరంగా యాత్ర ఘనంగా ప్రారంభమైంది. అక్కడి నుంచి షేర్ ఎ పంజాబ్ మీదుగా మాల్ రోడ్‌లోని మహాత్మా గాంధీ విగ్రహం వద్దకు చేరుకుంది. ఈ ర్యాలీలో స్థానికులతో పాటు పర్యాటకులు కూడా పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



న్యూఢిల్లీలోని ఓఖ్లా, కాళింది కుంజ్ వద్ద రుతుపవనాల సమయంలో యమునా నది నీటిపై విషపూరితమైన నురగ దట్టమైన పొరలా తేలుతున్న దృశ్యం

# విద్యా సర్టిఫికెట్లకు విలువ ఉందా?

>> ఏముంటుందని ప్రశ్నించారు. దేశంలోని 40 కోట్ల మంది యువతే భారతదేశానికి అతిపెద్ద బలమని పేర్కొన్నారు. ప్రపంచంలో అమెరికా, చైనా, రష్యా వంటి దేశాల గురించి మాట్లాడుతున్నప్పటికీ, భారత యువత శక్తి అసమానమైనదని అన్నారు.విద్యార్థులతో తాను మూడు 'డీ'ల గురించి మాట్లాడాలనుకుంటున్నానని రాహుల్ చెప్పారు. అవి దర్ద్ (బాధ), డేటా, దౌలత్ (సంపద) అని వివరించారు. దేశంలోని ప్రతి భారతీయుడినీ ఉద్దేశించే తాను యువతను దేశానికి శక్తి, గర్వకారణంగా భావిస్తున్నానని అన్నారు. రాహుల్ గాంధీ ప్రసంగాన్ని వినేందుకు భారీ సంఖ్యలో విద్యార్థులు, పోటీ పరీక్షల అభ్యర్థులు తరలివచ్చారు. వర్షపు నీరు నిలిచిపోవడంతో పాటు ప్రాంగణంలో బురద ఉన్నప్పటికీ వారు కార్యక్రమానికి హాజరయ్యారు. రాహుల్ రాకకు ముందు ముంబైకి చెందిన ర్యాపర్లు నృత్య ప్రదర్శనలు నిర్వహించారు.కార్యక్రమానికి ముందు రోజు శుక్రవారం కాంగ్రెస్ ఆధ్వర్యంలో నగరంలో భారీ మోటార్‌సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఉత్తరప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు అజయ్ రాయ్ ఈ ర్యాలీకి నాయకత్వం వహించారు.ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు హాస్టళ్లలో ఎదురవుతున్న సమస్యలను, పోటీ పరీక్షలకు సంబంధించిన ఇబ్బందులను రాహుల్ గాంధీ దృష్టికి తీసుకెళ్లేందుకు సిద్ధమయ్యారు.

# ఆత్మగౌరవం నిలబెడతాం

>>చర్చించి వనరులు సమకూరుస్తామన్నారు. పదవీ బాధ్యతలు స్వీకరించిన వారిలో పెంకే ప్రతిభా భారతి, కొత్తవారి శివ పార్వతి, జివి రమణ, పెంకే అన్నపూర్ణ, ఇనడ దుర్గారావు, అంబటి తవిటి నాయుడు, డక్కట కామేశ్వరరావు, వి.ఎస్.డి.ఏ లక్ష్మి, పైడిపాముల స్వప్న,ఎం. ఆంద్రేయ్య, కల్లిపల్లి గణపత్,కలగర వెంకట కృష్ణ, థామస్ లువీనా మేరీ, బి అంజలి దేవి, పల్లా విలియంకేరి, విశ్వేశ్వరరావు, బండేల పద్మ, గంగా దేవి చెల్లుబోయిన, బొమ్మిరెడ్డి ఓబుల్‌రెడ్డి, రేఖా జ్యోతి, మాగంటి వెంకట సుబ్రహ్మణ్య రత్నాకర శాస్త్రి, మద్దాల యేసుపాదం ఉన్నారు. కార్యక్రమంలో నాటక రంగ అకాడమీ ఛైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ, సాంస్కృతిక శాఖ సంచాలకులు రేగుళ్ల మల్లికార్జున రావు తదితరులు పాల్గొన్నారు.

# తుంగభద్ర పరవళ్లు

>> 72.264 టిఎంసిల నీరు నిల్వ ఉంది. గరిష్టంగా 1633 అడుగుల నీటి మట్టం సామర్థం కలిగిన ఈ జలాశయంలో, నీటి మట్టం శనివారం ఉదయం 8 గంటల సమయానికి 1623.68 అడుగులకు చేరుకుంది. మొత్తం 105.788 టిఎంసిల నీటి నిల్వ సామర్థం ఉన్న ఈ జలాశయంలో ప్రస్తుతం 72.264 టిఎంసిల నీరు నిల్వ ఉంది. ఈ యేడాదిలో మొదటిసారిగా, గత కొన్ని రోజులుగా జలాశయానికి వచ్చే నీటి ప్రవాహం తగ్గుముఖం పట్టినా డ్యాంకు వస్తున్న ఇన్ ఫ్లో ప్రమాణం ఆశాజనకంగా ఉంది. ప్రస్తుతం ఇన్ ఫ్లో 42,112 క్యూసెక్కులుగా ఉంది. కాలువల ద్వారా 1,514 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. గత యేడాది ఇదే రోజున తుంగభద్ర జలాశయంలో నీటి మట్టం 1626.06 అడుగులుగా ఉండగా, నీటి నిల్వ 80.003 టిఎంసిలుగా నమోదైంది. తుంగభద్ర జలాశయం పూర్తిగా నిండటానికి ఇంకా 10 అడుగుల నీటి మట్టం మాత్రమే మిగిలి ఉంది. మల్నాడు ప్రాంతంలో విస్తృతంగా కురుస్తున్న వర్షాల కారణంగా, రాబోయే వారం రోజుల్లో జలాశయం పూర్తిగా నిండుతుందనే ఆశాభావం వ్యక్తమవుతోంది.

## ఫీజు కట్టలేదనే అవమానంతో

# ఇంటర్ విద్యార్థి ఆత్మహత్య



ఆత్మహత్య చేసుకున్న అరవింద్ (ఫైల్)

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రతినిధి,ఆగస్టు8,ప్రభాతవార్త:** ఫీజు కట్టలేదని అవమానించారని స్థానిక లక్ష్మీ ్మనారాయణ నగర్‌లో గల జూనియర్ కాలేజీలో మొదటి సంవత్సరం ఇంటర్ చదువుతున్న ఫైలా అరవింద్ (16) ఆత్మహత్య చేసుకున్న సంఘటన చోటుచేసుకుంది. మృతి చెందిన విద్యార్థి సోదరుడు గౌతమ్ వెల్లడించిన వివరాల ప్రకారం తన సోదరుడు ఫైలా అరవింద్‌ను ఎంపిసి గ్రూపులో స్థానిక లక్ష్మీ ్మనారాయణ నగర్ లో గల జూనియర్ కాలేజీలో జాయిన్ చేయడం జరిగిందన్నారు. అయితే పదేపదే తన సోదరుడు అరవింద్ పట్ల వైస్ ప్రిన్సిపాల్‌తో పాటు మరికొంతమంది ప్రతిరోజు అవమాన రీతిగా మాట్లాడడం 1వేధించడం జరుగుతుండేదన్నారు. ఈ విషయంపై శుక్రవారం తన తండ్రి రాంబాబును తీసుకొని అరవింద్ కాలేజీకి వెళ్లగా యధావిధిగా వైస్ ప్రిన్సిపల్ అవమాన రీతిగా మాట్లాడడమే కాకుండా బయటికి పొమ్మని గట్టిగా అరిచి భయభ్రాంతులకు గురి చేయడం జరిగిందన్నారు. దీంతో తన సోదరుడు అరవింద్ ఇంటికి వచ్చి అవమానబారాన్ని భరించలేక ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకోవడం జరిగిందన్నారు. ఫీజు కోసం తన సోదరుని పదేపదే అవమానిస్తూ ఫీజు కట్టడం చేతకాని వాడికి ఈ కాలేజీలో ఎందుకు జాయిన్ అయ్యావు అంటూ, భయభ్రాంతులకు గురిచేసి తన సోదరుడు మృతికి కారణమైన కళాశాల యాజమాన్యం సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని అరవింద్ సోదరుడు గౌతం, తల్లిదండ్రులు రాంబాబు, జ్యోతిలు కోరుతున్నారు.

**చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ధర్నా**

విద్యార్థి ఆత్మహత్యకు కారణమైన కళాశాల యజమానిపైన కళాశాల సిబ్బందిపైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కళాశాల వద్ద భారీ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం గంగా సూరిబాబు మాట్లాడుతూ కళాశాల ప్రారంభమై నెలరోజులు కూడా కాకుండా ఫీజుల కోసం కార్పొరేట్ కళాశాల యాజమాన్యాలు ఏ విధంగా దౌర్జన్యంగా విద్యార్థుల మీద తల్లిదండ్రుల మీద దాడికి పాల్పడుతున్నారో విద్యార్థి అరవింద్ మృతి ఒక ఉదాహరణ అన్నారు. వెంటనే అరవింద్ మృతికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# కర్నూలులో కదంతొక్కిన టీచర్లు

>> ప్రారంభమైన ఈ ర్యాలీలో ఉమ్మడి కర్నూలు, కడప, అనంతపురం జిల్లాలకు చెందిన పెద్ద సంఖ్యలో డీఎస్సీ-2025 ద్వారా ఉద్యోగాలు పొందిన ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఒక్కసారిగా టీచర్లంతా రోడ్డుపైకి రావడంతో రహదారులు కిక్కిరిశాయి. టీచర్లుగా పాఠాలు చెప్పడమే కాదు తమపై కుట్రలు చేస్తే గుణపాఠం కూడా చెబుతామంటూ నినదించారు. మెగా డీఎస్సీ నియామక ప్రక్రియ ప్రతిభ, మెరిట్ ఆధారంగానే జరిగిందని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. తాము కష్టపడి చదివి పరీక్షలు రాసి ఉద్యోగాలు సాధించామని, తమ నియామకాలపై పదేపదే ఆరోపణలు చేయడం తమ ఆత్మగౌరవాన్ని దెబ్బతీయడమేనని ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయ ప్రయోజనాల కోసం ఉపాధ్యాయులను పావులుగా ఉపయోగించుకోవడం సరికాదన్నారు. కొండారెడ్డి బురుజుపైకి ఎక్కిన ఉపాధ్యాయులు తమ నిరసనను వ్యక్తం చేశారు. 'కష్టపడి చదివి ఉద్యోగాలు పొందాం.. ఎవరికీ డబ్బులు ఇవ్వలేదు' అంటూ నినాదాలు చేశారు. ‘ఉపాధ్యాయులను రాజకీయాలకు పావులుగా మార్చొద్దు మెగా డీఎస్సీ నియామకాలపై కుట్రలు చేయొద్దు అంటూ ప్లకార్డులు ప్రదర్శించారు. తమపై జరుగుతున్న ప్రచారాన్ని వైసీపీ నాయకులు నిలిపివేయాలని ఉపాధ్యాయులు డిమాండ్ చేశారు. గతంలో డిఎస్సీ నోటిఫికేషన్ విషయంలో విమర్శలు చేసినవారే ఇప్పుడు నియామకాలపై ఆరోపణలు చేయడం సరికాదన్నారు. తమ నియామక ప్రక్రియపై ఏవైనా అనుమానాలు ఉంటే వాస్తవాలను పరిశీలించి మాట్లాడాలని సూచించారు. ఇదే సమయంలో ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ 'థాంక్యూ సిఎం సర్.. థాంక్యూ మంత్రి నారా లోకేష్" అంటూ ఉపాధ్యాయులు నినాదాలు చేశారు. ఇచ్చిన హామీ మేరకు మెగా డిఎస్సీ నిర్వహించి తమకు ఉద్యోగాలు కల్పించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. తాము ఉపాధ్యాయులుగా విద్యార్థులకు పాఠాలు బోధిస్తామని, తమ ఆత్మగౌరవాన్ని కించపరిచే ప్రయత్నాలు జరిగితే వాటిని ప్రజాస్వామ్య పద్ధతిలో ఎదుర్కొంటామని ఉపాధ్యాయులు స్పష్టం చేశారు. 'టీచర్లుగా పాఠాలు చెబుతాం.. కుట్రలు చేస్తే గుణపాఠం కూడా చెబుతాం' అంటూ నినదించారు. మెగా డిఎస్సీ నియామకాలపై రాజకీయ ఆరోపణలు చేయకుండా వాస్తవాలను గౌరవించాలని, కొత్తగా ఉద్యోగాలు పొందిన ఉపాధ్యాయుల భవిష్యత్తుతో రాజకీయాలు చేయవద్దని వారు కోరారు. ఉపాధ్యాయుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా వ్యవహరిస్తే రాబోయే రోజుల్లో తగిన సమాధానం చెబుతామని హెచ్చరించారు.

# 96 లక్షల మంది భారతీయులపై గల్ఫ్ యుద్ధ ముప్పు

## గల్ఫ్‌లోని భారతీయుల భద్రతపై ఆందోళన

**న్యూఢిల్లీ, ఆగస్టు 8:** ఇరాన్‌పై అమెరికా ఇరాన్‌అమెరికా యుద్ధ ప్రభావం గల్ఫ్‌లో నివసిస్తున్న భారతీయులపై ఎక్కువ పడుతోంది. ఇపుడు వీరి భద్రత ప్రశ్నార్థకం అవుతున్నది. మధ్యప్రాచ్యంలో సుమారు 96.8 లక్షల మంది భారతీయులు నివసిస్తున్నారు. వీరిలో 95.7 లక్షల మందికి పైగా ప్రవాస భారతీయులు (ఎన్ఆర్ఐలు). వీరిలో అత్యధికులు ఇప్పటికే యుద్ధ ప్రభావానికి గురవుతున్న ఆరు గల్ఫ్ దేశాల్లోనే ఉన్నారు. పార్లమెంట్‌కు కేంద్ర విదేశాంగ మంత్రిత్వ శాఖ సమర్పించిన గణాంకాల ప్రకారం.. 2025 జనవరి నాటికి మధ్యప్రాచ్యంలో 96,79,121 మంది భారతీయులు ఉన్నారు. వీరిలో దాదాపు లక్ష మంది భారత సంతతికి చెందినవారు కాగా, మిగిలిన వారు ఉపాధి కోసం గల్ఫ్ దేశాలకు వెళ్లిన భారతీయులే. యూఏఈలో సుమారు 40 లక్షల మంది, సౌదీ అరేబియాలో 20 లక్షలకు పైగా, కువైట్‌లో 10 లక్షలకు పైగా భారతీయులు నివసిస్తున్నారు. ఒమన్, ఖతార్, బహ్రెయిన్‌లలో కలిపి మరో 10 లక్షలకు పైగా భారతీయులు ఉన్నారు. కేరళ, తమిళనాడు, ఉత్తరప్రదేశ్, బీహార్ రాష్ట్రాల నుంచి వెళ్లినవారే వీరిలో అధిక సంఖ్యలో ఉన్నారు.భారతీయ నిర్మాణ కార్మికులు, నర్సులు, డ్రైవర్లు, దుకాణదారులు, ఇంజినీర్లు తదితరులు పెద్ద సంఖ్యలో గల్ఫ్ దేశాల్లో పనిచేస్తున్నారు. వారి భద్రతపై యుద్ధ తీవ్రత పెరిగే కొద్దీ ఆందోళన కూడా పెరుగుతోంది.ఆందోళన కలిగించే అంశం ఏమిటంటే ఈ దేశాలన్నింటిలోనూ అమెరికా సైనిక స్థావరాలు ఉన్నాయి. ఇరాన్ ప్రతీకార దాడుల్లో ప్రధానంగా ఈ స్థావరాలే లక్ష్యాలుగా మారుతున్నాయి. అదే జరిగితే అక్కడ నివసిస్తున్న లక్షలాది మంది భారతీయులు నేరుగా ప్రమాదంలో పడే అవకాశం ఉంది. ప్రస్తుతం గల్ఫ్ దేశాల్లో దాడులు ప్రధానంగా సైనిక స్థావరాలకే పరిమితమయ్యాయి. భారతీయులు నివసించే నగరాలు, కార్మికుల వసతి ప్రాంతాలు ఇప్పటివరకు పెద్దగా లక్ష్యంగా మారలేదు. ఇరాన్ యుద్ధం భారత్‌కు రెండు రకాల ముప్పును తెచ్చిపెడుతోంది. ఒకవైపు ముడిచమురు ధరల పెరుగుదలతో పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరలపై ప్రభావం పడుతోంది. మరోవైపు గల్ఫ్ దేశాల్లో నివసిస్తున్న దాదాపు 96.8 లక్షల మంది భారతీయుల భద్రత ప్రశ్నార్థకంగా మారుతోంది.యుద్ధం ప్రతిసారీ పూర్తిగా ముగిసిపోకుండా కొంతకాలం విరామం తర్వాత మళ్లీ తీవ్రరూపం దాల్చుతోంది. ఈ మానవీయ ముప్పు భారత్‌కు అత్యంత కీలకమైన సవాలుగా మారుతోంది. భారత విదేశాంగశాఖ ఎప్పటికప్పుడు అప్రమత్తంచేస్తున్నా అమెరికా అధ్యక్షుడి వైఖరిపై స్పష్టత లేకపోవడంతో ఏనిమిషంలో ఏముప్పు వచ్చిపడుతుందోనని గల్ఫ్‌దేశాల్లోని భారతీయ కుటుంబాలు ఆందోళన చెందుతున్నాయి.

## వారం - వర్జ్యం

09-08-2026, ఆదివారం
శ్రీ పరాభవ నామ సంవత్సరం,
ఆషాఢ మాసం, దక్షిణాయణం,
గ్రీష్మ ఋతువు, కృష్ణపక్షం, ఆశ్లేషకార్తె,
తి.ఏకాదశి ఉ.11.04 న.మృగశిర మ.2.42
వ.రా. 10.19-రా. 11.46
దు.సా. 4.49-సా. 5.40
రాహు. సా. 4.30-సా. 6.00
శుభ ఉ. 8.00-9.00

## వార్తాఫలం

**మేషం :** సంతానము మీ అభిప్రాయములలో ఏకీభవించడం మానసిక ప్రశాంతతను కలిగిస్తుంది. వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి.

**వృషభం :** టెండర్స్ అతి కష్టము మీద మీకు అనుకూలముగా వస్తాయి. వివాదాస్పదమైన వ్యవహారములు పరిష్కారమౌతాయి.

**మిథునం :** పెట్టుబడి పెట్టిన వారికి ఏకకాలంలో భాగములను ఇవ్వవలసి వస్తుంది. ప్రయాణాలు లభిస్తాయి.

**కర్కాటకం :** వ్యాపారములో అధునాతన సాంప్రదాయములను, సంస్కరణలను ప్రవేశపెడతారు. మిత్రుల కలయిక.

**సింహం :** అనేక నూతన కార్యక్రమములకు శ్రీకారం చుడతారు. ఆర్థికాభివృద్ధిని సాధిస్తారు. వస్తువులను కొనుగోలు చేస్తారు.

**కన్య :** సకుటుంబ సమేతముగా విహార యాత్రలు చేస్తారు. సంఘసేవా కార్యక్రమాలలో పాల్గొంటారు. మిత్రుల కలయిక.

**తుల :** ఆరోగ్యమును గురించి వైద్యుని సంప్రదించవలసి వస్తుంది. బదిలీకి చేసే ప్రయత్నములు ఫలిస్తాయి. వస్త్ర లాభం.

**వృశ్చికం :** మీరు చేయని పొరపాటుకు మిమ్ములను దోషులుగా నిర్ణయించే విషయములో తగు జాగ్రత్తలను పాటించండి.

**ధనుస్సు :** ఆధ్యాత్మిక కార్యక్రమములకు, శుభకార్యములకు, ధనమును బాగా ఖర్చు చేస్తారు. వస్తు కొనుగోలు.

**మకరం :** నూతన వ్యక్తులతో పరిచయాలు ఏర్పడతాయి. నూతన భాషలను అభ్యసించే ప్రయత్నాలు చేస్తారు. బంధువుల కలయిక.

**కుంభం :** వృత్తియందు బాధ్యతలు పెరగటంలో సమయమునకు విశ్రాంతిని తీసుకోలేరు. చర్చాగోష్ఠులలో చురుకుగా పాల్గొంటారు.

**మీనం :** వ్యాపారములో చేసిన మార్పులు, ప్రచారము సత్ఫలితములనిస్తాయి. వాహన యోగం. స్వల్ప ధనలాభం పొందుతారు.

-శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## రాష్ట్రంలో విద్యుత్తు వాహనాల కోసం

# 444 ఇవి ఛార్జింగ్ స్టేషన్లు

## పిఎంఇ డ్రైవ్ పథకం మొదటి దశలో 131 ఇవి ఛార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు

**విజయవాడ.ఆగస్టు8,ప్రభాతవార్తప్రతినిధి:** విద్యుత్తు వాహనాల వినియోగం విస్తారమవుతున్న నేపథ్యంలో ఎపి ప్రభుత్వం కీలక కార్యచరణ చేపట్టింది. రాష్ట్రంలో విద్యుత్తు వాహనాలకు అందుబాటులో ఉండే విధంగా విద్యుత్తు వాహన చార్జింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నది.ఇందుకు కేంద్ర ప్రభుత్వ సహకారాన్ని తీసుకునేందు ప్రతిపాదనలను రూపొందించింది. రాష్ట్రంలో విద్యుత్తు వాహనాలు వినియోగం అధికంగా ఉండే నగరాలు,పట్టణాలను గుర్తించింది.దాంతో పాటు ప్రధానంగా జాతీయ రహదారులు మరి ముఖ్యంగా ఎక్స్‌ప్రెస్ హైవే రోడ్డులో నిర్దిష్ట కిలో మీటర్లు పరిధిలో అందుబాటు ఉండే విధంగా పిఎం - ఈ డ్రైవ్ కింద 444 ఇవి చార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేస్తుంది. రాష్ట్రంలో విద్యుత్ వాహనాల వినియోగాన్ని పెంచేందుకు వీలుగా మౌలిక సదుపాయాలను కల్పించేందుకు ముఖ్యమైన నగరాలు, జాతీయ రహదారుల వెంట 577 ఇవి ఛార్జింగ్ కేంద్రాల్ని అందుబాటులోకి తేవాలన్నది రాష్ట్ర ప్రభుత్వ ఆలోచన. వాటిలో ద్విచక్ర/ఆటోలకు సంబంధించినవి 306, కార్ల ఛార్జింగ్ సేవలకు 266, బస్సులు/ట్రక్కుల కోసం 5 ఛార్జింగ్ కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధంచేసింది.

ఇందుకోసం సుమారు రూ.62.94 కోట్లు ఖర్చవుతుందని అంచనా. కేంద్ర ప్రభుత్వ సబ్సిడీ రూ.39.79 కోట్లు పోను మిగిలిన రూ.23.15 కోట్లను భరించేలా ప్రాజెక్టును రూపొందించింది. ప్రాజెక్టు అమలు బాధ్యతను నెడ్‌క్యాప్‌నకు అప్పగించింది. ఈ క్రమంలో నెడ్ క్యాప్ ఎపిలో పిఎం - ఈ డ్రైవ్ కింద 444 ఇవి చార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు కోసం ప్రతిపాదనలు పంపింది.

పిఎంఇ డ్రైవ్ ప్రాజెక్టు కింద దేశవ్యాప్తంగా ఛార్జింగ్ నెట్‌వర్క్ కోసం రూ.2,000 కోట్లను కేంద్రం సబ్సిడీగా అందించనుంది. అందుకు అనుగుణంగా వివిధ రాష్ట్రాల నుంచి అందిన ప్రతిపాదనలను పరిశీలించి అనుమతులు ఇచ్చింది. ఛార్జింగ్ స్టేషన్ ఏర్పాటుకు అవసరమైన మౌలిక సదుపాయాలు, ఇవి సప్లై ఎక్విప్‌మెంట్‌కు చేసే ఖర్చులో నిబంధనల ప్రకారం సబ్సిడీ ఇవ్వనుంది. ఏ రాష్ట్రమైతే ముందుగా పూర్తిచేస్తుందో దానికే సబ్సిడీ అందేలా నిబంధనను విధించింది.

మూడు డిస్కంల పరిధిలో రాష్ట్ర/కేంద్ర ప్రభుత్వ కార్యాలయాల పరిధిలో ఛార్జింగ్ కేంద్రాల ఏర్పాటుకు అవకాశమున్న ప్రదేశాలు ముఖ్యమైన నగరాలు, జాతీయ రహదారుల వెంట ఉన్న ప్రభుత్వ భూముల్లో ఛార్జింగ్ స్టేషన్ల ఏర్పాటుకు అనువైన లొకేషన్లను అధికారులు పరిశీలించారు. 444 లొకేషన్లలో పిఎంఇ డ్రైవ్ కింద ఛార్జింగ్ స్టేషన్ల ఏర్పాటుకు వీలుగా భారీ పరిశ్రమల మంత్రిత్వ శాఖకు నెడ్‌క్యాప్ ప్రతిపాదన పంపింది. రాష్ట్రంలో ప్రాజెక్టు అమలుకు నోడల్ ఏజెన్సీగా బిహెచ్ఇఎల్‌ను కేంద్రం ఎంపిక చేసింది. నెడ్‌క్యాప్ పంపిన వాటిలో 244 లొకేషన్లలో ఫీజిబులిటీ ఎసెస్‌మెంట్‌ను ఆ సంస్థ నిర్వహించింది. పథకం మార్గదర్శకాల మేరకు స్పేస్, యాక్సెస్, విద్యుత్ కనెక్షన్ ఇచ్చే సదుపాయం, అదనపు సివిల్ పనులు, సైట్ విజిబులిటీ వంటి అంశాలను పరిశీలించి మొదటి దశలో 131 లొకేషన్లలో ఈవీ ఛార్జింగ్ స్టేషన్ల ఏర్పాటుకు కేంద్రం అనుమతించింది. అందుకు అనుగుణంగా రివైజ్డ్ ప్రతిపాదనలను నెడ్ క్యాప్ పంపింది. మిగిలిన 200 లొకేషన్లను రెండోదశలో పరిశీలించనున్నారు.

## అమరావతిలో భవనాల అనుమతి ఫీజుల్లో రాయితీ

**విజయవాడ,ఆగస్టు8,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో పర్యావరణహిత భవనాల నిర్మాణాన్ని ప్రోత్సహించేందుకు అభివృద్ధి, అనుమతి ఫీజుల్లో భారీ రాయితీలను ప్రభుత్వం ప్రకటించింది. ఇప్పటివరకు కేవలం బహుళ అంతస్తుల భవనాలకే పరిమితమైన ఈ రాయితీలను, ఇకపై చిన్న భవనాలు, సాధారణ వాణిజ్య, నివాస సముదాయాలకు కూడా వర్తింపజేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. పర్యావరణ పరిరక్షణ కోసం ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్, కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ సంయుక్తంగా విజయవాడలో నిర్వహించిన గ్రీన్ బిల్డింగ్ సదస్సులో వర్చువల్‌గా పాల్గొన్న రాష్ట్ర మున్సిపల్‌శాఖ మంత్రి పి.నారాయణ, ఆ శాఖ ముఖ్యకార్యదర్శి ఎస్. సురేష్‌కుమార్ ఈ విషయాలను వెల్లడించారు. హరిత భవనాల నిర్మాణానికి సంబంధించి ఐజీబీసీ ఇచ్చే రేటింగ్ ఆధారంగా ప్రభుత్వం డెవలప్‌మెంట్ ఫీజుల్లో రాయితీలు కల్పిస్తోందన్నారు. ప్లాటినం రేటింగ్ సాధించిన భవనాలకు 20 శాతం రాయితీ గోల్డ్ రేటింగ్ సాధించిన భవనాలకు 15 శాతం రాయితీ సిల్వర్ రేటింగ్ సాధించిన భవనాలకు 10శాతం రాయితీ ఇస్తున్నట్లు చెప్పారు. రాజధాని అమరావతిని అత్యుత్తమ గ్రీన్ సిటీగా తీర్చిదిద్దేందుకు సీఆర్‌డీఏ ప్రత్యేక ప్రణాళికలు రూపొందించిందని కమిషనర్ విజయరామరాజు తెలిపారు. కాలుష్య రహిత నగరంగా మార్చేందుకు రాజధానిలో ఏకంగా మూడు వేల కిలోమీటర్ల మేర వాకింగ్, సైక్లింగ్ ట్రాక్‌లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. 30 నుంచి 35 శాతం విస్తీర్ణాన్ని కేవలం జలాశయాలు, పచ్చదనం జోన్లకే కేటాయించారని చెప్పారు. ఐజీబీసీ అమరావతి చాప్టర్ ఏర్పాటు కోసం సీఆర్‌డీఏ ఇప్పటికే రాజధానిలో స్థలం కేటాయించిందని, అక్కడ ప్రపంచంలోనే అత్యుత్తమ గ్రీన్ బిల్డింగ్ నిర్మించి ఆదర్శంగా నిలవాలని సీఆర్‌డీఏ అధికారులు సూచించారు.

# బడుగుల ఎదుగుదలకు టిడిపి పునాది: మంత్రి సవిత


శనివారం మీడియాతో మాట్లాడుతున్న మంత్రి సవిత

**విజయవాడ,ఆగస్టు8,ప్రభాతవార్తప్రతినిధి:** బడుగు, బలహీన వర్గాలు అన్ని రంగాల్లో ఎదగడానికి తెలుగుదేశం పార్టీయే పునాది వేసిందని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో శనివారం ఆమె మీడియాతో మాట్లాడారు. కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఈ రెండేళ్లలోనే దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమం, అభివృద్ధి వేగవంతంగా సాగుతున్నాయన్నారు. వైసీపీ రెచ్చగొట్టే రాజకీయాలను బడుగువర్గాలు తిప్పికొట్టాలన్నారు. ముఖ్యమంత్రి దూరదృష్టి వల్లే నేడు దేశంలోనే అత్యధికంగా పరిశ్రమలు ఆంధ్రప్రదేశ్‌కు తరలివస్తున్నాయన్నారు. పరిశ్రమల ఏర్పాటుతో ఎక్కువగా లబ్ధి పొందేది బడుగు, బలహీన వర్గాల యువతేనని తెలిపారు. అధికారంలోకి రాగానే కూటమి ప్రభుత్వం పెట్టిన మొదటి సంతకం మెగా డీఎస్సీ పైనే. కుల మతాలకు అతీతంగా, పూర్తి పారదర్శకతతో నిర్వహించిన ఈ మెగా డీఎస్సీ ద్వారా వేలాది మంది బీసీ, నిరుపేద నిరుద్యోగులు ఉద్యోగాలు సాధించి లబ్ధి పొందారన్నారు. రాష్ట్ర భావితరాల భవిష్యత్తు బాగుండాలంటే, అలజడులు రేపే గొడ్డలి పార్టీ ని ప్రజలంతా కలిసి శాశ్వతంగా భూస్థాపితం చేయాలని మంత్రి సవిత పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా రాష్ట్రంలో సుపరిపాలనకు పెద్దపీట వేస్తూ ముందుకు సాగుతోందన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ, సంక్షేమంతో పాటు అభివృద్ధికి సమాన ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు. ప్రధాని నరేంద్ర మోడీ ఆశీస్సులతో, విజనరీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, దూరదృష్టి, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారన్నారు. అమరావతి రాజధాని, పోలవరం ప్రాజెక్టులు నిర్మిస్తూనే ఒకవైపు రైజింగ్ రాయలసీమ మరోవైపు ఉత్తరాంధ్ర అభివృద్ధి ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ముందుకెళ్తోందని మంత్రి సవిత తెలిపారు. జగన్ శ్రీకాకుళం పర్యటనలో వైసీపీ నేత చింత రవి ఏకంగా విధులు నిర్వహిస్తున్న ఒక మహిళా పోలీసుపైనే దౌర్జన్యానికి పాల్పడితే, మాజీ మంత్రి అంబటి రాంబాబు చట్టాన్ని గేలిచేస్తూ పోలీసులపై నిత్యమూ దాడికి దిగుతున్నారన్నాని మంత్రి సవిత మండిపడ్డారు.

## కార్మికుడి మరణంపై వరల్డ్ బ్యాంకు బృందం అసహనం
### విచారణకు ఇద్దరు అధికారులతో కమిటీ

**విజయవాడ,ఆగస్టు8,ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని అమరావతి పనుల్లో మట్టి పెళ్లలు విరిగిపడి కార్మికుడు మృతి చెందడంపై ప్రపంచ బ్యాంకు బృందం అసహనం వ్యక్తం చేసింది. పనుల్లో కార్మికుల రక్షణ కోసం ఒప్పందం ప్రకారం చర్యలు తీసుకోవడం లేదని తెలిపింది. ఇటీవల అమరావతి పనుల పరిశీలనకు వచ్చిన ప్రపంచ బ్యాంకు బృందం ముందుగా దొండపాడులోని ప్రమాద స్థలాన్ని పరిశీలించింది. అక్కడ లేఅవుట్ పనుల్లో మట్టి పెళ్లలు విరిగిపడి ఇటీవల యువ కార్మికుడు మృతి చెందాడు దీనిపై ప్రపంచ బ్యాంకు ఏర్పాటు చేసుకున్న స్వతంత్ర దర్యాప్తు సంస్థ నివేదిక పంపింది. దీనిపై అధికారులిచ్చిన వివరణకు సంతృప్తి చెందకపోవడంతోపాటు అక్కడి సమీక్ష సమయంలో కార్మికుల రక్షణకు ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారో చెప్పాలని పేర్కొంది. ఇప్పటి వరకూ సమర్పించిన నివేదికల ప్రకారం చూస్తే కార్మికుడి మరణం జరగకూడదని, అలా ఎందుకు జరిగిందో సమగ్ర నివేదిక ఇవ్వాలని కోరింది. పని ప్రదేశంలో కార్మికుల రక్షణకు నిధుల విడుదలకు సంబంధం ఉండటంతో ప్రభుత్వం వెంటనే కారణాలను అన్వేషించే పనిలో పడింది. ప్రపంచ బ్యాంకు నుండి తీసుకున్న అప్పునకు సంబంధించి విధించిన షరతుల్లో భాగంగా ఒప్పందం చేసుకున్న డిస్బర్స్మెంట్ లింక్డ్ ఇండికేషన్ (డిఎల్ఐ)లో ఈ అంశం కూడా ఉండటంతో ప్రపంచ బ్యాంకు ప్రతినిధులు దీన్ని సీరియస్‌గా తీసుకున్నట్లు తెలిసింది. దీంతో మొత్తం విచారణ కోసం ఎడిసిఎల్ చీఫ్ ఇంజినీరుతోపాటు మరో అధికారితో కలిపి ద్విసభ్య కమిటీని ఏర్పాటు చేసింది. వారం రోజుల్లో నివేదిక ఇవ్వాలని పేర్కొంది.



విజయవాడ- వాడపల్లి పర్యాటక బస్సును ప్రారంభిస్తున్న ఎపిటిడిసి జనరల్ మేనేజర్ టి.ఎస్.వి. నారాయణ

## విజయవాడ-వాడపల్లి ఒక రోజు టూర్ ప్యాకేజీ ప్రారంభం
### జండా ఊపి ప్రారంభించిన ఏపీటీడీసీ జనరల్ మేనేజర్ టి.ఎస్.వి. నారాయణ

**విజయవాడ.ఆగస్టు8,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ (ఏపీటీడీసీ) ఆధ్వ ర్యంలో విజయవాడ – వాడపల్లి పర్యాటక బస్సును శనివారం ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్ ఎదురుగా ఉన్న సెంట్రల్ రిజర్వేషన్ ఆఫీస్ కేంద్రం వద్ద ఏపీటీడీసీ జనరల్ మేనేజర్ టి.ఎస్.వి. నారాయణ లాంఛనంగా ప్రారంభించారు. భక్తులకు, పర్యాటకులకు అధునాతన సౌకర్యవంతమైన రవాణా, ఆహార వసతులతో ప్రణాళికాబద్ధమైన తీర్థయాత్ర అనుభవాన్ని అందించటంలో భాగంగా ప్యాకేజీని రూపకల్పన చేసినట్లు ఆయన అన్నారు. ప్రతీ శనివారం ఉదయం 4 గంటలకు ప్రారంభమై రాత్రి 7గంటలకు తిరిగి విజయవాడ చేరుకుంటుందన్నారు. ప్యాకేజీ ధరపెద్దలకు రూ.1,160/,పిల్లలకు రూ. 1,000/ గా నిర్ణయించినట్లు తెలిపారు. ప్రత్యేక యాత్రను సద్వినియోగం చేసుకోవాలనుకునే భక్తులు మరియు పర్యాటకులు సంబంధిత వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో గానీ, లేదా విజయవాడ బందర్ రోడ్, లెమన్ ట్రీ హోటల్ పక్కన ఉన్న సెంట్రల్ రిజర్వేషన్ ఆఫీస్ వద్ద నేరుగా సంప్రదించి తమ సీట్లను ముందుగానే బుక్ చేసుకోవాలని టి ఎస్ వి నారాయణ తెలిపారు.

## ఐఎఎస్ అధికారి మంజులే బాలాజీ దిగంబర్ బదలీ

**విజయవాడ.ఆగస్టు 8,ప్రభాతవార్తప్రతినిధి :** స్టేట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ (ఎస్ఐఆర్‌డి) అదనపు డైరెక్టర్‌గా పనిచేస్తున్న బాలాజీ దిగంబర్ బదలీ చేసింది. తక్షణమే ఉత్తర్వులు అమల్లోకి వస్తాయని ఏపీ సర్కార్ స్పష్టంచేసింది. తదుపరి పోస్టింగ్ కోసం జీఏడీకి రి పోర్ట్ చేయాలని ఆదేశించింది. ఎస్ఐఆర్‌డి అదనపు డైరెక్టర్ పోస్టుకు ఇన్‌చార్జి ఏర్పాట్లు చేయాలని ఈ మేరకు జీఓ ఆర్‌టీ నంబర్ 1540 జారీ చేసింది.

# ఉద్యోగుల సమస్యలు 15లోగా పరిష్కరించాలి
### లేకుంటే ఉద్యమమే: ఎపి జెఎసి అమరావతి అధ్యక్షుడు బొప్పరాజు వెంకటేశ్వర్లు



శనివారం మీడియా సమావేశంలో మాట్లాడుతున్న బొప్పరాజు వెంకటేశ్వర్లు, నాయకులు దామోదర్, పాండురంగరాజు, లక్ష్మి, విజయలక్ష్మి తదితరులు

**విజయవాడ, ఆగస్టు 8,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వానికి వచ్చే ఆదాయంలో 95 శాతం ఉద్యోగులకే సరిపోతోందని శ్వేతపత్రంలో ప్రభుత్వం చెప్పడం సరికాదని ఏపీ జేఏసీ అమరావతి అధ్యక్షుడు బొప్పరాజు వెంకటేశ్వర్లు అన్నారు. విజయవాడలోని రెవెన్యూ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో బొప్పరాజు వెంకటేశ్వర్లు, కన్వీనరు దామోదర్, అసోసియేట్ చైర్మన్ పాండురంగరాజు, మహిళా విభాగం చైర్‌పర్సన్, లక్ష్మి, సెక్రెటరీ జనరల్ విజయలక్ష్మి తదితరులు మాట్లాడారు. ఈ సందర్భంగా బొప్పరాజు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గత నెలలో జరిగిన చర్చల తర్వాత సానుకూల నిర్ణయం వస్తుందని భావిస్తున్న తరుణంలో ఇలాంటి ప్రచారం చేయడంపై ఉద్యోగులు ఆందోళన చెందుతున్నారని చెప్పారు. ప్రభుత్వం చెబుతున్న లెక్కలు వాస్తవ దూరంగా ఉన్నాయన్నారు. రాష్ట్ర ఆదాయంపై ఈ నెల నాలుగో తేదీన ప్రకటించిన శ్వేతపత్రం ఉద్యోగులను తీవ్ర విస్మయానికి గురిచేసిందన్నారు. పదవీ విరమణ పొందిన ఉద్యోగులు దాచుకున్న డబ్బులు ఇస్తూ ప్రభుత్వ ఖర్చు అంటూ పేర్కొనడాన్ని తప్పు పట్టారు. 2024 నుంచి పదవీ విరమణలు భారీగా పెరిగాయని ఇంతవరకు 41 వేల మందికి పైగా రిటైర్ అయ్యారని చెప్పారు. 2032 నాటికి లక్షా 33 వేల మంది రిటైర్ కాబోతున్నారని కొత్త నియామకాలు లేవని, ముగ్గురు చేయాల్సిన పనిని ఒక్క ఉద్యోగే చేస్తూ తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నారన్నారు. ఈనెల 15లోగా ఉద్యోగుల ఆర్థిక సమస్యలు పరిష్కరించకపోతే తీవ్ర ఉద్యమ కార్యాచరణ తథ్యమని ఏపీ జేఏసీ అమరావతి నేతలు స్పష్టం చేశారు. హెల్త్ కార్డులు ఆసుపత్రుల్లో పని చేయడం లేదు. 60 రోజుల్లో పరిష్కరిస్తామని స్వయంగా సీఎం చెప్పినా ఆచరణకు నోచుకోలేదు. సీనియర్ అధికారుల సేవలను ప్రభుత్వం కన్సల్టెంట్లుగా వాడుకోవడాన్ని తాము వ్యతిరేకించబోమని, కానీ వారిని ప్రమోషన్ పోస్టుల్లో కొనసాగించడం వల్ల కిందిస్థాయి ఉద్యోగులు పదోన్నతులు కోల్పోతున్నారన్నారు.

## మోక్షగుండం విశ్వేశ్వరయ్య జన్మదినాన్ని రాష్ట్ర పండుగగా ప్రకటించాలి

**విజయవాడ, ఆగస్టు8 ప్రభాతవార్త:** భారత రతన్న సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్యజన్మదినమైన సెప్టెంబర్ 15వ తేదీని రాష్ట్ర పండుగగా ప్రకటించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పంచాయతీరాజ్ ఇంజనీర్స్ అసోసియేషన్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ ఉద్యోగుల సమస్యలపైనా తక్షణమే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఆర్.శ్రీనివాసరావు అధ్యక్షతన విజయవాడలో శనివారం జరిగింది. అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ బి.డి. శ్రీనివాస్, గౌరవాధ్యక్షులు కనపర్తి సంగీతరావు, గౌరవ సలహాదారులు మురళీకృష్ణ నాయుడు, రాష్ట్ర కార్యవర్గం27 జిల్లాల కార్యవర్గ సభ్యులు ఈ సమావేశంలో పాల్గొని పలు అంశాలపై చర్చించి ఏకగ్రీవంగా ఆమోదించారు. పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖలో ఖాళీగా ఉన్న సుమారు 800 మంది సెక్షన్ అధికారులు పోస్టులనువెంటనే భర్తీ చేయాలని, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖలోసెక్షన్ ఆఫీసర్స్, సహాయక సిబ్బంది పోస్టులు ఖాళీగా ఉన్నందున, పని ఒత్తిడి అధికంగా ఉన్న కారణంగా 2200 మంది ఇంజనీరింగ్ అసిస్టెంట్లను పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖకు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. దీర్ఘకాలంగా పని చేస్తున్న సైట్ ఇంజనీర్లను రెగ్యులర్ చేయా లని విజ్ఞప్తి చేశారు. సెక్షన్ ఆఫీసర్లకు రవాణా భత్యంను మంజూరు చేయాలని ఈ సందర్భంగా వారు కోరారు.

## రైతులు కరవుతో అల్లాడుతుంటే, ప్రభుత్వం కబుర్లతో కాలక్షేపం: వైఎస్ షర్మిల



**విజయవాడ.ఆగస్టు8,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో కరవు పరిస్థితులు తాండవిస్తుంటే, ప్రభుత్వం రైతులను గాలికొదిలేసి రాజకీయాలు, పొగడ్త సభల్లో మునిగి తేలుతోందని ఏపీ పీసీసీ అధ్యక్షు రాలు వైఎస్ షర్మిల ఆరోపించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రులు నారా లోకేశ్, కింజరాపు అచ్చెన్నాయుడితో పాటు ప్రధాని నరేంద్ర మోదీని ట్యాగ్ చేస్తూ "ఎక్స్" వేదికగా ఆమె తీవ్ర స్థాయిలో ఆక్షేపించారు. రాష్ట్రంలో నెలకొన్న వర్షాభావ పరిస్థి తులను షర్మిల గణాంకాలతో సహా వివరించారు. జూలై చివరి నాటికి రాష్ట్రవ్యాప్తంగా సాధారణంతో పోలిస్తే 69 శాతం వర్షపాతం లోటు నమోదైందని తెలిపారు. జూన్ 1 నుంచి జూలై మధ్య వరకు 166.76 మి.మీ. వర్షం కురవాల్సి ఉండగా, కేవలం 86.51 మి.మీ. మాత్రమే నమోదైందని ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే మూడు నెలల్లో సైతం 40 శాతం లోటు వర్షపాతం నమోదయ్యే ప్రమాదం ఉందని, దీని ప్రభావం ప్రత్యక్షంగా 50 లక్షల ఎకరాలపై పడిందని అన్నారు. రాయలసీమ, ఉత్తరాంధ్ర, కోస్తా అనే తేడా లేకుండా అన్ని ప్రాంతాల్లో కరవు ఛాయలు అలుముకున్నాయని, ఎటు చూసినా బీడు భూములే కనిపిస్తున్నాయని ఆందోళన వెలిబుచ్చారు. ఈ క్లిష్ట పరిస్థితుల్లో ప్రభుత్వం బాధ్యతారాహిత్యంగా వ్యవహరి స్తోందని షర్మిల ఆరోపించారు. ఈ నేపథ్యంలో, రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం తక్షణమే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ ఏపీ కాంగ్రెస్ తరఫున పలు డిమాండ్లను ఆమె ప్రభుత్వం ముందు ఉంచారు.

# ఆదివాసీ సంఘాల ఏజెన్సీ బంద్ విజయవంతం



**పోలవరంజిల్లా ప్రతినిధి,ఆగస్టు 8 ప్రభాతవార్త:** ఏజెన్సీలో 100 శాతం ఉద్యోగాలు ఆదివాసులకే ఇవ్వాలని డిమాండ్ చేస్తూ శనివారం ఆదివాసీ సంఘాలు చేపట్టిన ఏజెన్సీ బంద్ విజయవంతం అయింది. ఏజెన్సీలోని అనేక జిల్లాలు, పట్టణాలు, మండల కేంద్రాలు, డివిజన్ కేంద్రాల్లో ఆదివాసి సంఘాల సంపూర్ణ బంద్‌ను నిర్వహించి వాహనాల రాకపోకలను అడ్డుకున్నారు. 1/70 చట్టం సవర్ణ కోరుతూ సుప్రీంకోర్టులో పిటిషన్ పై కౌంటర్ పిటిషన్ ప్రభుత్వం దాఖలు చేయాలని, ఎన్నికల సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఏజెన్సీ ప్రాంత ఆదివాసీలకు అధికారంలోకి వస్తే 100ఉద్యోగ రిజర్వేషన్ చట్టం చేస్తానని ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. పోలవరం జిల్లా కేంద్రం రంపచోడవరం, చింతూరు డివిజన్ కేంద్రంలో రాష్ట్ర ఏజెన్సీ బంద్ విజయవంతం అయ్యింది. ఏజెన్సీలో మారుమూల గ్రామాల నుండి పెద్దసంఖ్యలో ఆదివాసిలు రోడ్లపైకి వచ్చి ఆదివాసి చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ రిజర్వేషన్ హామీని అమలు చేయాలని, పోలవరం నిర్వాసితులకు పునరావాసం పరిహారం చెల్లించాలని, 1/70 చట్టం సవ రణ పిటిషన్ పై రాష్ట్ర ప్రభుత్వం ఇంప్లీట్ పిటిషన్ దా ఖలు చేయాలని డిమాండ్ చేశారు. ఏజెన్సీ ప్రాంతంలోని ఉన్న విలువైన ఖనిజ సంపద, సహజ వనరులు, ప్రభు త్వం కారు చౌకగా పెట్టుబడిదారులకు దోచి పెట్టాలని చూస్తున్నాయని, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఆదివాసి హక్కులు, చట్టాలు నిర్వీర్యం చేస్తుందని, రాజ్యాంగ బద్ధంగా 5వ, 6వ షెడ్యూల్ ప్రకారం ఆదివాసీలకు, ఏజెన్సీ ప్రాంతంలోని సర్వముఖ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం మరియు రాష్ట్ర గవర్నర్ ద్వారా రాష్ట్రపతి చట్టాలను రూపొందించి ఆదివాసీల అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు.

## మార్కాపురంలో మహిళపై కత్తితో దాడి



**మార్కాపురం టౌన్, ఆగస్టు 8, ప్రభాతవార్త :** మార్కాపురంలోని విజయ టాకీస్ సమీపంలోని బాసాని బజారులో ఓ మహిళపై యువకుడు కూరగాయలు తరిగే కత్తితో దాడి చేసిన ఘటన కలకలం రేపింది. జ్ఞాన దృష్టి నాగలక్ష్మి (40), భర్త రాము, ఇంట్లో వంట చేసుకుంటుండగా బైసాని మురళి (22) పసుపు కావాలంటూ వచ్చి కత్తితో ఆమెపై సుమారు ఎనిమిది సార్లు దాడి చేసినట్లు సమాచారం. నాగలక్ష్మి కేకలు వేయ దంతో స్థానికులు అక్కడికి చేరుకోగా మురళి అక్కడి నుంచి పరార య్యాడు. గాయపడిన నాగలక్ష్మిని స్థానికులు సమీపంలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతున్నారు. పోలీసులు కేసు నమోదు

# దేవుని పేరుపై తాత్సారం ఎందుకో!?

**తిరుమల,ఆగస్టు 8ప్రభాతవార్తప్రతినిధి:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా ఖ్యాతిచెందిన తిరుపతి-తిరుమల చేరుకునేందుకు ప్రధాన విమానాశ్రయం రేణి గుంటలోని తిరుపతి విమానాశ్రయంకు "శ్రీవేం కటేశ్వర"స్వామి పేరు పెట్టాలని ఏడాదిన్నర క్రిం దట టిటిడి బోర్డు ప్రతిపాదనలు ఇప్పటికీ అమ లుకునోచుకోలేదు. దేశ రాజధాని ఢిల్లీనుండేగాక హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం, ముంబై, బెంగుళూరు వంటి ప్రధాన నగరాల నుండి ప్రతి రోజూ పదిహేనువరకు విమానాలు తిరుప తికి ఉన్నాయి. ఈ విమానాలన్నీ కేంద్రప్రభుత్వ ఆధీనంలోని విమానయానశాఖ ఆధ్వర్యం లోనే నడుస్తున్నాయి. ప్రతిరోజూ వేలాదిమంది ప్రయా ణీకులు తిరుమలకు వస్తుండటం విశేషం. తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థమేగాక తిరుపతి చుట్టుపక్కల ప్రాం తాల్లో వివిధ రకాల వ్యాపారాలు, వాణిజ్య ఒప్పందాలు కుదుర్చు కునేందుకు హైదరాబాద్, ఢిల్లీ, బెంగుళూరుల నుండి కూడా వ్యాపారవేత్తలు తిరుపతికి వస్తు న్నారు. ఇలా తిరుమల పుణ్యక్షేత్ర ప్రాధాన్యతతో తిరుపతికి ఎయిర్ ఇండియా సంస్థతో బాటు పలు ప్రైవేట్ సంస్థలు విమానాలను నడుపుతున్నాయి. ఇక్కడకు నిత్యం విమానాల్లో విచ్చేస్తున్న యా త్రికుల సంఖ్య కూడా రెట్టింపయిందనేది విమా నాశ్రయ వర్గాల సమాచారం. ఈ నేపథ్యంలో రేణిగుంటలోని తిరుపతి విమానాశ్రయంకు "శ్రీవేంకటేశ్వర"విమానాశ్రయంగా నామకరణం (పేరు మార్చాలని)చేయాలని 2025 జూన్‌లో టిటిడి ధర్మకర్తలమండలి నిర్ణయించి కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపింది. రాష్ట్రప్రభుత్వం ద్వారా కేంద్రానికి ఈ సిఫార్సులు చేశారు. అయితే ఇప్పటి వరకు ఆ ప్రతిపాదనలు అమలుకు నోచుకోలేదు. కేంద్రవిమానయానశాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడు ఆంధ్రప్రదేశ్‌నుండి ప్రాతినిధ్యం వహిస్తున్నా పేరుమార్పుపై మాత్రం గెజిట్ రూపొందించలేకపోతున్నారనే అసహనం రాష్ట్రప్రజల్లో ముఖ్యంగా శ్రీవారి భక్తుల్లో వ్యక్తమ వుతోంది.

# తిరుమల సమాచారం



## వెంకన్న సర్వదర్శనానికి 24గంటలు

**తిరుమల,ఆగస్టు 8ప్రభాతవార్తప్రతినిధి:** వరుససెలవులు.. వారాంతం కలసి రావ డంతో దేశం నలుమూలల నుండి భక్తులు శ్రీవేంకటేశ్వర స్వామి దర్శనార్థం తిరుమలకు చేరుకోవడంతో కొండ కిటకిటలాడుతోంది. వారాంతం వరుసగా రెండవశని, ఆదివారాలు తెలంగాణాలో సోమవారం కూడా సెలవు రావడంతో శనివారం ఉదయం 6గంటలకే తిరుమలలో భక్తులు పోటెత్తారు. ఉదయానికే తిరుమలలో వైకుంఠం-2 క్యూకాంప్లెక్స్ నిండిపోయి భక్తుల క్యూలైన్లు ఆలయం వెలుపల శిలాతోరణం వరకు చేరాయి. వేలాదిమంది వెలుపల క్యూలైన్లలో బారులుతీరి నిలబడ్డారు. ఉదయం 6గంటల సమయానికి సాధారణ సర్వదర్శనం కోసం 24గంటలు సమయం పడుతోంది. వెలుపల క్యూలైన్లలో ఉన్న భక్తులకు మరో 10గంటలు అదనపు సమయం దర్శనానికి పట్టవచ్చు. టిటిడి అధికారులు ముందస్తుగా అన్ని ఏర్పాట్లు సిద్ధంచేసి శ్రీవారి సేవకులతో భక్తులకు నిరంతరాయంగా సేవలందిస్తున్నారు. వారాంతం ఆపై తమతమ మొక్కుబడులు తీర్చుకునేందుకు సామాన్యభక్తులు పెద్ద సంఖ్యలో ఏడుకొండలకు చేరుకుంటున్నారు. భక్తజనంతో నిజంగానే కలియుగవైకుంఠం భక్తజనసంద్రంగా మారింది. వైకుంఠం కంపార్టుమెంట్లలో ఉన్న భక్తులకు అన్నప్రసాదాలు, పాలు, మజ్జిగ పంపిణీ చేస్తున్నారు. శనివారం సాయంత్రం వరకు 47వేలమంది భక్తులకు మహాలఘు దర్శనం చేయించారు. ఇంకా 25వేలమంది భక్తులు అర్ధరాత్రివరకు దర్శనం చేసుకునే వీలుందని టిటిడి వర్గాలు తెలిపాయి. శుక్రవారం రాత్రివరకు 75,533మంది భక్తులకు మహాలఘులో దర్శనం చేయించారు.



## బ్రహ్మోత్సవాలకు ముందస్తు భద్రతా ఏర్పాట్లు
### సెప్టెంబర్ 19న గరుడసేవకు భక్తులకు సాఫీగా మార్గాలు

**తిరుమల,ఆగస్టు 8ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవారి బ్రహ్మోత్స వాలను దృష్టిలో ఉంచుకుని తిరుమలలో భక్తుల భద్రత, రద్దీ నియంత్రణ, ట్రాఫిక్ నిర్వహణ బందోబస్తు ఏర్పాట్లను ముందస్తుగా పటిష్టం చేసుకుంటున్నారు. తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు ఆదేశాల మేరకు తిరుమల డీఎస్పీ కె.విజయశేఖర్, వివిఎస్ఒ అల్లం సురేంద్ర, తిరుమల పోలీసు అధికారులు, విజిలెన్స్ సెక్యూరిటీ అధికారులు శనివారం మధ్యాహ్నం తిరుమలలో కీలక ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. బ్రహ్మోత్స వాల్లో ప్రధానంగా సెప్టెంబర్ 19న జరిగే గరుడసేవ రోజున భక్తుల రద్దీ అధికంగా ఉండే అవకాశం ఉన్న నేపథ్యంలో భక్తుల రాకపోకలు సజావుగా సాగడంతో బాటు, అవసరమైన సమయంలో భక్తులను సురక్షి తంగా బయటకు తరలించే విధంగా నిష్క్రమణ ప్రణాళికపై ప్రధానంగా చర్చించారు. ఇందులో లేపాక్షి కూడలి, ఎస్వీ షాపింగ్ కాంప్లెక్స్, ఎస్ఎంసి, సుపథం, రాగిమానుకూడలి ప్రాంతాలను పరిశీలించారు. ఆయా ప్రాంతాల్లో భక్తుల రద్దీనియంత్రణ, రాకపోకల నిర్వహణ, బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణ అత్యవసర పరిస్థితుల్లో చేపట్టాల్సి న చర్యలపై క్షేత్రస్థాయిలో సమీక్షి ంచారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా రద్దీ నిర్వహణ, ట్రాఫిక్ నియంత్రణ, బందోబస్తు మరియు అత్యవసర పరిస్థితుల నిర్వహణపై సమగ్ర



## వైభవంగా కోదండరాముని పవిత్రోత్సవాలు

**తిరుమల,ఆగస్టు 8ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి ఆధ్వర్యంలోని తిరుపతి కోదండరామస్వామి ఆలయంలో పవిత్రోత్స వాలు శనివారం శాస్త్రోక్తంగా ప్రారంభమయ్యాయి. ఏడాది పొడవునా ఆలయంలో నిర్వహించే నిత్య కైంకర్యాలు, అర్చనలు, ఉత్సవాల్లో తెలియక జరిగే దోషాల నివృత్తికి, ఆలయ పవిత్రతను పరిరక్షి ంచేందుకు ఆగమశాస్త్రం ప్రకారం పవిత్రోత్స వాలను నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. పవిత్రోత్స వాల్లో భాగంగా ఉదయం సీతారామ సమేత లక్ష్మణస్వామి ఉత్సవమూర్తులను విమాన ప్రదక్షి ణగా యాగశాలకు వేంచేపు చేశారు. అనంతరం యాగశాలలో స్నపనతిరుమంజనం వేడుకగా నిర్వహించారు. పాలు, పెరుగు, తేనె, చందనం, పసుపు, కొబ్బ రినీళ్లతో స్వామి, అమ్మవారి ఉత్సవమూర్తులకు పవిత్ర అభిషేకం నిర్వహిం చారు. అనంతరం శాత్తుమొర, ఆస్థానం కార్యక్రమాలు చేపట్టారు. సాయంత్రం సీతారామలక్ష్మణులు బంగారు తిరుచ్చిపై ఆలయ మాడవీధుల్లో విహరించి భక్తులకు దర్శనమిచ్చారు. స్వామివారి మంగళ విహారాన్ని భక్తులు భక్తిపారవశ్యంతో తిలకించారు. శనివారం రాత్రి పవిత్ర ప్రతిష్ఠ, శయనాధివాసం తదితర వైదిక కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. నేడు ఉదయం పవిత్ర సమర్పణ, సాయంత్రం యాగశాలలో ప్రత్యేక వైదిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఇఒ బి. నాగరత్న, సూపరింటెండెంట్ కె. శ్రీనివాసులు రెడ్డి, ఆలయ ఇన్‌స్పెక్టర్ సురేష్ బాబు, ఆలయ అర్చకులు,

pnb Housing Finance Limited
Ghar ki Baat
అనుబంధం-IV-A - స్థిరాస్తి/లు యొక్క ఇ-వేలం విక్రయ ప్రకటన
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 యందు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 యొక్క నిబంధన 8(6)కు పలనాటుతో చదువబడే దాని క్రింద స్థిరాస్తుల యొక్క విక్రయం కొరకు ఇ-వేలం-విక్రయ ప్రకటన
నమోదిత కార్యాలయం: 9వ అంతస్తు, అంతరిక్ష్ భవన్, 22 కస్తూర్బా గాంధీ మార్గ్, న్యూఢిల్లీ-110001. ఫోన్: 011-23357171, 23357172, 23705414, వెబ్: www.pnbhousing.com
బ్రాంచ్ చిరునామా : 1వ అంతస్తు, డోర్ నం. 5-87-92 లక్ష్మీపురం మెయిన్ రోడ్, గుంటూరు - 522007, ఆంధ్రప్రదేశ్
[illegible] M/s. PNB హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ [illegible] "ఏది ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా ఏది ఎలా ఉన్నది అక్కడ ఏది ఉంటే అది అలా" [illegible] www.pnbhousing.com [illegible]

| రుణం నెం./రుణగ్రహీత పేరు/ సహ-రుణగ్రహీత/ హామీదారు/ చట్టబద్ధ వారసులు (A) | డిమాండ్ మొత్తం & తేదీ (B) | స్వాధీన స్వభావం (C) | తనఖాపెట్టబడిన ఆస్తుల వివరణ (D) | రిజర్వు ధర (RP) (E) | ధరావత్తు (RP లో 10%) (F) | బిడ్ సమర్పణకు చివరి తేదీ (G) | బిడ్ పెంపుదల (H) | ఇ-వేలం తేదీ మరియు సమయం (I) | [illegible] (J) | [illegible] (K) |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| HOU/GNTR/1024/1321936 రామయ్య నూతలపాటి / [illegible] సునీత, B.O: గుంటూరు | రూ. 4916014.00 07.07.25 నాటికి | భౌతికంగా | D.No.417/D, పాత డోర్ నం.7-6-351-42, రెవెన్యూ వార్డ్ నం.20, డోర్ నం.లు 7-6-368 మరియు 37-173/1, పాత Asst నం.లు 46149/1 మరియు 46148/2, ప్రస్తుత Asst నం.లు 1021051965 మరియు 1021051966, రాజీవ్‌గాంధీ నగర్, 2వ సందు, రెడ్డిపాలెం రోడ్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522002 | రూ. 4455000 | రూ. 445500 | 27.08.26 | రూ. 10000 | 18.08.26 ఉ.11.00 గం. [illegible] | 28.08.26 మ.02.00 గం. [illegible] | "లేవు/ తెలియవు |
| HOU/GNTR/1224/1337733 గాలి శ్రీనివాసులు / గాలి నాగలక్ష్మి, B.O: గుంటూరు | రూ. 8506568.00 06.10.25 నాటికి | భౌతికంగా | ప్లాట్ నం.9, డోర్ నం.8-153, Asst నం.4351, చెబ్రోలు, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522212, గుంటూరు | రూ. 8444000 | రూ. 844400 | 27.08.26 | రూ. 20000 | 18.08.26 ఉ.11.00 గం. [illegible] | 28.08.26 మ.02.00 గం. [illegible] | "లేవు/ తెలియవు |

[illegible] PNBHFL [illegible] M/s. Foreclosureindia.com [illegible] info@bankauctions.in [illegible]
ప్రదేశం : గుంటూరు, తేది: 08.08.2026
సం/- అధీకృత అధికారి, PNB హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

9-8pg4_9-8pg4.qxd 08/Aug/26 10:07 PM Page 1



# అభివృద్ధికి ముఖద్వారం భోగాపురం విమానాశ్రయం

**విజయకుమార్ ఘంటా**

ఒక్కొక్కటిగా కలలు సాకారం అవుతుంటే, ఆ ఆనందం అనిర్వచనీయం .రాజధానితో సహా ఆంధ్రప్రదేశ్ నుంచి తెలంగాణా వేరుపడితే, అంతుచిక్కని అంతర్మథనం. ఈ రాష్ట్రానికంటూ ఒక రాజధాని ఉండదా అనే ఓ ప్రవల్లిక ప్రతి ఆంధ్రుని మోమున నిలిచిన క్షణంలో అమరావతి రాజధానిగా సాక్షాత్కరించింది. రాష్ట్రం నుంచి తెలంగాణా వేర్పాటయిన తరువాత హైదారాబాదే ఉమ్మడి రాజధాననుకున్నా, అప్పటి చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం అమరావతి పేరిట కృష్ణాతీరంలో సుందర రాజధానిని నిర్మించుకుందామనే తలంపుకు ప్రాణం పోసింది. 2016 నాటికి ఏపీ రాజధానిగా అమరావతి ప్రకటితమైనప్పటికి సచివాలయం,అసెంబ్లీ భవనాలు,హైకోర్టు భవనాలన్ని తాత్కాలికంగా నిర్మితమయ్యాయి. 30వేలఎకరాల్లో రాజధాని నిర్మాణ ప్రతిపాదనలను చట్టసభలు అంగీకరించాయి. సుందరనగరం రాజధానిని నిర్మించాలనే ప్రయత్నం జరిగింది. కొన్ని భవనాలు నిర్మితమయ్యాయి. 2019-24 మధ్య అమరావతి రాజధాని నిర్మాణం వెనుకబడింది. మూడు రాజధానుల ప్రతిపాదనలో అమరావతి పేరుకే రాజధాని అయింది. అమరావతి కోసం దగ్గర,దగ్గర మూడేళ్ళ పోరాట మహిళలు,రైతులు సాగించారు.ఈ దశలో కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో అధికారంలోకి వచ్చింది. వస్తూనే అమరావతిని అంతర్జాతీయ నగరం చేస్తామనే ప్రతిజ్ఞ చేసింది. చూస్తుండగానే కూటమి ప్రభుత్వ పాలన రెండేళ్ళలో ఎన్నో మైలురాళ్ళు దాటింది. అమరావతి క్రమక్రమంగా అభివృద్ధి పథంలోకి అడుగుపెట్టి, వెనక్కి తిరగకుండా ముందుకు సాగుతుంది.రూ.లక్షల కోట్లు పెట్టుబడులు రాజధానికి వచ్చి చేరుతున్నాయి.నగరం ఇప్పుడు అంతర్జాతీయ స్థాయిలో ఎదుగుతుంది. ఈ క్రమంలో ఆంధ్రప్రదేశ్‌కు ముఖద్వారంగా భోగాపురంలోని అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మితమైంది. ఇటీవలే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేసుకుని,జాతీయ.అంతర్జాతీయ సర్వీసులకు సిద్ధమైంది. రాష్ట్ర విభజన తర్వాత ప్రారంభమైన తొలి అతి పెద్ద అంతర్జాతీయ విమానాశ్రయంగా ఖ్యాతికెక్కింది. ఉత్తరాంధ్ర ప్రాంత అభివృద్ధి ముఖచిత్రాన్ని మార్చటంలో ఇది కీలకమైన ముందడుగుగా ఏపీ ప్రభుత్వం ఈవిమానాశ్రయ ప్రారంభ సమయంలో ప్రకటించింది. ఈమాటలకు బలం చేకూరుస్తూఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి, స్వర్ణాంధ్ర విజన్ సాకారానికి భోగాపురం విమానాశ్రయ ప్రారంభం అత్యంత కీలకమైన రోజు అని ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. భోగాపురం అంతర్జాతీయ



విమానాశ్రయం ప్రారంభోత్సవంతో పాటు రాష్ట్రంలో మొత్తంగా రూ.18వేల కోట్ల విలువైన వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామని ఆయన ప్రకటించారు. ఇదంతా యాధృచ్చికం కాదు, దార్శనీక దృక్పథ వచనం,దాంతో నవ్యాంధ్ర రెండేళ్ళ అభివృద్ధి కార్యచరణానికి ప్రాణవాయువు చిక్కినట్లయింది. ఉత్తరాంధ్ర యువత ప్రగతికి ఈ సరికొత్త ఎయిర్ పోర్టు ఒక రన్‌వేలా, లాంచ్ ప్యాడ్‌లా పని చేస్తుందని ప్రధాని వ్యాఖ్యానించారు. స్వర్ణాంధ్రతో పాటు వికసిత్ భారత్ సంకల్పాన్ని నెరవేర్చే లక్ష్యంతోనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల డబుల్ ఇంజిన్ సర్కార్ రాత్రింబవళ్ల శ్రమిస్తోందని వెల్లడించారు. గిరిజనుల హక్కుల కోసం ప్రాణాలర్పించిన విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు నడయాడిన నేలపై ఆయన పేరుతోనే ఈ విమానాశ్రయాన్ని ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. పరిశ్రమల ద్వారా పెట్టుబడులు పెరగడం, తద్వారా ఉత్పత్తి, ఎగుమతులు పెరిగి యువతకు ఉపాధి లభించడమే ఎన్డీఏ ప్రభుత్వ ఏకైక లక్ష్యమని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ స్పష్టం చేశారు. పెట్టుబడుల ద్వారా ప్రజల జీవితాలను మార్చడమే ధ్యేయంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ప్రణాళికలు అమలు చేస్తున్నాయని వివరించారు. చంద్రబాబు సారధ్యంలో ఏపీనిర్దేశిత అభివృద్ధి గమ్యాన్ని చేరుకుందని ప్రధాని వ్యాఖ్యానించారు. ఏపీలో ప్రారంభించుకున్న ప్రాజెక్టులన్నీ రాష్ట్రాన్ని ప్రగతిపథంలో నిలిపి,స్వర్ణాంధ్ర వికసిత్ భారత్ సంకల్పాన్ని వంద శాతం నెరవేరుస్తాయని ప్రధాని మోడీ భరోసాఇచ్చారు. దేశంలో అత్యంతఆధునీకంగా ప్రైవేటు రంగ సంస్థ జీఎంఆర్ భాగస్వామ్యంతో నిర్మించిన ఈ ఎయిర్‌పోర్టు దేశంలోనే అత్యంత ఆధునీక వసతులతో నిలిచింది. ఇది శరవేగంతో స్వరాంధ్ర విజన్ 2047 సీఎం చంద్రబాబు నేతృత్వంలో సాగుతున్న ప్రగతికి నిదర్శనంగా చెప్పాలి. ఇప్పుడు ఈ విమానాశ్రయం పర్యాటక,పారిశ్రామిక, ఆర్థిక రంగాల్లో ప్రగతికి కేంద్రబిందువుగా నిలవనుంది.ఈ విమానాశ్రయానికి ఎవరు పునాది వేసారు.ఎవ్వరు నిర్మాణ కార్యచరణలో పెట్టారనే అంశాన్ని పక్కన పెడితే కూటమి అధికారం చేపట్టిన తర్వాత ప్రత్యేక శ్రద్ధ చూపించి శరవేగంగా విమానాశ్రయ పనులు పూర్తిచేయించింది. ఇందుకు సీఎం చంద్రబాబు మార్గదర్శనంలో రాష్ట్రానికి చెందిన కేంద్ర విమానయానశాఖ మంత్రి కింజరపు రామ్మోహననాయుడు కృషి ఉంది.రాష్ట్రమానవ వనరుల శాఖామంత్రి నారాలోకేష్‌దౌత్యం, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సహకారం ఉంది. అంతర్జాతీయ ప్రమాణాలు, అత్యాధునిక, సాంకేతికత, అత్యుత్తమ స్థాయి మౌలిక వసతులతో నిర్మితమైన ఈ విమానాశ్రయాన్ని గతవారం ఆరంభంలో ప్రధాని నరేంద్ర మోడీ ప్రారంభించి జాతికి అంకితంచేసారు.సముద్ర తీరానికి సమీపంలో ఉండటంతో ఎగిరే చేప ఆకృతిలో విమానాశ్రయాన్ని నిర్మించారు. టెర్మినల్ సీలింగ్ సంప్రదాయ ముగ్గులు, నాదస్వరం థీమ్‌తో రూపొందించారు.జీఎంఆర్ సంస్థ ప్రత్యేక శ్రద్ధతో ఆంధ్రప్రదేశ్ సంస్కృతి, సంప్రదాయాలు,కళలు ఉట్టిపడేలా విమానాశ్రయాన్ని తీర్చిదిద్దింది.స్వాగత ద్వారంవద్ద భారీ ఏటికొప్పాక బొమ్మను పెట్టారు. విమానాశ్రయం లోపల రాష్ట్ర చారిత్రక వైభవం చాటేలా తోలు బొమ్మలాట,బొబ్బిలి వీణ, భౌగోళికవారసత్వం తెలియజెప్పేలా బంగినపల్లి మామిడి లాంటి చిత్రాలు ఆకట్టుకునేలా తీర్చిదిద్దారు.ఉత్తరాంధ్ర వైభవం చాటేలా తప్పెటగుళ్ళు, విజయనగరం రాజవంశీయుల కోట, అరసవల్లి సూర్యనారాయణస్వామి,శ్రీ ముఖలింగం, శ్రీకూర్మం, సింహాచలం, కనక మహాలక్ష్మి దేవస్థానం, థింసా నృత్యంవంటి కళారూపాలను టెర్మినల్ భవనం గోడలపై అలంకరించారు. ఈ ఎయిర్‌పోర్టు నిర్మాణ వ్యయం రూ.4,750కోట్లు అయినట్లు ప్రభుత్వం ప్రకటించింది. విస్తీర్ణంగా చూస్తే 2,203 ఎకరాలు ఉంది. గంటకు 275 కి.మీ. వేగం తో వీచే గాలులను తట్టుకునేలా విమానాశ్రయం నిర్మాణం జరిగింది. ప్రయాణీకులు ఇబ్బంది పడకుండా చెక్‌ఇన్‌కౌంటర్లు 40 ఏర్పాటు చేసారు. ఇమిగ్రేషన్ కేంద్రాలు 10ఏర్పాటు చేసారు.బ్యాగేజ్ బెల్ట్‌లు డొమెస్టిక్ 5, ఇంటర్నేషనల్ 2 సెల్ఫ్ చెక్‌ఇన్‌లు, బ్యాగేజ్ రీక్లెయిమ్ సదుపాయాలు, ప్రయాణికుల సామర్థ్యం తొలి దశలో ఏడాదికి 60 లక్షలు,రెండోదశలో 1.20కోట్లు,మూడో దశలో1.80కోట్లమంది అనేది అంచనాగాఉంది. కమర్షియల్ హబ్, హోటళ్లు,ఎంటర్ టైన్‌మెంట్ జోన్లతో జీఎంఆర్ ఏరో సిటీని అభివృద్ధి చేస్తోంది. ఎయిర్ బస్, బోయింగ్ వంటి భారీ విమానాలు కూడా సులువుగా ల్యాండయ్యేలా 3.8కిలోమీటర్ల పొడవు,45మీటర్ల వెడల్పున రెండు రన్‌వేలు, ఫార్మా,ఆక్వా,సముద్ర సంపద ఎగుమతుల తో పారిశ్రామికాభివృద్ధికి దోహదపడేలా 5వేల చదరపు మీటర్ల విస్తీర్ణంలో 25వేల టన్నుల సరకు రవాణా సామర్థ్యంతో కార్గో టెర్మినల్, లాజిస్టిక్ జోన్. రెండు అంతస్తుల్లో 79వేల చ.మీ విస్తీర్ణంలో ప్రయాణికుల టెర్మినల్ భవనం. కేంద్రీకృత డిజైన్, సులభతరమైన చెక్‌ఇన్,సహజకాంతి, సౌకర్యవంతమైనప్రయాణానికి ప్రపంచ స్థాయి వసతులు, 55 మీటర్ల ఎత్తులో 11 వేల చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఏటీసీ టవర్. 360 డిగ్రీల్లో ఏరో డ్రమ్ విమాన సమాచార సేవలు,25 ఎకరాల్లో విమానాల నిర్వహణ, మరమ్మతుల ఓవర్‌హాల్ (ఎంఆర్‌వో). యాప్రాన్లు, విమానాలు కదిగే ప్రదేశాలు, ఎయిర్‌సైడ్,ల్యాండ్ సైడ్ సర్క్యులేషన్, హ్యాంగర్లు, ఇంజిన్ రన్‌అప్ వేలు, నైపుణ్యాభివృద్ధి ప్రోత్సాహానికి, ప్రాంతీయ ఆర్థిక వృద్ధి వేగవంతానికి జీఎంఆర్ ఏవియేషన్ యూనివర్సిటీ, ఏరో సిటీతో సమీకృత పర్యావరణ వ్యవస్థ భోగాపురం లోహవిహంగ

ప్రత్యక్షంగా 15 వేల మందికి, ఉత్తరాంధ్ర వ్యాప్తంగా పరోక్షంగా 5.85లక్షల మందికి ఉపాధి అవకాశాలు అందుబాటులోకి వస్తున్నాయి. అనుహ్యంగా పర్యాటకులను ఆకర్షించే దిశలో మన్యం వేదిక విప్లవ పంథాలో స్వాతంత్ర్య సమరం చేసిన యోధుడు అల్లూరి సీతారామరాజు విగ్రహం ఇక్కడభారీ ఎత్తులో ఆకర్షణీయం కానున్నది. ఎగిరే పక్షి ఆకారంలో సముద్రం, పచ్చని కొండల మధ్య నిర్మించిన భోగాపురం ఎయిర్‌పోర్టు ప్రయాణికులకు సరికొత్త అనుభూతిని పంచుతుందని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. పోలవరం, రైల్వేజోన్, విశాఖ ఉక్కును కాపాడిన వ్యక్తి మోడీ అని అన్నారు. ప్రధాని సహకారంతో ఉత్తరాంధ్రలో 189 ప్రాజెక్టులకు పెట్టుబడులు రాబోతున్నాయన్నారు. రూ.2,784 కోట్లతో 8ప్రధాన సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. 60 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న నేరేడి బ్యారేజ్ కలను నిజం చేస్తామని, ఈ నెల 14న గోదావరి జలాలను ఉత్తరాంధ్రలోని అనకాపల్లికి తీసుకొస్తామని, గోదావరి, వంశధార అనుసంధాన బాధ్యత తమదేనని స్పష్టం చేశారు.పీఎం మోడీ రాజధాని అమరావతికి నిధులు ఇచ్చిఅండగా నిలబడ్డారన్నారు.2028నాటికి అమరావతి మొదటి దశ పనులన్నీ పూర్తిచేసి ప్రధాని చేతుల మీదుగా ప్రారంభిస్తామని సీఎం చంద్రబాబు పునరుద్ఘాటించారు భోగాపురంవిమానాశ్రయం రేపటి ఆంధ్రప్రదేశ్ స్ఫూర్తిగానే నిలుస్తోంది. రాష్ట్రంలో అన్నిప్రాంతాలను సమాంతరంతీర్చిదిద్దాలనే స్వప్నం నిజం కానున్నదనే ఆశలు చిగిరిస్తున్నాయి.త్వరలోఅమరావతిలో 47అంతస్తులట్విన్‌టవర్స్ నిర్మాణానికి ఆమోదంలభించింది.ట్విన్ టవర్స్‌లో కార్పొరేట్, క్వాంటమ్ సంస్థలకు అవకాశం ఇచ్చేందుకు నిర్ణయం ప్రభుత్వం తీసుకుంది.రాజధానికి కీలకమైనస్పీడ్ యార్సిస్ రోడ్డునిర్మాణం పూర్తయింది.ఈదారి ఇప్పుడు రాజధానిలోకి సునాయాసప్రయాణానికి అనువుకానున్నది. రాష్ట్రంప్రగతి పథం వైపు దృఢసంకల్పంతో ముందుకు వెళ్తుంది.

# బండ్లు.. ఓడలు!

బీహార్

**ఎ.వి.వి ప్రసాద్**

ఓడలు బండ్లు, బండ్లు ఓడలు అవుతాయంటారు. రాజకీయాలలో అది మరింత సహజం. అందుకు బీహార్‌లోని బాంకీపూర్ నియోజకవర్గమే తాజా ఉదాహరణ. దాదాపు మూడు దశాబ్దాలుగా ఈ సెగ్మెంట్ బిజెపికి కంచుకోట. ప్రస్తుతం ఆ పార్టీకి జాతీయ అధ్యక్షుడుగా ఉన్న నితీన్ నబీన్ ఇదే నియోజకవర్గం నుంచి వరుసగా ఐదు మార్లు గెలుపొందుతూ వచ్చారు. తొమ్మిది నెలల క్రితం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కూడా దాదాపు 50వేల మెజారిటీతోఘవిజయం సాధించారు. తర్వాత ఆయన జాతీయ రాజకీయాల్లోకి అధిరోహించడం, రాజ్యసభకు ఎన్నిక కావడంతో ఆ స్థానానికి ఉపఎన్నిక అవసరమైంది. యధా ప్రకారం ఈ ఎన్నికలో కూడా విజయం తనకే అనుకొంది బిజెపి. అయితే ఈసారి పరిస్థితి తారుమారయింది. అక్కడి నుంచి అనూహ్యంగా జన్ సురాజ్ పార్టీ అధినేత అయిన ప్రశాంత్ కిశోర్ (పికె )19 వేలు పైగా మెజారిటీతో విజయం సాధించారు. అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు దృష్టిలో ఉంచుకుని చూస్తే అయన గెలుస్తారని ఎవరూ చెప్పలేరు. వివిధ వర్గాల్లో నితిన్‌కు గల పట్టు సామాన్యమేమీ కాదు. ఆయన నియోజకవర్గంలో గెలవడం చాలా కష్టమని పికెకు కూడా తెలుసు. అయినా ఓ రాయి వేసి చూద్దామని అక్కడి నుంచే పోటీ చేశారు. స్థానబలం అధికంగా ఉన్న బిజెపి అలవోకగా విజయాన్ని వరించగలదనే అంతా అనుకున్నారు. పికె జన్ సురాజ్ పార్టీకి అసెంబ్లీ ఎన్నికల్లో వచ్చింది 3 శాతం ఓట్లు మాత్రమే. అంత తక్కువ ఓట్లున్న పార్టీకి గెలుపు అనేది సాధారణంగా కలే అవుతుంది. కానీ పికె ఉప ఎన్నికల్లో సంచలన విజయం సాధించి కొత్త రికార్డు సృష్టించారు. బిజెపి,జన్ సురాజ్ రెండు పార్టీల్లోను ఓడలు బండ్లు, బండ్లు ఓడలు అయ్యాయి. కేవలం తొమ్మిది నెలల్లోనే. ఇది బిజెపికి పరాజయమా?జన్ సురాజ్ విజయమా? అని ప్రశ్నిస్తే సమాధానం ఒక్కటే అయినా, విశ్లేషణలు భిన్నంగా ఉంటాయి. పికె కు రాజకీయ వ్యూహ కర్తగా ఇప్పటికే చాలా పేరుంది.డిజిటల్ మీడియా ఆయుధంతో ఆయన తన చిత్ర విచిత్రమైన రాజకీయ వ్యూహాలను నేతలకు అందిస్తూంటారు. బిజెపి, జెడియు, కాంగ్రెస్, ఆప్, టిఎంసి, డిఎంకె, వైఎస్సార్సీ వంటి పలు ప్రధాన పార్టీలు ఆయన ఖాతాదారులే. నరేంద్ర మోడీ గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడుతన వ్యూహరచనతో పాప్యులర్ అయిన పికె తర్వాత నితీశ్ కుమార్ బీహార్ సీఎంగా విజయాలు సాధించడానికి, తమిళనాట డిఎంకె అధికారంలోకి రావడానికి చాలా కృషి చేశారు. చివరికి రాజకీయ మేధావిగా భావించే మమతా బెనర్జీ కూడా పికె వ్యూహాలనే పలుమార్లు అనుసరించారు. వ్యూహకర్తగా విజయాలనే గాక అనేక వైఫల్యాలు కూడా ఆయన చవిచూశారు. 2017 ఉత్తరప్రదేశ్ ఎన్నికల్లో కాంగ్రెస్ కోసం, 2022 గోవా ఎన్నికల్లో టిఎంసి కోసం అనుసరించిన వ్యూహాలు బెడిసికొట్టడంతో ఆయన పాపులారిటీకూడా కొంత క్షీణించింది. సరిగ్గా అప్పుడే ఆయన తన వ్యూహాలను సొంత పార్టీ ఏర్పాటు దిశగా మరల్చారు. 2024లో గాంధీ జయంతి రోజున జన్ సురాజ్ పార్టీ ప్రారంభించడానికి రెండేళ్ల ముందే 'జన్ సురాజ్ అభియాన్ అనే రాజకీయ ఉద్యమాన్ని ఆరంభించారు. చాలా పకడ్బందీ వ్యూహంతో పార్టీని నిర్మించినా తొలుత ఆశాభంగమే ఎదురైంది. 2022 లో ఉద్యమంగా మొదలై, 24లో పార్టీగా మారి, 25లో తొలి అసెంబ్లీ ఎన్నికలను ఎదుర్కొని 26లో బాంకిపూర్‌లో తొలి విజయం సాధించేదాకా అనేక ఎత్తుపల్లాలు ఎదురైనా, ఇప్పుడు ప్రధాన రహదారిపైకి వచ్చా రు. అయితే ఈ పరిణామంలో ఆయన ఎక్కు వగా విద్యార్థులు, ఉద్యోగార్థులు, రైతులు, మహిళలు, వలస కార్మికుల ఓట్లు ఆకర్షించడం పైనే దృష్టి పెట్టి సాగినట్లు కనిపిస్తుంది. ఢిల్లీ, మరికొన్ని ప్రాంతాల్లో సాగుతున్న విద్యార్థుల ఆందోళనలు ఉప ఎన్నికల సమయానికి ఆయనకు బాగా కలిసి వచ్చాయనే చెప్పాలి. విద్యార్థుల ఆందోళనలు తోడవకపోతే ఆయన అదనంగా చాలా ప్రయత్నించవలసి వచ్చేది. ఆ ఓట్లే ఆయనకు సంచలన విజయాన్ని అందిం చాయి. 2025లో ఇదే బాంకిపూర్‌లో బిజెపికి 63శాతంఓట్లురాగా, జన్ సురాజ్‌కు 5శాతం ఓట్లు మాత్రమే వచ్చాయి. అటువంటి బిజెపి కంచుకోటనే ఎంచుకొని ఈసారి ఎనిమిది రెట్లు ఎక్కువగా ఓట్లు సాధించారంటే అది విద్యార్థులు, యువకుల మద్దతు వల్లనే. జన్ సురాజ్‌కు ఓట్ల శాతం ఈ నియోజకవర్గంలో 5 నుంచి 49 శాతానికి పెరిగింది. 'అనేక ఎన్నికల్లో పలువురు ప్రముఖ నేతలను గెలిపించాను. ఇప్పుడు నేనే మీ ఓట్లకోసం వచ్చాను' అంటూ ఆయన చేసిన ఎన్నికల ప్రచారం కూడా ఎక్కువ ప్రభావం చూపిందనిపిస్తుంది. ఈ వ్యక్తిగత గుర్తింపు బిజెపి సంస్థాగత బలాన్ని చాలా వరకు ఎదుర్కొంది. గతంలో కీలక పాత్ర వహించిన లాలూ ఆర్జేడీ పరిస్థితి చాలా క్షీణించడం కూడా పికెకు కలిసివచ్చింది. ఈ ఒక్క ఎన్నికలో సాధిం చిన విజయం వల్ల జన్ సురాజ్‌కు అధికారం దక్కక పోవచ్చు కానీ అధికార పార్టీ పునాదులు కదల్చడానికి ఎంతో కొంత ఉపకరించింది. భవిష్యత్తులో బిజెపి, ఆర్జేడీ, కాంగ్రెస్‌లను పక్కకు జరపాలంటే పికె తన వ్యూహాలకు మళ్లీ పదును పెట్టవలసి ఉంటుంది. బిజెపి, ఆర్జేడీకి రాష్ట్రంలో చాలా స్ట్రాంగ్ ఓటు బ్యాంకు ఉంది. దానిని తన గుప్పెట్లోకి తెచ్చుకోవాలంటే పికె మారిన పరిస్థితులకు తగినట్లుగా కొత్త వ్యూహరచన చేయవలసి ఉంటుంది. బీహార్ యువత పక్క రాష్ట్రాలకు వలస పోకుండా వారికి స్వరాష్ట్రంలోనే ఉపాధి అవకాశాలు చూపాలని ఇతర పార్టీలను ఆయన డిమాండ్ చేశారు. ఇప్పుడు అందుకు ఆయన చేయగల కృషి ఏమిటో ప్రజలకు చెప్పవలసి ఉంది. ఏది ఏమైనా రాజకీయ నాయకునిగా మారిన పికె తన



ప్రశాంత్ కిశోర్

# సౌదీకి మిలీషియా ముప్పు

సౌదీ అరేబియా

**గన్ని మోహన్**

సౌదీ అరేబియాపై రెండు వైపుల నుంచి మూకుమ్మడి దాడులు జరిగే అవకాశం ఉందని నిఘా వర్గాలు హెచ్చరించడంతో సౌదీరాజు ప్రభుత్వానికి స్వీయరక్షణ అనివార్యమైంది. అందుకోసమే పాక్, టర్కీలతో కలిసి సంయుక్త భద్రత రక్షణ ఒప్పందం చేసుకుంది. ఇప్పటికే అమెరికా ఇరాన్‌పై జరుపుతున్న దాడుల కారణంగా సౌదీలోఉన్న అమెరికా స్థావరాలపై దాడులు పేరిట ఇరాన్ చేస్తున్న దాడులు సౌదీకి కంటిమీద కునుకులేకుండా చేస్తున్నాయి. సంయుక్త ఒప్పందం జరిగినప్పటికీ ఇరాన్ నుంచి సౌదీ రక్షించుకోలేదని, అమెరికా స్థావరాలకు అవకాశం లేకుండా ఉన్నపుడే సౌదీకి భద్రత ఏర్పడుతుందని ఇరాన్ చేస్తున్న హెచ్చరికలను పరిగణనలోనికి తీసుకునే సౌదీ అరేబియా రాజు ప్రభుత్వం ఇజ్రాయెల్‌తో ఐరన్ డోమ్ వ్యవస్థను కూడా ఏర్పాటు చేసుకునే ప్రతిపాదనలకు ఓకే చెప్పింది. అయినా కూడా అమెరికా ఇరాన్‌పై ముప్పేట దాడిచేసినప్పుడల్లా అమెరికా స్థావరాలున్న గల్ఫ్‌దేశాలపై ఇరాన్ ఐఆర్జీసీ దాడులు చేసి కలవరం సృష్టిస్తోంది. దాడుల్లో భాగంగా ఆదేశాల చమురు సంస్థల పైనా దాడులు చేయడంతో సౌదీ ఒకానొక సమయంలో అమెరికాపై ఒత్తిడి కూడా తెచ్చింది. సౌదీ ఇతర గల్ఫ్‌దేశాల ఒత్తిడికి అమెరికా మెత్తబడినా మళ్లీ దాడులు అంటూ ట్రంప్ రోజుకొక ప్రకటనగా చేస్తున్న తన సొంత సోషల్‌మీడియా ట్రూత్‌పోస్టులు గల్ఫ్‌దేశాల్లో సందేహాలను కూడా పెంచుతున్నాయి. మరోపక్క పాక్‌తో దోస్తీకంటే కేవలం వాణిజ్య, భద్రతపరంగానే సౌదీ ముందుకు వెళుతున్నట్లు తెలుస్తోంది. ఇప్పుడు చేయనున్న తాజా దాడులు కనుక జరిగితే సౌదీకి ఆర్థిక, వాణిజ్య పరంగా భారీనష్టం కూడా కలుగుతుందని నిస్సందేహంగా చెప్పగలం. అసలు ఈ దాడుల పూర్వాపరాలను పరిశీలిస్తే కేవలం ఆమెరికా, ఇజ్రాయెల్‌లతో ఉన్న దోస్తీకారణంగానే ఇరాన్ ఈదాడులు చేస్తోందని సౌదీ గుర్తించింది. ఇరాన్ చెపుతున్న కారణాలు కూడా అమెరికా స్థావరాలున్న గల్ఫ్‌దేశాల లక్ష్యాలను ఛేదిస్తామని ఇరాన్ ఐఆర్జీసీ చెపుతూ వస్తోంది.ఈ క్రమంలో ఇప్పుడు మిలీషియా దాడులపై సౌదీ ముందస్తు వ్యూహాలను పెంచుకోవాల్సిన అవసరంవచ్చింది. ఇరాన్ మద్దతుఉన్న ఇరాక్ మిలీషియాగ్రూపులు, యెమెన్‌కు చెందిన హౌతీలుకలిసి సౌదీపై దాడులకు సిద్ధమవుతున్నట్లు నిఘాసంస్థలు ఇప్పటికే సౌదీకి పంపించాయి. ఇరాన్ ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్జీసీ) పర్యవేక్షణలో ఈ సమన్వయం జరుగుతున్నట్లు ఆరోపణలున్నాయి. ఇరాక్‌లోని మిలీషియా గ్రూపులు,హౌతీలుఅత్యంత సమీప భవిష్యత్తులో సమన్వయ దాడులు చేపట్టేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆ నివేదికలు సూచిస్తున్నాయి. ఉత్తరం, దక్షిణం వైపు నుంచే ఈ దాడులు జరుగుతాయని కూడా దిక్కులనుసైతం నిఘా ఏజెన్సీలు వెల్లడించాయి. నిఘావర్గాల అంచనాల ప్రకారం ఇరాక్ మిలీషియా గ్రూపులుసౌదీ అరేబియా పై ఉత్తరదిశ నుంచి, యెమెన్‌లోని హౌతీ బలగాలు దక్షిణ దిశనుంచి దాడులుచేసే అవకాశం ఉంది. రెండు వైపుల నుంచి ఏకకాలంలో దాడులు జరిపే ఈ వ్యూహాన్ని భద్రతా నిపుణులు పిన్సర్ అటాక్‌గా అభివర్ణిస్తున్నారు. ప్రాంతీయ ఉద్రిక్తతలను తగ్గించేందుకు సౌదీ అరేబియా కట్టుబడి ఉందని కానీ తమపై ఎలాంటి దాడి జరిగినా తగినరీతిలో స్పందించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని చెపుతున్న సౌదీ అందుకోసమే ఈ ఉమ్మడి రక్షణ ఒప్పందంపై సంతకంచేసిందనిచెప్పాలి. మిలీషియాదాడులు చమురు సంస్థలు, విమానాశ్రయాలే లక్ష్యాలు. చమురు,ఇంధన ఉత్పత్తి కేంద్రాలు,వాణిజ్య నౌకాశ్రయాలు, విమానాశ్రయాలు,దేశ ఆర్థికవ్యవస్థకు కీలకమైన ఇతర వ్యూహాత్మక ప్రాంతాలు దాడుల లక్ష్యాలుగా ఉండొచ్చని తెలుస్తోంది. ఈ దాడులకు ఉపయోగించనున్న డ్రోన్లు, క్షిపణులను ఇప్పటికే ప్రయోగ ప్రాంతాలకు తరలించినట్లు కూడా సమాచారం అందిందని అధికారులు పేర్కొన్నారు. ఇరాక్‌కు చెందిన కతాయిబ్ హెజ్బొల్లా,హరకత్ హెజ్బొల్లా అల్‌నుజబా, కతాయిబ్ సయ్యద్ అల్‌షుహదా వంటి షియా మిలీషియా గ్రూపులు సౌదీ ఉత్తర సరిహద్దు సమీపంలో హౌతీల కార్యకలాపాలకు లాజిస్టికల్, సాంకేతిక, కార్యాచరణ సహకారం అందిస్తున్నట్లు అంచనాలున్నాయి. అదే సమయంలో హౌతీలకు చెందిన నిపుణులు ఇరాక్ మిలీషియాలకు డ్రోన్ కార్యకలాపాలు, సాంకేతిక పరిజ్ఞానంలో సహాయం చేస్తున్నట్లు సమాచారం. సౌదీ అరేబియాపై దాడుల ముప్పుపైహెచ్చరికల నేపథ్యంలో ఇటీవల పలు ఘటనలు చోటుచేసుకున్నాయి.యెమెన్ నుంచి సౌదీపై దాడులు జరగడంతోపాటు ఇరాక్‌లోని ఇరాన్ అనుకూల మిలీషియాల నుంచి డ్రోన్ దాడులు కూడా ఇటీవలి వారాల్లో చోటుచేసుకున్నట్లు సమాచారం. ఆగస్టు ప్రారంభంలో సౌదీలోని నజ్రాన్‌ప్రాంతం సమీపంలో దాడులుచేసినట్లు హౌతీలు ప్రకటించగా, ఇరాన్ మద్దతుఉన్న గ్రూపులు తమపైదాడులను విస్తరిస్తున్నాయని సౌదీ ఆరోపించింది. ఇప్పటివరకు విడివిడిగా జరుగుతున్న ప్రాక్సీ దాడులు ఇరాన్ అనుకూలంగా ఉన్న పలుసాయుధగ్రూపుల సమన్వయంతో ప్రాంతీయస్థాయి సైనిక చర్యగా మారేఅవకాశం ఉందని సౌదీకిప్రమాద సంకేతాలు ఇచ్చాయి.నివేదికల్లో పేర్కొన్న ప్రణాళికలు నిజంగా అమలైతే సౌదీ అరేబియా ఉత్తర,దక్షిణ సరిహద్దు నుంచి ఏకకాలంలో దాడులనుఎదుర్కోవాల్సి రావచ్చు. ఇది దేశవైమానిక రక్షణ వ్యవస్థతోపాటు కీలక మౌలిక సదుపాయాలపై తీవ్రఒత్తిడిని పెంచే అవకాశం ఉంది. ఈ ఆరోపణలపై ఇరాన్, ఇరాక్ మిలీషియా గ్రూపులుఇప్పటివరకు బహిరంగంగా స్పందించలేదు. మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ ఇరాన్‌కు అనుకూలంగా ఉన్న ప్రాంతీయ సాయుధ గ్రూపుల మధ్య పరస్పర సమన్వయం పెరుగుతోందన్న ఆందోళనలకు తాజా పరిణామాలు ఊతం ఇస్తున్నాయి. సౌదీఅమెరికా, ఇజ్రాయెల్ సాయంతోనే ముందుకు వెళ్లాల్సిన పరిస్థితులు వచ్చిపడ్డాయి. సౌదీ ఎలా ముందుకు వెళుతుందన్నది దాడుల తీవ్రతపైనే ఆధారపడి ఉంది. ●



మహ్మద్ బిన్ సల్మాన్

# ఆదివాసీల రాజ్యాంగ హక్కులను గౌరవించాలి

**కుంజా శ్రీను**


ఈ విశ్వంలో ప్రకృతితో మమేకమై, అడవినే అమ్మగా, కొండనే దేవుళ్లుగా భావిస్తూ తరతరాలుగా జీవిస్తున్న మూలవాసులు ఆదివాసీలు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఐదు వందల మిలియన్లకు పైగా ఉన్న ఆదివాసీల విశిష్ట సంస్కృతి, జీవన విధానం, సాంప్రదాయ భూహక్కులను గుర్తించి రక్షించాలనే ఉద్దేశంతో ఐక్యరాజ్యసమితి 1994 డిసెంబర్ 23న ప్రతి సంవత్సరం ఆగస్టు 9వ తేదీని 'ప్రపంచ ఆది వాసీ దినోత్సవం'గా ప్రకటించింది. ఆదివాసీల స్వచ్ఛ స్వయంపాలన, జల్‌జంగల్‌జమీన్ హక్కులే ప్రపంచ వ్యాప్తంగా కనిపిస్తున్న కలుగునేది ఈదినోత్సవ పరమార్థం. అయితే, స్వతంత్ర భారతదేశంలో దశాబ్దాలు గడుస్తున్నా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న షెడ్యూల్డ్ ప్రాంతంలో నేటికీ ఆదివాసీ గూడేలు ఆకలి కేకలు, పౌష్టికాహార లోపం, డోలీ మోతలు, రాజ్యాంగ చట్టాల ఉల్లంఘనలు,మాతృ భాషల వినాశనంతో తీవ్రమైన జీవన్మరణ సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాయి. సాంస్కృతికంగా ఎంతో ఆధ్యాత్మికత, సామాజిక సమన్వయం కలిగిన ఆదివాసీల సమాజం నేడు బాహ్య ప్రపంచపు వ్యాపారీకరణ, ఆధునీకరణ పేరిట జరు గుతున్న ఆక్రమణల వల్ల తన ఉనికినే కోల్పోయే ప్రమాదం లో పడింది. ఆదివాసీ జీవన విధానం కేవలం జీవనోపాధికి సంబంధించినది మాత్రమే కాదు, అది అడవి, పర్యావరణ పరిరక్షణతో ముడిపడి ఉన్న సహజసిద్ధమైన సాంస్కృతిక వారసత్వం. ఒక జాతి సంస్కృతికి, మూలాలకు నిదర్శనం వారి మాతృభాష. లిపి లేకపోవడం, పరాయి భాషల ఆధిపత్యం, పాలకుల తీవ్ర నిర్లక్ష్యం వల్ల నేడు ప్రాచీన ఆది వాసీ మాతృభాషలు అంతరించిపోయే ప్రమాదంలోపడ్డాయి. ముఖ్యంగా ఏజెన్సీ వ్యాప్తంగా ఉన్న గోండి (కోయ)తోపాటు కొండదొర, కువి, సవర, గదబ, చెంచు, కొలం, జాతాపు, నాయక్ పోడ్ వంటి ప్రాచీన ఆదివాసీ భాషలు నేడు మనుగడ కోసం పోరాడుతున్నాయి. భాష నశిస్తే ఆ జాతి సంస్కృతి, వారి పవిత్ర ఆచారాలు, దేవతల కొండలు, సాంప్రదాయ వైద్యం, ఆచార వ్యవహారాలు శాశ్వతంగా కనుమరుగవుతాయి. అందుకే ప్రతీ ఏటా జులై 21న 'ప్రపంచ గోండి (కోయ) భాషా దినోత్సవం' నిర్వహిస్తూ మాతృభాషల పరిరక్షణకు పోరాడుతున్నాం. ఏజెన్సీ ప్రాం తాల్లోని ప్రాథమిక పాఠశాలల్లో ఆదివాసీ మాతృభాషల్లోనే బోధన అందించాలని, ఆర్టికల్ 350ఎని కఠినంగా అమలు చేయాలని, గిరిజన భాషలను రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్‌లో చేర్చాలని సుదీర్ఘకాలంగా డిమాండ్ చేస్తున్నా ప్రభుత్వాల నుండి ఆశించిన స్పందన కరువైంది. విద్యా వ్యవస్థలో ఆదివాసీ సాంస్కృతిక, భాషా గుర్తింపును విస్మరించడం వల్ల భవిష్యత్ తరాలు తమ మూలాలను మరచిపోయే ప్రమాదం ఏర్పడింది. భారత రాజ్యాంగ శిల్పి డాక్టర్‌బి.ఆర్. అంబేద్కర్, 5వ షెడ్యూల్ ద్వారా ఏజెన్సీ ప్రాంతాల్లోని గిరిజనులకు ప్రత్యేక రాజ్యాంగ రక్షణలు కల్పించారు. '1874 షెడ్యూల్డ్ డిస్ట్రిక్ట్స్ యాక్ట్', '1917 ఏజెన్సీ ట్రాక్ట్స్ యాక్ట్'ల నుంచి నేటి 1/70 చట్టం వరకు ఆదివాసీ భూమి నాన్‌ట్రైబల్స్ చేతుల్లోకి పోకుండా స్పష్టమైన రక్షణ అంక్షలు ఉన్నాయి. అంతేకుండా, 1997 సుప్రీంకోర్టు చారిత్రాత్మక 'సమత తీర్పు' ప్రకారం షెడ్యూల్డ్ ఏరియాలోని భూములను నాన్‌ట్రైబల్స్‌కు లేదా ప్రైవేట్ కార్పొరేషన్లకు మైనింగ్ లీజులకు ఇవ్వడం పూర్తిగా రాజ్యాంగ విరుద్ధమని స్పష్టం చేయబడింది. కానీ క్షేత్రస్థాయిలో అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం మన్యం, ఏలూరు, తూర్పుగోదావరి జిల్లాల్లో నాన్ ట్రైబల్ టూరిజం, మైనింగ్ మాఫియా పంజా విసురుతోంది. మారేడుమిల్లి, రంపచోడవరం, పాడేరు, అరకు, లంబసింగి, మోతుగూడెం వంటి పర్యాటక కేంద్రాల్లో బినామీ ఒప్పందాలు, పవర్ ఆఫ్ అటార్నీల ద్వారా ఆదివాసీ భూములను నాన్ ట్రైబల్స్ ఆక్రమించి విలాసవంతమైన రిసార్టులు కడుతున్నారు. ఇక పేసా గ్రామసభ తీర్మానాల్ని రోడ్డుపై పడేసి క్వారీలు, గ్రానైట్ మైనింగ్ నడుపుతుంటే ఆదివాసీ రోడ్లు, పరిసర వాతావరణం, పవిత్ర



కొండలు ధ్వంసమైపోతున్నాయి. ఆదివాసీల ఆత్మగౌరవానికి, భూహక్కులకు గుండెకాయ లాంటి 1/70 చట్టాన్ని రద్దు చేయాలంటూ నాన్‌ట్రైబల్స్ దాఖలు చేసిన పిటిషన్లు సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉన్నాయి. ఈ దావాలో రాష్ట్ర ప్రభుత్వం సీనియర్ రాజ్యాంగ న్యాయవాదులను నియమించి చట్టాన్ని కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అదే సమయంలో, ఏజెన్సీ భూములను ఆక్రమించిన నాన్ ట్రైబల్స్‌పై ఎల్‌టిఆర్ యాక్ట్ 3(5), సెక్షన్ 6ఎ ప్రకారం తక్షణమే అధికారులు నేరుగా కేసులు నమోదు చేయాలి. ఆక్రమణల తొలగింపు ప్రత్యేక డ్రైవ్ చేపట్టి, అక్రమంగా నిర్మించిన రిసార్టులు, వ్యాపార సంస్థలకు విద్యుత్, నీటి సరఫరా కనెక్షన్లు రద్దు చేయడమే కాకుండా ఆక్రమణదారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి.రాజ్యాంగబద్ధంగా సంక్రమించిన హక్కులను పరిరక్షించడంలో ప్రభుత్వ యంత్రాంగం చూపుతున్న ఉదాసీనత వల్ల ఏజెన్సీ ప్రాంతా ల్లో తీవ్ర స్థాయిలో సామాజిక అసంతృప్తి, రాజకీయ అశాం తి పెరుగుతున్నాయి. అదేవిధంగా ఏజెన్సీప్రాంతాల్లోనిపాఠ శాలల్లో 100 ఉపాధ్యాయ పోస్టులను స్థానిక ఆదివాసీలకే కేటాయించే జీవో నంబర్ 3ని సుప్రీంకోర్టు కొట్టివేసిన తర్వాత, ఏజెన్సీ విద్యా వ్యవస్థ తీవ్ర సంక్షోభంలో పడింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మొత్తం భౌగోళిక విస్తీర్ణంలో 5వ షెడ్యూ ల్డ్ ఏజెన్సీ ప్రాంతం కేవలం 4.6 (7,445 చదరపు కిలో మీటర్లు) మాత్రమే ఉంది. సాధారణ 50 శాతం రిజర్వేషన్ సీలింగ్ పరిమితి సూత్రాన్ని ఈ చిన్న వెనుకబడిన ఏజెన్సీ ప్రాంతానికి వర్తింపజేయడం సమంజసం కాదు. తమిళనాడు ప్రభుత్వం 69 శాతం రిజర్వేషన్ చట్టాన్ని చేసి రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో చేర్చిన నమూనానుకానీ, మేఘాలయ (85 శాతం), నాగాలాండ్ (80శాతం), మిజోరం (95శాతం) అనుసరిస్తున్న విధానాలను కానీ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎందుకు అమలు చేయడం లేదు? రాజ్యాంగంలోని ఆర్టికల్ 254(2) ప్రకారం రాష్ట్ర శాసన సభలో ప్రత్యేకంగా ద షెడ్యూల్డ్ ఎరియాస్ ట్రైబల్ ఎంప్లాయిమెంట్ ప్రొటెక్షన్ యాక్ట్ ఆమోదించి, రాష్ట్రపతి ఆమోదం పొంది 9వ షెడ్యూల్‌లో చేర్చడంద్వారా 100శాతం స్థానిక గిరిజన ఉపాధ్యాయ నియామకాలకు చట్ట బద్ధత కల్పించవచ్చు.జీవో నంబర్ 3కి ప్రత్యామ్నాయంగా ప్రత్యేక చట్టం తీసుకురావడానికి రాజ్యాంగపరంగా, చట్ట పరంగా స్పష్టమైన ఆధారాలు ఉన్నాయి. రాజ్యాంగంలోని ఆర్టికల్ 350ఎ (మాతృభాషలోనే ప్రాథమిక విద్య),1952 నేషనల్ ఫారెస్ట్ పాలసీ, యు.ఎన్. ధేబర్ కమిటీ సిఫార్సులు, పేసా చట్టంలోని సెక్షన్ 4 నిబంధనలు, ఉచిత నిర్బంధ విద్యహక్కు చట్టం, జాతీయ విద్యావిధానం 2020వంటి వన్నీ కూడా ఏజెన్సీ ప్రాంతంలో ప్రత్యేక చట్టం తెచ్చి 100 శాతం ఉద్యోగాలు స్థానిక ఆదివాసీలకే కేటా యించడానికి బలమైన రాజ్యాంగ, విధానపరమైన ఆధారాలుగా నిలుస్తున్నాయి. ఈ అంశాన్ని ప్రభుత్వానికి స్పష్టంగా తెలిసినప్పటికీ, హామీల పేరుతో ప్రభుత్వం కాలయాపన చేస్తోంది. ప్రభుత్వానికి నిజంగా ఆదివాసీల పట్ల చిత్తశుద్ధి ఉంటే, ప్రత్యామ్నాయంగా 'ప్రత్యేక ఉద్యోగ రక్షణ చట్టాన్ని' తక్షణమే శాసనసభలో ప్రవేశపెట్టి ఆమోదించాలి. మరొక వైపు రాష్ట్రవ్యాప్తంగా మూలవాసుల ప్రాథమిక హక్కులు పూర్తిగా పడకేసాయి. తరతరాలుగా పోడువ్యవసాయం చేసుకుంటున్న వేలాది మంది ఆదివాసీ దరఖాస్తులు పెం డింగ్‌లోనే ఉండిపోయాయి. ఉమ్మడి జిల్లాలవారీగా పెండింగ్‌లో ఉన్న పోడుభూములన్నింటికీ ప్రాధాన్యతా క్రమంలో పట్టాలు వెంటనే పంపిణీ చేయాలి.అనేక గూడేలకు నేటికీ రహదారి సౌకర్యం లేదు, రోడ్డువేద్దామంటే అటవీ శాఖ అభ్యంతరాలు చెబుతోంది. అటవీ హక్కుల చట్టం 2006 (ఎఫ్ఆర్ఎసెక్షన్ 3(2))ప్రకారం ప్రజోపయోగ పనులకు స్పష్టమైన వెసులుబాటుఉన్నా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు.అత్యవసర వైద్యంఅందక, రోడ్డు లేక గర్భిణులు, రోగులను మైళ్ల కొద్దీ డోలీల్లో మోసుకెళ్లే దృశ్యాలు నేటికీ నిత్యకృత్యమవుతూ అడవిపిల్లల ప్రాణాలుగాల్లో కలసిపోతున్నాయి. అంతేకాకుండా ఆశ్రమ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న 1,400కు పైగా క్లాస్‌4జు పోస్టులను భర్తీ చేయకపోవడం, ప్రతి పాఠశాలకు ఒక ఎఎన్ ఎమ్‌ఇ నియమించకపోవడం, మెస్ వంటలకు గ్యాస్ సౌకర్యం లేకపోవడం గిరిజన విద్యార్థుల భవిష్యత్తును ప్రశ్నార్థకం చేస్తోంది.ఆదివాసీ రిజర్వేషన్ల దయతో గెలిచి చట్ట సభలకు వెళ్లిన ఎమ్మెల్యేలు, ఎంపీలు,

# చల్లవారిపాలెం బీటీ రోడ్డును ప్రారంభించిన కేంద్ర మంత్రి, ఎమ్మెల్యే

**ప్రత్తిపాడు, ఆగస్టు 8, ప్రభాతవార్త:** ఎన్నో ఏళ్లగా పెండింగ్లో ఉన్న చల్లవారిపాలెం జంక్షన్ నుండి నేషనల్ హైవే 16 సర్వీస్ రోడ్డు వరకు గల మహాత్మాగాంధీ ఇన్నర్ రింగ్ రోడ్డు ఫేజ్ 4 రూ.3.55 కోట్ల సిఆర్డిఏ నిధులతో నిర్మించిన బిటి రోడ్డును కేంద్ర మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ తో కలిసి ప్రారంభించిన



శాసనసభ్యులు డా. బూర్ల రామాంజనేయులు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి పెమ్మసాని, ఎమ్మెల్యే రామాంజ నేయులు మాట్లాడుతూ..రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ సహకారంతో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ అభివృద్ధి పనులను వేగవంతం చేస్తోందని వివరించారు. మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ చొరవతో రూ.3.55 కోట్ల సీఆర్డీఏ నిధులతో శరవేగంగా నిర్మాణ పనులు పూర్తి జరిగాయి అన్నారు. రవాణా సదుపాయాల వంటి మౌలిక వసతులను బలోపేతం చేస్తూ గుంటూరు నగరాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ కృషి చేస్తున్నారని, నియోజకవర్గంలో ఇప్పటి వరకు రూ.1700 కోట్లకు పైగా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని పేర్కొన్నారు. చల్లవారిపాలెం నుంచి జాతీయ రహదారి-16 వరకు కీలక అనుసంధాన రహదారి అందుబాటులోకి రావడం ద్వారా పరిసర ప్రాంతాల అభివృద్ధికి కూడా మరింత ఊతం లభించనుందని చెప్పారు. ప్రజల అవసరాలను గుర్తించి నిధులు సమకూర్చి పనులను పూర్తిచేసి అందుబాటులోకి తీసుకురావడమే కూటమి ప్రభుత్వ అభివృద్ధి విధానానికి నిదర్శనమని వెల్లడించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు కూటమి ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, అభిమానులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు మరియు తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

# అభిరుచి ఉన్న రంగాల్లో సైతం రాణించాలి

## భాష్యం ఫ్రెషర్స్ డే వేడుకల్లో రాజ్యసభ సభ్యులు భాష్యం రామకృష్ణ..

**గుంటూరు విద్య ఆగస్టు 8 ప్రభాతవార్త :** జీవితంలో మీరు అనుకున్న లక్ష్యాలను సాధించడంతో పాటు మీలో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి అభిరుచి ఉన్న రంగాల్లో సైతం గొప్పగా రాణించాలని రాజ్యసభ సభ్యులు, భాష్యం విద్యాసంస్థల చైర్మన్ భాష్యం రామకృష్ణ అన్నారు. శనివారం భాష్యం అవర్ల, డీసీఏ, ఇందిరభవన్, అబ్దుల్ కలాం, విశ్వకర్మ బ్రాంచీల ఆధ్వర్యంలో జరిగిన ఫ్రెషర్స్ డే వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు జీవితంలో ఆనందంగా జీవించాలని, ప్రతి క్షణాన్ని ఆస్వాదించాలని విద్యార్థులకు సూచించారు. మనం ఏ స్థాయిలో ఉన్నా




ఎంత ఎదిగినా మన వల్ల ఎవరూ బాధపడకూడదని, ఈ విషయాన్ని గుర్తెరిగి నడుచుకోవాలన్నారు. జీవితంలో అనుకున్న లక్ష్యాలను సాధించడం ముఖ్యమే కానీ వాటిని సాధించే క్రమంలో ఒత్తిడికి లోనుకాకుండా వీలైనంత ఆనందంగా ఉండాలన్నారు. తొలుత జ్యోతిప్రజ్వలనతో కార్యక్రమం ప్రారంభమైంది. విద్యార్థినీ, విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అంబరాన్నంటాయి. కార్యక్రమంలో భాష్యం విద్యాసంస్థల వైస్ ఛైర్మన్ భాష్యం హనుమంతరావు, మేనేజింగ్ డైరెక్టర్ భాష్యం సాకేత్ రామ్, భాష్యం ఐఐటి ప్రోగ్రామర్ ఆనంద్ కుమార్, బ్రాంచీల ప్రిన్సిపాల్స్, సిబ్బంది పాల్గొన్నారు.

## నగరంలో పాట్ హోల్ రిపేర్ మెషిన్ ద్వారా

# శరవేగంగా రోడ్ల మరమ్మతుల పనులు

## -నగర కమిషనర్ కే. మయూర్ అశోక్


**గుంటూరు కార్పొరేషన్, ఆగస్ట్ 8 (ప్రభాతవార్త ) :** గుంటూరు నగర పరిధిలోని రహదారులను సురక్షితంగా, గుంతలు లేకుండా తీర్చిదిద్దడమే



లక్ష్యంగా అధునాతన ఖిపాట్ హోల్ రిపేర్ మెషిన్ఖి సహాయంతో రోడ్ల మరమ్మతు పనులను వేగవంతం చేసినట్లు గుంటూరు నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ తెలిపారు. ఇటీవల కురిసిన వర్షాల కారణంగా నగరంలోని పలు ప్రధాన రహదారులు, అంతర్గత రోడ్లలో గుంతలు ఏర్పడి ప్రయాణికులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న తరుణంలో పాట్ హోల్ రిపేర్ మెషిన్ ద్వారా అత్యంత తక్కువ సమయంలో, నాణ్యతతో గుంతలను పూడ్చడం జరుగుతుందన్నారు. ఇప్పటికే వార్డ్ ల వారీగా షుమారు 8 వందలు పాట్ హోల్స్ ని గుర్తించారని, వాటిలో 540 వరకు మరమత్తు చేశారని తెలిపారు. ఇంజనీరింగ్ అధికారులను క్షేత్రస్థాయిలోనే ఉండి పనులను నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు.

# మంగళగిరిలో ముగిసిన 3 రోజుల రిలే నిరాహార దీక్ష


**మంగళగిరి, ఆగస్టు 8, ప్రభాతవార్త:** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు మంగళగిరి అంబేద్కర్ విగ్రహం వద్ద మూడు రోజులుగా జరుగుతున్న రిలే నిరాహార దీక్ష శనివారంతో ముగిసింది. చివరి రోజున మంగళగిరి నియోజకవర్గ సమన్వయకర్త దొంతిరెడ్డి వేమారెడ్డి యువజన, విద్యార్థి విభాగాలతో కలిసి దీక్షలో పాల్గొన్నారు. దీక్ష ముగింపు సందర్భంగా ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు నిమ్మరసం ఇచ్చి వేమారెడ్డితో దీక్షను విరమింపజేశారు.




ఈ సందర్భంగా వేమారెడ్డి మాట్లాడుతూ మూడు మండలాల నుంచి, తాడేపల్లి మంగళగిరి టౌన్ నుంచి విద్యార్థి, యువజన విభాగాలు భారీగా తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేశాయన్నారు. ముఖ్యంగా మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని దీక్షకు బలం చేకూర్చారని కృతజ్ఞతలు తెలిపారు. గత మూడు రోజులుగా ఎలాంటి ఆటంకం లేకుండా దీక్ష సజావుగా సాగేందుకు సహకరించిన కార్యకర్తలకు, మంగళగిరి ప్రజానీకానికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. సోమవారం మరో నిరసన కార్యక్రమం ఉంటుందని ప్రకటించారు. నేతన్న సెంటర్ నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు నిరసన ర్యాలీ నిర్వహిస్తామన్నారు. నియోజక వర్గంలోని 42 గ్రామాల నుంచి, మంగళగిరి తాడేపల్లి పరిధిలోని 55 వార్డుల నుంచి ప్రజలందరూ భారీగా తరలివచ్చి జగన్ ఇచ్చిన పిలుపును సఫలం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ దీక్ష కార్యక్రమంలో మంగళగిరి పట్టణ అధ్యక్షులు ఆకురాతి రాజేష్, మంగళగిరి మండల అధ్యక్షులు నాలి వెంకటకృష్ణ, తాడేపల్లి పట్టణ అధ్యక్షులు బురుముకు వేణుగోపాల్ స్వామి రెడ్డి, తాడేపల్లి మండల అధ్యక్షులు అమరా నాగయ్య, దుగ్గిరాల మండల అధ్యక్షులు తాడిపోయిన శివగోపయ్య, రాష్ట్ర యూత్ విభాగ కార్యదర్శి నూతక్కి జోష్, రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ సంయుక్త కార్యదర్శి ఈపూరి ఆదాం, మండల కార్యదర్శి గద్దె గోపి, దొడ్డ అనిత, కర్ల నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# గుంటూరు వార్త



# వైభవంగా అమరావతి చిత్రకళ వీధి ఉత్సవం ప్రారంభం

**గుంటూరు,ఆగస్టు 8,ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మకత మరియు సంస్కృతి కమిషన్ ఆధ్వర్యంలో గుంటూరు నగరంలో శని, ఆదివారాలు ఆగస్టు 8, 9 తేదీలలో ఇన్నర్ రింగ్ రోడ్డు సమీపంలోని కోరిటేపాడు విద్యానగర్ రోడ్డులో అత్యంత వైభవంగా జరుగుతోన్న అమరావతి చిత్రకళా వీధి ఉత్సవానికి ముఖ్య అతిథిగా కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ హాజయ్యారు. రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ కీలకోపన్యాసం చేశారు. రాజ్యసభ సభ్యులు భాష్యం రామకృష్ణ, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజులు హాజరై ప్రత్యేకంగా ప్రసంగించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ.. మన రాష్ట్ర సాంస్కృతిక వైభవాన్ని, కళాకారుల అత్యున్నత సృజనాత్మ కతను ప్రపంచానికి చాటిచెప్పే లక్ష్యంతో నిర్వహించిన ఈ ఉత్సవం నిర్వహిస్తున్నా మన్నారు.



అమరావతి చిత్రకళ వీధి లో ప్రదర్శించిన అద్భుత కళాఖండాలు కళాకారుల గొప్పతనానికి, అనితర సాధ్యమైన ప్రతిభకు అద్దం పడుతున్నాయని కొనియాడారు. గతంలో కళాకారులు తమ ప్రతిభను ప్రదర్శించాలంటే ఆర్ట్ గ్యాలరీలోని నాలుగు గోడలకే పరిమితమయ్యే వారని, కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆ గోడలను ఛేధించి అమరావతి చిత్రకళా వీధి వంటి వినూత్న కార్యక్రమాల ద్వారా కళలను బహిరంగ ప్రాంగణాల్లోకి తీసుకొచ్చి ప్రపంచానికి పరిచయం చేసే గొప్ప అవకాశం కల్పించిందని తెలిపారు. గతంలో రాజమహేంద్రవరంలో అత్యంత వైభవంగా నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని, ఇప్పుడు రాజకీయ చైతన్యం కలిగిన గుంటూరు నగరంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నామని, ఇకపై ప్రతి ఏటా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో దీనిని నిర్వహిస్తామని స్పష్టం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ ల సారథ్యంలో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమంతో పాటు కళలకు పెద్దపీట వేస్తున్నామని మంత్రి దుర్గేష్ చెప్పారు. గడిచిన ఐదేళ్లలో మసకబారిన సాంస్కృతిక రంగానికి పూర్వవైభవం తీసుకొస్తున్నామని, కళాకారులను గౌరవిస్తూ ఉగాది కళారత్న పురస్కారాలు, కందుకూరి పురస్కారాలతో ఘనంగా సత్కరించామని గుర్తుచేశారు. విద్యార్థులు తమకిష్టమైన రంగంపై ప్రత్యేక దృష్టి సారించినప్పుడే సంపూర్ణ వ్యక్తిత్వం రూపుదిద్దు కుంటుందని, భవిష్యత్తులో నాయకులుగా ఎదుగుతారని తెలిపారు. విద్యార్థులు, స్థానిక ప్రజలు ఈ చిత్రకళ ప్రదర్శనను వీక్షించి, ప్రోత్సాహించాలని పిలుపునిచ్చారు. ఇది కేవలం చిత్రకళా ప్రదర్శన మాత్రమే కాదు.. కళాకారులు, విద్యార్థులు, కళాభి మానులు, సాధారణ ప్రజలను ఒకే వేదిక పైకి తీసుకువచ్చిన సృజనాత్మక ఉద్యమంగా అభివర్ణిం చారు.. దీని ద్వారా ఆంధ్రప్రదేశ్ కళా వైభవానికి జాతీయస్థాయిలో మరింత గుర్తింపు లభిస్తుందని, రాష్ట్రంలోని సంప్రదాయ కళారూపాలకు ప్రోత్సాహం వస్తుందని, యువతకు కళల పట్ల ఆసక్తి పెంపొందు తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో భాగంగా ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను విశేషంగా ఆకట్టుకున్నాయి.. అంతకుముందు మంత్రి కందుల దుర్గేష్ అమరావతి చిత్రకళ వీధిలో ఏర్పాటుచేసిన అమరావతి శిల్పకళ, కలంకారి, శ్రీకాళహస్తి చిత్రకళ, కొండపల్లి కళలు, తోలుబొమ్మలాట, లేపాక్షి కళా సాంప్రదాయాలు తదితర పలు స్టాళ్లను పరిశీలించి కళాకారులను, వారి ప్రతిభను అభినందించారు. ఈ సందర్భంగా వివిధ సాంప్రదాయ జానపద, గిరిజన కళా ప్రదర్శనలతో అతిథులకు స్వాగతం పలకడం ప్రతి ఒక్కరిని ఆకట్టుకుంది. అమరావతి చిత్రకళా విధి



ప్రాంగణంలో ఏర్పాటు చేసిన తెలుగు తల్లి విగ్రహానికి ప్రతి ఒక్కరు నమస్కరించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు తమదైన శైలిలో ప్రసంగించి పర్యాటక,సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖలకు మంత్రి కందుల దుర్గేష్ చేస్తున్న ప్రత్యేక

## ప్రతి ఏటా రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో నిర్వహిస్తాం

### - సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్

కృషిని కొనియాడారు. కార్యక్రమం అనంతరం ఆగస్టు 23న విజయవాడ బందర్ రోడ్డు లోని ఠాగూర్ గ్రంథాలయంలో మల్లెతీగ సాహిత్య సేవ సంస్థ నిర్వహణలో జరగనున్న "తెలుగు భాష, సంస్కృతులపై కవి సమ్మేళనం" పోస్టర్ ను మంత్రి దుర్గేష్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు భాష్యం రామకృష్ణ, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్, ఎమ్మెల్యేలు నసీర్ అహ్మద్, గల్లా మాధవి, బూర్ల రామాంజనేయులు, ధూళిపాళ్ల నరేంద్ర, లిడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యాలరావు, గుంటూరు జనసేన అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు, రాయపాటి శైలజ, రాష్ట్ర సృజనాత్మక సాంస్కృతిక సమితి చైర్ పర్సన్ తేజస్వి పొడపాటి, నాటక రంగ అకాడమీ చైర్మన్



గుమ్మడి గోపాలకృష్ణ, సాంస్కృతిక శాఖ సంచాలకులు రేగుళ్ల మల్లికార్జునరావు, స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు, ఔత్సాహిక కళాకారులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తూర్పులో ఇంటింటి ప్రచారంలో ఎంపీ భాష్యం రామకృష్ణ,ఎమ్మెల్యే నసీర్

**గుంటూరు, ఆగస్టు 8,ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ లో విద్యా రంగాన్ని ఆధునిక సాంకేతికతతో, నాణ్యమైన ప్రమాణాలతో ఉన్నత శిఖరాలకు చేర్చేందుకు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తీసుకుంటున్న విప్లవాత్మక నిర్ణయాలు అద్భుతంగా ఉన్నాయని రాజ్యసభ సభ్యులు భాష్యం రామకృష్ణ, గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. స్థానిక 12వ



డివిజన్ లాలాపేట పాత బస్టాండ్ సెంటర్లో శనివారం రెండేళ్ల పాలనపై నమ్మకంఅభివృద్ధి సంక్షేమంలో భాగంగా మన ఇంటికిమన నసీర్ కార్యక్రమం నిర్వహించారు. తమ ప్రాంతానికి వచ్చిన నాయకులకు స్థానికులు ఘన స్వాగతం పలికారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో తమ ప్రాంతంలో కనీసం రోడ్లు కూడా లేవని, రెండేళ్లలో సీఎం చంద్రబాబు

- నారా లోకేశ్ తో విద్యా విప్లవం
- ఏపీలో విద్యా వ్యవస్థలో మార్పులకు నాంది
- డిజిటల్, సాంకేతిక విద్యతో ఉన్నత ప్రమాణాలు
- తల్లికి వందనం, పీటీఎం కార్యక్రమాలతో తల్లిదండ్రులకు తోడ్పాటు
- పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక ప్రణాళిక

నాయుడు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే నసీర్ సహకారంతో అన్ని మౌలిక వసతులు కల్పిస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ భాష్యం రామకృష్ణ, ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ ఐదేళ్లలో నిరుద్యోగ యువతను దారుణంగా మోసగించిన వైసీపీ.. ఇప్పుడు జెన్ జీ పేరిట దొంగ దీక్షలు చేస్తుంటే ప్రజలు మండిపడుతున్నారని విమర్శించారు. అసలు జెన్ జీలో విద్యార్థులు ఎక్కడ ఉన్నారని ప్రశ్నించారు. ఐదేళ్లలో ఒక్కటైనా ఉపాధ్యాయుల పోస్టులు భర్తీ చేశారా అని ప్రశ్నించారు. విద్యా వ్యవస్థను సర్వనాశనం చేసిన వైసీపీకి యువత తగిన బుద్ధి చెప్పినా మార్పు రాలేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ తల్లికి వందనం, పీటీఎం వంటి కార్యక్రమాలతో విద్యా వ్యవస్థలో సువర్ణ అధ్యాయం లిఖించారని తెలిపారు. తరగతి గదుల్లో అంతర్జాతీయ ప్రమాణాలను తీసుకొచ్చి నవయుగ విద్యా రథసారథిగా మారారని చెప్పారు. ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలలు డిజిటల్ విప్లవానికి వేదికగా మారాయని తెలిపారు. గ్లోబల్ లీడర్లుగా మన పిల్లలు ఎదగాలనే ఆశయంతో పని చేస్తున్నారన్నారు. నాణ్యమైన విద్యతోపాటు కమ్యూనికేషన్ స్కిల్స్ నేర్పిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో కూటమి నాయకులు సలీమ్, హాఫీజ్, అబ్బులు, సమా, ఎస్ఎస్కే జాదా, అన్వర్, కిష్టి, అలీ, యాసిన్ తదితరులు పాల్గొన్నారు.

# ఏపి బిజేపి ఛీఫ్‌ను కలిసిన కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్‌లు

ఆచార్యనాగార్జున విశ్వవిద్యాలయం, ఆగస్ట్8, **ప్రభాతవార్త:** ఏఎన్‌యులో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్‌ల బృందం శనివారం ఏపి బిజేపి అధ్యక్షుడు పివిఎన్ మాధవ్‌ను కలిసి విశ్వవిద్యాలయాల్లో వారు ఎదుర్కొంటున్న సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తమకు సమాన పనికి సమానవేతనం ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం 2023 జూన్‌లో ఇచ్చిన జీఓ ఎంఎస్.నెం.20ను రద్దుచేయాలని కోరారు. జీఎం ఎంఎస్ నెం.46, జిఓ ఎంఎస్ నెం.14ల ప్రకారం తమకు యూజిసి పే స్కేల్స్ అమలు చేయాలని, తమ సర్వీసులను క్రమబద్ధీకరించాలని ఆయన దృష్టికి తీసుకెళ్ళారు. గత 15-20 ఏళ్ళుగా వర్సిటీలో విధులు నిర్వహిస్తున్న తమకు న్యాయం చేసిన తరువాతే రెగ్యులర్ నియామకాలు చేపట్టాలని వినతిపత్రంలో తెలియజేశారు. సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు సహకారం అందిస్తామన్నారు. న్యాయమైన డిమాండ్‌లను ప్రభుత్వం సానుకూలంగా స్పందించి, పరిష్కరించాలని కోరారు. ఆయన స్పందిస్తూ అధ్యాపకుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్ళి తనవంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. వినతిపత్రం అందించిన వారిలో వర్సిటీ కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్‌ల అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ సి.హెచ్.తిరుమలరావు, ఉపాధ్యక్షుడు డాక్టర్ పి.రవి, డాక్టర్ ఎం.గోపీకృష్ణ, డాక్టర్ కె.రాజశేఖర్, డాక్టర్ కె.విజయ్‌కిషోర్, డాక్టర్ ఉమాశంకర్, డాక్టర్ శ్యాంసుందర్ తదితరులు ఉన్నారు.

# శరవేగంగా సీడ్‌యాక్సెస్ రోడ్డు ప్రారంభోత్సవ పనులు

**గుంటూరు, ఆగస్టు 8,ప్రభాతవార్త :** రాజధాని అమరావతి సీడ్‌యాక్సెస్‌రోడ్డు ప్రారంభోత్సవ పనులు వేగంగా జరుతున్నాయి. ఉండవల్లి స్టీల్ బ్రిడ్జి నుంచి దొండపాడు వరకు



జరుగుతున్న పనులను అమరావతి అభివృద్ధి సంస్థ(ఏడీసీ) ఛైర్‌పర్సన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ డి.లక్ష్మీపార్థసారథి శనివారం ప్రత్యక్షంగా పరిశీలించారు. మూడు ఫేజుల్లో జరుగుతున్న సీడ్‌యాక్సెస్‌రోడ్డు నిర్మాణ పనులు, రాష్ట్ర

## అధికారులకు ఏడీసీ సీఎండీ ఆదేశాలు

ముఖ్యమంత్రివర్యులు ప్రారంభం చేయనున్న నేపథ్యంలో క్షేత్రస్థాయిలో అధికారులతో సమీక్షించారు .సీడ్‌యాక్సెస్‌రోడ్డుపై ఉండవల్లి వద్ద కొండవీటివాగుపై జరుగుతున్న బ్రిడ్జి నిర్మాణ పనులను పరిశీలించి అప్రోచ్ రోడ్డును వెంటనే పూర్తి చేయాలని ఏడీసీ ఛీఫ్ ఇంజినీరు టి.మోజెస్‌కుమార్‌ను ఆదేశించారు. అమరావతి ట్రాన్స్ లోకేషన్ నుండి తీసుకువచ్చి నటిస్తున్న వివిధ రకాల మొక్కలను పరిశీలించారు. అదేవిధంగా ఉండవల్లి వద్ద బకింగ్‌హాం కెనాల్‌పై జరుగతున్న స్టీల్ బ్రిడ్జిపై జరుగుతున్న డీబీఎం(తారువేయు) పనులను పరిశీలించారు. సీడ్‌యాక్సెస్‌రోడ్డు పక్కన గల బఫర్ జోన్‌లో రాయపూడి గ్రామం వద్ద నిర్మించిన సైక్లింగ్, వాకింగ్ ట్రాక్‌ల నిర్మాణాన్ని పరిశీలించారు. నిర్మాణ పనుల్లో జాప్యం లేకుండా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో చీఫ్ ఇంజనీర్ బి. నరసింహమూర్తి, సూపరింటెండింగ్ ఇంజనీరు టి. వైకుంఠరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీధర్‌రెడ్డి, డీఈఈ వై.అప్పాజి, ఎన్‌సీసీ నిర్మాణ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

# విలువలు,దేశసేవే విద్యకు మార్గదర్శకాలు కావాలి

## మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు

**గుంటూరు విద్య ఆగస్టు 8 ప్రభాతవార్త:** విద్యను ఒక లక్ష్యంగా, విలువలతో కూడిన సేవా మార్గంగా చూడాలని మాజీ ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్యనాయుడు పిలుపునిచ్చారు. విద్యార్థులు తమ విద్యా పరిజ్ఞానానికి సంస్కారం, విలువలు, నైతికత, క్రమశిక్షణ, తమ




సంస్కృతిపై గౌరవాన్ని జోడించుకోవాలని సూచించారు. విదేశాలకు వెళ్లి విద్యను అభ్యసించి, సంపాదించవచ్చని.. అయితే మాతృభూమికి తిరిగి వచ్చి దేశసేవ చేయాలని అన్నారు. ఆత్మవిశ్వాసం, సంకల్పం, కష్టపడి పనిచేసే తత్వంతో ఎలాంటి సవాళ్లనైనా అధిగమించి సమాజానికి, దేశానికి అర్థవంతమైన సేవ చేయగలరని పేర్కొన్నారు. అమరావతిలోని అమృత విశ్వవిద్యాపీఠం రెండో స్నాతకోత్సవానికి వెంకయ్యనాయుడు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఆంధ్రప్రదేశ్ విద్య, సమాచార సాంకేతిక, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్, రియల్‌టైమ్ గవర్నెన్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ గౌరవ అతిథి గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మొత్తం 319 మంది విద్యార్థులు పట్టాలు అందుకున్నారు. వీరిలో 280 మంది బీటెక్, 39 మంది ఎంబీఏ విద్యార్థులు ఉన్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బంగారు పతకాలు, విద్యా పతకాలు, ధ్రువపత్రాలను అందజేశారు. విశ్వవిద్యాలయ ఉన్నతాధికారులు, అధ్యాపకులు, తల్లిదండ్రులు, ఆహ్వానిత అతిథులు కార్యక్రమంలో పాల్గొన్నారు. పట్టాలు అందుకున్న విద్యార్థులను ఉద్దేశించి మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ.. స్నాతకోత్సవం విద్యకు ముగింపు కాదని, కుటుంబం, సమాజం, దేశం పట్ల మరింత పెద్ద బాధ్యతకు ఇది ఆరంభమని అన్నారు. అమృత విశ్వవిద్యాపీఠం విద్యార్థులకు ఆలోచించడం, నాయకత్వం వహించడం మాత్రమే కాకుండా.. కరుణ, నిజాయతీతో సేవ చేయడం కూడా నేర్పుతోందని చెప్పారు.

అమృత విశ్వవిద్యాపీఠం కులపతి సద్గురు శ్రీమాత అమృతానందమయి దేవిఅమ్మ రికార్డు చేసిన సందేశంలో పట్టభద్రులను ఉద్దేశించి మాట్లాడారు. సమాజం పట్ల బాధ్యత, కరుణతో తమ జ్ఞానాన్ని వినియోగించాలని సూచించారు. మీ అవసరాల గురించి మాత్రమే ఆలోచించకుండా.. ప్రపంచాన్ని మెరుగుపర్చేందుకు మీరు ఏం చేయగలరో కూడా ఆలోచించాలి. మీ జీవితం ప్రపంచ సేవకు కూడా అంకితం కావాలి. ప్రేమ అనే నూనెలో తడిసిన కరుణ అనే వత్తిని వెలిగించాల్సి అని అమ్మ సందేశంలో పేర్కొన్నారు.


**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

హోమ్‌లోన్ సెంటర్ (RACPC), 26-1-52, కన్నవారితోట, గుంటూరు-522004

**అమ్మకము కొరకు ముందస్తు ప్రకటన**

SARFAESI చట్టం 2002 యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 లోని రూల్ 8(6) ప్రకారం జారీ చేయడమైనది.

టు:

ఋణగ్రహీతలు : 1) శ్రీమతి పులుగు వెంకట భాగ్యలక్ష్మి, భర్త: శివ నారాయణ రెడ్డి, ఎ-6, పోలీస్ క్వార్టర్స్ లేన్, కోర్టు వెనుక, కన్నవారితోట, గుంటూరు- 522004. 2) శ్రీ పులుగు శివ నారాయణ రెడ్డి, తండ్రి: బలరామిరెడ్డి, ఎ-6, పోలీస్ క్వార్టర్స్ లేన్, కోర్టు వెనుక, కన్నవారితోట, గుంటూరు-522004.

డియర్ సర్ / మేడమ్

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 లోని సెక్షన్ 13(2) దీనితో చదువుకోవలసిన సదరు రూల్స్‌లోని రూల్ 3 ప్రకారం ఋణగ్రహీతలకు భారతీయ స్టేట్ బ్యాంక్ యొక్క అధీకృత అధికారి తేది.27.04.2026 న డిమాండ్ నోటీసును జారీ చేసినారు. తేది.27.04.2026 నాటికి రూ. 20,40,586/- (అక్షరాల ఇరవై లక్షల నలభై వేల ఐదు వందల ఎనభై ఆరు రూపాయలు మాత్రమే) కాంట్రాక్చువల్ రేటు ప్రకారం వడ్డీతో ఖర్చులు, ఛార్జీలు మొ॥నవి సదరు నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసినదిగా తెలియజేయడమైనది.

మీరు మొత్తం ఋణాలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సదరు ఆస్తులను సెక్షన్ 13(4) దీనితో సదరు రూల్స్‌లోని రూలు 8(1) ప్రకారం అధీకృత అధికారి సదరు తనఖా ఆస్తిని తేది.15.07.2026 న స్వాధీనం చేసుకున్నారు. సదరు స్వాధీనత నోటీసును తేది.21.07.2026 న సాక్షి (తెలుగు డైలీ) గుంటూరు జిల్లా ఎడిషన్ మరియు ది న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్ (ఇంగ్లీష్ డైలీ) విజయవాడ ఎడిషన్ దినపత్రికలలో రూలు 8(2) ప్రకారము ప్రచురించడమైనది.

తేది.27.04.2026 నాటి డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తమును ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా చెల్లించవలెను. లేని యెడల తనఖా ఉంచిన దిగువ తెలిపిన ఆస్తులు విక్రయించుటకు బహిరంగ వేలం కొరకు టెండర్లు / కొటేషన్లు సాధారణ ప్రజానీకం వద్ద నుండి ఆహ్వానించబడును.

**స్థిరాస్తి వివరములు**

శ్రీమతి పులుగు వెంకట భాగ్యలక్ష్మి, భర్త: పులుగు శివ నారాయణ రెడ్డి గారికి చెందిన ఆస్తి.

షెడ్యూల్-ఎ : గుంటూరు జిల్లా, గుంటూరు సబ్-జిల్లా, గుంటూరు మున్సిపల్ కార్పోరేషన్ ఏరియా, టౌన్ సర్వే కానటువంటి గుంటూరు డి.నెం.579 నందు ఎ. 7.00 సెంట్లు, డి నెం. 578, 568/1, 567-A, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ సర్వే ప్రకారం, గుంటూరు, డి. నెం.579, 578/1ఎ, 568/1ఎ, 567-ఎ నందు విస్తీర్ణం 18360 చ॥గ॥లు స్థలం కలదు. హద్దులు: (సమీప డోర్ నెం.15-15-79): తూర్పు: టి. లక్ష్మి నారాయణ మరియు ఇతరులకు చెందిన ఆస్తి, ఉత్తరం: బి. వెంకట సుబ్బయ్య మరియు ఇతరుల ఆస్తి, మరలా తూర్పు: 40 అడుగులు వెడల్పు రోడ్డు కొంతమేర మరియు తోట వెంకటేశ్వర్లు గారి ఆస్తి కొంతమేర, దక్షిణం: తోట సాంబయ్య మరియు ఇతరులు ఆస్తి, మరలా తూర్పు: తోట సాంబయ్య మరియు ఇతరుల ఆస్తి, మరలా దక్షిణం: తోట వెంకటేశ్వర్లు గారికి చెందిన ఆస్తి, పడమర: తొలుసూరి సదాశివరావు, తలారి రాము గార్ల ఆస్తి కొంతమేర మరియు మంచికలపూడి శ్రీనివాసరావు గారి ఆస్తి కొంతమేర, మరలా ఉత్తరం: గుడి రామప్రసాద్ మరియు ఇతరులకు చెందిన ఆస్తి, మరలా పడమర: అత్తోట చలపతి రావు గారి ఆస్తి, మరలా ఉత్తరం: అత్తోట శ్రీదేవి గారి ఆస్తి.

ఈ హద్దుల యందు విస్తీర్ణం 18360 చ॥గ॥లు లేదా 15351.34 చ॥మీ॥లులోని స్థలం, దీనిలో

షెడ్యూలు-బి: విస్తీర్ణం 18360 చ॥గ॥లు స్థలంలోని అవిభాజ్యమైన మరియు నిర్దిష్టపరచని వాటా 11642.1/4 చ॥గ॥లులోని అవిభాజ్యమైన మరియు నిర్దిష్టపరచని వాటా విస్తీర్ణం 50 ¾ చ॥గ॥లు లేదా 42.43 చ॥మీ॥లు మరియు విస్తీర్ణం 18360 చ॥గ॥లులోని వృషభాద్రి, అంజనాద్రి, నీలాద్రి, గరుడాద్రి, శేషాద్రి, నారాయణాద్రి, వెంకటాద్రి మరియు శ్రీ వేంకటేశ్వర అనే ఎనిమిది బ్లాకులుగా విభజించి నిర్మించబడిన "తిరుమల గార్డెన్" నందు ఎ-బ్లాక్ (వృషభాద్రి బ్లాక్) యొక్క మూడవ అంతస్తులోని ప్లింత్ ఏరియా 1200 చ॥అ॥లుతో (వృషబాద్రి బ్లాక్ నందు కామన్ ఏరియాలు మరియు స్టిల్ట్ ఫ్లోర్ నందు కార్ పార్కింగ్‌తో కలిపి) ఒక సెమీ-ఫినిష్డ్ టూ బెడ్‌రూమ్ ఫ్లాట్ నెం.409 అన్ని ఈజిమెంట్స్ హక్కులు, సదుపాయాలు మొ॥వి మరియు కేటాయించబడిన ఒక కార్ పార్కింగ్‌తో కలదు. హద్దులు: తూర్పు: కామన్ కారిడార్, దక్షిణం: ఓపెన్ టు స్కై, పడమర: ఓపెన్ టు స్కై, ఉత్తరం: ఓపెన్ టు స్కై.

(రిజిష్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.1488/2018, తేది.17.02.2018 ప్రకారం)

తేది : 05.08.2026
ప్రదేశం : గుంటూరు

సం/- అధీకృత అధికారి
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

MN 10 final:MN 10 final 01/01/2001 09:28 Page 1



# దావులూరుపాలెంలో ఇంటింటికి తెదేపా

**కొల్లిపర,అగష్టు 8 ప్రభాతవార్త:** అభివృద్ధి ..సంక్షేమం పథకాలు అమలు చేస్తూ పేదల కళ్ళల్లో వెలుగులు నింపటమే కూటమి ప్రభుత్వ లక్ష్యంగా పెట్టుకుని ముందుకు వెళుతుందని ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ స్పష్టం చేసారు.శనివారం మండల పరిధిలోని దావులూరుపాలెంలో కూటమి ప్రభుత్వం రెండు సంవత్సరాల పాలనపై ఎమ్మెల్సీ ఆలపాటి టీడీపీ నాయకులతో కలసి ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమం నిర్వహించి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమం..అభివృద్ధి పథకాల బ్రోచర్‌ను ప్రజలకు ఆయన అందజేసి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆలపాటి మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సుపరిపాలన అందిస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం మహిళలకు తల్లికి వందనం..సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు..ఉచిత బస్సు సౌకర్యం కల్పించి మహిళల కళ్లలో ఆనందాన్ని నింపారన్నారు.పెన్షన్‌లు రూ.2 వేలు నుంచి రూ.4 వేలకు పెంచి పేద ప్రజల కళ్ళల్లో వెలుగులు నింపారన్నారు.అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతుల ఖాతాలో నగదు వేసి ఆదుకున్నారన్నారు.కార్యక్రమంలో మండల టీడీపీ అద్యక్షుడు భీమవరపు చిన



కోటిరెడ్డి, దుగ్గిరాల మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ వంగా సాంబిరెడ్డి, టీడీపీ జిల్లా కార్యదర్శి కంచర్ల అమృతరాజు, భీమవరపు లంక కోటిరెడ్డి, ఉయ్యూరు శ్రీనివాసరెడ్డి, బొంతు చంద్రిక, బొల్లు యోగానందచటర్జీ, గోవతోటి పొలేష్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కళాకారుల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉంది : ఎమ్మెల్యే గళ్ళా మాధవి

గుంటూరు ఆగస్టు8,ప్రభాతవార్త : తెలుగు గడ్డ కళాకారులకు నిలయమని, కళలను ప్రజల వాకిళ్ల వద్దకు తీసుకురావడమే అమరావతి చిత్రకళ వీధి లక్ష్యమని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. శనివారం గుంటూరు నగరం కొరిటెపాడు మెయిన్ రోడ్డులో ఏర్పాటు చేసిన ప్రతిష్ఠాత్మక "అమరావతి చిత్రకళా వీధి" కార్యక్రమం ప్రారంభోత్సవంలో గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి గళ్ళా మాధవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ కళాకారులు, కళాభిమానులు, విద్యార్థులకు ఇది ఒక అపూర్వ వేదికగా నిలుస్తుందని, దేశంలోని పలు రాష్ట్రాల నుంచి వచ్చిన కళాకారులను ఒకే వేదికపైకి తీసుకువచ్చి వారి ప్రతిభను ప్రజలకు పరిచయం చేసే అవకాశాన్ని కల్పించిన పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గుంటూరు నగరం మొత్తం కళా వైభవంతో కళకళలాడుతోందని, అమరావతి చిత్రకళా వీధి ద్వారా ఎన్నో కళలు, ప్రతిభలు ప్రజల ముందుకు వస్తున్నాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. "మనసులోని భావాలను, భావోద్వేగాలను రంగులు, గీతల రూపంలో వ్యక్తపరచేదే కళ. ప్రతి మనిషిలో ఒక కళాకారుడు ఉంటాడు" అని ఎమ్మెల్యే గళ్ళా మాధవి అన్నారు. నేటి ఆధునిక కాలంలో సాంకేతికత, ఎన్నో డిజిటల్ సాధనాలు వచ్చినప్పటికీ, కళాకారుడి చేతివేళ్లలో సృజనాత్మకతకు ప్రత్యామ్నాయం లేదని గళ్ళా మాధవి అన్నారు. ఒక చిత్రకారుడు తన ఊహాశక్తిని, ఆలోచనలను, భావోద్వేగాలను రంగులతో ఆవిష్కరించే సామర్థ్యం ప్రత్యేకమైనదని కొనియాడారు. కళలు, కళాకారుల నిలయంగా తెలుగు గడ్డ ఎప్పటినుంచో గుర్తింపు పొందిందని, ముఖ్యంగా గుంటూరు ప్రాంతం ఎన్నో కళాకారులను, సాంస్కృతిక వారసత్వాన్ని ప్రపంచానికి పరిచయం చేసిందన్నారు. ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం వంటి మహనీయుల నుంచి సినీ, సాంస్కృతిక రంగాల్లో విశిష్ట సేవలందించిన వ్యక్తుల వరకు అందరినీ గౌరవించే సంస్కృతి గుంటూరు ప్రజలకు ఉందన్నారు.ఈ కార్యక్రమం ద్వారా కళను ప్రజల వాకిళ్ల వద్దకు తీసుకురావడంతో పాటు కళాకారులు తమ సృజనలను ప్రదర్శించేందుకు, ప్రజలు వాటిని కొనుగోలు చేసి ప్రోత్సహించేందుకు అవకాశం కల్పించడం అభినందనీయమని ఎమ్మెల్యే



అన్నారు. ప్రస్తుతం గుంటూరు నగరంలో రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం, రహదారి అభివృద్ధి పనులు సహా అనేక అభివృద్ధి కార్యక్రమాలు శరవేగంగా కొనసాగుతున్న నేపథ్యంలో కొంత ట్రాఫిక్ అసౌకర్యం ఏర్పడుతున్నప్పటికీ ప్రజలు సహకరించాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. విద్యార్థులు, యువ కళాకారులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు.కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కళాకారులకు కొత్త ఉత్సాహం వచ్చిందని గళ్ళా మాధవి అన్నారు. గత ప్రభుత్వంలో నిర్లక్ష్యానికి గురైన కళారంగాన్ని ప్రోత్సహించేందుకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి కళాకారులకు అండగా నిలుస్తున్న కూటమి ప్రభుత్వ విధానాన్ని ప్రజలు స్వాగతిస్తున్నారని చెప్పారు. కళలను, సంస్కృతిని పరిరక్షిస్తూ కళాకారుల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.గుంటూరు ప్రాంతంలోని కళాభిమానులందరూ అమరావతి చిత్రకళా వీధిని సందర్శించి కళాకారులను ప్రోత్సహించాలని, వారి కృషిని అభినందించాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. రెండు రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమంలో ప్రజలు సహకరించాలని కోరుతూ, ఈ అద్భుతమైన సాంస్కృతిక మహోత్సవంలో భాగస్వాములు కావడం తనకు ఆనందంగా ఉందని గళ్ళా మాధవి తెలిపారు.అలాగే ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహిస్తున్న సాంస్కృతిక కార్పొరేషన్ చైర్‌పర్సన్ పొడపాటి తేజస్విని అభినందించారు. కళలకు, కళాకారులకు ఎల్లప్పుడూ అండగా నిలుస్తున్న కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణం రాజు మరియు ఇతర ప్రజా ప్రతినిధులకు ఎమ్మెల్యే గళ్ళా మాధవి ధన్యవాదాలు తెలిపారు

# ఎముకలు,కీళ్ళ నొప్పులను నిర్లక్ష్యం చేయొద్దు : ఆర్థోపెడిక్ నిపుణులు డా. హరి వెంకట బ్రహ్మేష్

**తెనాలి ఆగస్ట్8,(ప్రభాతవార్త):** ఎముకలు, కీళ్ల నొప్పులను నిర్లక్ష్యం చేయొద్దని, వాటిని ప్రారంభ దశలోనే చికిత్స తీసుకుంటే కీళ్లసమస్యలను సమర్థవంతంగా నియంత్రించవచ్చని, యశోద హాస్పిటల్స్ సోమాజిగూడ యూనిట్ ఆర్థోపెడిక్ నిపుణులు డాక్టర్ అలపాటి హరి వెంకట బ్రహ్మేష్ తెలిపారు.శనివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ,మారుతున్న జీవనశైలి, శారీరక శ్రమ తగ్గడం,





అధిక బరువు, వయస్సు పెరగడం, ప్రమాదాలు, క్రీడా గాయాలు వంటి కారణాలతో ఎముకలు, కీళ్లు, కండరాలకు సంబంధించిన సమస్యలు అన్ని వయస్సుల వారిలో పెరుగుతున్నాయని, అయితే ప్రారంభ దశలోనే సమస్యను గుర్తించి సరైన చికిత్స తీసుకుంటే నొప్పిని తగ్గించడంతో పాటు కీళ్ల పనితీరును మెరుగుపరుచుకోవచ్చని, ఆర్థోపెడిక్ నిపుణులు డాక్టర్ అలపాటి హరి వెంకట బ్రహ్మేష్ తెలిపారు.ఎక్కువసేపు కూర్చుని పనిచేయడం, వ్యాయామం లేకపోవడం, అధిక బరువు, సరైన శారీరక కదలికలు లేకపోవడం వంటి కారణాలతో యువతలో కూడా మెడ, భుజాలు, నడుము, మోకాళ్ల నొప్పులు పెరుగుతున్నాయని తెలిపారు.అంతేకాకుండా, మోకాళ్లలో తరచూ నొప్పి రావడం, మెట్లు ఎక్కేటప్పుడు ఇబ్బంది, ఎక్కువ దూరం నడవలేకపోవడం, కీళ్లలో వాపు లేదా బిగుతుగా అనిపించడం వంటి లక్షణాలను నిర్లక్ష్యం చేయరాదన్నారు. వయస్సు పెరిగే కొద్దీ కీళ్లలోని మృదులాస్థి అరిగిపోవడం వల్ల కీళ్ల అరుగుదల సమస్య ఏర్పడుతుందని తెలిపారు. ప్రారంభ దశలో బరువు తగ్గడం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం, కండరాలను బలోపేతం చేసే వ్యాయామాలు, అవసరమైన మందులు మరియు పునరావాస చికిత్సలతో సమస్యను నియంత్రించవచ్చని వివరించారు.కీళ్ల సమస్య తీవ్రతను బట్టి మాత్రమే శస్త్రచికిత్సను పరిగణనలోకి తీసుకుంటామని తెలిపారు. మోకాళ్లు లేదా తుంటి కీళ్లు పూర్తిగా దెబ్బతిన్న సందర్భాల్లో కీళ్ల మార్పిడి శస్త్రచికిత్స ద్వారా రోగి నొప్పి నుంచి ఉపశమనం పొందడంతో పాటు రోజువారీ కార్యకలాపాలను మెరుగ్గా నిర్వహించే అవకాశం ఉంటుందని చెప్పారు.ప్రమాదాల్లో ఎముకలు విరిగినప్పుడు ఆలస్యం చేయకుండా నిపుణులైన ఆర్థోపెడిక్ వైద్యులను సంప్రదించాలని డాక్టర్ బ్రహ్మేష్ సూచించారు. ఎముక విరుగుడును సరిగ్గా అమర్చకుండా వదిలేస్తే భవిష్యత్తులో కీళ్ల కదలిక తగ్గడం, నొప్పి, వైకల్యం వంటి సమస్యలు ఏర్పడే అవకాశం ఉందన్నారు.ప్రస్తుతం ఆధునిక పరికరాలు, మెరుగైన శస్త్రచికిత్సా విధానాలతో క్లిష్టమైన ఎముకల విరుగుడుకు కూడా సమర్థవంతంగా చికిత్స చేయవచ్చని తెలిపారు.ఎక్కువసేపు కంప్యూటర్ ముందు కూర్చోవడం, మొబైల్ ఫోన్‌ను ఎక్కువసేపు వాడటం, సరైన భంగిమలో కూర్చోకపోవడం వల్ల మెడ మరియు భుజాల నొప్పులు పెరుగుతున్నాయని చెప్పారు.నడుము నొప్పి కాళ్ల వరకు వ్యాపించడం, చేతులు లేదా కాళ్లలో తిమ్మిర్లు, బలహీనత, నడవడంలో ఇబ్బంది వంటి లక్షణాలు ఉంటే ఆలస్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలని సూచించారు. కొన్ని సందర్భాల్లో ఇవి వెన్నెముకకు సంబంధించిన సమస్యలకు సంకేతాలుగా ఉండవచ్చని తెలిపారు.యువతలో క్రీడల సమయంలో సంభవించే గాయాలు, కండరాలు మరియు కీళ్లకు కలిగే గాయాలు కూడా పెరుగుతున్నాయని డాక్టర్ బ్రహ్మేష్ తెలిపారు. గాయం తర్వాత నొప్పి కొనసాగితే స్వయంగా మందులు వాడకుండా నిపుణులను సంప్రదించాలని సూచించారు.సరైన నిర్ధారణ తర్వాత పునరావాస చికిత్స, వ్యాయామాలు, అవసరమైతే ఆధునిక చికిత్స అందించడం ద్వారా త్వరగా సాధారణ కార్యకలాపాలకు తిరిగి రావచ్చని వివరించారు.ఎముకలు, కీళ్ల ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి శరీర బరువును నియంత్రణలో ఉంచుకోవాలని, ప్రతిరోజూ నడక లేదా తేలికపాటి వ్యాయామం చేయడం, కాల్షియం మరియు విటమిన్ డి సమృద్ధిగా ఉండే సమతుల్య ఆహారం తీసుకోవడం ముఖ్యమని తెలిపారు.మహిళల్లో రుతుక్రమం ఆగిన తర్వాత ఎముకల సాంద్రత తగ్గే అవకాశం ఎక్కువగా ఉంటుందని, వయస్సు పెరిగిన వారిలో పడిపోవడం వల్ల ఎముకలు విరిగే ప్రమాదం అధికంగా ఉంటుందని చెప్పారు. అవసరమైతే వారికి వైద్యుల సూచన మేరకు ఎముకల బలాన్ని అంచనా వేసే పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. యశోద హాస్పిటల్స్, సోమాజిగూడ యూనిట్‌లో అత్యాధునిక నిర్ధారణ సదుపాయాలు, అనుభవజ్ఞులైన ఆర్థోపెడిక్ వైద్య నిపుణులు, కీళ్ల సమస్యలు, ఎముకల విరుగుడు, క్రీడా గాయాలు, వెన్నెముక మరియు ఇతర కండరాలఎముకల సమస్యలకు సమగ్ర వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని డాక్టర్ అలపాటి హరి వెంకట బ్రహ్మేష్ తెలిపారు.ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా ప్రారంభ దశలోనే నిపుణులను సంప్రదిస్తే అనేక సమస్యలను సులభంగా నియంత్రించవచ్చని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో యశోద హాస్పిటల్స్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ పవన్ సీరం మరియు తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణా పశ్చిమ డెల్టాకు సాగునీరు అందించాలి

**- ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ములకా శివసాంబిరెడ్డి**

**కొల్లిపర,అగష్టు 8, ప్రభాతవార్త:** రైతాంగం..కౌలురైతులు..కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోరుతూ ఈ నెల 10 వ తేదీన జిల్లా



కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే నిరసన కార్యక్రమంలో పాల్గొనాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ములకా శివసాంబిరెడ్డి తెలిపారు.శనివారం మండల పరిధిలోని అత్తోట,దంతలూరు గ్రామాల్లో పర్యటించారు.ఈ సందర్భంగా ములకా శివసాంబిరెడ్డి మాట్లాడుతూ కృష్ణా పశ్చిమ డెల్టాకు సాగునీరు అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు.

# ఫుట్ పాత్ ఆక్రమణలు, ట్రాఫిక్ సమస్య పై దృష్టి సారించిన చెరుకుపల్లి ఎస్సై

**చెరుకుపల్లి, ఆగస్టు 8, ప్రభాతవార్త :** గత కొన్ని సంవత్సరాలుగా చెరుకుపల్లి, గుళ్లపల్లి గ్రామాల్లో ప్రధాన రహదారి వెంట నెలకొని ఉన్న ఫుట్ పాత్ ఆక్రమణలపై ఎస్సై కందుల తిరుపతిరావు ప్రత్యేక దృష్టి సారించారు. 216 జాతీయ రహదారి రోడ్డుకి ఇరువైపులా కొన్ని సంవత్సరాలుగా ఫుట్పాత్ పై ఆక్రమణలకు పాల్పడటం వల్ల ప్రయాణికులు, బాటసారులు, వాహనదారులు తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. ఫుట్పాత్ ప్రక్కన మరియు 216 జాతీయ రహదారిపైన తోపుడు బండ్లు ,చిన్నపాటి దుకాణాలు ఏర్పాటు చేసి వ్యాపారాలు చేస్తుండడం పట్ల వాహనాల రాకపోకలకు తీవ్ర అవరోధంగా మారడంతో పాటు తరచు ప్రమాదాలు చోటు చేసుకునేవి దీనికి తోడు వాదోపోవాదాలు జరిగి ఘర్షణ చేయటం చోటు చేసుకోవడం పరిపాటిగా మారింది. చెరుకుపల్లి మండలంలో వాహందారులకు, ప్రయాణికులకు ప్రధాన సమస్యగా ఉన్న ఈ విషయం పై నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై కందుల కృష్ణ తిరుపతిరావు వెంటనే దృష్టి సారించారు. చెరుకుపల్లి, గుల్లపల్లి గ్రామాలతో పాటు మండలంలోని జాతీయ రహదారి వెంట అన్ని





గ్రామాల్లో జాతీయ రహదారిపై ఉన్న ఆక్రమణలను తొలగించారు. ఆక్రమణలు తొలగింపులో సిఫార్సులు వచ్చినప్పటికీ ప్రజల, ప్రయాణికుల, వాహనదారుల ప్రయోజనాలపైనే ఆయన దృష్టి సారించడం పట్ల మండలంలోని ప్రజానీకంతో పాటు, తరచు ప్రయాణించే వాహనదారులు సైతం సంతోషం వ్యక్తం చేస్తూ ఎస్సై కందుల తిరుపతిరావు పనితీరు పట్ల అభినందనలు వ్యక్తం చేస్తున్నారు. అప్పుడెప్పుడో.. శివమణ ిగా పిలవబడే నాటి ఎస్సై వంశీధర్ టైంలో ఈ విధంగా చేశారని మళ్లీ ఇన్నాళ్లకు చెరుకుపల్లి గుల్లపల్లి గ్రామాల్లోని ప్రధాన రహదారులపై ఆక్రమణలు తొలగించి ప్రయాణ సౌకర్యాలు మెరుగుపరచడం సంతోషంగా ఉందని ప్రజలు వ్యక్తం చేస్తున్నారు.

# ఇస్లాంపేటలో ముఖ్యమంత్రి సహాయనిధి అందజేత

**మంగళగిరి, ఆగస్టు 8, ప్రభాతవార్త:** మంగళగిరి ఇస్లాంపేటకు చెందిన పఠాన్ మొయినుద్దీన్ మృతి చెందడంతో ఆయన కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంత్రి నారా లోకేష్ చొరవతో మంజూరైన



రూ.98,300 విలువైన చెక్కును టీడీపీ నాయకులు శనివారం కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, రాష్ట్ర మైనారిటీ సెల్ కార్యదర్శి అబ్దుల్ మజీద్, షేక్ జిలాని, షేక్ అన్వర్, షేక్ బాషా, షేక్ కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.

# బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలు

మంగళగిరి, ఆగస్టు 8, ప్రభాతవార్త మంగళగిరి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ సురబోయిన మురళి కృష్ణ, ఎగ్జిక్యూటివ్ మెంబర్ గూడవల్లి ప్రదీప్ కుమార్ ల పుట్టిన రోజులు



వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ జొన్నదుల లెనిన్ బాబు, జనరల్ సెక్రటరీ బేతపూడి నాయుడమ్మ జాయింట్ సెక్రటరీ సురబోయిన మురళి కృష్ణ స్పోర్ట్స్, కల్చరల్ సెక్రటరీ షేక్ సమీర్,దొడ్డక బ్రహ్మానంద రావు, కూరపాటి అంబేద్కర్, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ రెంటపల్లి రాజేష్, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ పొట్లూరి శరత్ చంద్ర ప్రసాద్,కట్టేపోగు కోటేశ్వర రావు, కడియం ప్రవీణ్, కామినేడి బాజీ గంగాధర్ రావు, బుల్లా పూర్ణ చంద్రరావు,కట్టెపుడి డేవిడ్, మేకల రవి, అరెగకూటి రామ్మోహన రెడ్డి, కూర్మల దుర్గా ప్రసాద్, పులగొర్ల సతీష్, నూతక్కి ఆనంద్ కుమార్, చిలకా శ్రీధర్, కుర్రా వెంకీ, డానియల్ కాంతారావు, పాల్గొన్నారు

# ఏఐ ఆధారిత నైపుణ్యాల పెంపు అవసరం

**- ఆచార్య కె.మధుమూర్తి**

**ఆచార్యనాగార్జున విశ్వవిద్యాలయం, ఆగస్ట్8, ప్రభాతవార్త:** వేగంగా అభివృద్ధి చెందుతున్న డిజిటల్ రంగంలో ఏఐ ఆధారిత నైపుణ్యాల పెంపుకు అధ్యాపకులు ఆసక్తి చూపాలని ఏపి ఉన్నత విద్యామండలి చైర్మన్ ఆచార్య కె.మధుమూర్తి సూచించారు. ఏపి ఉన్నతవిద్యా మండలి ఆధ్వర్యంలో రూసా 2.0 సహకారంతో ఏఎన్‌యులోని బాలమోహన్ దాస్ సెమినార్ హాల్‌లో 5రోజుల ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాంను శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉన్నత విద్యారంగంలో విశ్వవిద్యాలయాలను, అధ్యాపకులకు సిద్ధం చేసేందుకు ఇటువంటి శిక్షణా, అభ్యసన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఏపి నైపుణ్యాభివృద్ధి సంస్థ మాజీ కార్యదర్శి ఘంటా సుబ్బారావు వీడియో కంటెంట్‌ను రూపొందించడానికి జనరేటివ్ ఏఐ వినియోగంపై ఉపన్యసించారు. ఈ కార్యక్రమంలో న్యూఢిల్లీలోని ఎన్ఐఇపిఏ నుంచి వచ్చిన ఆచార్య కె.శ్రీనివాస్, ఏపిఎస్‌సిహెచ్ఇ వైస్‌చైర్మన్‌లు ఆచార్య ఎస్.విజయ భాస్కర రావు, ఆచార్య రత్నషీలామణి, అకడమిక్ ఆఫీసర్ డాక్టర్ ఎం.ప్రదీప్, కార్యదర్శి ఆచార్య బి.తిరుపతిరావు, వర్సిటీ కామర్స్ డీన్ ఆచార్య బట్టు నాగరాజు, వివిధ యూనివర్సిటీల నుంచి 100మంది అధ్యాపకులు పాల్గొన్నారు.

# మెగా డీఎస్సీతో నిరుద్యోగులను మోసగించిన ప్రభుత్వం

**మంత్రి లోకేష్ రాజీనామా చేయాలి.**

**ప్రత్తిపాడు వైసిపి సమన్వయకర్త బలసాని డిమాండ్.**

**ప్రత్తిపాడులో ముగిసిన వైసిపి రిలే నిరాహార దీక్షలు.**

**ప్రత్తిపాడు, ఆగస్టు 8, ప్రభాతవార్త :** మెగా డీఎస్సీ పేరుతో దగా డిఎస్సి నిర్వహించి నిరుద్యోగులను అన్ని విధాల ఇబ్బందులకు కూటమి ప్రభుత్వం గురిచేసిందని, దీనికి ప్రతిగా రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ మంత్రి పదవికి రాజీనామా చేయాలని ప్రత్తిపాడు వైసిపి సమన్వయకర్త బలసాని కిరణ్ కుమార్ డిమాండ్ చేశారు. ప్రత్తిపాడు నియోజకవర్గ కేంద్రంలో గత మూడు రోజులగా నిర్వహిస్తున్న వైసిపి రిలే నిరాహార దీక్షలు శనివారం ముగిశాయి. ఈ కార్యక్రమంలో వైసీపీ సమన్వయకర్త బలసాని పాల్గొని మాట్లాడుతూ.. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు నిరుద్యోగ యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని, లేకపోతే నిరుద్యోగ భృతి అందిస్తామని కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చి నిరుద్యోగులను దగా మోసం చేసిందని విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో విద్యార్థులు, నిరుద్యోగ యువత సమస్యలపై ఈనెల 6 నుండి 9వ తేదీ వరకు రిలే నిరాహార దీక్షలను వైసిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు చేపట్టినట్లు పేర్కొన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు రావాలంటే భవిష్యత్తు లో ఎప్పుడూ ఎన్నికలు వచ్చినా జగన్ ముఖ్యమంత్రి అయితే తప్ప కూటమి ప్రభుత్వం వల్ల ఏమీ కాదని విమర్శించారు. డీఎస్సీ 2025 లో జరిగిన అవకతవకలకు నైతిక బాధ్యత వహిస్తూ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ వెంటనే



మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. వైసిపి యువత, పార్టీ శ్రేణులు శాంతియుతంగా నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలను కూటమి నేతలు అడ్డుకోవడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. రానున్న ఎన్నికల్లో వైసీపీ అధికారంలోకి రావడం ఖాయమని జోస్యం చెప్పారు. అప్పుడు టిడిపి నాయకులను రోడ్లమీద కూర్చోవడానికి కూడా అనుమతించబోమని, ధర్నాలను చేయనివ్వమని హెచ్చరించారు. బ్రిటీష్ పాలన కూడా తలదించుకునే విధంగా కూటమి పాలన ఉందని విమర్శించారు. విజయవాడలో మల్లాది విష్ణు ఆధ్వర్యంలో జరుగుతున్న వైసిపి దీక్షా శిబిరంపై టిడిపి ఎమ్మెల్యే బోండా ఉమా దాడి దారుణం అన్నారు. మాచర్లలో పిన్నెల్లి రామకృష్ణారెడ్డి దీక్షకు పోలీసులు అనుమతి నిరాకరించారని, తాడిపత్రిలో కేతిరెడ్డి పెద్దారెడ్డిని పోలీసులు గృహనిర్బంధం చేశారని మండిపడ్డారు. పోలీసులు రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేయడానికే ఉద్యోగం చేస్తున్నారని విమర్శించారు. ఎన్ని నిర్బంధాలు ఎదురైనా పార్టీ ఆదేశాల మేరకు మంత్రి లోకేష్ రాజీనామా చేసే వరకు ఉద్యమిస్తామని చెప్పారు. ఈనెల 10న నియోజకవర్గ కేంద్రంలో వైసీపీ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో మెగా ర్యాలీ నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ ర్యాలీలో నియోజకవర్గంలోని విద్యార్థి విభాగం నేతలు, నిరుద్యోగ యువత అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు గులాం రసూల్, వైసిపి రీజినల్ వాలంటరీ కోఆర్డినేటర్ జొన్నలగడ్డ సీతారామిరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి మెట్టు వెంకటప్పరెడ్డి, రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు కందుకూరి జ్యోతి, బీసీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు దారం అశోక్ యాదవ్, పెదనందిపాడు, కాకుమాను, ప్రత్తిపాడు మండలాల వైసిపి అధ్యక్షులు కాసిం పీరా, కాకుమాను రవిబాబు, చల్లా హనుమంతు యాదవ్, కాకుమాను మండల మాజీ అధ్యక్షులు రామినేని శ్రీనివాసరావు, విద్యార్థి, యువజన విభాగం అధ్యక్షులు, వైసిపి నియోజకవర్గ పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు, విద్యార్థినీ విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మాదిగ ఉద్యోగులు..నేడు ఛలో ఒంగోలు..



**ప్రత్తిపాడు, ఆగస్టు 8, ప్రభాతవార్త :** మాదిగ ఉద్యోగుల సమైఖ్య (ఎంఈఎఫ్) జాతీయ సదస్సు నేడు ఒంగోలులో జరుగుతుందని ఎంఈఎఫ్ గుంటూరు జిల్లా ఇంచార్జ్ చెట్టిపోగు లక్ష్మణ్ కుమార్ శనివారం తెలిపారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ..మాదిగ ఉద్యోగులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై చర్చించుకునేందుకు మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు, పద్మశ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఒక వేదిక ఏర్పడినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. మాదిగ ఉద్యోగులు ప్రమోషన్ల విషయంలో ఎదుర్కొంటున్న సమస్యలపై నేడు ఒంగోలు సౌత్ బైపాస్ రోడ్డు, పాత జిల్లా పరిషత్తు కార్యాలయం ఎదురుగా ఉన్న తిరుమల బాలాజీ ఫంక్షన్ హాల్ నందు మాదిగ ఉద్యోగుల సమాఖ్య జాతీయ సదస్సు ఉదయం 10 గంటలకు జరుగుతుందని వివరించారు. కావున ఎంఈఎఫ్ జాతీయ, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయి నాయకులు, అన్ని శాఖలలో విధులు నిర్వహిస్తున్న మాదిగ ఉద్యోగులు తప్పనిసరిగా ఈ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని కోరారు. మూడు దశాబ్దాల పాటు ఎమ్మార్పీఎస్, ఎంఈఎఫ్, ఏపీఎన్జీవో, ది సిటిఎన్జీవో ఇలా ఎన్నో సంఘాల్లో పనిచేసిన, ఇప్పటికీ చేస్తూఉన్న అనుభవంతో, లోతైన ఆలోచనలతో మొదటి నుండి చూసిన, పరిశీలించిన అంశాల దృష్ట్యా , మనం విడివిడిగా ఎన్ని సంఘాల్లో ఉన్నప్పటికీ మాదిగ ఉద్యోగులుగా మనం మన జాతిని ఆర్థికంగా శక్తివంతమైన జాతిగా మార్చాలనుకుంటేఎంఈఎఫ్, ఎంఆర్పిఎస్ లను బలోపేతం చేసుకోవలసిన చారిత్రక అవసరత ఉందన్నారు. మన జాతి గౌరవనీయులు, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆశీస్సులతో జరుగుతున్న జాతీయ మాదిగ ఉద్యోగుల కార్యవర్గ సమావేశానికి అందుబాటులో ఉన్న ప్రతి మాదిగ ఉద్యోగి తరలిరావాలని పిలుపునిచ్చారు. చారిత్రక అవసరత అన్న పదాన్ని ఉద్యోగులుగా సమాజాన్ని చూసినవారిగా మనం లోతుగా అర్థం చేసుకోవాల్సి ఉందని పేర్కొన్నారు. జిల్లా నుండి బస్సులు, కార్లు, రైళ్లు, తదితర వాహనాల్లో సుమారు 150 మంది ఉద్యోగులు ఒంగోలు తరలి వస్తున్నట్లు ఎంఈఎఫ్ రాష్ట్ర నాయకులు కనుమూరి జగజ్జీవన్ కుమార్, కూచిపూడి రామారావు తెలిపారు.

# యువతలోని ప్రతిభను వెలికి తీసేందుకు ఎక్స్‌పోలు ఎంతగానో దోహదపడతాయి

**శాసనసభ్యురాలు గల్లా మాధవి**

**గుంటూరు విద్య ఆగస్టు 8 ప్రభాతవార్త :** యువతలోని ప్రతిభను వెలికితీసేందుకు, కొత్త వ్యాపార ఆలోచనలకు వేదిక కల్పించేందుకు ఇటువంటి ఎక్స్పోలు ఎంతో ఉపయోగపడతాయని గుంటూరు పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యురాలు గళ్ళ మాధవి అన్నారు. ఆదివారం ఎక్స్పోలోని పలు స్టాల్స్ ను పరిశీలించిన అందరం గల్లా మాధవి మాట్లాడారు. యువత అంది వచ్చిన అవకాశాలను ఉపయోగించుకొని స్టార్టప్





కంపెనీలను ఏర్పాటు చేసి స్వయం సమృద్ధి తో అభివృద్ధి సాధించాలని ఆమె పిలుపునిచ్చారుజీఎస్టీ ఆడిటర్ సుందర్ రామశర్మ మాట్లాడుతూ గుంటూరులో వ్యాపార, పారిశ్రామిక రంగాల అభివృద్ధికి ఇటువంటి కార్యక్రమాలు మరింత విస్తృతంగా నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు.

కిట్స్ విద్యాసంస్థల అధినేత కోయా సుబ్బారావు మాట్లాడుతూ

కళాశాల స్థాయిలోనే విద్యార్థుల్లో ఇన్నోవేటివ్ ఆలోచనలు, సృజనాత్మకతను పెంపొందించి, స్టార్టప్‌ల వైపు ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని.. అన్నారు. యువతను ఔత్సాహిక పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వాలు, విద్యాసంస్థలు, పారిశ్రామికవేత్తలు కలిసి పనిచేయాలని సూచించారు. ప్రధాని ..నరేంద్ర మోదీ.. ముఖ్యమంత్రి ..నారా చంద్రబాబు నాయుడు.. అభివృద్ధి, స్టార్టప్‌లు, యువ పారిశ్రామికవేత్తలకు ప్రాధాన్యత ఇస్తున్నారని, ఆ దిశగా విద్యార్థుల్లోనే స్టార్టప్ సంస్కృతిని పెంపొందించాలని అన్నారు. యువతలో మంచి ఎంటర్ ప్రెన్యూర్లను తయారు చేయాలి. ఇలాంటి కార్యక్రమాలు వారికి స్ఫూర్తిని అందిస్తాయి. నేనూ ఒక యంగ్ ఎంటర్‌ప్రెన్యూర్‌గా ఈ ప్రయాణాన్ని అనుభవించాను అని కోయా సుబ్బారావు పేర్కొన్నారు. రంగావజ్జుల లక్ష్మీపతి మాట్లాడుతూ ఎక్స్పో విజయానికి కృషి చేస్తున్న పారిశ్రామికవేత్తలు, స్టార్టప్ సంస్థలు, నిర్వాహకులు, కార్యకర్తలందరికీ అభినందనలు తెలిపారు.ధృతి హాస్పిటల్స్‌కు చెందిన డాక్టర్ హరికృష్ణ మాట్లాడుతూ బీ2 ఎక్స్పో వంటి కార్యక్రమాలు వ్యాపార రంగానికే కాకుండా సమాజానికి కూడా ఉపయోగపడేలా ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. శ్రీధర్ బాబు హేమంత్ రవిశంకర్, ఏవి రమణమూర్తి, వీరకుమార్, బద్రి, కోటేశ్వరరావు, అన్నంరాజు వంశీ, డాక్టర్ రమణ ఇతర కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# వివిఐటియులో అధ్యాపకులకు "స్టూడెంట్ మెంటార్‌షిప్" పై అవగాహన సదస్సు

**గుంటూరు విద్య ఆగస్టు 8 ప్రభాతవార్త :** వాసిరెడ్డి వెంకటాద్రి ఇంటర్నేషనల్ టెక్నోలాజికల్ యూనివర్సిటీ నందు విద్యార్థులకు ఆధునిక సాంకేతికతతో పాటు మానసిక స్థైర్యం, భావోద్వేగాల నియంత్రణ పెంపొందించే విధంగా అధ్యాపకులకు స్టూడెంట్ మెంటార్‌షిప్ పై శిక్షణా తరగతులు నిర్వహించినట్లు వివిఐటి ప్రో



ఛాన్సలర్ వాసిరెడ్డి మహాదేవ్ తెలిపారు.మూడు రోజులపాటు నిర్వహించిన ఈ సదస్సుకు ప్రముఖ సైకాలజిస్ట్ ప్రొఫెసర్ టి.డి విమల అధ్యాపకులకు శిక్షణ అందించినట్లు తెలిపారు. ఈ సదస్సులో టి.డి విమల మాట్లాడుతూ నేటి ఆధునిక యుగంలో సాంకేతికత అత్యంత వేగంగా రూపాంతరం చెందుతోందని, అవకాశాలు దక్కించుకోవడంలో విద్యార్థులు తీవ్రపోటీని ఎదుర్కొంటున్నారని అన్నారు. అధ్యాపకులు విద్యార్థులలో ఉన్న మానసిక స్థితిని, భావోద్వేగాలను అర్థం చేసుకుని వారికి సకాలంలో సరైన మార్గనిర్దేశం చేయాలని, వారిలో ఆత్మస్థైర్యాన్ని నింపాలని అన్నారు. అనంతరం వివిఐటి విశ్వవిద్యాలయం ఛాన్సలర్ వాసిరెడ్డి విద్యాసాగర్ ప్రొఫెసర్ టి.డి. విమలను సత్కరించారు.ఈ కార్యక్రమంలో వివిఐటియు రిజిస్ట్రార్ డా॥ వై. మల్లికార్జునరెడ్డి, డైరెక్టర్ ఇంటర్నేషనల్ రిలేషన్స్ మామిళ్లపల్లి శ్రీకృష్ణ, టీచింగ్ లెర్నింగ్ సెంటర్ హెడ్ డా॥ రావెల నవీన్, సంధానకర్త ప్రొఫెసర్ నూతలపాటి అరవింద్ మరియు అధ్యాపకులు పాల్గొన్నారు.

# డిజిటల్ నైపుణ్యాలతో ఉపాధి అవకాశాలు

**ఆచార్యనాగార్జున విశ్వవిద్యాలయం, ఆగస్టు8, ప్రభాతవార్త:** విద్యార్థులు కాలానికి అనుగుణంగా నైపుణ్యాలు పెంచుకుంటే అపారమైన ఉపాధి అవకాశాలుంటాయని ఏఎన్‌యు ఇన్‌చార్జ్ రెక్టార్ ఆచార్య ఆర్.శివరాం ప్రసాద్ సూచించారు. ఏఎన్‌యులోని కామర్స్ అండ్ మేనేజ్‌మెంట్ విభాగంలో కార్పోరేట్ ఇన్నోవేటివ్ టెక్నాలజీ ప్రైవేట్ లిమిటెడ్, రూసా 2.0 సహకారంతో వారం రోజుల ఎస్‌క్యూఎల్ అండ్ పవర్ బిఐపై శిక్షణా తరగతులు ముగిశాయి. ముగింపు కార్యక్రమంలో ఆయన విద్యార్థులకు సర్టిఫికెట్‌లు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నేటి డిజిటల్ యుగంలో ఎస్‌క్యూఎల్ పవర్ బిఐ వంటి సాంకేతిక నైపుణ్యాలు విద్యార్థుల ఉపాధి అవకాశాలను విస్తృతం చేస్తాయన్నారు. విద్యార్థులు నిరంతరం సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శిక్షణ ఇచ్చిన రవికుమార్ రెడ్డి, విభాగం అధ్యాపకులు డాక్టర్ ఎన్. రత్నకిషోర్, డాక్టర్ ఎన్.ప్రసన్నకుమార్‌లు సంచాలకులుగా వ్యవహరించారు.

9 -8Pg9th cheli_9 -8Pg9th cheli.qxd 09/Aug/26 1:00 AM Page 1




# మునగాకు రుచులు

మునగాకంటే ఆషామాషీ అనుకున్నారా? అదేంకాదు. మునగాకు తింటే శరీరమంతా ఆరోగ్యంగా ఉన్నట్లే! అది బలాన్నిస్తుంది, రోగనిరోధకశక్తిని పెంచుతుంది. ఈ కాలంలో వచ్చే అనారోగ్యాల నుంచి కాపాడుతుంది. అంత మంచి మునగాకుతో ఈ వెరైటీలు చేసి చూడండి. !

## థోరన్..

**కావలసినవి :** మునగాకు-4 కప్పులు, కొబ్బరి తురుము- కప్పు, ఉల్లిపాయ ముక్కలు- కప్పున్నర, ఉప్పు-రుచికి సరిపడా, ఆవాలు, జీలకర్ర, పసుపు, వెల్లుల్లి తరుగు- చెంచా చొప్పువ, నూనె-2 టేబుల్ స్పూన్లు, ఎండు మిర్చి-3, కరివేపాకు-2 రెబ్బలు.



**తయారీ :** మునగాకునుకడిగి నీళ్ల లేకుండా వడకట్టాలి. మిక్సీ జార్‌లో కొబ్బరి తురుము, అరకప్పు ఉల్లిముక్కలు, పసుపు, వెల్లుల్లి తరుగు, ఎండుమిర్చి వేసి గ్రైండ్ చేయాలి. కడాయిలో నూనె వేడయ్యాక.. ఆవాలు వేయాలి. అవి చిటపట లాడతున్నప్పుడు జీలకర్ర, కరివేపాకు, మిగిలిన ఉల్లిముక్కలను జోడించాలి. అవి కాస్త వేగాక.. మునగాకు, ఉప్పువేసి మగ్గనివ్వాలి. మధ్యమధ్యలో కలియబెడుతూ.. పది నిమిషాల తర్వాత కొబ్బరి మిశ్రమం జత చేయాలి. ఇంకో ఏడు నిమిషాల తర్వాత దించేస్తే.. ఘుమఘుమలాడే 'మునగాకు థోరన్' సిద్ధం.

## మఖానా...

**కావలసినవి :** ఫుల్ మఖానా- కప్పు, మునగాకు పొడి-టేబుల్ స్పూన్, నెయ్యి-రెండు చెంచాలు, ఛాట్ మసాలా-అర చెంచా, ఉప్పు-రుచికి సరిపడా.



**తయారీ :** కడాయిలో ముఖానాను కలియ తిప్పుతూ సన్న సెగ మీద వేయించాలి. నాలుగైదు నిమిషాల తర్వాత ఒకటి చేతిలోకి తీసుకుని నొక్కిచూడండి. సాగకుండా విరిగితే చక్కగా వేగినట్లు. వీటిని గిన్నెలోకి తీసి..అదే కడాయిలో నెయ్యి, మునగాకు పొడి, ఛాట్ మసాలా, ఉప్పు, వేయించిన ఫుల్ మఖానా వేసి..నిమిషం వేయించి దించేయండి. ఇది వేడిగా ఉన్నప్పుడే కరకరలాడుతూ రుచిగా ఉంటుంది. తర్వాత తినాలనుకుంటే గాలి చొరబడని సీసాలో భద్రం చేయాలి.

## పప్పు...

**కావలసినవి :** కందిపప్పు, మునగాకు-కప్పు చొప్పున, ఉల్లి తరుగు- అరకప్పు, చింతపండు- నిమ్మకాయంత, పచ్చిమిర్చి ముక్కలు-టేబుల్ స్పూన్, ఉప్పు-రుచికి సరిపడా, పసుపు-అర చెంచా, ఎండు మిర్చి-2, కరివేపాకు-4 రెబ్బలు, వెల్లుల్లి తరుగు- ముప్పావు చెంచా, ఆవాలు, శనగ పప్పు, మినపప్పు, జీలకర్ర-చెంచా చొప్పున, ఇంగువ-అర చెంచా.



**తయారీ :** కందిపప్పు, మునగాకులను రెండు కప్పుల నీళ్ల పోసి కుక్కర్‌లో మూడు విజిల్స్ వచ్చేవరకూ ఉడికించాలి. ఆవిరి పోయిన తర్వాత మూత తెరిచి చారు గరిటెతో మెత్తగా మెదపాలి. దీనికి కొన్ని నీళ్ల, చింతపండు గుజ్జు, పసుపు, ఉప్పు, జోడించి ఉడికించాలి. రెండు పొంగులు వచ్చాక దించేయాలి. ఇప్పుడు ఆవాలు, శనగపప్పు, మినపప్పు,జీలకర్ర, వెల్లుల్లి, తరుగు, ఎండుమిర్చి కరివేపాకు, ఇంగువలతో తాలింపు వేస్తే సరి. రుచికరమైన మునగాకు పప్పు రెడీ.


## ఆలూ సబ్జీ



**కావలసినవి :** మునగాకు-2 కప్పులు, బంగాళదుంపలు-3, ఉల్లితరుగు-పావు కప్పు, నూనె-2 టేబుల్ స్పూన్లు, ఉప్పు-రుచికి సరిపడా, తరిగిన పచ్చిమిర్చి-టేబుల్ స్పూన్, వెల్లుల్లి తరుగు-చెంచా, జీలకర్ర-ఒకటిన్నర చెంచా, గరం మసాలా- అర చెంచా, కారం- ముప్పావు చెంచా, పసుపు,ఇంగువ- పావు చెంచా చొప్పున. **తయారీ :** బంగాళదుంపలు చెక్కు తీసి, అంగుళమత ముక్కలు కోయాలి. కడాయిలో నూనె వేడయ్యాక జీలకర్ర.. అది వేగాక.. పచ్చిమిర్చి ముక్కలు, వెల్లుల్లి తరుగు, ఇంగువ, ఉల్లిపాయ ముక్కలు ఒక్కొక్కటిగా వేయాలి. ఉల్లి దోరగా వేగిన తర్వాత బంగాళదుంప ముక్కలు, పసుపు, ఉప్పు వేసి వేయించాలి. నాలుగు నిమిషాల తర్వాత మునగాకు జతచేసి.. మధ్యమధ్యలో కలియ తిప్పుతూ ఇంకో ఆరేడు నిమిషాలు వేయించాలి. చివర్లో కారం, గరంమసాలా జోడించి కలియ బెట్టి దించేస్తే సరిపోతుంది.

## పచ్చడి..

**కావలసినవి :** మునగాకు, కొబ్బరి తురుము- కప్పు చొప్పున, పచ్చిమిర్చి-8, అల్లం ముద్ద-చెంచా, ఉప్పు-రుచికి సరిపడా, నూనె-2 టేబుల్ స్పూన్లు, నిమ్మరసం-రెండు చెంచాలు, ఆవాలు, జీలకర్ర-చెంచా చొప్పున, కరివేపాకు-2 రెబ్బలు, ఇంగువ-పావు చెంచా, **తయారీ :** కడాయిలో ఒక టేబుల్ స్పూన్ నూనె కాగనిచ్చి పచ్చి మిర్చి, మునగాకులను ఒక నిమిషం వేయించాలి. ఎక్కువ వేగకూడదు. చల్లారిన తర్వాత మిక్సీ జార్‌లో వేసి.. కొబ్బరి తురుము, అల్లం ముద్ధ, ఉప్పు, అర కప్పు నీళ్ల జోడించి మెత్తగా గ్రైండ్ చేయాలి. మిగిలిన నూనె వేడిచేసి.. ఆవాలు, జీలకర్ర, కరివేపాకు, ఇంగువలతో తాలింపు వేసి, నిమ్మరసం కలిపితే సరి.. వహ్వా అనిపించే మునగాకు పచ్చడి తయారైపోతుంది.



## పరోటా...




**కావలసినవి :** గోధుమపిండి, మునగాకు-కప్పు చొప్పున, అల్లం ముద్ద-చెంచా, ఉప్పు-రుచికి సరిపడా, జీలకర్ర, కారం, గరం మసాలా- అర చెంచా చొప్పున, వాము, పసుపు- పావు చెంచా చొప్పున, నూనె-చెంచా, నెయ్యి-2 టేబుల్ స్పూన్లు.

**తయారీ :** మునగాకు కడిగి, పావుగంట నీళ్లలో ఉంచి, తర్వాత నీళ్ల తీసేయాలి. ఒక వెడల్పాటి పాత్రలో గోధుమపిండి, మునగాకు, అల్లం ముద్ద, ఉప్పు, జీలకర్ర, కారం, గరం మసాలా, వాము, పసుపు, నూనె వేసి కొన్ని నీళ్లతో బాగా కలపాలి. ఈ పిండిని ఒక అరగంట పక్కనుంచి, మరోసారి కలిపి.. చపాతీల కంటే కొంచెం మందంగా రొట్టెలు వత్తుకోవాలి. అన్నీ అయ్యాక.. పెనం వేడిచేసి.. నెయ్యితో పరోటాలను రెండు వైపులా కాల్చుకోవాలి. వీటికి చెట్నీ లేదా గ్రేవీ ఏదైనా బాగుంటుంది. □

# ముఖమెంతో ఛాయ

**వయసు పెరిగినా అందం తరిగిపోకూడదనే అందరూ కోరుకుంటారు. ఈ క్రమలోనే పలు చికిత్సలు తీసుకోవడంతో పాటు ఇంటి చిట్కాలూ పాటిస్తుంటారు. అయినా కొందరికి చిన్న వయసులోనే ముఖంపై ముడతలు, గీతలు.. వంటివి ఏర్పడు తుంటాయి. ఇలాంటి వృద్ధాప్య ఛాయల్ని దూరం చేయడంలో 'ఫేసియల్ కప్పింగ్' పద్ధతి చక్కగా దోహదం చేస్తుంది.**



బాడీ కప్పింగ్‌ను పోలి ఉన్నా.. ఎన్నో విధాలుగా అందాన్ని ద్విగుణీకృతం చేసే ఈ పద్ధతిని పాటించే అమ్మాయిల సంఖ్య క్రమంగా పెరుగుతుందం ట్నూరు. మరి, ఏంటీ ఫేషియల్ కప్పింగ్? సౌందర్య పోషణలో దీని పాత్రేంటి? తెలుసుకుందాం..



**బాడీ కప్పింగ్..** చాలామందికి తెలిసిన పద్ధతే! శారీరక నొప్పుల్ని దూరం చేసుకునేందుకు చాలా మంది ఈ చికిత్స తీసుకుంటారు. ఫేషియల్ కప్పింగ్' కూడా ఇలాంటిదే! కానీ దీని ప్రయోజ నాలు వేరుగా ఉం టాయి. చర్మానికి రక్తప్రసరణను పెంచి పునరుత్తేజితం చేసే ఈ సౌందర్య థెరపీతో వృద్ధాప్య ఛాయల్నీ దూరం చేసుకోవచ్చుంటున్నారు నిపుణులు. బాడీ కాప్పింగ్‌లో భాగంగా శరీరంపై కప్స్ అమర్చుకున్నప్పుడు మచ్చలు పడే అవకాశం ఎక్కువగా ఉన్నప్పటికీ. ఫేషియల్ కప్పింగ్‌లో ఈ సమస్య ఉండకపోవచ్చుంటున్నారు. కప్పింగ్‌లో మాదిరిగానే ఫేషియల్ కప్పింగ్‌లోనూ సిలికాన్, గ్లాస్ మెటీరియల్‌తో రూపొందించిన వివిధ రకాల కప్స్ ఉపయోగిస్తారు. అయితే ఇవి కాస్తమృదువుగా ఉండడం వల్ల చర్మంపై మచ్చలు పడే అవకాశం చాలా తక్కువంటున్నారు నిపుణులు. ఫేషియల్ కప్పింగ్ కోసం ప్రత్యేకమైన కిట్స్ కూడా మార్కెట్లో దొరుకుతున్నాయి. వాటిని ఉపయోగించి ఫేషియల్ కప్పింగ్ ఎలా చేసుకోవాలో తెలుసుకుందాం.


ముందుగా ముఖాన్ని శుభ్రం చేసుకొని కాస్త తేమగా ఉండేలా తుడుచుకోవాలి. ఇప్పుడుచేతులు, మునివేళ్లతో ముఖంపై కాసేపు మర్దన చేసుకోవాలి. కొన్ని ఫేస్ ఆయిల్/ సీరమ్‌ని కూడా వాడచ్చు. దీనివల్ల కప్ మచ్చలు చర్మంపై పడకుండా జాగ్రత్తపడచ్చు. గడ్డం వల్ల నుంచి కప్పింగ్ థెరపీ మొదలుపెట్టాలి. గడ్డం వద్ద చిన్న కప్‌ని అమర్చుకోవాలి. కాసేపటి తర్వాత నోటి చుట్టూ అక్కడక్కడా కప్‌ని కొన్ని నిమిషాల చొప్పున అమర్చుకోవాలి. ఇలా ఆపై బుగ్గలు, నుదుటి వరకూ దశల వారీగా కప్‌ను అమర్చుకొని తొలగించుకోవాలి. బుగ్గలు, నుదురు వంటి విశాలమైన ప్రదేశాల్లో పెద్ద కప్స్‌ని కూడా ఉపయోగించచ్చు. ఇలా అవసరమైన ముఖ భాగాల్లో కప్పింగ్ చేసుకోవాలి.

ముందుగా ఫేస్ ఆయిల్/సీరమ్ రాసుకున్న వాళ్ల కప్పింగ్ పూర్తయ్యాక ముఖం శుభ్రం చేసుకొని తడి పొడిగా ఉండేలా తుడుచుకోవాలి. ఆయిల్/సీరమ్ రాసుకోని వారు గోరువెచ్చటి నీటిని ముఖంపై చల్లుకొని తుడుచుకుంటే సరిపోతుంది. దీని వల్ల చర్మ రంధ్రాలు తెరుచుకొని శ్వాసిస్తాయి. ఫలితంగా అందం ఇనుమడిస్తుంది. ఆపై మీ బ్యూటీ రొటీన్‌ని యథావిధిగా కొనసాగించచ్చు. ఫేషియల్ కప్పింగ్.. సౌందర్య పోషణలో భాగంగా ఉపయోగించే పదార్థాల్ని చర్మం మరింతగా శోషించుకునేలా ప్రేరేపిస్తుంది. అవగాహన ఉన్న వారు ఫేషియల్ కప్పింగ్‌ని ఇంట్లోనే స్వయంగా చేసుకోవచ్చు. లేదంటే నిపుణులు ఎందుకంటే సరైన పద్ధతిలో దీన్ని పాటించినప్పుడు సత్ఫలితాలు పొందవచ్చుంటున్నారు. □

## చిట్కా

**స్నానమ్ నామా మనః** ప్రసాధనకరం దుస్వప్న విధ్వంసకం స్నానం డిప్రెషన్‌ను తొలగిస్తుంది. ఇది చెడ్డ కలలనును దూరం చేస్తుంది. **స్నానం ఆచరేత్ భుక్వా:** ఆహారం తీసుకున్న వెంటనే స్నానం చేయకండి. జీర్ణక్రియ ప్రతికూలంగా ప్రభావితమవుతుంది. □

## మోక్ష గామిని కామికా ఏకాదశి



ఆషాఢ మాసంలో వచ్చే కృష్ణ పక్ష ఏకాదశిని కామిక ఏకాదశి అంటారు. పేరుకు తగ్గట్లే ఈ ఏకాదశి మనసులోని కోరికలను సిద్ధింపచేస్తుంది. ఇది శ్రీమహావిష్ణువు యోగ నిద్రలోకి వచ్చిన తర్వాత వచ్చే మొదటి ఏకాదశి కావడం వలన పవిత్రంగా భావించి స్వామిని పూజిస్తారు. కామిక ఏకాదశినాడు పాలు ఇచ్చే గోవును దూడతో సహా, గ్రాసం కలిపి దానం చేస్తే సమస్త దేవతల ఆశీర్వాదం లభిస్తుంది. ఈ రోజు ఉపవాసం ఉండటం, జాగరణ చేయడం, వెన్నను దానం చేయడం, తులసిమొక్క వద్ద నేతిదీపం వెలిగించటం శ్రేష్ఠం. కామిక ఏకాదశి విశిష్టత గురించి బ్రహ్మదేవుడు నారదుడికి, శ్రీకృష్ణుడు ధర్మరాజుకు వివరించినట్లు పౌరాణిక కథనాలున్నాయి. ఈ రోజు తులసి ఆకులతో విష్ణువును పూజిస్తే సర్వపాపాల నుంచి విముక్తులవు తారు, మోక్షం లభిస్తుంది అన్నది పురాణ వచనం. కామిక ఏకాదశి రోజున శ్రీమహావిష్ణువుకు తులసి దళాలను సమర్పించడం అత్యంత శ్రేష్ఠమైన పూజగా పరిగణించబడుతుంది. తులసి సమర్పణ ద్వారా లభించే పుణ్యం బంగారం, వెండి వంటి విలువైన దానాల ద్వారా కూడా లభించదని ధార్మిక గ్రంథాలు వివరిస్తాయి. ఈ రోజున భక్తితో విష్ణుమూర్తిని ఆరాధించే వారికి మాత్రమే కాకుండా, వారి పితృదేవతలకు కూడా శ్రేయస్సు, మోక్షం కలుగుతుందని విశ్వాసం. కుటుంబంలో సుఖశాంతులు నెలకొని, దైవానుగ్రహం లభిస్తుందని భక్తులు నమ్ముతారు. □

# తెర

## అందాల అరబొమ్మ !




## 'హాయ్' 28న గ్రాండ్ రిలీజ్




లేడీ సూపర్ స్టార్ నయనతార, కవిన్ తొలిసారి కలిసి నటిస్తున్న ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ ఖిహాయ్ఖి విడుదల తేదీని మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. ప్రపంచ వ్యాప్తంగా ఈ చిత్రం ఆగస్టు 28న గ్రాండ్‌గా ప్రేక్షకుల ముందుకు రానుంది. విష్ణు దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రంలో నయనతార, కవిన్‌తో పాటు కె. భాగ్య రాజ్, ప్రభు, రాధికా శరత్‌కుమార్, వీటీవీ గణేష్, సత్యన్, ఆదిత్య కథిర్, ఖురైషి తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. రాజేష్ శుక్లా సినిమాటోగ్రఫీ అందించగా, జెన్ మార్టిన్ సంగీతం సమకూర్చారు. ఫిలోమిన్ రాజ్ ఎడిటర్‌గా, ఎస్. కన్నన్ ప్రొడక్షన్ డిజైనర్‌గా పనిచేస్తున్నారు. జీ స్టూడియోస్, ది రౌడీ పిక్చర్స్, సెవెన్ స్క్రీన్ స్టూడియో బ్యానర్లపై నయనతార, విఘ్నేష్ శివన్, ఎస్.ఎస్.లలిత్ కుమార్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. వినోద్ సి.జే., కె.ఎస్. మయిల్ వాగనన్ సహ నిర్మాతలుగా వ్యవహరిస్తుండగా, వి.కె. కుబేంద్రన్ క్రియేటివ్ ప్రొడ్యూసర్‌గా ఉన్నారు. ఇప్పటికే విడుదలైన తొలి పాటకు డిజిటల్ వేదికల్లో మిలియన్ల వ్యూస్ రావడంతో పాటు అద్భుతమైన స్పందన లభించింది. దీంతో సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి. తాజాగా విడుదల చేసిన కొత్త పోస్టర్‌తో పాటు ఆగస్టు 28 విడుదల తేదీని మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. దర్శకుడు విష్ణు మాట్లాడుతూ, "హాయ్ టైటిల్‌లాగే ఇది ఒక సింపుల్, హార్ట్‌వార్మింగ్, ఫీల్‌గుడ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్. చెన్నై, కోయంబత్తూరు, పొల్లాచ్చి నేపథ్యాల్లో సాగే ఈ సినిమా కుటుంబం మొత్తం కలిసి థియేటర్‌లో చూసి ఆస్వాదించేలా రూపొందించాం.

## 'కొరియన్ కనకరాజు'కు అద్భుతమైన రెస్పాన్స్



ప్రేక్షకులు కడుపుబ్బా నవ్వుతూ సినిమాను ఎంజాయ్ చేస్తున్నారు. ఇంత గొప్ప విజయాన్ని అందించిన ప్రేక్షకులందరికీ హృదయపూర్వక ధన్య వాదాలు: సక్సెస్ ప్రెస్ మీట్‌లో మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ లేటెస్ట్ బ్లాక్ బస్టర్ కొరియన్ కనకరాజు. మేర్లపాక గాంధీ దర్శకత్వంలో యూవీ క్రియేషన్స్, ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్ సంయుక్తంగా నిర్మించాయి. ఆగస్టు 6న జరిగిన ప్రీమియర్స్ కి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. ఆగస్టు 7న వరల్డ్ వైడ్ థియేటర్లలో గ్రాండ్‌గా విడుదలైన ఈ చిత్రం బ్లాక్ బస్టర్ రెస్పాన్స్ హౌస్ ఫుల్ కలెక్షన్స్ తో రన్ అవుతోంది. ప్రెస్ మీట్ లో హీరో వరుణ్ తేజ్ మాట్లాడుతూ.. "నిన్న సాయంత్రం ప్రీమియర్స్ నుంచి వచ్చిన రెస్పాన్స్ చూసి చాలా ఆనందంగా అనిపించింది. మొదటి నుంచి ఈ సినిమాపై మాకు పూర్తి నమ్మకం ఉంది. కానీ మేము ఊహించిన దానికంటే అద్భుతమైన స్పందన ప్రేక్షకుల నుంచి వచ్చింది. ప్రేక్షకులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు. దర్శకుడు మేర్లపాక గాంధీ మాట్లాడుతూ: నాకు కావాల్సిన హిట్ ఖికొరియన్ కనకరాజుఖిగా వచ్చింది. మొదటి నుంచి వరుణ్ తేజ్ ఈ సినిమాకు బ్యాక్‌బోన్‌లా నిలబడి ప్రతి విషయంలో అండగా ఉన్నారు. హీరోయిన్ రితిక నాయక్ మాట్లాడుతూ: తెలుగు ప్రేక్షకులు ఇస్తున్న ప్రేమ, ఆదరణకు చాలా ఆనందంగా ఉంది. నిర్మాత శిరీష్ మాట్లాడుతూ: కొరియన్ కనకరాజు టీమ్ మొత్తానికి అభినందనలు.

## 'అగధ' అద్భుతంగా ఉంటుంది: హీరో శ్రవణ్ రెడ్డి



**'దర్టీ హరి'తర్వాత ఇంత గ్యాప్ ఎందుకు వచ్చింది?..**

'దర్టీ హర్రి కరోనాలో రిలీజ్ అయింది. ఓటీటీలోకి నేరుగా వచ్చినా అక్కడ మాకు అద్భుతమైన రెస్పాన్స్ దక్కింది. ఆ టైంలోనే నాకు చాలా ఆఫర్స్ వచ్చాయి. కానీ కరోనా, లాక్డౌన్ కారణంగా ఆలస్యం అవుతూ వచ్చాయి. మంగళవారం సినిమా కోసం దాదాపు ఏడాది వెచ్చించాను. ఇక చివరకు మళ్లీ ఎంఎస్ రాజు గారు నాకు ఈ అగధ అవకాశాన్ని ఇచ్చారు.

**'అగధ'లో మీ పాత్ర తీరు గురించి చెప్పండి?..**

'దర్టీ హర్రికి పూర్తి భిన్నంగా 'అగధ పాత్ర ఉంటుంది. చాలా పార్శ్వాలు ఉండేలా కారెక్టర్‌ను డిజైన్ చేశారు. చాలా షేడ్స్ ఉన్న ఈ పాత్రను పోషించడం ఆనందంగా ఉంది. ఎంఎస్ రాజువంటి విజన్ ఉన్న ఫిల్మ్ మేకర్ మళ్లీ నాకు అవకాశం ఇవ్వడం చాలా లక్కీ అనిపిస్తుంది.'అగధ నాకు ఎంతో ఛాలెంజింగ్‌గా, డిఫరెంట్ ఎక్స్‌పీరియెన్స్ ఇచ్చింది.

**'అగధ' ట్రైలర్ చూస్తే మీదే నెగెటివ్ పాత్రలా కనిపిస్తోంది?..**

ఇందులో నెగెటివ్ పాత్ర అనేది ఉండదు. పరిస్థితుల వల్లే పాత్రలు అలా ప్రవర్తిస్తుంటాయి. గుడ్ వర్సెస్ బ్యాడ్, గాడ్ వర్సెస్ ఈవిల్ అన్నట్టుగా సాగుతుంది. నా పాత్ర కోసం హోం వర్క్ చేయడానికి గానీ, ప్రిపేర్ అవ్వడానికిగానీ నాకు టైం దొరకలేదు. కథ చెప్పిన నాలుగో రోజే సెట్ మీదకు వచ్చాను.

**'అగధ' విజయంపై, మీ పాత్రపై ఎలాంటి అంచనాలు న్నాయి?..**

అంచనాలు లేకుండాఎలా ఉంటాయి (నవ్వుతూ). 'దర్టీ హర్రి ఓటీటీలో సక్సెస్ అయింది. అయితే హీరోకి బాక్సాఫీస్ నంబర్లే ముఖ్యం. 'అగధతో నాకు ఆ బాక్సాఫీస్ స్టాంప్ వస్తుందని ఆశిస్తున్నాను.

**ఎం.ఎస్. రాజుతో మీ వర్క్ ఎక్స్‌పీరియెన్స్ గురించి చెప్పండి?..**

'దర్టీ హర్రి, అగధ కోసం ఎంఎస్ రాజు గారు రాసిన కథ, నా పాత్ర చాలా కొత్తగా అనిపిస్తుంది. ఎంఎస్ రాజు గారిని'అగధ సెట్‌లో చూస్తే చాలా కొత్తగా కనిపించారు.

**అగధలో వీఎఫ్ఎక్స్ వర్క్ ఎలా ఉంటుంది?..**

'అగధ చిత్రాన్ని దాదాపు నేచురల్ లొకేషన్స్‌లోనే షూట్ చేశారు. కొన్ని మాత్రం సెట్స్ వేశారు. ఈ మిస్టిక్, హారర్ ఫీల్‌ను ఇవ్వడానికి సెట్స్ వేయాల్సి వచ్చింది. మా సినిమాలోని వీఎఫ్ఎక్స్ వర్క్ చాలా నీట్‌గా, ఇంపాక్ట్ క్రియేట్ చేసేలా ఉంటుంది.

**అగధకి సీక్వెల్ గానీ ప్రీక్వెల్ గానీ ఉంటుందా?..**

ఇలాంటి చిత్రాలకు కచ్చితంగా అలాంటి సౌలభ్యం ఉంటుంది. పర్టిక్యులర్‌గా పార్ట్ 2 అని వేయకపోయినా.. కథను అల్లుకోవచ్చు.

## 'డిసి'తో లోకేష్ కనగరాజ్ బ్లాక్‌బస్టర్ హిట్



సినిమా బాగుంటే ప్రేక్షకులు తప్పకుండా ఆదరిస్తారని 'డిసి' మరోసారి నిరూపించింది. ఇంత మంచి విజయాన్ని అందించిన ప్రేక్షకులందరికీ ధన్యవాదాలు: సక్సెస్ మీట్‌లో నిర్మాత సురేష్ బాబులోకేష్ కనగరాజ్ లేటెస్ట్ బ్లాక్ బస్టర్ డిసి. లోకేష్ కనగరాజ్ హీరోగా పరిచయమైన ఈ చిత్రాన్ని అరుణ్ మాథేశ్వరన్ దర్శకత్వం వహించారు. ఈ చిత్రాన్ని సన్ పిక్చర్స్ నిర్మించింది. వామికా గబ్బి, సంజనా కృష్ణమూర్తి హీరోయినన్స్‌గా నటించారు. అనిరుధ్ సంగీతం అందించారు. ప్రెస్ మీట్ లో నిర్మాత సురేష్ బాబు మాట్లాడుతూ.."అందరికీ నమస్కారం. 'డీసీ' సినిమాకు వస్తున్న రిపోర్ట్స్ అద్భుతంగా ఉన్నాయి. సన్ పిక్చర్స్‌కు ధన్యవాదాలు. ఏషియన్ సునీల్ గారు, దిల్ రాజు గారు, మేమంతా కలిసి ఈ సినిమాను డిస్ట్రిబ్యూట్ చేశాం. లోకేష్ కనగరాజ్ గారు పెద్ద దర్శకుడు. ఇప్పుడు మొదటిసారి హీరోగా నటించారు. అద్భుతమైన పెర్ఫామెన్స్ ఇచ్చారు. నిర్మాత సునీల్ నారంగ్ మాట్లాడుతూ: . ముందుగా ఈ సినిమా హక్కులు మాకు ఇచ్చిన సన్ పిక్చర్స్‌కు ధన్యవాదాలు. డీసీ అన్ని చోట్ల విజయవంతంగా ప్రదర్శితమవుతోంది. ఇది బ్లాక్‌బస్టర్ హిట్‌గా నిలిచింది. నిర్మాత శిరీష్ రెడ్డి మాటాడుతూ: ఇంత గొప్ప విజయాన్ని అందించిన తెలుగు ప్రేక్షకులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు. ఈ సినిమా హక్కులు మాకు ఇచ్చి మమ్మల్ని ప్రోత్సహించిన సన్ పిక్చర్స్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు. అన్ని ప్రాంతాల నుంచి అద్భుతమైన స్పందన వస్తోంది. స్క్రీన్స్ కూడా పెరుగుతున్నాయి. ఈ విజయం మాకు ఎంతో ఆనందాన్ని ఇచ్చింది.

## అంచనాలు పెంచేసిన విశాల్ 'మకుటం' ట్రైలర్



హీరోగా, దర్శకుడిగా విశాల్ చేస్తున్నతొలి చిత్రం మకుటంపై ఏర్పడిన హైప్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ఈ మూవీ సూపర్ గుడ్ ఫిల్మ్ బ్యానర్ మీద 99వ స్వర్గీయ ఆర్ బీ చౌదరి నిర్మాణంలో రూపుదిద్దుకుంది. ఈ సినిమాలో అంజలి, దుషార విజయన్ హీరోయిన్లుగా నటించారు. ఈ చిత్రాన్ని ఆగస్ట్ 14న భారీ ఎత్తున రిలీజ్ చేయబోతోన్నారు. ఇప్పటి వరకు రిలీజ్ చేసిన గ్లింప్స్, టీజర్, పాటలు అన్నీ కూడా ట్రెండ్ అయ్యాయి. ఇక తాజాగా విడుదల చేసిన ట్రైలర్ ఒక్కసారిగా అంచనాలు పెంచేసింది. ఫుల్ యాక్షన్ మోడ్‌తో ట్రైలర్ ఓపెన్ చేయడం.. ఆ తర్వాత ఫ్యామిలీ ఎమోషన్స్‌కి షిఫ్ట్ అవ్వడం.. మూడు డిఫరెంట్ గెటప్స్‌లో విశాల్ తన మాడ్యులేషన్‌ను చూపిస్తుండటం ట్రైలర్‌కి హైలెట్‌గా నిలిచింది. మాస్‌కి కావాల్సిన యాక్షన్ సీక్వెన్స్, యూత్‌కి కావాల్సిన లవ్, ఫ్యామిలీ ఆడియెన్స్‌కి కావాల్సిన ఎమోషన్స్ అన్నీ కూడా ఈ సినిమాలో ఉన్నాయని ట్రైలర్ చెప్పకనే చెబుతోంది.'ఆ సరుకుని నేను దించను.. ఇంకెవ్వరినీ దించనివ్వను రా అనే డైలాగ్‌ను లింగా, కృపాకర్ పాత్రల్లో విశాల్ చెప్పిన తీరు అద్భుతంగా ఉంది. ట్రైలర్‌లో చివరి షాట్ మాత్రం హైలెట్ అయ్యేలాఉంది. రిచర్డ్ ఎం.నాథన్ అభినందన్ రామానుజం కెమెరా వర్క్ అదిరిపోయింది. దిలీప్ సుబ్బరాయన్ కంపోజ్ చేసిన యాక్షన్ సీక్వెన్స్ మాస్ ఆడియెన్స్‌కి కిక్కిచ్చేలా ఉన్నాయి. ఇక జీవీ ప్రకాష్ పాటలు, ఆర్ఆర్ కూడా ప్రధాన ఆకర్షణగా నిలిచేట్టు ఉందని ఈ ట్రైలర్ చెబుతోంది. ఇక ఆగస్ట్ 14నఈ మూవీని భారీ ఎత్తున రిలీజ్ చేసేందుకు టీం సన్నాహాలు చేస్తోంది.

## సూర్య 'విశ్వనాథ్ & సన్స్' ట్రైలర్ విడుదల



హృదయాలను హత్తుకునే ఎమోషనల్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా భారీ అంచనాల ఙతమిళ స్టార్ హీరో సూర్య కథానాయకుడిగా నటించిన'విశ్వనాథ్ సన్స్ చిత్రం ట్రైలర్ విడుదలైంది. తొలి ఫ్రేమ్ నుంచే ఆహ్లాదకరమైన, భావోద్వేగ భరితమైన, హృదయాన్ని తాకే కుటుంబ కథా చిత్రంగా ఈ సినిమా ప్రేక్షకులను ఆకట్టుకుంటుందని ట్రైలర్ స్పష్టమైన సంకేతాలు ఇచ్చింది. దర్శకుడు వెంకీ అట్లూరి తనదైన భావోద్వేగ కథనంతో రూపొందించిన ఈ చిత్రాన్ని సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మించారు. ఈ ఏడాది అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఫ్యామిలీ ఎంటర్‌టైనర్లలో ఒకటిగా ఈ చిత్రం నిలవనుంది. ట్రైలర్‌లో సంజయ్ విశ్వనాథ్ అనే అంతర్జాతీయ పిస్టల్ షూటర్ పాత్రను పరిచయం చేశారు. నలభై ఏళ్ల వయస్సు దాటినా తన కలలను వదలకుండా ముందుకు సాగే వ్యక్తిగా సూర్య కనిపించారు. స్టైల్, హాస్యం, ప్రేమ, భావోద్వేగాలను అద్భుతంగా మేళవిస్తూ ఆయన మరోసారి తన సహజ నటనతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. వెంకీ అట్లూరి హృదయానికి హత్తుకునే రచనతో కలిసి సూర్య కెరీర్‌లో గుర్తుండిపోయే పాత్రల్లో ఇది ఒకటిగా నిలుస్తుందనే నమ్మకాన్ని ట్రైలర్ కలిగిస్తోంది. కథానాయిక మమితా బైజు తన సహజమైన అభినయంతో ఆకట్టుకోగా, రాధికా శరత్‌కుమార్, రవీనా టాండన్తో పాటు ఇతర ప్రముఖ నటీనటులు ఈ కుటుంబ కథకు మరింత బలం చేకూర్చారు. . జి.వి. ప్రకాష్ కుమార్ అందించిన హృద్యమైన సంగీతం, నిమిష్ రవి అందించిన అద్భుతమైన ఛాయాగ్రహణం, వెంకీ అట్లూరి తనదైన శైలిలో చెప్పిన భావోద్వేగ కథనం ట్రైలర్‌ను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లాయి.

# డిఎస్సీ కుంభకోణం పై సిబిఐ విచారణ జరిపించాలి

**-విద్యాశాఖామంత్రి నారా లోకేష్ తక్షణమే రాజీనామా చేయాలి**
**-ఇచ్చిన హామీ మేరకు నిరుద్యోగ భృతి చెల్లించాలి**
**-వైఎస్సార్‌కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ**

**చేబ్రోలు(పొన్నూరు), ఆగస్టు 8,ప్రభాతవార్త:** డిఎస్సీ-2025 కుంభకోణంపై సీబిఐ విచారణ జరిపించాలని వైఎస్సార్‌కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ డిమాండ్ చేశారు. మండల కేంద్రమైన చేబ్రోలులో శనివారం ఒక్కరోజు రిలే నిరాహారదీక్ష చేపట్టారు. దీక్షా శిబిరంలో అంబటి మురళీకృష్ణ మాట్లాడుతూ ఇటీవల జరిగిన డిఎస్సీ నియామకాల విషయంలో వెలుగులోకి వచ్చిన అవినీతి, ఆరోపణలు రాష్ట్రంలోని లక్షలాది మంది నిరుద్యోగ యువతలో తీవ్ర ఆందోళన కలిగించాయన్నారు. ప్రశ్నాపత్రాల లీకేజి, ఎంపిక ప్రక్రియలో అవకతవకలు, నిరుద్యోగుల



ప్రతిభకు(మెరిట్) అన్యాయం జరిగిందనే అనుమానాల నేపథ్యంలో ఈ వ్యవహారంపై సమగ్ర సీబిఐ విచారణ జరిపించాలన్నారు. సీబిఐ విచారణ ప్రభుత్వం కోరడం ద్వారా ప్రభుత్వ సచ్చీలతను కూడా రుజువు చేసుకొనే అవకాశం ఉంటుందన్నారు. ఉద్యోగాల కోసం ఎన్నో ఏళ్ళు కష్టపడి సిద్ధమైన అభ్యర్థుల భవిష్యత్తుతో ఎవరికీ చెలగాట మాడే హక్కులేదన్నారు. ప్రభుత్వం తక్షణమే అన్ని వివరాలను బహిర్గతం చేసి, నిష్పక్షపాత విచారణకు ఆదేశాలివ్వాలని డిమాండ్ చేశారు. డిఎస్సీలో జరిగిన అక్రమాల, అవినీతిపై బాధ్యత వహిస్తూ విద్యాశాఖామంత్రి నారా లోకేష్ తన మంత్రి పదవికి రాజీనామా చేయాలన్నారు. అదేవిధంగా ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి వెంటనే మంజూరు చేయాలన్నారు. విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు తక్షణమే ఫీజు రీఎంబర్స్‌మెంట్ నిధులు విడుదల చేయాలన్నారు. నిజాయితీగా పరీక్ష వ్రాసిన ప్రతి అభ్యర్థికి న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. యువత నమ్మకాన్ని కాపాడడం ప్రభుత్వ బాధ్యతన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్‌యార్డు మాజీ ఛైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు, పట్టణ పార్టీ అధ్యక్షుడు షేక్ నాజర్, డక్కుమళ్ళ రవి, చిర్రా అక్కిరెడ్డి, చింతలపూడి మురళీకృష్ణ, షేక్ మౌలాలి, ఆళ్ళ శ్రీరామిరెడ్డి, బద్దూరి భాస్కరరెడ్డి, మున్నంగి క్రాంతికుమార్‌రెడ్డి, కొల్లి శేషిరెడ్డి, దాసరి దానమ్మ, యాతం మమత, గుర్రపు శంకరరావు, వడ్లమూడి జాని, జ్యోతుల రఘు, తాటి హరికృష్ణ, అన్నదాసు సుబ్బారావు, సూదా గణేష్, గణిపిశెట్టి అంకమ్మ, బోడి క్రాంతికుమార్, గట్టుపల్లి పోలేశ్వరరావు, కొక్కిలిగడ్డ కిరణ్, ముడియాల మల్లికార్జునరెడ్డి, తాడిబోయిన వేణుగోపాల్, పల్లెంపాటి కోటేశ్వరరావు, కొక్కిలిగడ్డ రేవంత్ తదితరులున్నారు.

# చేనేత వర్గాలకు రాజ్యాధికారం తెదేపా తోనే సాధ్యం : ఎమ్మెల్సీఆలపాటి

**తెనాలి మున్సిపాలిటీ ఆగస్ట్8,(ప్రభాతవార్త):** చేనేత వర్గాలకు రాజ్యాధికారం కల్పించింది తెలుగుదేశం పార్టీ అని,వారి అభ్యున్నతికి పాటుపడింది కూడా తెలుగుదేశం పార్టీయేనని శాసనమండలి సభ్యులు తెనాలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి ఆలపాటి రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు.అంతర్జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా, శుక్రవారం తెనాలి మండలం, జగ్గడిగుంట పాలెం గ్రామంలో చేనేతలను సన్మానించిన శాసన మండలి సభ్యులు, ఆలపాటి రాజేంద్రప్రసాద్. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ మొదటి నుండి బిసి వర్గాలకు ముఖ్యంగా పద్మశాలీయులకు గుర్తింపు గౌరవం తీసుకురావటమే కాకుండా రాజ్యాధికారంలో వారిని భాగస్వామ్యులను చేసింది స్వర్గీయ ఎన్టీఆర్, తరువాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని దానికి ప్రతిఫలంగానే నేటికీ ఆయా వర్గాలు తెలుగుదేశం పార్టీకి అండగా నిలబడ్డాయని ఎమ్మెల్సీ ఆలపాటి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు జొన్నాదుల మహేష్, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ పాలడుగు సురేంద్ర,మున్సిపల్ కౌన్సిల్ మాజీ ఫ్లోర్ లీడర్ పసుపులేటి త్రిమూర్తి,తెనాలి మండల పార్టీ అధ్యక్షుడు నాగేశ్వరరావు,గోలి శ్రీనివాసు, కాటం రవి, కరుణయేసు, పరమేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు .అనంతరం రెండేళ్ల నమ్మకం,అభివృద్ధి, సంక్షేమం ఇంటింటి ప్రచారంలో భాగంగా శుక్రవారం జగ్గడిగుంట పాలెం గ్రామంలో కూటమి నాయకులు మరియు అధికారులతో కలిసి ఎంఎల్సి ఆలపాటి రాజేంద్రప్రసాద్ పర్యటించి ప్రజల నుండి వినతులను స్వీకరించారు.



# విద్యాశాఖ మంత్రి లోకేష్ రాజీనామా చేయాల్సిందే : పీటా నాగమోహన్ కృష్ణ

**రేపల్లె, ఆగస్టు 8, ప్రభాతవార్త:** రాష్ట్రంలో డిఎస్సీ నియామకాల్లో చోటుచేసుకున్న అవక తవకలకు బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తన పదవికి రాజీనామా చేయాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రేపల్లె నియోజకవర్గ సమన్వయకర్త పీటా నాగమోహన్ కృష్ణ డిమాండ్ చేశారు.రేపల్లె పట్టణంలోని మాజీ మంత్రి అంబటి రాంబాబు నివాసం ఆవరణలో వైకాపా కొనసాగిస్తున్న రిలే నిరాహార దీక్షలు శనివారం మూడో రోజుకు చేరాయి.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీట్‌లో జరిగిన అవకతవకలకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేసిన అంశాన్ని పరిగణలోకి తీసుకుని లోకేష్ కూడా రాజీనామా చేయాల్సిందే నన్నారు.అప్పటి వరకు తమ పోరాటం ఆగదని ఆయన స్పష్టం చేశారు.నిరుద్యోగ యువతను



మోసం చేస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కిందన్నారు.డిఎస్సీ అవక తవకలపై సిబిఐ విచారణ చేపట్టాలన్నారు.రేపల్లె ఎమ్మెల్యే,మంత్రి అనగాని సత్యప్రసాద్ పేకాటలను పెంచి పోషిస్తూ స్పోర్ట్స్ కోటాలో అంటూ డిఎస్సీ పోస్టులను నాయకుల ద్వారా రూ.20 లక్షల నుంచి రూ.25 లక్షల వరకు విక్రయించారని పీటా నాగమోహన్ కృష్ణ తీవ్రంగా ఆరోపించారు.ఈ వ్యవహారాన్ని వైకాపా అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఎట్టి పరిస్థితుల్లో వదలరని, ఎంతవరకైనా పోరాటం కొనసాగు తుందని ఆయన పేర్కొన్నారు.నిరుద్యోగ భృతి చెల్లింపు విషయంలోనూ కూటమి ప్రభుత్వం మోసం చేసిందని చెప్పారు.విద్యార్థులకు ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు అందని పరిస్థితి రాష్ట్రంలో కొనసాగుతున్నదని చెప్పారు.ఈ వ్యవహారాలను ప్రజలు గమనిస్తున్నారని తగిన సమయంలో కూటమి ప్రభుత్వానికి గుణపాఠం తప్పదని ఆయన హెచ్చరిం చారు.పోలీస్ యంత్రాం గాన్ని ఉపయోగించి ఉద్యమాల ను అణచివేసేందుకు కూటమి ప్రభుత్వం పాల్పడుతున్న దని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో వైకాపా మంగళగిరి నియోజకవర్గం పరిశీలకుడు యార్లగడ్డ మదన్ మోహన్,చిత్రాల ఓబేదు,చిమటా బాలాజీ,కరేటి శేషగిరిరావు,ఎస్ .ప్రభుకిరణ్, కృష్ణారెడ్డి, ఎన్.కోటేశ్వరరావు,దున్న రాంబాబు,ఎ.ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభం ఎప్పుడో..!

**పొన్నూరు, ఆగస్టు 8,ప్రభాతవార్త:** పురాణ కాలక్షేప మండపం ప్రారంభానికి నోచుకోక కాలక్షేప మండపంగానే కనువిందు చేస్తోంది. గత ఏడాది మే 4వ తేదీన స్థానిక శాసనసభ్యులు ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ భవన నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు. భవన నిర్మాణ పనులు శీఘ్ర గతిన సాగించినప్పటికీ ప్రారంభోత్సవం ఊసే కనిపించడం లేదు. కాలక్షేప మండపాన్ని స్థానిక శ్రీ సుందరవల్లీ రాజ్యలక్ష్మీ సమేత సాక్షి శ్రీ భావనారాయణస్వామి దేవాలయం ప్రాంగణంలో నిర్మించారు. ఈ నిర్మాణాన్ని బహుముఖ కార్య కలాపాలకు వినియోగపడే విధంగా తీర్చిదిద్దారు. ఆలయంలోకి వచ్చే భక్తులను ఈ కాలక్షేప మండపం ఆకర్షిస్తోంది. ఈ కార్యాలయంతో పాటు నిత్యం వచ్చే భక్తులకు కావాల్సిన సదుపాయాలను కూడా ఏర్పాటు చేస్తే బాగుంటుందని పలువురు భక్తులు కోరుతున్నారు. ముఖ్యంగా ఆలయానికి వచ్చే భక్తులకు మరుగుదొడ్ల సౌకర్యం ఇక్కడ లేకపోవడంతో సుదూర ప్రాంతాల నుంచి స్వామివారి దర్శనానికి వచ్చే భక్తులు చాలా ఇబ్బందులు పడాల్సి వస్తోందని పలువురు చెప్తున్నారు. త్వరలో



వచ్చే దసరా పండుగ నాటికైనా మరుగుదొడ్ల ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. నూతన ధర్మకర్తల మండలి ఈ విషయాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, దేవాలయంలో సమస్యల పరిష్కారంపై ప్రత్యేక చొరవ తీసుకోవాలని పలువురు భక్తులు కోరుతున్నారు.

# ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలి

**-సోషల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ కె.ఎల్.హర్షిత**

**పొన్నూరు, ఆగస్టు 8,ప్రభాతవార్త:** ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను, వసతులను సద్వినియోగం చేసుకొని ఉన్నతులుగా ఎదిగేవిధంగా విద్యార్థులు



ఆలోచన చేయాలని జిల్లా సోషల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ కె.ఎల్. హర్షిత సూచించారు. పట్టణంలోని సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహాన్ని సందర్శించారు. ఇక్కడి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. విద్యార్థులకు రోజువారి అందిస్తున్న మెనూను అడిగి తెలుసుకొన్నారు. ఆహారపదార్థాలు అన్నీ రుచి, శుచిగా తయారు చేసి వడ్డిస్తున్నారా..?లేదా..? అనే విషయాలను విద్యార్థులను అడిగి తెలుసుకొన్నారు. ఈ ఏడాది దుప్పట్లు, నైట్ డ్రస్‌లు, స్వెట్టర్‌లు, టర్కీటవల్స్ అందించారా..?లేదా..? అనే విషయాలను అడిగి తెలుసుకొన్నారు. మునిపల్లెలోని సంక్షేమ బాలుర వసతి గృహాన్ని సందర్శించి అక్కడి విద్యార్థులతో కొద్దిసేపు ముచ్చటించారు. పేద విద్యార్థుల విద్యాభ్యాసానికి ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకొని నిధులు కేటాయిస్తుందన్నారు. ప్రభుత్వం కేటాయిస్తున్న నిధులను సద్వినియోగం చేసుకొని చక్కగా చదివి మంచి జీవితాన్ని పొందేవిధంగా విద్యార్థులు ఆలోచన చేయాలన్నారు. తల్లిదండ్రుల యొక్క ఆశయాలు, ఆకాంక్షలకు అనుగుణంగా విద్యనభ్యసించి జీవితంలో ఎంచుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలని సూచించారు.

# నేడు ప్రహ్లాద చరిత్ర ప్రవచనం

**పొన్నూరు, ఆగస్టు 8,ప్రభాతవార్త:** ప్రతిమాసం వాణీదరహాసం సాహిత్య సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో బ్రాహ్మణ బజారులోని శ్రీ గాయత్రి మందిరం-శంకరమఠంలో ఈ నెల 9వ తేదీ సాయంత్రం 6.30గంటలకు ప్రహ్లాద చరిత్రపై ప్రవచన కార్యక్రమం నిర్వహించనున్నట్లు సంస్థ అధ్యక్షుడు నాగలింగం హరిహరపంత్ తెలిపారు. నరసరావుపేటకు చెందిన సంస్కృత పండితులు మంత్రిరాజు శివరామయ్య ఈ ప్రవచనం చేస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో సాహిత్యాభిమానులు, భాషాభిమానులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని హరిహరపంత్ కోరారు.

# ప్రభుత్వం దృష్టికి ప్రజా సమస్యలు

**రేపల్లె, ఆగస్టు 8, ప్రభాతవార్త:** ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళేందుకు తెదేపా నిర్వహిస్తున్న ఇంటింటి ప్రచార కార్యక్రమం ఎంతగానో దోహదపడుతున్నదని రేపల్లె చైతన్య వేదిక అధ్యక్షుడు,తెదేపా సీనియర్ నేత కొండపల్లి వెంకటేశ్వరరావు చెప్పారు.శనివారం రేపల్లె రైల్వే స్టేషన్ వద్ద ఆటో



డ్రైవర్లతో సమావేశమై కూటమి రెండేళ్ళ పాలన,సంక్షేమ పథకాల గురించి వివరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సూచన ప్రకారం రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి గురించి ప్రజలకు వివరిస్తున్నట్లు చెప్పారు.ఇప్పటికే రాష్ట్రంలోని 30 లక్షల మంది ప్రజల చెంత ప్రచారం ముగిసిందన్నారు.లక్షలాది మంది నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కల్పించేందుకు విదేశీ కంపెనీలను కూటమి ప్రభుత్వం ఆహ్వానించిందన్నారు.2047 నాటికి ఆంధ్రప్రదేశ్‌ను స్వర్ణాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృఢ సంకల్పంతో పనిచేస్తున్నారని కొండపల్లి వెంకటేశ్వరరావు చెప్పారు.రేపల్లె నియోజకవర్గంలో మునుపెన్నడూ లేని విధంగా రూ.1900 కోట్ల నిధులతో అభివృద్ధి జరిగిందంటే అందుకు మంత్రి అనగాని సత్యప్రసాద్ శక్తివంచన లేకుండా ప్రజల సంక్షేమం కోసం పనిచేయడమే కారణమని ఆయన తెలిపారు.రహదారుల అభివృద్ధి జరగటం విశేషమన్నారు.ఆటో డ్రైవర్లకు గత సంవత్సరం రూ.15 వేలు పంపిణీ చేసిన విధంగానే ఈ సంవత్సరం కూడా పంపిణీ చేయాలని డ్రైవర్లు కోరుతున్నారని ఆయన తెలిపారు.రైల్వే స్టేషన్ ఆవరణలో ఆటో డ్రైవర్లకు గుర్తింపు కార్డులు పంపిణీ చేసేవిధంగా మంత్రి అనగాని దృష్టికి తీసుకువెళ్తానని ఆయన చెప్పారు.ఈ కార్యక్రమంలో కరీముల్లా,ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఛలో ఢిల్లీ ఆందోళన విజయవంతం చేయాలి

**భట్టి ప్రోలు(రేపల్లె), ఆగస్టు 8, ప్రభాతవార్త:** కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సెప్టెంబరు 1వ తేదీ ఢిల్లీలో నిర్వహించే కార్యక్రమాన్ని విజయవంతం డిమాండ్ చేస్తూ ఆందోళన నిర్వహిస్తున్నట్లు నాగాంజనేయులు,శ్రీనివాసరావులు తెలిపారు.తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాలిస్తామని,ధరలను నియంత్రిస్తామని,ఉపాధి అవకాశాలు



చేయాలని సిపిఐ నాయకులు పి.నాగాంజనేయులు,బ ండారు శ్రీనివాసరావులు పిలుపునిచ్చారు.శని వారం భట్టి ప్రోలులోని భారత కమ్యూనిస్టు పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఛలో ఢిల్లీ కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు.ధరల పెరుగుదలను తక్షణమే అరికట్టాలని,సార్వత్రిక విద్య,ఆరోగ్యం సదుపాయాలను అందుబాటులోకి తేవాలని,పంటలకు కనీస మద్దతు ధరపై చట్టబద్ధత కల్పించాలని,ప్రతి ఒక్కరికీ ఉద్యోగమివ్వాలని మెరుగుపరుస్తామని కేంద్ర ప్రభుత్వం చేసిన వాగ్దానాలు నెరవేరలేదని ఆరోపించారు.ఛలో ఢిల్లీ కార్యక్రమానికి భారీగా ప్రజలు తరలిరావాలని కోరారు. మహిళల రక్షణకు చర్యలు తీసుకోవాలని, కాంట్రాక్టు ఉద్యోగుల హక్కులకు రక్షణ కల్పించాలని నాగాంజనే యులు,శ్రీనివాసరావులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి,భారత కమ్యూనిస్టు పార్టీ సీనియర్ రాజకీయవేత్త గొట్టుముక్కల బాలాజీ,కె.వీర మోహనరావు ,వి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# వ్యాధులను ముందే గుర్తిస్తే ఆర్థిక ఇబ్బందులుండవు

**-డాక్టర్ ఆలపాటి బ్రహ్మేష్**

**పొన్నూరు, ఆగస్టు 8,ప్రభాతవార్త:** వ్యాధులను ముందస్తుగా తెలుసుకోవడం ద్వారా పేద,మధ్య తరగతి కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బంది పడవలసిన పరిస్థితులు ఉండవని హైదరాబాదుకు చెందిన యశోద సూపర్ స్పెషాలిటీ సీనియర్ ఆర్థోపెడిక్ వైద్యులు డాక్టర్ ఆలపాటి బ్రహ్మేష్ అన్నారు. స్థానిక సుపథమ్ కళ్యాణ మండపంలో జరిగిన సెమినార్‌లో ఆయన ప్రసంగించారు. అనంతరం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ



హైదరాబాదు నగరానికి చెందిన యశోద హాస్పిటల్‌లో అధునాతన వైద్య పరికరాలను ఏర్పాటు చేసి యాజమాన్యం పేద, మధ్య తరగతి రోగ పీడితులకు వెసులుబాటు కల్పించి వైద్యాన్ని అందించడం సంతోషకరమన్నారు. ముఖ్యంగా ఆర్థోపెడిక్ విభాగంలో మోకాళ్ళకు సంబంధించిన పలు రోగాలను కాలయాపన చేయడం వల్ల రోగి తీవ్రంగా నష్టపోతున్నాడన్నారు. అదే ప్రాథమికంగా ఇబ్బందులను గుర్తించి వైద్యాన్ని స్వీకరించినట్లయితే ఆర్థిక భారం ఉండబోదని, సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందవచ్చన్నారు. సహజంగా ప్రమాదాలకు గురి అవడంతో పాటు కొంత వయో భారంతో కూడా ఎముకలు, కీళ్ళకు సంబంధించిన ఇబ్బందులు తలెత్తుతాయన్నారు. మోకాలు, నడుము, భుజములు, వెన్నుపాము తదితర వ్యాధులు ప్రారంభ దశలో గుర్తించి వైద్యాన్ని ఇవ్వడం తమ వైద్యశాల పరిధిలో కొనసాగిస్తున్నట్లు చెప్పారు. సమావేశంలో వైద్యశాల సీనియర్ ఎగ్జిక్యూటివ్ ఎస్.పవన్ కుమార్ పాల్గొన్నారు.

# పోటుమెరకలో శ్రీ వేంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు

**రేపల్లె, ఆగస్టు 8, ప్రభాతవార్త:** మండలంలోని పోటుమెరక జలార్తమ్మ ఎస్టీ కాలనీలో శనివారం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలను నిర్వహించారు.తిరుమల



తిరుపతి దేవస్థానం శ్రీవాణి ట్రస్ట్ ఆర్థిక నిధులతో సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్మించిన వేంకటేశ్వర స్వామి దేవాలయంలో చావలి భజన భక్త సమాజం భజన సంకీర్తనలు నిర్వహించారు.ఈ సందర్భంగా సమరసత సేవా ఫౌండేషన్ జిల్లా కన్వీనర్ పొన్నపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ కలియుగ ప్రత్యక్ష దైవం వేంకటేశ్వర స్వామిని పూజించడం వలన సమస్యలు తొలగిపోయి సకల శుభాలు లభిస్తాయని చెప్పారు.భక్తులు మొక్కులు తీర్చుకుంటూ అన్నప్రసాదాలు ఏర్పాటు చేయటం సంతోషదాయకమన్నారు.మాజీ సర్పంచ్ కాగితాల సుబ్బారావు కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు అన్నప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ధర్మ ప్రచారక్ జంజనం హేమశంకరరావు, రేపల్లె చెంచయ్య,పేరం కోటేశ్వరరావు, బి.సుందర రామిరెడ్డి,ఎం.రేణుకారావు, శ్రీకృష్ణయ్య, కామయ్య,అర్చకస్వామి కట్టా మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# శాకాంబరి అలంకారంలో రామలింగేశ్వరపేట శ్రీదుర్గా పార్వతీ అమ్మవారు

**తెనాలి ఆగస్ట్8(ప్రభాతవార్త):** స్థానిక రామలింగేశ్వరపేట లోని శ్రీ దుర్గా పార్వతీ సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో శాకాంబరి అలంకారం మహోత్సవం శనివారం వైభవంగా నిర్వహించారు. తొలుత అమ్మవారికి స్వామివారికి ఆలయ అర్చకులు వడ్డమూడి రాఘవేంద్ర వరప్రసాద్ ఆధ్వర్యంలో విశేష పూజలు నిర్వహించారు. స్థానిక మహిళలు పుచ్చా శైలజ ఆధ్వర్యంలో శ్రీ లలితా సహస్ర పారాయణ గావించారు. ఈ సందర్భంగా ఆలయ కార్య



నిర్వాహణాధికారి హరి ప్రసాద్ మాట్లాడుతూ, ఆషాడ మాసాన్ని పురస్కరించుకొని అమ్మవారికి విశేషంగా శాకంబరి అలంకారాన్ని ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెలిపారు. భక్తులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి శాకంబరి అలంకారానికి అనేక రకాల కూరగాయలు అందజేయడం అభినందనీయమన్నారు. స్వామి ,అమ్మవారు ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో, పాడిపంటలతో విలసిల్లాలని ఆకాంక్షించారు.

# ఎన్టీఆర్ జిల్లా బీజేపీ యువ మోర్చా ఇంచార్జిగా హరికృష్ణ నియామకం

**తెనాలి మున్సిపాలిటీ ఆగస్ట్ 8(ప్రభాతవార్త):** భారతీయ జనతా పార్టీ యువ మోర్చాను క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేస్తూ, యువతను దేశ నిర్మాణంలో భాగస్వాములను చేయడమే లక్ష్యంగా పార్టీ నాయకత్వం కీలక బాధ్యతలను అప్పగిస్తోంది.ఈ క్రమంలో భారతీయ జనతా యువ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు సునీల్ రెడ్డి ఎన్టీఆర్ జిల్లా యువ మోర్చా ఇన్‌చార్జిగా, తెనాలి పట్టణానికి చెందిన మైలా హరికృష్ణ ని నియమించడం పట్ల ఎన్టీఆర్ జిల్లా బీజేపీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు.పార్టీ సిద్ధాంతాల పట్ల అంకితభావం, యువతలో చైతన్యం తీసుకురావాలనే తపన, సంస్థాగత కార్యక్రమాలపై అవగాహన కలిగిన మైలా హరికృష్ణ



నియామకం పట్ల ఎన్టీఆర్ జిల్లా యువ మోర్చాకు మరింత బలాన్ని, నూతన ఉత్సాహాన్ని అందిస్తుందని పార్టీ నాయకులు, కార్యకర్తలు విశ్వసిస్తున్నారు. ఎన్టీఆర్ జిల్లాలో యువ మోర్చాను గ్రామస్థాయి నుంచి బలోపేతం చేస్తూ, యువతను పెద్ద సంఖ్యలో పార్టీతో అనుసంధానం చేసి, భారతీయ జనతా పార్టీని మరింత శక్తివంతం చేసే దిశగా ఆయన నాయకత్వం కీలకంగా నిలుస్తుందని ఆకాంక్షిస్తున్నామని పలువురు కార్యకర్తలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మైలా హరికృష్ణ కి ఎన్టీఆర్ జిల్లా బీజేపీ శ్రేణులు హృదయపూర్వక శుభాకాంక్షలు మరియు అభినందనలు తెలిపారు.

# కంచి కామాక్షి అమ్మవారికి భక్తిశ్రద్ధలతో సారె సమర్పణ

**పొన్నూరు, ఆగస్టు 8,ప్రభాతవార్త:** ఆషాఢ మాసంలో ప్రతి దేవాలయంలో అమ్మవారికి సారె



సమర్పించడం ఎప్పటి నుంచో వస్తున్న సంప్రదాయం, ఆచారమని కార్యనిర్వహణాధికారి ఎన్‌వివిఎన్ మల్లేశ్వరి అన్నారు. తెనాలి పట్టణంలోని కొత్తపేటలో వేంచేసియున్న శ్రీ విరాట్ విశ్వకర్మ దేవస్థానంలో కంచి కామాక్షి అమ్మవారికి శనివారం దేవాలయం అధికారులు, భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో సారె సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా దేవాలయం అర్చకస్వామి నారాయణస్వామి మాట్లాడుతూ అమ్మవారికి ఆషాఢ మాసంలో సారె సమర్పించడం వల్ల సర్వసుఖాలు, శుభాలు కలుగుతాయని శాస్త్ర ప్రమాణమన్నారు. దేవాలయం అధికారులు, అర్చకస్వాములు, మహిళా భక్తులు వేడుకగా ఊరేగింపు చేస్తూ అమ్మవారికి భక్తిశ్రద్ధలతో సారెను సమర్పించారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. భక్తులకు తీర్థప్రసాద వినియోగం జరిగింది. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా కార్యనిర్వహణాధికారి ఎన్‌విఎన్ మల్లేశ్వరి పర్యవేక్షణలో రికార్డు అసిస్టెంట్ బి.సుబ్బారావు, సిబ్బంది ఏర్పాట్లు చేశారు.

# రీ సర్వే పట్టాల పంపిణీ

**నిజాంపట్నం, ఆగస్టు 8, ప్రభాతవార్త:** రీ సర్వే వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయని మంత్రి సోదరుడు శివప్రసాద్ అన్నారు. మండలంలోని ప్రజ్ఞంలో రైతులకు రీ సర్వే చేసిన భూములకు పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూర్వీకుల నుంచి వచ్చిన భూములకు యాజమాన్య హక్కులు కల్పించేందుకు రీ సర్వే ఉపయోగపడుతున్నదన్నారు. యాజమాన్య హక్కులు లభించటంవల్ల బ్యాంకుల నుంచి రుణాలు పొందేందుకు అవకాశం ఉంటుందని ఆయన తెలియజేశారు. రైతుల సంక్షేమం కోస ం ప్రభుత్వం పనిచేస్తున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో రేపల్లె ఆర్‌డిఓ శ్రీదేవి, తహశీల్దార్ శ్రీనివాసరావు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# అమ్మవారికి ఆషాడం సారె సమర్పణ

**భట్టి ప్రోలు(రేపల్లె), ఆగస్టు 8, ప్రభాతవార్త:**



భట్టి ప్రోలు మండలంలోని అద్దేపల్లి హరిజనవాడ రామాలయం నుండి అద్దేపల్లి గ్రామ దేవత ఆదేమ్మ అమ్మవారికి శనివారం భక్తులు సారె తీసుకువెళ్ళి సమర్పించారు.మేళ తాళాలతో వెళ్ళి పూజా కార్యక్రమాలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బూర్లె అరుణకుమారి,తలకోలు నాగేశ్వరరావు, దేవాలయ కమిటీ సభ్యులు,భక్తులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలను అడ్డుకోవాలి : మణిలాల్

**రేపల్లె, ఆగస్టు 8, ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక,రైతాంగ వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడాల్సిన పరిస్థితి ఏర్పడిందని సిఐటియు బాపట్ల జిల్లా కోశాధికారి సిహెచ్.మణిలాల్ పిలుపు నిచ్చారు.మండలంలోని పేటేరులో శనివారం ఈ నెల 10వ తేదీ దేశవ్యాప్తంగా జరిగే జైల్ భరో కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ప్రజలు బ్రిటీష్ పాలకులకు వ్యతిరేకంగా 1942లో చేపట్టిన క్విట్ ఇండియా ఉద్యమం స్ఫూర్తితో నేడు కార్పొరేట్ రంగం సంక్షేమాన్నే కోరుకుంటున్న కేంద్ర ప్రభుత్వం వైఖరిని ఖండించాలన్నారు.విదేశీ వ్యవసాయ దిగుమతులకు అనుమతులివ్వడం దుర్మార్గమైన చర్యగా ఆయన అభివర్ణించారు.స్వదేశీ వ్యవసాయ ఉత్పత్తులను ప్రోత్సహించాలని, పంటలకు మద్దతు ధర కల్పిస్తూ చట్టం చేయాలని డిమాండ్



చేశారు.పంటల ఉత్పత్తి ఖర్చులకు అదనంగా 50 శాతం కలిపి మద్దతు ధర నిర్ణయించాలన్నారు. గతంలో అమలైన మహాత్మాగాంధీ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించా లన్నారు.ఉపాధి కూలీలకు రోజుకు రూ.600 వేతనం అమలు చేయాలన్నారు.కార్మికులకు నష్టం కలిగించే లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలని,ఉద్యోగులకు నెలకు రూ.26 వేల కనీస వేతనం నిర్ణయించాలని ఆయన కోరారు.కార్మికులకు భద్రతతో పాటు పిఎఫ్,ఈఎస్ఐ,పెన్షన్ అమలు చేయాలని,కౌలు రైతులకు గుర్తింపు కార్డులు,బ్యాంకు రుణాలు మంజూరు చేయాలని మణిలాల్ విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు,రైతు,కౌలు రైతు,ప్రజా సంఘాల నాయకులు .ఆశీర్వాదం, వి.సుబ్బారావు, జి.దానియేలు,కె.మాణిక్యారావు,మల్లి తదితరులు పాల్గొన్నారు.

# దాతల సాయం స్ఫూర్తిదాయకం

**నగరం, ఆగష్టు 8 ప్రభాతవార్త:** తీర ప్రాంత విద్యార్థుల విద్యాభివృద్ధికి కళాశాలకు దానం చేయటం స్ఫూర్తిదాయకని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ వల్లభనేని బుచ్చయ్య చౌదరి అన్నారు. శ్రీ వెలగపూడి రామకృష్ణ స్మారక కళాశాలకు 41 లక్షలు దానం చేసిన డాక్టర్ దేవా భక్తుని రమాదేవికి సన్మాన



కార్యక్రమం నిర్వహించారు. ఈ వితరణను కళాశాల కంప్యూటర్ సైన్స్ లాబరేటరీస్ అభివృద్ధికి ఉపయోగించి నూతనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అనగాని హరికృష్ణ మాట్లాడుతూ మారుమూల ప్రాంత విద్యార్థులకు కంప్యూటర్ విద్యతో నిష్ణాతులు ఆగుటకు ఈ వితరణ ఎంతగానో ఉపయోగపడుతుందని, ఇలాంటి సమాజ సేవా కార్యక్రమాలు మరికొందరికి స్ఫూర్తిదాయకం కావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం డైరీ డైరెక్టర్ నర్రా వెంకటకృష్ణ ప్రసాద్, ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ ఆర్ .ప్రసన్న బాబు, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పాల ఉత్పత్తిదారులకు సంఘం డైరీ చేయూత

**నగరం, ఆగష్టు 8, ప్రభాతవార్త:** పాల ఉత్పత్తిదారులకు సంఘం డైరీ చేయదనిస్తుందని సంఘం డైరీ డైరెక్టర్ నర్రా వెంకట కృష్ణ ప్రసాద్ అన్నారు. శనివారం అచ్యుతపురం పరిధిలోని కొమరవోలు ఎంపీ డబ్ల్యు ఎస్ పాల కేంద్రానికి చెందిన పాడి రైతు మల్లవరపు పెద్ద సుబ్బారావు మృతిచెందగా ఆయన భార్యకు ప్రొడ్యూసర్ వెల్ఫేర్ పథకం కింద 50 వేల రూపాయల చెక్కును ధూళిపూడి పాల కేంద్రంలో అందజేశారు. పాడి రైతులకు సంఘం డైరీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, మట్టి ఖర్చులకు కూడా 10వేల రూపాయలు లబ్ధిదారులకు అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ మేనేజర్ టి. వీరేంద్ర కుమార్, అచ్యుతాపురం బీఎంసీ ఇన్చార్జి షేక్ ఎండి ఇస్మాయేల్, సూపర్వైజర్ జి. శివ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

9-8Pg5_9-8Pg5.qxd 08/Aug/26 10:08 PM Page 1



# ప్రపంచం ఫాస్ట్‌గా మారుతోంది..

## యువత ఆవిష్కరణలతో స్టార్టప్ వ్యవస్థ బలోపేతం

## ఐఐటి విద్యతోనే మెరుగైన సామర్థ్యం : ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ, ఆగస్టు 8:** ఐఐటీలో చదువుకోవడం వల్ల సంక్లిష్టమైన సమస్యలను పరిష్కరించే సామర్థ్యం విద్యార్థులకు వచ్చినట్లు ప్రధాని మోడీ చెప్పారు. దేశానికి సేవ చేయాల్సిన బాధ్యత కూడా ఆ విద్యార్థులపై ఉందని ప్రధాని పేర్కొన్నారు. కోవిడ్19 మహమ్మారి వేళ జరిగిన ఐఐటీ ఢిల్లీ స్నాతకోత్సవంలో వర్చువల్‌గా పాల్గొన్నానని, ఇప్పుడు భౌతికంగా ఇక్కడకు రావడం సంతోషంగా ఉందన్నారు. సాంకేతిక రంగంలో చాలా విప్లవాత్మక రీతిలో మార్పులు జరుగుతున్నాయని, రాబోయే 20 నుంచి 30 యేండ్లలో ప్రపంచం మరోలా కనిపిస్తుందన్నారు. టెక్నాలజీ, పరిశ్రమలు, ప్రొఫెషన్స్ ఎప్పుడూ మారుతుంటాయని, కానీ ఎప్పుడూ నేర్చుకోవడమే కీలకమైన అంశంగా మిగులుతుందన్నారు. ఎవరైతే కొత్త విషయాలను నేర్చుకుంటారో, వారే విజేతలుగా నిలుస్తారని ప్రధాని అన్నారు. కొత్తగా ఎదురవుతున్న సవాళ్లను పరిష్కరించే ధైర్యాన్ని విద్యార్థులు ప్రదర్శించాలన్నారు. అవరోధాలను అవకాశాలుగా మార్చుకోవాలన్నారు. అకాడమిక్ జీవితంతో పాటు క్యాంపస్ బయటి ప్రపంచం గురించి వివరిస్తూ. ఐఐటీ పరీక్షల్లో కచ్చితమైన సిలబస్ ఉంటుందని, కానీ జీవితమనే పరీక్షలో మాత్రం, అన్నీ సిలబస్‌లో లేని అంశాలే ఉంటాయన్నారు. కానీ ఉత్సుకతతో ఉండాలని ఆయన విద్యార్థులను ఎంకరేజ్ చేశారు. వ్యవస్థీకృత సిద్ధాంతాలను ప్రశ్నిస్తూనే వాటికి తగిన పరిష్కారాన్ని కనుగొనే ధైర్యాన్ని కలిగి ఉండాలన్నారు. స్పేస్ టెక్నాలజీ, సెమీకండక్టర్స్, డ్రోన్లు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా సెంటర్లు, క్రిటికల్ మినరల్స్, క్వాంటమ్ కంప్యూటింగ్, ఎలక్ట్రిక్ మొబిలిటీ, ఎనర్జీ స్టోరేజ్ లాంటి రంగాలు విస్తృతంగా వ్యాపిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. దేశంలోని యువత ఆవిష్కరణల వల్ల స్టార్టప్ వ్యవస్థ, డిజిటల్ ఎకానమీ బలోపేతం అయ్యిందన్నారు. పరిశోధనా రంగం మరో కీలకమైన అంశమన్నారు. ప్రైమ్‌మినిస్టర్స్ రీసర్చ్ ఫెల్లోషిప్, ద రీసెర్చ్, డెవలప్మెంట్ అండ్ ఇన్నోవేషన్ స్కీమ్, అనుసంధాన్ నేషనల్ రీసర్చ్ ఫౌండేషన్ వ్యవస్థలను వాడుకోవాలన్నారు. పరిశోధనా, అధ్యయన వ్యవస్థలను బలోపేతం చేసేందుకు యువ పరిశోధకులు మరింత పట్టుదలతో ఉండాలన్నారు. భారత్ అభివృద్ధి చెందిన దేశంగా మారాలంటే, విద్యార్థుల కెరీర్ దానిలో భాగస్వామ్యం కావాలన్నారు. కీలక నిర్ణయాలు తీసుకుంటున్న సమయంలో జాతీయ ప్రయోజనాల గురించి ఆలోచించాలన్నారు. జీతాలు, ఉద్యోగాలు, కంపెనీలు, ఘనతల గురించి విద్యార్థులు మిగితా వారితో పోల్చుకోవద్దు అని, ముఖ్యంగా సోషల్ మీడియాలో ఇలాంటివి చేయకూడదని ప్రధాని మోడీ విద్యార్థులను హెచ్చరించారు. జీవితం అంటే లీడర్‌బోర్డు కాదు అని, మీ పోటీ ఇతర వ్యక్తులతో కాదు అని, మీతో మీరే పోటీపడాలని అన్నారు. స్వంత ప్రగతిపై ఫోకస్ పెట్టాలని, నిరంతరం నేర్చుకోవాలని, జీవితంలో కొత్తది నేర్చుకునేందుకు ఎప్పుడూ ఉత్సుకతతో ఉండాలన్నారు. తన పర్యటనలో భాగంగా ప్రధాని మోడీ పరం ప్రాగ్యా హై పర్ఫార్మెన్స్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సూపర్‌కంప్యూటింగ్ కేంద్రాన్ని ప్రారంభించారు. ఐఐటీ ఢిల్లీ సోనిపేట్ క్యాంప్‌లో ఈ సెంటర్‌ను ఆవిష్కరించారు.

## నేనేమీ బాబా యోగేశ్వర్‌ను కాను

### విద్యార్థులతో ప్రధాని మోడీ ఛలోక్తులు

**న్యూఢిల్లీ, ఆగస్టు 8:** ఢిల్లీలోని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ స్నాతకోత్సవంలో పాల్గొన్న మోడీ తనదైన శైలిలో మాట్లాడి ఛలోక్తులు విసిరారు. ఆయన మధ్యప్రదేశ్‌కు చెందిన ప్రముఖ ఆధ్యాత్మిక గురువు బాబా బాగేశ్వర్ పేరును ప్రస్తావించి సభలో నవ్వులు పూయించారు. విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ, వారి మనసులోని ఆలోచనలను సరదాగా ఊహించి చెప్పారు. మీరంతా ఈ రోజు ఇక్కడ సమావేశమయ్యారు. కానీ, మీ మనసుల్లో ఎన్నో ఆలోచనలు మెదులుతూ ఉంటాయి. నేనేం బాబా బాగేశ్వర్‌ను కాదు, కానీ మీ మదిలో ఏముందో ఊహించగలను. కొందరు భవిష్యత్తు గురించి, మరికొందరు జీతాల గురించి, ఇంకొందరు కొత్త నగరంలో కొత్త జీవితం గురించి, మరికొందరు స్టార్టప్ల గురించి ఆలోచిస్తుండవచ్చని మోడీ వ్యాఖ్యానించడంతో విద్యార్థులు, అధ్యాపకులు చప్పట్లతో హర్షం వ్యక్తం చేశారు. ఈ వేడుకలో 3,000 మందికి పైగా విద్యార్థులకు డిగ్రీలు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా మోడీ మాట్లాడుతూ ఈ రోజు మీ కుటుంబ సభ్యులు ఎంత గర్వపడుతున్నారో, నేను కూడా మీ గురించి అంతే గర్విస్తున్నాను. మీరు కేవలం డిగ్రీలు అందుకోవట్లేదు, దేశం కోసం ఏదైనా సాధించాలనే కలను ముందుకు తీసుకెళుతున్నారని విద్యార్థులను అభినందించారు. ప్రతి ఒక్కరి మార్గం, కలలు వేర్వేరుగా ఉన్నప్పటికీ, ఐఐటీలో చేరిన మొదటి రోజు నుంచి ఈ స్నాతకోత్సవం వరకు సాగిన ప్రయాణం ప్రతి ఒక్కరిలో సంతృప్తిని నింపుతుందని ఆయన అన్నారు.

## పెరుగుతున్న వృద్ధుల జనాభా

### 2050 నాటికి ప్రతి ఐదుగురిలో ఒకరికి 60 దాటిన వయసు

**న్యూఢిల్లీ, ఆగస్టు 8:** భారత దేశం వృద్ధాప్యం దిశగా అడుగులు వేస్తున్నది. 2050 నాటికి దేశంలోని ప్రతిఐదుగురిలో ఒకరు 60 యేండ్లు, అంతకు పైబడిన వయసు వారు ఉంటారని ట్రాన్స్‌ఫార్మ్ రూరల్ ఇండియా వెల్లడించింది. అందులో 70శాతం మంది గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తారని తెలిపింది. గ్రామీణ భారత దేశంలో జనాభా పరిణామాలు, మారుతున్న కుటుంబ వ్యవస్థ, సంరక్షణ వ్యవస్థ భవిష్యత్ పేరిట ఈ సంస్థ నివేదిక విడుదల చేసింది. జనాభా వృద్ధులుగా మారకముందే సంపన్న దేశాలుగా మారిన అనేక అభివృద్ధి చెందిన దేశాలకు భిన్నంగా భారత్ సంపద దేశంగా మారక ముందే వృద్ధాప్య దశలోకి అడుగు పెడుతున్నదని ఈ నివేదిక హెచ్చరించింది. 2050 నాటికి దేశ జనాభాలో 34.7 కోట్ల మంది 60 యేండ్ల పైబడిన వారు ఉంటారని, ప్రతి పదిమందిలో ఏడుగురు గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తారని తెలిపింది.



## గిన్నిస్ బుక్ రికార్డుల్లోకి పొడవైన జుట్టు ఉన్న మహిళ

### ఉత్తరాఖండ్ రేణుధరియాల్ రికార్డు

**డెహ్రాడూన్, ఆగస్టు 8:** భారత్‌కు చెందిన రేణు ధరియాల్ ప్రపంచంలోనే అత్యంత పొడవైన జుట్టు కలిగిన మహిళగా గిన్నిస్ వరల్డ్ రికార్డు సృష్టించారు. ఉత్తరాఖండ్‌లోని హల్ద్వానీలో ఆమె జుట్టు పొడవును అధికారికంగా కొలవగా, అది 271.50 సెంటీమీటర్లు (8 అడుగుల 10 అంగుళాలు) ఉన్నట్టు నిర్ధారించారు. దీంతో ఆమె పేరు గిన్నిస్ బుక్‌లో నమోదైంది. ఈ యేడాది ఏప్రిల్‌లో ఈ రికార్డును అధికారులు ధ్రువీకరించారు. దీంతో ఉక్రెయిన్‌కు చెందిన అలియా నసిరోవా (257.33 సెం.మీ.) పేరిట ఉన్న పాత రికార్డు బద్దలైంది. మరో ఆసక్తికరమైన విషయం ఏమిటంటే ప్రపంచంలోనే అత్యంత పొడవైన వ్యక్తిగా రికార్డులకెక్కిన రాబర్ట్ వాడ్లో (272 సెం.మీ.) ఎత్తుకు రేణు జుట్టు పొడవుకేవలం కొద్దిగా మాత్రమే తక్కువ. రేణు ధరియాల్ వృత్తిరీత్యా ఒక కంటెంట్ క్రియేటర్, యూట్యూబర్. మహిళలకు అందం, జుట్టు సంరక్షణపై చిట్కాలు అందిస్తుంటారు. భారతీయ సంస్కృతిలో పొడవాటి జుట్టును అందానికి, సంప్రదాయానికి చిహ్నంగా భావిస్తారని, అదే తనకు స్ఫూర్తినిచ్చిందని రేణు తెలిపారు. 2015 నుంచి జుట్టును పెంచుతున్నానని, అప్పటి నుంచి ఒక్కసారి కూడా కత్తిరించలేదని ఆమె వివరించారు. ఇంత పొడవాటి జుట్టును సంరక్షించడం చాలా ఓపికతో కూడుకున్న పని అని రేణు చెప్పారు. జుట్టును శుభ్రం చేయడానికి, చిక్కులు తీయడానికి గంటల సమయం పడుతుందని అన్నారు. నేలపై పడకుండా ఉండేందుకు తన ఒత్తైన, నిగనిగలాడే జుట్టును పెద్ద జడగా అల్లుకుంటానని ఆమె పేర్కొన్నారు.

## రాహుల్ వైఖరిలో మార్పు కనిపిస్తోంది

### మహిళా బిల్లుపై కేంద్రమంత్రి కిరణ్ రిజిజు



**న్యూఢిల్లీ, ఆగస్టు 8:** మహిళల స్వేచ్ఛపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా చర్చకు దారితీశాయి. గురువారం నిర్వహించిన ఆస్క్ మీ ఎనీథింగ్ కార్యక్రమంలో రాహుల్ మాట్లాడుతూ మహిళలు తమ అభిప్రాయాలను స్వేచ్ఛగా చెప్పగలిగే పరిస్థితి ఉండాలని వ్యాఖ్యలపై కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు స్పందించారు. మహిళా రిజర్వేషన్ బిల్లుకు కాంగ్రెస్ ఇప్పుడు బేషరతుగా మద్దతు ఇవ్వాలని కోరారు. మహిళల్లో ఉన్న శక్తి పూర్తిస్థాయిలో బయటకు రావడం లేదని రాహుల్ అన్నారు. మహిళలు తమకు నచ్చిన విషయాలపై స్వేచ్ఛగా మాట్లాడాలని చెప్పారు. ఇళ్లలో, కుటుంబాల్లో, సమాజంలో తమ అభిప్రాయాలను చెప్పే అవకాశం ఉండాలని పేర్కొన్నారు. కుటుంబసభ్యులు అంగీకరించని విషయాలపై కూడా మహిళలు తమ అభిప్రాయం చెప్పగలగాలని అన్నారు. పురుషుల ఆధిపత్యం నుంచి మహిళలకు కొంత స్వేచ్ఛ అవసరమని చెప్పారు. అప్పుడే దేశం పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. రాహుల్ వ్యాఖ్యలు కాంగ్రెస్ వైఖరిలో మార్పునకు సంకేతంగా కనిపిస్తున్నాయని రిజిజు అన్నారు. మహిళల విషయంలో రాహుల్‌గాంధీ వైఖరిలో మార్పు కనిపిస్తోంది. ఇప్పుడు కాంగ్రెస్ మహిళా రిజర్వేషన్ బిల్లుకు బేషరతుగా మద్దతు ఇస్తుందని ఆశిస్తున్నా అని చెప్పారు. మహిళా రిజర్వేషన్ బిల్లును 2023లో పార్లమెంట్ ఆమోదించింది. లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీల్లో మహిళలకు 33 శాతం సీట్లు కేటాయించేలా ఈ చట్టం ఉంది. అయితే దీని అమలుకు నియోజకవర్గాల పునర్విభజన అవసరం. ఈ నేపథ్యంలో డీలిమిటేషన్ బిల్లును తిరిగి తీసుకొచ్చేందుకు విపక్షాల మద్దతును ప్రభుత్వం కోరుతోంది. రాహుల్‌గాంధీతో రిజిజు ఫోన్‌లో మాట్లాడారు. బిల్లును త్వరగా తీసుకొస్తే మహిళా రిజర్వేషన్ల అమలు వేగంగా జరిగే అవకాశం ఉందని అన్నారు. మహిళా రిజర్వేషన్‌లు అమలు కాకపోతే వారిలో అసంతృప్తి పెరిగే అవకాశం ఉందని చెప్పినట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి.

## భారత్‌లోనే రాఫెల్ యుద్ధవిమానాల తయారీ

**న్యూఢిల్లీ, ఆగస్టు 8:** భారత వాయుసేన సామర్థ్యాన్ని మరింత ఇనుమడింపజేసే దిశగా కీలక పరిణామం చోటుచేసుకుంది. సుమారు రూ.3.25 లక్షల కోట్ల విలువైన 114 రఫేల్ యుద్ధ విమానాల కొనుగోలు ఒప్పందంలో భాగంగా, 94 విమానాలను భారత్‌లోనే తయారు చేసేందుకు ఫ్రాన్స్ సుముఖత వ్యక్తం చేసింది. ఈ మేరకు ఫ్రాన్స్ ప్రభుత్వం భారత ప్రభుత్వానికి అధికారిక ప్రతిపాదనను సమర్పించింది. ఈ ప్రతిపాదన కార్యరూపం దాలిస్తే, ఫ్రాన్స్ వెలుపల రఫేల్ యుద్ధ విమానాల ఉత్పత్తి జరగడం ఇదే తొలిసారి కానుంది. ఈ యేడాది మే నెలలో 114 రఫేల్ జెట్ల కొనుగోలుకు సంబంధించి భారత వాయుసేన ఫ్రాన్స్‌కు అభ్యర్థన లేఖ పంపింది. దీనికి స్పందనగా డసో ఏవియేషన్‌తో పాటు ఎంబీడీఏ, సఫ్రాన్, థేల్స్ వంటి ఫ్రెంచ్ రక్షణ రంగ దిగ్గజాలు సంయుక్తంగా ఈ ప్రతిపాదనను సిద్ధం చేశాయి. మేక్ ఇన్ ఇండియా కార్యక్రమంలో భాగంగా దేశీయ సంస్థల భాగస్వామ్యంతో ఇక్కడే 94 జెట్లను ఉత్పత్తి చేయనున్నారు. కేవలం తయారీకే పరిమితం కాకుండా, కీలక సాంకేతిక పరిజ్ఞాన బదిలీతో పాటు స్వదేశీ అస్త్ర క్షిపణుల వంటి అధునాతన ఆయుధ వ్యవస్థలను ఈ విమానాలకు అనుసంధానించడం కూడా ఈ ఒప్పందంలో ప్రధానాంశం. వాయుసేనలోని పాత మిగ్ విమానాలను దశలవారీగా ఉపసంహరిస్తుండటం, స్వదేశీ తేలికపాటి యుద్ధ విమానం ఎల్‌సిఎ తేజస్ సరఫరాలో జాప్యం నెలకొనడంతో స్క్వాడ్రన్ల సంఖ్య క్రమంగా తగ్గుతోంది. ఈ లోటును భర్తీ చేసేందుకే కేంద్ర ప్రభుత్వం ఈ భారీ ఒప్పందంపై ప్రత్యేక దృష్టి సారించింది. ఈ ఒప్పందం ద్వారా దేశీయ ఏరోస్పేస్, రక్షణ రంగాలకు భారీ ఊపు లభించనుంది. దీనివల్ల టాటా, ఎల్ అండ్ టి వంటి భారతీయ కంపెనీలకు సుమారు రూ.1.6 లక్షల కోట్ల మేర వ్యాపార అవకాశాలు దక్కుతాయని అంచనా. ప్రస్తుతం ఈ ప్రతిపాదన రక్షణ మంత్రిత్వ శాఖ, వాయుసేన సేకరణ విభాగాల పరిశీలనలో ఉంది. ఇప్పటికే వాయుసేన, నౌకాదళం కోసం భారత్ 62 రఫేల్ జెట్లను ఆర్డర్ చేయగా, ఈ కొత్త ఒప్పందం పూర్తయితే భారత వాయుసేనలో వీటి మొత్తం సంఖ్య 176కు చేరుకుంటుంది.

## శాంతియుత పరిష్కారానికి సిద్ధమే

### బెదిరింపులకు లొంగేది లేదు: ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియాన్



**టెహ్రాన్, ఆగస్టు 8:** అమెరికా సహా పాశ్చాత్య దేశాలు విధిస్తున్న ఆర్థిక, దౌత్యపరమైన ఆంక్షలపై ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియాన్ తీవ్రంగా స్పందించారు. శాంతియుత చర్చలకు తాము ఎల్లప్పుడూ సిద్ధమే అయినా, బలవంతపు ఆంక్షలు, బెదిరింపులతో తమను లొంగదీసుకోవచ్చని భావిస్తే అది అపోహే అవుతుందని ఆయన తేల్చి చెప్పారు. ప్రపంచ దేశాలతో పరస్పర గౌరవంతోకూడిన సంబంధాలనే కోరుకుంటున్నామని, అయితే తమ సార్వభౌమాధికారాన్ని దెబ్బతీసే ప్రయత్నాలను సహించబోమని స్పష్టం చేశారు. టెహ్రాన్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఇరాన్ ఏ దేశంతోనూ యుద్ధాన్నిగానీ, ఉద్రిక్తతలనుగానీ కోరుకోవడం లేదు. ప్రాంతీయ, అంతర్జాతీయ వివాదాలను సంప్రదింపుల ద్వారా పరిష్కరించుకోవడానికి మేం ఎల్లప్పుడూ సిద్ధమని తెలిపారు. చర్చల పేరుతో ఏకపక్ష నిబంధనలు రుద్దాలని చూస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఆంక్షలు, బెదిరింపుల ద్వారా ఇరాన్‌ను లొంగదీసు కోవచ్చని ఎవరైనా భావిస్తే అది వారి భ్రమే అవుతుందని ఆయన వ్యాఖ్యానించారు.

## ఐఎఎఫ్ వింగ్ కమాండర్ అరెస్టు

### పాక్ మహిళ హనీట్రాప్‌లో పడి రహస్య సమాచారం చేరవేత

**న్యూఢిల్లీ, ఆగస్టు 8:** పాకిస్థానీ మహిళ హనీట్రాప్ వలలో చిక్కుకున్న ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ (ఐఎఎఫ్) వింగ్ కమాండర్ అధికారిని ఢిల్లీ పోలీసులు అరెస్టు చేశారు. అతడు దేశ రక్షణకు సంబంధించిన సున్నితమైన, రహస్యమైన సమాచారాన్ని ఆ మహిళకు చేరవేసినట్లు పోలీసులు గుర్తించారు. అయితే, ఆ అధికారి పేరును మాత్రం పోలీసులు వెల్లడించలేదు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలిలా ఉన్నాయి. ఐఎఎఫ్ వింగ్ కమాండర్‌కు సోషల్ మీడియా ద్వారా ఒక మహిళ పరిచయమైంది. ఆమె.. పాకిస్థాన్‌కు చెందిన ఐఎస్ఐ సర్వీసెస్ కోసం పని చేస్తున్నది. ఇండియాకు చెందిన రక్షణ, రహస్య సమాచారాన్ని సేకరించడమే ఇలాంటి మహిళల లక్ష్యం.

రక్షణ అధికారులను హనీ ట్రాప్‌లో దించి, భారత రహస్యాలను సేకరిస్తుంటారు. ఈ ఘటనలో కూడా ఐఎఎఫ్ అధికారిని పాక్ మహిళ అలాగే హనీట్రాప్ లోకి దించింది. దాదాపు రెండేళ్లనుంచి వీరి మధ్య సంబంధాలు కొనసాగుతున్నాయి. మొదట సోషల్ మీడియా ద్వారా పాక్ మహిళ వింగ్ కమాండర్‌ను పరిచయం చేసుకుంది. ఆ తర్వాత నెమ్మదిగా అతడి ఫోన్‌లోకి ఒక రహస్య యాప్ ఇన్‌స్టాల్ చేసుకోమని చెప్పింది. అయితే, ఇందుకోసం అ అధికారి వేరే మొబైల్ ఉపయోగించాడు. ఈ యాప్ ఇక్కడి డాటా సేకరణకు ఉపయోగపడుతుంది. ఇదే సమయంలో మొబైల్ ద్వారా ఏం మాట్లాడుతున్నారో నిరంతరం వినే వీలుంటుంది. ఈ రహస్య యాప్ పనితీరు గురించి, ఇంకా పూర్తి వివరాలు తెలియవు. మరోవైపు ఐఎఎఫ్ అధికారికి బాగా దగ్గరైన ఆ మహిళతో అతడు రెగ్యులర్ చాటింగ్ చేసేవాడు. విడియో కాల్స్ చేసుకునే వాళ్లు. ఇక్కడి ఫొటోలు, విడియోలు తీసి అతడు ఆమెకు షేర్ చేసేవాడు.

అలాగే, రక్షణ విభాగానికి చెందిన రహస్య సమారాన్ని కూడా అతడు ఆమెకు చేరవేశాడు. ఆమె అడిగిన కీలక వివరాల్ని అందజేశాడు. ఈ విషయంపై నిఘా ఉంచిన ఐఎఎఫ్ ఉన్నతాధికారులు అతడిపై ఫిర్యాదు చేశారు. దీంతో గత మే 30న ఆ ఐఎఎఫ్ అధికారిని ఢిల్లీ పోలీసులు అఫీషియల్ సీక్రెట్స్ యాక్ట్ కింద అరెస్టు చేశారు. జుడీషియల్ కస్టడీకి తీసుకుని విచారణ జరిపారు. అతడు ఆమెకు ఏ సమాచారం చేరవేశారు వంటి వివరాలను పోలీసులు సేకరించారు. అలాగే, చాటింగ్, విడియో కాల్స్, విడియోలు, ఫొటోలను కూడా పరిశీలిస్తున్నారు. ఇప్పటికే ఈ కేసులో కీలక విచారణ పూర్తయింది. దీంతో జులై 30న చార్జిషీటు దాఖలు చేశారు. కోర్టులో కేసు విచారణ సాగుతోంది.



## భారత్‌పై 100% టారిఫ్‌ల భారం

### బిల్లుకు అమెరికా సెనెట్ ఆమోదం

**వాషింగ్టన్, ఆగస్టు 8:** భారత్-అమెరికా మధ్య వాణిజ్య చర్చలు కొనసాగుతోన్న వేళ కీలక పరిణామం చోటుచేసుకుంది. రష్యా నుంచి చమురు కొనుగోలు చేసే భారత్, చైనా వంటి దేశాలపై ట్రంప్ మళ్లీ టారిఫ్‌లతో విరుచుకుపడేందుకు ముందడుగు పడింది. ఇందుకు సంబంధించిన బిల్లుకు అమెరికా సెనెట్ తాజాగా ఆమోద ముద్ర వేసింది. ఇటీవల మృతి చెందిన సెనేటర్ లిండ్సే గ్రాహమ్ పేరు మీదుగా తీసుకొచ్చిన ఈ శాంక్షనింగ్ రష్యా, ఇరాన్ యాక్ట్ 2026ను అమెరికా సెనెట్ 86-11తో ఆమోదించింది. ఆగస్టు 31న ఈబిల్లు ప్రతినిధుల సభముందుకు రానుంది. అక్కడ కూడా ఆమోదం పొందిన తర్వాత అమెరికా అధ్యక్షుడి సంతకంతో ఇది చట్ట రూపం దాల్చనుంది. ఈ బిల్లు అమలులోకి వస్తే భారత్‌పై 100 శాతం సుంకాల మోత మోగనుంది. ఉక్రెయిన్‌తో జరుగుతోన్న యుద్ధాన్ని ముగించేలా రష్యాపై ఒత్తిడి పెంచేందుకు అగ్రరాజ్యం ఈ బిల్లును తీసుకొచ్చింది. అప్పట్లో దీనిని ట్రంప్ ఆర్థిక బంకర్ బస్టర్‌గా అభివర్ణించారు. రష్యా అధికారులు, ఆర్థికసంస్థలు, ఇంధన ప్రాజెక్టులు లక్ష్యంగా ఈ బిల్లును రూపొందించారు. మాస్కో నుంచి చమురు దిగుమతులు చేసుకొనే దేశాలపై అధ్యక్షుడు అసాధారణ స్థాయిలో సుంకాలు విధించే అధికారం ఈ బిల్లుతో లభిస్తుంది. ఇది అమలులోకి వస్తే భారత్, చైనా, స్లొవేకియా, హంగరీ, అజర్‌బైజాన్ వంటి దేశాలు ప్రభావితమయ్యే అవకాశం ఉంది. గతంలో ఈ టారిఫ్‌లు 500 శాతం వరకు ఉండాలని ట్రంప్ సర్కార్ ప్రతిపాదించింది. ఆ తర్వాత పశ్చిమాసియా ఉద్రిక్తతలు వంటి అంతర్జాతీయ పరిణామాలతో సుంకాల పరిమితిని సవరించి 100 శాతానికి తగ్గించారు.

## అరుణాచల్‌లోని 27 ప్రాంతాలకు కొత్తపేర్లు

### చైనాకు భారత్ గట్టికౌంటర్




**న్యూఢిల్లీ, ఆగస్టు 8:** అరుణాచల్ ప్రదేశ్‌లో 27 ప్రదేశాలకు భారత్ కొత్త పేర్లను పెట్టింది. ఆ రాష్ట్రానికి చెందిన కొన్ని ప్రదేశాలకు చైనా పేర్లు పెడుతున్న నేపథ్యంలో దానికి కౌంటర్‌గా భారత్ కూడా కొత్త పేర్లను ఫిక్స్ చేసింది. భారతీయ మ్యాప్‌లో సుమారు 27 ప్రదేశాలను గుర్తించి వాటికి ఇండియా కొత్త పేర్లను పెట్టింది. అరుణాచల్ ప్రదేశ్‌కు చెందిన సర్వే ఆఫ్ ఇండియా మ్యాప్‌లో ఆ ప్రదేశాలను గుర్తించారు. స్థానికులు గుర్తుపట్టే రీతిలో ఆ పేర్లను పెట్టినట్లు ప్రకటనలో తెలిపారు. అరుణాచల్ ప్రదేశ్‌లోని కొన్ని ప్రదేశాలకు చైనా పేర్లు పెట్టడాన్ని భారత్ వ్యతిరేకించిన విషయం తెలిసిందే. వాస్తవాధీన రేఖ వెంట ఉన్న లాంగ్ జూ ప్రాంతం కూడా కొత్తగా పేరు పెట్టిన ప్రదేశంలో ఉన్నది. ఇక్కడే 1959లో ఇండియా, చైనా మధ్య ఉద్రిక్తతలు నెలకొన్నాయి. ఈ ప్రాంతంలోకి చైనా దళాలు ఎంటర్ అయ్యాయి. లాంగ్ జూ సమీపంలో ఉన్న మాజా అనే గ్రామాన్ని కూడా కొత్త మ్యాప్‌లో మార్క్ చేశారు. ఇది అప్పర్ సుబన్‌సిరి జిల్లాలో ఉన్నది. పర్వత ప్రాంతాలైన జో లా, రిజా లా, పుకుర్ లాతో పాటు బిసా గ్రామం కూడా కొత్త లిస్టులో ఉన్నది. హై ఆల్టిట్యూడ్ పాసేజ్‌లో థాగ్ లా ఉన్నది. 1962లో ఇదే ప్రాంతంలో భారత్, చైనా మధ్య ఘర్షణ జరిగింది. ప్రస్తుతం ఈ ప్రాంతాన్ని కూడా అధికారికంగా మ్యాప్‌లో గుర్తించారు. చాంగ్‌లాంగ్ జిల్లాలో ఉన్న జైరాంపూర్‌ను కూడా లిస్టులో పెట్టారు. సాంబో సరోవర్, బారా కుందన్, చోటా కుందన్, దాన్ బారి, ప్రిత్‌నగర్, తెరిత్నగర్, రామ్‌నగర్, జశ్వంత్ ఘర్, సాగర్, పద్మ, జ్యోతినగర్, బైసాకి ప్రాంతాలు కొత్త లిస్టులో ఉన్నాయి. షేర్ ఏ తప్పా స్మారకం, చోటా రూపక్, బారా రూపక్, శివాజీ నగర్, సున్పురా, కమలాంగ్ నగర్, కమలాంగ్ సాంక్చరీ, బుద్ధామందిర్ కూడా జాబితాలో ఉన్నాయి. అరుణాచల్ ప్రదేశాన్ని జాంగ్‌నాన్ అని చైనా పిలుస్తున్నది.

## సంక్షిప్త వార్తలు

### లోయలో పడిన బస్సు, ఏడుగురు మృతి



**సిమ్లా, ఆగస్టు 8:** హిమాచల్‌ప్రదేశ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. చంబా జిల్లాలో ప్రయాణికులతో వెళ్తున్న ప్రైవేటు బస్సు అదుపుతప్పి సుమారు 100 అడుగుల లోయలో పడిపోయింది. ఈ ఘటనలో ఏడుగురు ప్రాణాలు కోల్పోయారు. మరో 11 మంది తీవ్రంగా గాయపడ్డారు. మృతుల్లో బస్సు డ్రైవర్, కండక్టర్ కూడా ఉన్నట్లు పోలీసులు తెలిపారు. శర్మ ట్రావెలర్స్‌కు చెందిన బస్సు శనివారం ఉదయం సుమారు 6.30 గంటలకు బైరాగఢ్ నుంచి చంబా పట్టణానికి బయలుదేరింది. దాదాపు మూడు కిలోమీటర్లు ప్రయాణించిన తర్వాత చాలుజ్ మలుపు వద్ద ప్రమాదం జరిగింది.

### పోర్చుగల్‌లో భారత్ మహిళకు హింసలు

**పూణె, ఆగస్టు 8:** యురోపియన్ దేశంలో నెలకు రూ. 1.5 లక్షల జీతంతో సూపర్‌మార్కెట్ క్యాషియర్ ఉద్యోగం ఇప్పిస్తామని నమ్మించి, నాగ్‌పూర్‌కు చెందిన 28 యేళ్ల మహిళ నుంచి రూ.11 లక్షలు కాజేసిన ఘరానా మోసం పుణేలో వెలుగుచూసింది. పుణే కేంద్రంగా పనిచేస్తున్న ఒక జాబ్ కన్సల్టెన్సీ ఏజెన్సీ బాధితురాలిని మే నెలలో పోర్చుగల్ పంపించగా, అక్కడ ఆమె పాస్‌పోర్టును లాక్కుని ఆమెను ఓ బీరు షాప్ యజమానికి విక్రయించారు. అక్కడ ఆమెతో బలవంతంగా పని చేయిస్తూ తీవ్రమైన మానసిక, శారీరక హింసకు గురిచేశారు.

### హర్ముజ్‌లో వాణిజ్య నౌకపై మళ్లీ దాడులు

**టెహ్రాన్, ఆగస్టు 8:** అంతర్జాతీయ వాణిజ్యానికి కీలకమైన హర్మూజ్ జలసంధి తూర్పు ముఖద్వారం వద్ద మరోసారి ఉద్రిక్తత నెలకొంది. ఓ వాణిజ్య నౌకపై దాడి జరగడంతో అందులో భారీగా మంటలు చెలరేగాయి. నౌక సిబ్బంది మంటలను ఆర్పేందుకు ప్రయత్నిస్తూ, సహాయం కోసం అత్యవసర సందేశాలు పంపారు. చైనాకు చెందిన జిన్హువా వార్తా సంస్థ సేకరించిన ఓడల మధ్య రేడియో సంభాషణల ద్వారా ఈ విషయం వెలుగులోకి వచ్చింది. ఒమన్ తీరానికి సమీపంలో ప్రయాణిస్తుండగా ఈ దాడి జరిగిందని, దీంతో నౌక ఇంజిన్ రూమ్‌లో మంటలు వ్యాపించాయని సిబ్బంది తెలిపారు.


### ప్రధానిమోడీతో భేటీ అయిన ఎంపి రాఘవ్ ఛద్దా

**న్యూఢిల్లీ, ఆగస్టు 8:** రాజ్యసభ ఎంపీ, ఇటీవల ఆప్ నుంచి బిజెపిలో చేరిన రాఘవ్ చద్దా ప్రధాని మోడీతో శనివారం భేటీ కావడం చర్చనీయాంశంగా మారింది. పంజాబ్ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఈ భేటీకి ప్రాధాన్యత ఏర్పడింది. పంజాబ్ ఎన్నికలకు ముందు బిజెపి చద్దాకు కీలక బాధ్యతలు అప్పగించబోతుందా అనే ఊహాగానాలు ఊపందుకున్నాయి.

### నడిరోడ్డుపై కాంగ్రెస్‌నేత దారుణ హత్య

**ఉడుపి,ఆగస్టు 8:** నడిరోడ్డుపై కాంగ్రెస్ నేత దారుణహత్యకు గురయ్యారు. ఈ హత్యోదంతం మొత్తం సిసి కెమెరాల్లో రికార్డయింది. కర్ణాటకలోని ఉడుపి జిల్లాలో ఈ దారుణం జరిగింది. స్థానిక కాంగ్రెస్ నేత, ప్రముఖ వ్యాపారవేత్త అయిన డేవిడ్ డిసౌజాను గుర్తుతెలియని దుండగులు అతి కిరాతకంగా కాల్చిచంపారు. రోడ్డు పక్కన ఆపి ఉన్న తన కారు ఎక్కుతుండగా వెనుక నుంచి వచ్చిన ఓ దుండగుడు పాయింట్ బ్లాంక్ రేంజ్‌లో ఆయనపై కాల్పులు జరిపాడు. ఈ భయానక ఘటన మొత్తం అక్కడి సిసి టివి కెమెరాలో రికార్డయ్యింది.

### మోహన్‌లాల్‌కు వీసా తిరస్కరణ.. ఆస్ట్రేలియాలో షో వాయిదా



**సింగపూర్, ఆగస్టు 8:** మలయాళ సూపర్ స్టార్ మోహన్‌లాల్‌కు ఆస్ట్రేలియా వీసా సకాలంలో రాకపోవ డంతో సిడ్నీలో జరగాల్సిన ఆయన లైవ్ షో వాయిదాపడింది. ఆస్ట్రేలియాలోని నార్‌వెస్ట్ కన్వెన్షన్ సెంటర్‌లో శనివారం 'వైకిట్టు ఎంద పరిపాడి' అనే కార్యక్రమంలో మోహన్‌లాల్‌తోపాటు పలువురు హాజరు కావాల్సి ఉంది. కానీ, వీసా మంజూరు ప్రక్రియలో అనూహ్యజాప్యం కారణంగా ఆయన ఆస్ట్రేలియా వెళ్లలేకపోయారు. దీంతో నిర్వాహకులు ఈ షోను వాయిదా వేశారు. ప్రస్తుతం వీసా కోసం ఎదురుచూస్తూ సింగపూర్‌లో ఉన్న మోహన్‌లాల్.. ఆస్ట్రేలియాలోని తన అభిమానులకు సోషల్‌మీడియా వేదికగా క్షమాపణలు చెప్తూ ఓ విడియో పోస్టు చేశారు.

9-8Pg6exHMNWJQE_9-8Pg6exHMNWJQE.qxd 09/Aug/26 12:54 AM Page 1



# చిలుక వాహనంపై దేవేరితో చిద్విలాసం


చిలుక వాహనంపై సుబ్రమణ్యం స్వామి దివ్యదర్శనం

**శ్రీకాళహస్తి,ఆగస్టు 8 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయం లోని చెంగల్వరాయస్వామి ఆలయం, విజ్ఞానగిరిపై వెలసిన కుమారస్వామి ఆలయంలో జరుగుతున్న ఆడికృత్తిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం వల్లిదేవసేన సమేత సుబ్రమణ్యం స్వామి చిలుక వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయంలోని అలంకార మండపంలో వల్లిదేవసేన సమేత సుబ్రమణ్యం స్వామిని చక్కగా రాజేష్ గురుకుల్, సూరిగురుకుల్స్ ముస్తాబు చేసారు. శుక్రవారం రాత్రి తెప్పొత్స వానికి తీర్చి దిద్దిన శూలం అలంకారంలో తీర్చి దిద్దారు. ఉదయం ఆలయంలోని అలంకార మండపంలో స్వామి అమ్మవార్లను చక్కగా అలంకరించారు. ఆలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ కొట్టెసాయి ప్రసాద్,ఇఓ బికె వెంకటేశులు,ఎఇఓ విద్యాసాగర్‌రెడ్డి, టెంపుల్ ఇన్సెపెక్టర్ వెంకటస్వామి హాజరై హారతులివ్వగా ఉత్సవ మూర్తులను ప్రాకారంలో ఆలయ ఇఓ వెంకటేశులు మోసారు. తరువాత యాగశాలలో హారతులిచ్చి బోయిలు మోసుకొని వచ్చి వాహనాల మండపం వద్ద చిలుక వాహనంపై స్వామి అమ్మవార్ల ప్రతిష్టించారు. ఆలయాధికారి, దఫేదార్ వెంటరాగా ఉత్సవం మేళ తాళాలతో ముందుకు సాగింది. శనివారం కావటంతో స్థానిక భక్తులతో పాటు తమిళనాడు, కర్నాటకల నుంచి వచ్చిన భక్తులు దర్శించుకున్నారు. ఉత్సవం తేరువీధి, నె ప్రూవీధి, సినిమా వీధి,బాబు అగ్రహారం, నగరి వీధి, బజారువీధుల మీదుగా సాగి ఆలయానికి చేరింది. బిక్షాల గాలి గోపురం వద్ద నాయి బ్రాహ్మణుల సంగీత నీరా జనం భక్తుల్ని

# కాణిపాకంలో భక్తుల రద్దీ

## దర్శనానికి నాలుగు గంటల సమయం

**కాణిపాకం, ఆగస్టు 8 ప్రభాతవార్త:** సత్య ప్రమాణాలకు నెలవైన కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయక స్వామి ఆలయం శనివారం భక్తుల రద్దీతో కాణిపాకం కిటకిటలాడింది. సాధారణంగా ఆలయంలో వారాంతపు రోజులు శని, ఆదివారాలు,వరుస సెలవు రోజుల్లో భారీ స్థాయిలో రద్దీ వుంటుంది.ఈమేరకు శని, ఆదివారాలు ప్రభుత్వ సెలవు రోజులు కావడంతో కాణిపాకం ఆలయ దర్శనార్థం భక్తులు వివిధ ప్రాంతాల నుండి పెద్దఎత్తున తరలివచ్చారు. ఈమేరకు ఉభయ తెలుగు రాష్ట్రాల నుండే కాకుండా పొరుగు రాష్ట్రాల నుండి భక్తులు పెద్దఎత్తున తరలిరావడంతో ఆలయంలో తీవ్రస్థాయిలో రద్దీ నెలకొంది. దీనితో పాటు తిరుమల వెళ్ళే భక్తులు కూడా కాణిపాకం ఆలయ దర్శనానికి భారీగా తరలి రావడంతో ఉదయం నుండి ఆలయంలోని క్యూలైన్లన్ని



భక్తులతో పోటె త్తింది. రద్దీ కారణంగా ఆలయంలోని క్యూలైన్లతో పాటు క్యూకాంప్లెక్స్ పూర్తిగా నిండి పోవడంతో ఆలయం వెలుపల బారులు తీరి నిలబడ్డారు. దీనితో భక్తులు గంటల తరబడి స్వామి దర్శనం కోసం గంటల తరబడి వేచి వుండాల్సిన పరిస్థితి నెలకొంది. 100 రూపాయల శీఘ్రదర్శనం, 150 రూపాయల అతిశీఘ్రదర్శనం టిక్కెట్లు తీసుకున్న భక్తులు సైతంక్యూకాంప్లెక్స్, క్యూలైన్లలో సు మారు మూడు,నాలుగుగంటలకు పైగా వేచి వుం డాల్సిన పరిస్థితినెలకొంది. దీనితో భక్తులకు త్వరి తగతిన స్వామిదర్శనం కల్పించేందుకు ఆలయ


దిలీప్ కుమార్ (ఫైల్)

# అమెరికా రోడ్డు ప్రమాదంలో చిట్వేలి వాసి మృతి

**చిట్వేలి, ఆగస్టు 8 ప్రభాతవార్త:** అమెరికా, కెంట్ పట్టణంలో ఉద్యోగ విధులు నిర్వహిస్తున్న తిరుపతి జిల్లా చిట్వేలి మండలం జెట్టివారి పల్లి గ్రామానికి చెందిన బుంగటావుల శ్రీహరి పెద్ద కుమారుడు బుంగటావుల దిలీప్ కుమార్ (27) భారత కాలమానం ప్రకారం శుక్రవారం ఉదయం 7:15 లకు కెంట్ నగరంలో జరిగిన కారు ప్రమాదంలో మరణించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మాస్టర్ డిగ్రీ పూర్తి చేసిన తాను గడిచిన మూడు సంవత్సరాల నుంచి అమెరికాలో ఉద్యోగ విధులు నిర్వహిస్తున్నారని అన్నారు. తమకు తోడుగా నిలవాల్సిన కుమారుడు తమ నుంచి దూరం కావడంతో తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు శోకసముద్రంలో మునిగిపోయారు.



## తిరుపతి సోనోవిజన్ షోరూమ్‌లో దొంగతనం

# రూ.2 కోట్ల విలువైన ఫోన్ల చోరీ

**తిరుపతిక్రైమ్,ఆగస్టు 8ప్రభాతవార్త:** తిరుపతినగరంలోని ప్రధానమార్గం అన్నమయ్య కూడలి వద్ద ఉన్న సోనోవిజన్ షోరూమ్‌లో శుక్రవారం అర్థరాత్రి దుండగులు చోరీకి పాల్పడ్డారు. దుకాణం షట్టర్ తెరచి భారీ చోరీ జరిగింది. 50 యాపిల్ ఐఫోన్లు, ఇతర కంపెనీలకు చెందిన మరో 200 సెల్ ఫోన్లతోపాటు పలు ఎలక్ట్రానిక్ వస్తువులను అపహరించారని బాధిత యజమాని ఫిర్యాదు. శనివారం ఉదయం షోరూమ్ తెరిచి లోపలికి వెళ్లిన సిబ్బందికి.. వస్తువులు చోరీ అయినట్లు గుర్తించారు. వెంటనే ఎస్వీ యూనివర్సిటీ పోలీసులకు,క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఘటన స్థలాన్ని పోలీసులు పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. చోరీ జరిగిన సోనోవిజన్ షాపుతోపాటు పరిసర ప్రాంతాల్లోని సిసి టీవీ కెమెరాలను పోలీసులు పరిశీలిస్తున్నారు. చోరీకి గురైన వస్తువుల విలువ దాదాపు 2 కోట్లు రూపాయలు ఉంటుందని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో షాపు సిబ్బంది పేర్కొన్నారు.

# తాళంబేడులో వాచ్‌మెన్ దారుణహత్య

## నాటుబాంబు వేసి ఇంట్లో దొంగతనానికి యత్నం

**చిత్తూరు, ఆగస్టు 8 ప్రభాతవార్త:** చిత్తూరు రూరల్ మండలం తాళంబేడు పంచాయతీ మంగాపురం గ్రామంలో శుక్రవారం రాత్రి దుండగులు ఒక ఇంటికి కాపలా వున్న వాచ్‌మెన్ ఆనందరావును దారుణంగా హత్య చేశారు. వివరాలు చిత్తూరు రూరల్ మండలం తాళంబేడు పంచాయతీ మంగాపురం గ్రామంలో నివాసం వుంటున్న పట్టాభినాయుడు ఆమెరికాలో వుం టున్నాడు. పట్టాభినాయుడుకు చెందిన ఆస్తి వ్యవహారాలు అతని సోదరి విజయ, ఆమె భర్త వెంకటేష్‌లు చూస్తుంటారు. పట్టాభినాయుడుకు చెందిన తోటకు బాపట్లకు చెందిన ఆనందరావు గత కొన్ని రోజులుగా కాపలాగా వుండి విజయ, వెంకటేష్‌లు చెప్పే చిన్నచిన్న పనులు చేస్తూ వుండేవాడు. ఈ క్రమంలో పట్టాభినాయుడు ఇంటిపై కన్నేసిన దుండగులు ఇంట్లో చొరబడి భారీగా దొంగతనం చేయడానికి పక్కా స్కెచ్ వేశారు. ఈ మేరకు ఇంట్లో ప్రవేశించడానికి ఇంటికి అమర్చిన అద్దాలను నాటు బాంబులతో పేల్చి ఇంట్లోకి ప్రవేశించి దొంగతనం చేయాలని భావించారు. ఈ మేరకు పట్టాభినాయుడు ఇంటి ఆవరణలోకి వచ్చిన దుండగలను అక్కడే కాపలా వున్న ఆనందరావు చూసి ఆరిచాడు. ఈ అరుపులు విన్న దుండగులు ఆనందరావుపై దాడి చేసి కత్తితో గొంతు కోసి హత్య చేశారు. ఆపై ఇంట్లోకి ప్రవేశించడానికి ప్రయత్నించిన దుండుగలు తాము తీసుకువచ్చిన నాటు బాంబును ఇంటిలో అమర్చిన అద్దాలపై వేయడంతో పెద్ద శబ్దం వచ్చింది. ఈ శబ్దం విని ఇంట్లో నిద్రిస్తున్న పటాభినాయుడు సోదరి విజయ, ఆమె భర్త వెంకటేష్‌లు హుటాహుటిన ఇంటి వెలుపలికి రావడం, అక్కడ వాచ్‌మెన్ హత్యకు గురై వుండటంతో భయభ్రాంతులకు గురైన వారు పెద్దగా కేకలు వేశారు. ఈ కేకలు విన్న దుండగలు ఇంటికి సమీపంలో వున్న తోటలో ప్రవేశించి అక్కడి నుండి పరారీ అయ్యారు. ఈ మేరకు మంగాపురంలో హత్య జరిగిన విషయం తెలిసిన వెంటనే చిత్తూరు డీఎస్పీ వెంకట నారాయణ హుటాహుటిన సంఘటనా స్థలం చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. అప్పటికే అక్కడికి చేరుకున్న చిత్తూరు తాలుకా ఇన్స్‌పెక్టర్, బిఎన్ ఆర్‌పేట ఎస్ఐలు హత్యకు గురైన ఆనందరావు మృతదేహంను పోస్టుమార్టం నిమిత్తం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. హత్య చేయడానికి దుండుగులు నాటు బాంబు ప్రయోగించడంపై ఈ హత్యను స్థానికులు ఎవరైనా పాల్పడ్డారా! లేక బయటి వ్యక్తులు ఇంటి పరిస్థితిని అంచనా వేసి దొంగతనానికి వచ్చారా! అనే విషయంపై పోలీసులు విచారణ చేపట్టారు. ఈ మేరకు పోలీసు డాగ్ స్క్వాడ్, ఫింగర్ ప్రింట్ నిపుణులు సంఘటనా స్థలంకు చేరుకుని వేలిముద్రలను సేకరించారు. చిత్తూరు క్రైం స్టేషన్ ఇన్స్‌ఎక్టర్ ఉమా మహేశ్వర్‌రావు, కాణిపాకం, పెనుమూరు, గుడిపాలఎస్ఐలు సంఘటనా స్థలం చేరుకుని పరిశీలించారు.బిఎన్ఆర్‌పేట ఎస్ఐ మణికంఠేశ్వరరావు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# వివేకా హత్యకేసులో పూర్తి స్థాయి దర్యాప్తు జరపాలి

## రాష్ట్రపతికి డా.సునీతా వినతిపత్రం



**పులివెందుల, ఆగస్టు 8, ప్రభాతవార్త:** మాజీ మంత్రి, మాజీ ఎంపీ, మాజీ ఎమ్మెల్యే వైఎస్ వివేకానందరెడ్డి హత్యకేసు లో కీలక పరిణామం చోటుచేసుకుంది. తన తండ్రి హత్య జరిగి ఏడేళ్లు పూర్తయినా ఇప్పటికీ పూర్తి న్యాయం జరగలేదని పేర్కొంటూ ఆయన కుమార్తె డా. సునీతా నర్రెడ్డి రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు సమగ్ర వినతిపత్రం సమర్పించారు. కేసులోని అన్ని కోణాలను లోతుగా దర్యాప్తు చేసి వాస్తవాలను వెలికి తీయాలని ఆమె విజ్ఞప్తి చేశారు.తన వినతిపత్రంలో సీబీఐ దర్యాప్తు, అనంతర న్యాయపరమైన పరిణామాలు, కోర్టు విచారణల వివరాలను ప్రస్తావించిన సునీత,ఇప్పటికీ కొన్ని కీలక అంశాలు పూర్తిగా వెలుగులోకి రాలేదని పేర్కొన్నారు. ఈ లేఖ ప్రతులను ప్రధాని, కేంద్ర హోంశాఖ, న్యాయశాఖ, కేబినెట్ కార్యదర్శి, సీబీఐ డైరెక్టర్, తెలుగు రాష్ట్రాల గవర్నర్లు, ముఖ్యమంత్రు లకు కూడా పంపినట్లు తెలిపారు. వివేకానందరెడ్డి హత్య వెనుక పెద్ద కుట్ర ఉందని, కేసులోని అన్ని వాస్తవాలు బహిర్గతమయ్యేలా సమగ్ర దర్యాప్తు జరగాల్సిన అవసరం ఉందని సునీత తన వినతిపత్రంలో పేర్కొన్నారు.



# రియల్ ఎస్టేట్ అభివృద్ధితో రాష్ట్రానికి ఆదాయం: మంత్రి నారాయణ

**తిరుపతి,ఆగస్టు 8ప్రభాతవార్తప్రతినిధి:** రియల్ ఎస్టేట్ రంగం అభివృద్ధి చెందడం ద్వారా ప్రజలకు సొంతింటి కల నెరవేరడమేగాక రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి దోహదపడుతుందని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పి.నారాయణ అన్నారు. గృహ నిర్మాణం, స్థలాలు, స్థిరాస్తుల కొనుగోలు, పెట్టుబడుల విషయంలో ప్రజలకు పూర్తి అవగాహన అవసరమని పేర్కొన్నారు. తిరుపతిలో శ్రీ కన్వెన్షన్ హాల్‌లో క్రెడాయ్ ఆధ్వర్యంలో చేపట్టిన క్రెడాయ్ ప్రాపర్టీ ఎక్స్‌పో-2026 రెండవ రోజు శనివారం మధ్యాహ్నం మంత్రి నారాయణ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వివిధ రియల్ ఎస్టేట్ సంస్థల స్టాళ్లను పరిశీలించి, గృహ నిర్మాణ ప్రాజెక్టులు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, మౌలిక వసతుల వివరాలను తెలుసుకున్నారు.ఇల్లు లేదా స్థలం కొనుగోలు చేసే ముందు పత్రాలు, అనుమతులు, లేఅవుట్, రహదారులు, డ్రైనేజీ, తాగునీరు, విద్యుత్ వంటి మౌలిక వసతులను క్షుణ్ణంగా పరిశీలించాలని మంత్రి సూచించారు. నమ్మకమైన సంస్థల ద్వారా స్థిరాస్తులను కొనుగోలు చేయాలని అన్నారు. రియల్ ఎస్టేట్ రంగం అభివృద్ధితో సిమెంట్, స్టీల్, విద్యుత్, ప్లంబింగ్, పెయింట్స్, ఫర్నిచర్, రవాణా తదితర అనుబంధ రంగాల్లో ఉపాధి, వ్యాపార అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. నిర్మాణ కార్యకలాపాలు పెరగడం ద్వారా ప్రభుత్వానికి వివిధ రూపాల్లో ఆదాయం సమకూరుతుందని పేర్కొన్నారు.తిరుపతి నగరం వేగంగా విస్తరిస్తున్న నేపథ్యంలో భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా ప్రణాళికాబద్ధమైన పట్టణాభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని మంత్రి సూచించారు. రహదారులు, తాగునీరు, డ్రైనేజీ, పారిశుధ్యం, విద్యుత్, ప్రజా రవాణా వంటి మౌలిక వసతులను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు.క్రెడాయ్ ప్రాపర్టీ ఎక్స్‌పో ద్వారా వివిధ గృహ నిర్మాణ ప్రాజెక్టులు, స్థలాలు, అపార్ట్‌మెంట్లు, విల్లాలు, వాణిజ్య సముదాయాల వివరాలను ప్రజలు ఒకే వేదికపై తెలుసుకునే అవకాశం లభిస్తోందని క్రెడాయ్ ప్రతి నిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రెడాయ్ తిరుపతి చాప్టర్ చైర్మన్ కె. గోపినాథ్, అధ్యక్షుడు రాంప్రసాద్, కార్యదర్శి రాజేష్‌బాబు ,ఎమ్మెల్యే శ్రీనివాసులు, టిటిడి బోర్డు సభ్యుడు భానుప్రకాశ్‌రెడ్డి పాల్గొన్నారు.

# ప్రతి యేటా అమరావతి చిత్రకళా వీధి: మంత్రి కందుల దుర్గేష్

**గుంటూరు,ఆగస్టు 8,ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మకత మరియు సంస్కృతి కమిషన్ ఆధ్వర్యంలో గుంటూరు నగరంలో శని, ఆదివారాలు ఆగస్టు 8, 9 తేదీలలో ఇన్నర్ రింగ్ రోడ్డు సమీపంలోని కొరిటెపాడు విద్యానగర్ రోడ్డులో అత్యంత వైభవంగా జరుగుతోన్న అమరావతి చిత్రకళా వీధి' ఉత్సవానికి ముఖ్య అతిథిగా కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ హాజయ్యారు. రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ కీలకో పన్యాసం చేశారు. రాజ్యసభ సభ్యులు భాష్యం రామకృష్ణ, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజులు హాజరై ప్రత్యేకంగా ప్రసంగించారు.ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ.. మన రాష్ట్ర సాంస్కృతిక వైభవాన్ని, కళాకారుల అత్యున్నత సృజనాత్మకతను ప్రపంచానికి చాటిచెప్పే లక్ష్యంతో నిర్వహించిన ఈ ఉత్సవం నిర్వహిస్తున్నామన్నారు. అమరావతి చిత్రకళా వీధి లో ప్రదర్శించిన అద్భుత కళాఖండాలు కళాకారుల గొప్పతనానికి, అనితర సాధ్యమైన ప్రతిభకు అద్దం పడుతున్నాయని కొనియాడారు.గతంలో కళాకారులు తమ ప్రతిభను ప్రదర్శించాలంటే ఆర్ట్ గ్యాలరీలోని నాలుగు గోడలకే పరిమితమయ్యే వారని, కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆ



గోడలను ఛేదించి అమరావతి చిత్రకళా వీధి వంటి వినూత్న కార్యక్రమాల ద్వారా కళలను బహిరంగ ప్రాంగణాల్లోకి తీసుకొచ్చి ప్రపంచానికి పరిచయం చేసే గొప్ప అవకాశం కల్పించిందని తెలిపారు. గతంలో రాజమహేంద్రవరంలో అత్యంత వైభవంగా నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని, ఇప్పుడు రాజకీయ చైతన్యం కలిగిన గుంటూరు నగరంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నామని, మంత్రి దుర్గేష్ చెప్పారు. ఇది కేవలం చిత్రకళా ప్రదర్శన మాత్రమే కాదు.. కళాకారులు, విద్యార్థులు, కళాభిమానులు, సాధారణ ప్రజలను ఒకే వేదిక పైకి తీసుకువచ్చిన సృజనాత్మక ఉద్యమంగా అభివర్ణించారు. కార్యక్రమంలో భాగంగా ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు భాష్యం రామకృష్ణ, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్, ఎమ్మెల్యేలు నసీర్ అహ్మద్, గల్లా మాధవి, బూర్ల రామాంజనేయులు, ధూళిపాళ్ల నరేంద్ర, లిడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యాలరావు, గుంటూరు జనసేన అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు, రాయపాటి శైలజ, రాష్ట్ర సృజనాత్మక సాంస్కృతిక సమితి చైర్ పర్సన్ తేజస్వి పొడపాటి, నాటక రంగ అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ, సాంస్కృతిక శాఖ సంచాలకులు రేగుళ్ల మల్లికార్జునరావు, స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు, ఔత్సాహిక కళాకారులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కరించే వరకు విధులు నిలిపివేస్తాం

## ఆంధ్రప్రదేశ్ అమరావతి రెవెన్యూ ఎంప్లాయిస్ జెఎసి హెచ్చరిక

**విజయవాడ, ఆగస్టు 8, ప్రభాతవార్త :** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో పనిచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులను ఒకపక్క ప్రెసిడెన్షియల్ ఆర్డర్ పేరుతో ఉద్యోగులను భయాందోళనలకు గురి చేస్తున్నారని, ఆగస్టు 5వ తేదీ లోపు ఉద్యోగుల జిల్లాల విభజన పూర్తవుతుందని, ఉద్యోగులను సీనియార్టీ ప్రకారం ఆప్షన్లు తీసుకుని వారికి కావలసిన జిల్లాలకు కేటాయిస్తారని, జిల్లా క్యాడర్ పోస్టులు, మల్టీ జోన్, జోనల్ పోస్టులు పై పూర్తిస్థాయిలో ఆగస్టు 15 తేదీ లోపు ఉద్యోగుల జిల్లాల విభజన పూర్తిగా జరుగుతుందని ఉన్నత అధికారుల నుండి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినా కూడా ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా ఏ జిల్లాలో కూడా ఎటు వంటి నిర్ణయాలు తీసుకోపోవడంతో ఉద్యోగులు ఏం జరుగుతుందని ఆందోళన చెందుతూ ఉంటే, మరొక ప్రక్క ప్రమోషన్లు కు సంబంధించి బ్యాన్ ఉందని అధికారులు చెప్పడం, కాలయాపన చేయడం తో ఉద్యోగులకు తీవ్ర నష్టం జరుగుతుందని ఆంధ్రప్రదేశ్ అమరావతి రెవెన్యూ ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ భూపతిరాజు రవీంద్ర రాజు ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం భూపతిరాజు, ప్రధాన కార్యదర్శిబి. మధుబాబు పత్రికా ప్రకటన విడుదల చేశారు.

అలాగే ఈ నెల 12వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా జిల్లా కలెక్టర్ కార్యాలయల వద్ద నిర్వహిస్తున్న వీఆర్ఏల ధర్నా కార్యక్రమానికి మరియు ఈనెల 17, 18, 19 తేదీల్లో సీసీఎల్ఏ కార్యాలయం వద్ద వీఆర్ఏలు నిర్వహించే రిలే నిరాహార దీక్షలకు అమరావతి రెవెన్యూ ఎంప్లాయిస్ జేఏసీ మద్దతుగా వారికి అండగా ఉంటామని వెంటనే వీఆర్ఏల, వీఆర్వోల, సర్వేర్ల సమస్యలు పరిష్కరించకపోతే, అమరావతి రెవిన్యూ ఎంప్లాయిస్ జేఏసీ సమావేశం ఏర్పాటు చేసుకుని వీఆర్ఏ, వీఆర్వో, సర్వేర్లు అందరూ కలిసి రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలకు పిలుపునిస్తామని,మా సమస్యలు పరిష్కారమయ్యే వరకు అవసరమైతే రెవెన్యూ విధులు పూర్తిగా నిలిపివేస్తామని హెచ్చరించారు.

# పోలీసుల అదుపులో చింతాడ రవికుమార్

## పలువురు వైకాపా నేతలు?

**ఆమదాలవలస (శ్రీకాకుళం జిల్లా), ఆగస్టు 8 ప్రభాతవార్త :** మాజీ ముఖ్యమంత్రి జగన్ పలాస పర్యటనలో భాగంగా కొత్త రోడ్‌లో విధి నిర్వహణలో ఉన్న బూర్జ ఎస్సై ప్రవళికపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ వైకాపా సమన్వయకర్త చింతాడ రవికుమార్‌తో పాటు కార్యకర్తలు అనుచితముగా ప్రవర్తించారని ఫిర్యాదు మేరకు చింతాడ రవితో పాటు 20 మందిపై పలు సెక్షన్ల కింద ఆమదాలవలస పోలీసులు కేసులు నమోదు చేశారు. అందులో భాగంగా ఆ రోజు నుంచి వైకాపా సమన్వ యకర్త చింతాడ రవికుమార్‌తో పాటు 20 మంది వైకాపా కార్యకర్తలు పరారీలో ఉన్నారు. ఆ రోజు నుంచి ఉన్నత అధికారులు ఒత్తిడి మేరకు ఆమదాలవలస పోలీసులు 11 బృందాలతో గాలిస్తున్నారు. అంతటితో ఆగకుండా సమన్వయకర్త చింతాడ రవికుమార్ ఒక వీడియో విడుదల చేశారు. నేను ఎక్కడికి పారిపోలేదు మా కార్యకర్తలపై కేసులు ఎత్తివేస్తే ఒక గంటలో నేను లొంగిపోతానని సోషల్ మీడియాలో వీడియో విడుదల చేయడంతో పోలీసు ఉన్నత అధికారులు అప్పటినుండి చింతాడ రవికుమార్ అనుచరులపై నిఘా పెంచారు. వారి అనుచరులు ఫోన్ కాల్‌పై మరింత నిఘా పెంచి పక్కా ప్రణాళికలతో పలువురు వైకాపా నేతలను శుక్రవారం రాత్రి విచారణ పేరుతో తీసుకెళ్లినట్టు బోగట్టా. అదేవిధంగా వైకాపా సమన్వయకర్త చింతాడ రవికుమార్ డీఎస్సీ ఎదుట లొంగిపోవడానికి శనివారం రాత్రి విశాఖపట్నం నుండి వస్తుండగా ఎచ్చెర్ల దగ్గర పోలీసులు అదుపులో తీసుకున్నట్లు సమా చారం. వారితోపాటు వైకాపా నాయకులైన బొడ్డేపల్లి రమేష్ కుమార్, చింతాడ రవికుమార్ తమ్ముడు కృష్ణను విచారణ పేరుతో అదుపులో తీసుకున్నారని రమేష్ కుమార్ భార్య అజంతా కుమారి ఆరోపించారు. ఇప్పటికే వారిని పోలీసులు అదుపులో తీసుకున్నారని వైకాపా కార్యకర్తలకు తెలియడంతో పోలీస్ స్టేషన్ వద్ద ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. అయితే వారు అక్కడ లేరని తెలియడంతో వైకాపా కార్యకర్తలు ఆందోళన చెందారు. వీరిని విచారణ పేరుతో నరసన్నపేట, గార పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు సమాచారం రావడంతో వైకాపా కార్యకర్తలు ఆందోళన చెందారు.వీరితోపాటు రొట్టవలస మాజీ సర్పంచ్ మూడడ్ల రమణమూర్తి, బూర్జ మండల అధ్యక్షులు ఖండాపు గోవిందరావు, కొల్లివలసకి చెందిన ఎస్ శివ ను అదుపులో తీసుకున్నట్లు ఆమదలవలసలో చర్చి సాగుతోంది.

# 80వ స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించాలి: కలెక్టర్

**తిరుపతి,ఆగస్టు 8ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతి జిల్లాలో రానున్న 15వ తేదీ నిర్వహించనున్న 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా, క్రమబద్ధంగా, ఎలాంటి లోటుపాట్లు లేకుండా చేపట్టేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ సలిజామల వెంకటేశ్వర్ ఆదేశించారు. శనివారం ఉదయం తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు, జిల్లా సంయుక్తకలెక్టర్ ఆర్. గోవిందరావు, ఇన్‌చార్జి మున్సిపల్ కమిషనర్ శారదాదేవి, జిల్లా రెవెన్యూ అధికారి జి. నరసింహులు, ఇతర జిల్లా అధికారులతో జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై సమీక్షించారు. వివిధ శాఖలకు అప్పగించిన బాధ్యతలు, ఇప్పటివరకు చేపట్టిన ఏర్పాట్లు, ఇంకా చేపట్టాల్సిన కార్యక్రమాలపై సమగ్రంగా చర్చించి అధికారులకు దిశానిర్దేశం చేశారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు సమయం తక్కువగా ఉన్నందున ప్రతి శాఖకు కేటాయించిన బాధ్యతలను వెంటనే చేపట్టి, నిర్దేశిత గడువులోపు పూర్తి చేయాలని సూచించారు.


తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ సలిజామల వెంకటేశ్వర్

రాష్ట్ర ప్రభుత్వ ప్రోటోకాల్‌కు అనుగుణంగా అన్ని ఏర్పాట్లు ఉండాలని, కార్యక్రమ నిర్వహణలో ఎటువంటి సమన్వయ లోపం చోటుచేసుకోకుండా అధికారులు ముందస్తు ప్రణాళికతో పనిచేయాలని తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు రాష్ట్ర దేవా దాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి హాజరు కానున్నారని

# అధికారులు సక్రమంగా విధులు నిర్వహించాలి: మంత్రి కొండపల్లి శ్రీనివాస్

**విజయనగరం, (గజపతినగరం), ఆగస్టు 8 ప్రభాతవార్త:** రైతన్నల శ్రేయస్సు కోసం రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్త కాలు అందించడం జరుగుతుందని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహ పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖమంత్రి కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. గజపతి నగరం నియోజకవర్గం దత్తిరాజేరు మండలం వింధ్యావాసి గ్రామంలో శనివారం పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో రీ సర్వే పూర్తయిన 309 మంది రైతులకు చెందిన పట్టాదారు పాస్ పుస్తకాలను రైతులకు అందజేశారు. గత ప్రభుత్వంలో పట్టాదారు పాసు పుస్తకాలపై మరియు సర్వే



రాళ్లపై ఫోటోలు ముద్రించి పంపిణీ చేశారని, దీంతో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాజముద్రతో కూడిన పాస్ పుస్తకాలు అందజేసి రైతన్నలకు అండగా నిలుస్తామని ప్రకటించిన విధంగానే రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామాలలో రీ సర్వే చేసి పాస్ పుస్తకాలు అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పొలిట్ బ్యూరో సభ్యురాలు గంట్యాడ శ్రీదేవి, ఏఎంసీ చైర్మన్ పివివి గోపాలరాజు, బిజెపి నాయకులు రెడ్డి పావని, మండల పార్టీ అధ్యక్షులు చప్పా చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవం

**పార్వతీపురం, ఆగస్టు 8, ప్రభాతవార్త :** గిరిజనుల ఆర్థిక పురోగతికి, స్వయం సమృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి, జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు కింజరాపు అచ్చెన్నాయుడు, రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి అన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో శనివారం ఐటిడిఏ, జిల్లా యంత్రాంగం సంయుక్త ఆధ్వర్యంలో అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవ వేడుకలు జరిగాయి.

ఈ వేడుకలకు రాష్ట్ర, జిల్లా ఇంచార్జి మంత్రి అచ్చెన్నాయుడు, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజనుల హక్కులు, అభివృద్ధి, సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. గిరిజనుల స్థితిగతులను సమూలంగా మార్చిన ఘనత మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీఆర్ కి దక్కుతుందని అన్నారు.

9-8Pg7exHMNWJQE_9-8Pg7exHMNWJQE.qxd 09/Aug/26 12:55 AM Page 1



# ఉద్యోగుల సమస్యలపై సిఎం సానుకూల నిర్ణయం తీసుకోవాలి

### పీఆర్‌సీ, ఐఆర్, డీఏలపై ఉద్యోగుల ఎదురుచూపులకు తెరదించాలి

### ఏపీ ఎన్‌జీజీవో రాష్ట్ర అధ్యక్షులు ఎ.విద్యాసాగర్



**నెల్లూరు, ఆగస్టు 8, ప్రభాతవార్త-కలెక్టరేట్ :** రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల్ని సత్వరమే పరిష్కరించాలని, తక్షణమే 12వ పీఆర్‌సీ కమిషన్‌ను నియమించి, మధ్యంతర భృతి (ఐఆర్) ప్రకటించాలని ఏపీ ఎన్‌జీజీవో రాష్ట్ర అధ్యక్షులు ఎ.విద్యాసాగర్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ సొంత రెవెన్యూ మొత్తం ఉద్యోగుల జీతభత్యాలు, పెన్షన్లకే ఖర్చవుతోందని చెప్పడం భావ్యం కాదని, అన్ని రాష్ట్రాల ఉద్యోగులతో పాటే జీతాలు తీసుకుంటున్నామని, ఎక్కువ చెల్లింపులేమీ జరగటం లేదని ఏపీ ఎన్‌జీజీవో రాష్ట్ర అధ్యక్షులు ఎ.విద్యాసాగర్ అన్నారు. ప్రజలతో ఎన్నికైన ప్రభుత్వాలు వారి రాజకీయ అజెండాలో భాగంగా నియామకాలు జరుగుతున్నాయని, నిర్ణయాలు తీసుకుంటున్నాయని, లక్షలాదిమంది నియామకాలు చేస్తున్నాయని, అందులో సగటు ఉద్యోగి బాధ్యత ఏముందని ప్రశ్నించారు. ఒకవేళ జీతాల పద్దు మితిమీరి పోయిందని భావిస్తే, ప్రభుత్వాలు అటువంటి నిర్ణయాలు తీసుకునే ముందు ఆలోచించుకోవాలన్నారు. ప్రజల ఎన్నుకొన్న ప్రభుత్వాలు తీసుకుని నిర్ణయాలకు సగటు ఉద్యోగి బలికాకుండా చూడవలసిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానికి ఉందన్నారు. నెల్లూరు పర్యటనలో భాగంగా శనివారం నగరంలోని ఎన్‌జీవో హోమ్‌లో ఏపీ ఎన్‌జీజీవో రాష్ట్ర అధ్యక్షులు ఎ.విద్యాసాగర్, ప్రధాన కార్యదర్శి డీవీ రమణలు ఇతర నేతలతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉద్యోగుల జీతాలను ప్రభుత్వ సొంత రెవెన్యూ ఆదాయంతో పోలుస్తూ చూడటం సరికాదన్నారు. ప్రభుత్వం పెడుతున్న ఖర్చులో 35 శాతానికి మించి ఉద్యోగుల జీతాలు పద్దు లేదని తెలిపారు. ఒకవేళ 2026-27 లెక్కల ప్రకారం కూడా సొంత రెవెన్యూ ఆదాయం చూసినా 1,40,000 కోట్ల రూపాయల్లో జీతాల పద్దును గమనిస్తే 60 శాతానికి మించలేదన్నారు. పొరుగు రాష్ట్రం తెలంగాణలో పీఆర్‌సీ ప్రక్రియ ముందుకు సాగుతూ, ఐఆర్ కూడా ప్రకటించిన పరిస్థితుల్లో ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం పీఆర్‌సీ కమిషన్ నియామకమే జరగకపోవడం ఉద్యోగుల నిరాశనిస్పృహలకు కారణమవుతోందన్నారు. అందువల్ల ఇప్పటికైనా తక్షణమే స్పందించి 12వ పీఆర్‌సీ కమిషన్‌ను నియమించి, ఐఆర్ ప్రకటించడంతో పాటు పెండింగ్ డీఏలను విడుదల చేయాలని విద్యాసాగర్ డిమాండ్ చేశారు. ఏపీ ఎన్‌జీజీవో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డీవీ రమణ మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యలపై మంత్రివర్గ బృందం చర్చలు సనుకుల వాతావరంలో జరిగాయని. త్వరలో ముఖ్యమంత్రి సమక్షంలో ఉద్యోగ సంఘాల నాయకులతో జరిగే సమావేశంలో ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారం ఒక కొలిక్కి వస్తుందని ఆశిస్తున్నామన్నారు. పీఆర్‌సీ, ఐఆర్, పెండింగ్ డీఏలపై ప్రభుత్వం వెంటనే నిర్ణయం తీసుకుని ఉద్యోగులకు భరోసా కల్పించాలని, పెన్షనర్ల అడిషనల్ క్వాంటం, గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల నోషనల్ ఇంక్రిమెంట్, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యల చర్యలు తీసుకోవాలని ఉద్యోగుల అసంతృప్తి ప్రత్యక్ష కార్యాచరణకు సిద్ధమయ్యే పరిస్థితి వస్తుందన్న విషయాన్ని గుర్తించి సత్వరమే డిమాండ్ల పరిష్కారానికి ప్రభుత్వం ముందుకు రావాలని కోరారు. ఏపీ ఎన్‌జీవో రాష్ట్ర కార్యదర్శి ఎల్.రజనీష్ బాబు, ఉపాధ్యక్షులు రవిశంకర్, నెల్లూరు జిల్లా అధ్యక్షులు బి.వెంకటేశ్వర్లు, కార్యదర్శి జి.రామకృష్ణ, విజయవాడ నగర శాఖ అధ్యక్షులు సీవీఆర్ ప్రసాద్ ఇతర నేతలు పాల్గొన్నారు.

# వినికిడిలోప ఉద్యోగుల డిమాండ్ల పరిష్కారానికి కృషి: చేజర్ల వేంకటేశ్వర రెడ్డి




**నెల్లూరు, ఆగస్టు 8, ప్రభాతవార్త-వైద్యం:** ఆంధ్రప్రదేశ్ వినికిడి లోపం గల ప్రభుత్వ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి తనవంతు కృషి చేస్తామని తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చేజర్ల వేంకటేశ్వర రెడ్డి తెలిపారు. నెల్లూరులోని టౌన్ హాలులో జరిగిన ఆంధ్రప్రదేశ్ వినికిడి లోపం గల ప్రభుత్వ ఉద్యోగుల సంఘం 10వ వార్షికోత్సవ మహాసభలో సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, రాష్ట్ర ఎన్జీఓ నేతలు ఇతర ముఖ్య అతిథులతో కలిసి తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చేజర్ల వేంకటేశ్వర రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవుడిచ్చిన లోపం ఉన్నప్పటికీ నిబద్ధతతో పని చేయడంలో వీరికి ఎవరూ సాటిరారని అన్నారు. దివ్యాంగుల పెన్షన్ పెంచడమే కాకుండా, ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కూటమి ప్రభుత్వం కల్పిస్తోందన్నారు. 10 సంవత్సరాల క్రితం 100 మందితో స్థాపించిన ఆంధ్రప్రదేశ్ వినికిడి లోపం గల ప్రభుత్వ ఉద్యోగుల సంఘం దినదినాభివృద్ధి చెంది నేడు 1000 మందికి పైగా సభ్యులతో బలమైన సంఘంగా ఎదగడం సంతోషకరం అన్నారు. ఈ 10 సంవత్సరాల కాలంలో ఈ సంఘం వినికిడి లోపం గల ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను పరిష్కారం చేసిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల పెన్షన్ పెంచడమే కాకుండా, ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించడం జరిగిందని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ వినికిడి లోపం గల ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్వర్యంలో శుక్రవారం జరిగిన క్రీడలలో గెలుపొందిన వారికి ఆయన బహుమతులు ప్రధానం చేశారు.

# ప్రియాంక ఘటనపై ఎస్పీతో మాట్లాడిన మహిళా కమిషన్ చైర్‌పర్సన్

**విజయవాడ.ఆగస్టు 8,ప్రభాతవార్తప్రతినిధి:** మద్యం మత్తులో యువకుల దారుణానికి రాజమహేంద్ర వరం డాక్టర్ ప్రియాంక నిండు ప్రాణం బలికావడం అత్యంత బాధాకరమని ఆంధ్రప్రదేశ్ మహిళా కమిషన్ చైర్‌పర్సన్ రాయపాటి శైలజ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. డాక్టర్ ప్రియాంక మృతి ఘటనపై ఎస్పీతో మాట్లాడారు. బాధిత కుటుంబానికి త్వరితగతిన న్యాయం జరిగేలా, నిందితులకు చట్టప్రకారం కఠిన శిక్ష పడేలా చూడాలని ఆదేశించారు. ఈ ఘటన పై కొన్ని ప్రసార మాధ్యమాల్లో వస్తున్న అవాస్తవ, తప్పుడు కథనాలను రాయపాటి శైలజ ఖండించారు. వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలని స్పష్టం చేశారు. బాధిత కుటుంబానికి మరింత బాధ కలిగించేలా వ్యవహరించొద్దని హితవుపలికారు.

# ముగిసిన వైకాపా జంజీవార్ రిలే నిరాహార దీక్షలు

### డిఎస్సీ అభ్యర్థులకు న్యాయం జరిగేవరకు పోరు ఆగదు

### ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి వెల్లడి



**నెల్లూరు, ఆగస్టు 8, ప్రభాతవార్త-విద్య :** 2025 డిఎస్సీలో జరిగిన అన్యాయ్యాలు, అవినీతిని బట్టబయలుచేసి మంత్రి లోకేష్ రాజీనామా చేసేవరకు తమ పోరు ఆగదని వైకాపా జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్దన్‌రెడ్డి తెలిపారు. మోగా డిఎస్సీ 2025లో జరిగిన అవినీతికి బాధ్యత వహిస్తూ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ వెంటనే తన పదవికి రాజీనామా చేయ్యాలని డిమాండ్ చేస్తూ తూర్పురాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ, వైకాపా నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్‌చార్జ్ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో నగరంలోని స్థానిక విఆర్‌సి సెంటర్‌లో నిర్వహిస్తున్న జంజీవార్ రిలే నిరాహార దీక్షలు శనివారం మూడువరోజు ముగిసాయి. ఈ కార్యక్రమంలో వైకాపా జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్దన్‌రెడ్డి ముఖ్యఅతిధిగా పాల్గొని దీక్షాశిబిరంలోని నాయకులకు మద్దతు పలికారు. అనంతరం వారిచేత దీక్ష విరమణ గావించారు. ఈ సందర్భంగా కాకాణి మాట్లాడుతు అద్యాపకుల పోస్టులను అమ్ముకున్న చరిత్ర కూటమి ప్రభుత్వందేనని దుయ్యబట్టారు. ఎమ్మెల్సీ పర్వతరెడ్డి మాట్లాడుతు మాట్లాడుతు మోగా డిఎస్సీ పేరుతో సుమారు 4 లక్షల మంది అభ్యర్దులను ఈ కూటమి ప్రభుత్వం దగా చేసిందని ఆరోపించారు. ప్రశ్నాపత్రాల తయారీ దగ్గర నుండి , పరీక్షల నిర్వహణ, ఫలితాల విడుదల, క్యాటగిరీల ప్రకటన, స్పోర్ట్స్ కోటా ఇలా అన్నీ విభాగాల్లో అడుగడుగునా అవినీతి, అక్రమాలు చోటుచేసుకున్నాయన్నారు. డిఎస్సీ అభ్యర్దులకు న్యాయం జరిగే వరకు, మంత్రి లోకేష్ రాజీనామా చేసేవరకు తమ పోరు ఆగదని ఆయన స్పష్టం చేశారు. గత మూడురోజులుగా తమ పిలుతో వేలాదిగా తరలివచ్చి దీక్షలను విజయవంతం చేసిన అందరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైకాపా నేతలు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# నాదెండ్ల బ్రహ్మం చౌదరిని పరామర్శించిన సీఎం చంద్రబాబు

**విజయవాడ.ఆగస్టు 8, ప్రభాతవార్తప్రతినిధి:** కమ్మ కార్పొరేషన్ ఛైర్మన్ నాదెండ్ల బ్రహ్మం చౌదరిని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పరామర్శించారు. ఇటీవల అస్వస్థతకు గురై చికిత్స అనంతరం విశ్రాంతి తీసుకుంటున్న ఆయన్ని సీఎం కలిశారు. తాడేపల్లిలోని బ్రహ్మం నివాసానికి వెళ్లి చంద్రబాబు ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అధైర్యపడొద్దని, టీడీపీ, తాను అండగా ఉంటామని బ్రహ్మం చౌదరికి, ఆయన కుటుంబ సభ్యులకు ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు. ఆయన పూర్తిగా కోలుకునే వరకు పర్యవేక్షించాలని వైద్యులకు సూచించారు. కమ్మ కార్పొరేషన్ ఛైర్మన్ నాదెండ్ల బ్రహ్మం జులై 17న అర్ధరాత్రి అస్వస్థతకు గురయ్యారు. అప్రమత్తమైన కుటుంబ సభ్యులు ఆయన్ని వెంటనే గుంటూరు జిల్లా తాడేపల్లిలోని మణిపాల్ ఆస్పత్రికి తరలించారు. పరీక్షి ంచిన వైద్యులు ఆయనకు బ్రెయిన్ స్ట్రోక్ వచ్చినట్లు నిర్ధారించి చికిత్స అందించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ సహా పార్టీ నేతలంతా దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బ్రహ్మం త్వరగా కోలుకోవాలని ఆకాంక్షి ంచారు. ఈ మేరకు మెరుగైన వైద్యం అందేలా చూడాలని టీడీపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావును సీఎం ఆదేశిం చారు. మరోవైపు, పలువురు నేతలు ఆస్పత్రికి వెళ్లి ఆయన్ని పరామర్శించారు. కాగా, చికిత్స అనంతరం తన నివాసానికి వచ్చిన బ్రహ్మం చౌదరిని సీఎం చంద్రబాబు నేడు పరామర్శించారు.



# వైసీపీ గ్రాఫ్ పడిపోతోంది: మంత్రి నారాయణ

**నెల్లూరు, ఆగస్టు 8, ప్రభాతవార్త-వైద్యం :** వైసీపీ గ్రాఫ్ పడిపోతోందని రాష్ట్ర మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ అన్నారు. శనివారం మంత్రి నారాయణ ప్రజల వద్దకే మంత్రి కార్యక్రమంతో ప్రజా సమస్యల పరిష్కారానికి భరోసా కల్పించారు. 15, 8, 10 డివిజన్లలో అధికారులతో కలిసి మంత్రి నారాయణ పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ స్థానికుల నుంచి వినతుల స్వీకరించి ఏళ్లనాటి సమస్యల పరిష్కారంపై దృష్టి సారించామన్నారు. అలాగే సర్వేపల్లి కాలువకట్ట వాసులకు శాశ్వత పరిష్కారం చూపిస్తామని మంత్రి నారాయణ హామీ ఇచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ నెల్లూరు నగర నియోజకవర్గంలోని 15, 8, 10 డివిజన్లలో పర్యటించారు. ఈ కార్యక్రమంలో మేయర్ దేవరకొండ సుజాత, కమిషనర్ నందన్, ఎంఆర్వో వెంకటలక్ష్మి, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తాళ్లపాక అనూరాధ, మాజీ జెడ్పీటీసీ విజేతా రెడ్డి, కార్పొరేటర్ కిన్నెర మాల్యాద్రి, టీడీపీ నాయకులు తిరుమల నాయుడు, పెంచల చౌదరి, బీసీ బాబు, ధర్మవరం సుబ్బారావు, శేఖర్, హేమంత్, గయాజ్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# తిరుమలలో దళారులు అరెస్ట్

### నకిలీ ఆధార్ కార్డులతో గదులు పొంది అధిక ధరలకు విక్రయం



**తిరుమల,ఆగస్టు 8ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలలో భక్తులకు కేటాయించే గదులను నకిలీ ఆధార్ కార్డులు మార్ఫింగ్ చేసిన ఫొటోలతో అక్రమంగా పొంది వాటిని అధిక ధరలకు విక్రయిస్తున్న దళారీల ముఠాను తిరుమల 2టౌన్ పోలీసులు అరెస్ట్ చేశారు. తిరుమలలో రూమ్ దళారీల అక్రమ కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసిన పోలీసు విజిలెన్స్ సిబ్బంది సమన్వయంతో చర్యలు చేపట్టారు. శనివారం ఉదయం సిఆర్ఒ కార్యాలయం వద్ద అనుమానాస్పదంగా గదులు పొందేందుకు ప్రయత్నిస్తున్న ఆరుగురు వ్యక్తులను సిబ్బంది గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. విచారణలో నిందితులు ఒక ముఠాగా ఏర్పడి నకిలీ ఆధార్ కార్డులను తయారు చేసి, వాటిలో ఫొటోలను మార్ఫింగ్ చేసి, వాటి ద్వారా గదులు పొందుతున్నట్లు వెల్లడైంది. అనంతరం ఆ గదులను గదులు లభించని భక్తులకు టిటిడి నిర్ణయించిన ధరల కంటే అధిక మొత్తానికి విక్రయిస్తూ అక్రమంగా డబ్బులు సంపాదిస్తున్నట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. బి. శ్రీనివాస్ (46), ఇరప్ప కాలప్ప (43), విష్ణు వర్ధన్ (33), అమూల్ కుమార్ సింగ్ (27), ఎస్. ప్రకాష్ (39), పి. సందీప్ (20) ఆరుగురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుల వద్ద నుండి గది బుకింగ్‌లు, నకిలీ గుర్తింపు పత్రాలకు సంబంధించిన కార్యకలాపాలకు ఉపయోగించిన సెల్‌ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.



# డీఎస్సీ అక్రమాలపై మంత్రి లోకేష్ రాజీనామా చేయాలి

### మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి డిమాండ్

**కావలి (నెల్లూరు), ఆగస్టు 8, ప్రభాతవార్త :** డీఎస్సీలోజరిగిన కార్యక్రమాలపై మంత్రి నారా లోకేష్ బాబు రాజీనామా చేయాలని సీబీఐతో విచారణ జరిపించాలని నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని వైసీపీ కావలి నియోజకవర్గ ఇన్‌చార్జి మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా స్థానిక ఉదయగిరి బ్రిడ్జి సెంటర్లో చేపట్టిన నిరసన నిరాహార దీక్ష కార్యక్రమంలో వైసీపీ కావలి 24వ వార్డు నుండి 40వ వార్డు నాయకులు అల్లూరు, బోగులు మండలాల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడారు. అక్రమాలు జరగలేదని సీబీఐతో విచారణ జరిపించి నిరూపించుకోవాలని , లేని పక్షంలో మంత్రి లోకేష్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. నీట్‌లో అక్రమాలు జరిగాయని విద్యార్థుల కోరిక మేరకు కేంద్ర మంత్రి రాజీనామా చేయడం జరిగిందని తెలియజేశారు. మన రాష్ట్రంలో డీఎస్సీ పై అక్రమాలు జరిగాయని మంత్రి నారా లోకేష్‌బాబు రాజీనామా కోరడం జరిగిందని, దీనికి ఎద్దుపై ఈగ వాలిన రకంగా ఉందని వారి పనితీరు అన్నారు.

ఈ కార్యక్రమంలో వైసీపీ పట్టణ అధ్యక్షులు కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు పందిటి కామరాజు, జిల్లా ఉపాధ్యక్షులు కనమర్లపూడి వెంకట నారాయణ, జిల్లా కార్యదర్శిలు గంధం ప్రసన్నాంజనేయులు, నెల్లూరు వెంకటేశ్వర్లురెడ్డి తదితర వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి: పలువురికి గాయాలు



**పొదిలి, ఆగస్టు 8, ప్రభాతవార్త:** పొదిలి కాటూరివారిపాలెం ఎర్రవాగు సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో లారీ డ్రైవర్ బ్రహ్మారెడ్డి తీవ్ర గాయాలకు గురై ఒంగోలు రిమ్స్‌లో చికిత్స పొందుతూ మృతి చెందాడు. విద్యుత్ స్తంభాల లోడుతో వెళ్తున్న లారీ కాటూరివారిపాలెం సమీపంలో ఎర్రవాగు వద్ద టైర్ పంచర్ అయింది. దీంతో డ్రైవర్ మర్రిచెట్లపాలెం నుంచి మెకానిక్ ను పిలిపించుకుని వాహనం టైర్ మార్చేందుకు ఉపక్రమిస్తూ లారీ కిందకు చేరాడు. కింద జాకీ ఎత్తి మరమ్మత్తులు వేస్తుండగా అదే సమయంలో ఒంగోలు నుంచి మార్కాపురం వెళ్తున్న ఆర్టీసీ బస్సు లారీని వెనుక నుంచి ఢీకొట్టింది. ఈ కుదుపుతో లారీ కింద ఉన్న డ్రైవర్ పోరెడ్డి బ్రహ్మారెడ్డి వాహన ముందు కదలడంతో చక్రాల కింద పడి నలిగిపోయాడు. కాళ్లు నడుము వరకు పూర్తిగా నుజ్జు నుజ్జు అయింది. కొన ఊపిరితో ఉన్న లారీ డ్రైవర్ పోరెడ్డి బ్రహ్మారెడ్డిని రక్షించేందుకు స్థానికులు విశ్వప్రయత్నం బరువైన విద్యుత్ స్తంభాలు లారీపై ఉండడంతో వీలుపడలేదు. పొదిలి ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స చేసి పరిస్థితి విషమంగా ఉండటంతో ఒంగోలు వైద్యశాలకు తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందాడు. మృతుడిది రేణింగవరం గ్రామంగా గుర్తించారు. బస్సులో ఉన్న డ్రైవర్‌తో పాటు 20 మందికి పైగా స్వల్ప గాయాలయ్యాయి. సంఘటన స్థలానికి పొదిలి సీఐ రాజేష్ కుమార్, ఎస్సై రాజేష్‌లు చేరుకుని ప్రమాదానికి గల కారణాలను ఆరా తీసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా పునరుద్ధరించారు. కనిగిరి డీఎస్పీ శ్రీధర్ ప్రమాద సంఘటన స్థలాన్ని పరిశీలించారు.

# దుర్గమ్మకు ఇంజినీరింగ్ విభాగం ఆషాఢం సారె



**ఇంద్రకీలాద్రి, ఆగస్టు 8, ప్రభాతవార్త :** దుర్గమ్మవారికి దేవస్థానం ఇంజినీరింగ్ విభాగం శనివారం సారె సమర్పించారు. ఈఈ రమాదేవి, డిఈఈ అశోక్ కుమార్, రవీంద్ర తదితరులు జమ్మి దొడ్డి నుండి ఊరేగింపు గా దేవస్థానంకు చేరుకున్నారు. అక్కడ ఆలయ ఈవో శీనా నాయక్ ఉప ప్రధాన అర్చకులు శంకర శాండిల్య వారిని మేళతాళాలు, మంగళవాయిద్యాలు, మంత్రోచ్చారణలతో స్వాగతించారు. శ్రీ అమ్మవారి దర్శనం అనంతరం 6వ అంతస్తులో సారె సమర్పణ చేశారు. ఆషాఢ సారె 25వ రోజు శనివారం సాయంత్రం 5 గంటల వరకు 59 సారె బృందాలలో 21,342 మంది భక్తులు సారె సమర్పణ చేశారు.

**నిత్యాన్నదాన పథకానికి విరాళం:** దుర్గమ్మవారి ఆలయంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి రు.2,50,000ల విరాళాన్ని శనివారం కర్నాటక రాష్ట్రం, రాయచూర్‌కు చెందిన కె వేంకటరావు, పార్వతి దంపతులు విరాళంగా అందించారు. వారికి దుర్గమ్మవారి దర్శనం ఏర్పాట్లు చేసిన అధికారులు శ్రీ అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమెంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.

**భక్తసంద్రంగా ఇంద్రకీలాద్రి :** రెండవ శనివారం సెలవు కారణంగా దుర్గమ్మవారి ఆలయం భక్తసంద్రంగా మారింది. దీంతో అన్ని క్యూలైన్లు ఉచిత దర్శనంగా మారుస్తూ ఇఒ వికె శీనా నాయక్‌దర్శన టికెట్లు అమ్మకం నిలిపేశారు. అంతరాలయ దర్శనం, విఐపి దర్శనాలను సాయంత్రం 6 గంటల వరకు నిలిపేశారు. దీంతో భక్తులకు త్వరితంగా దర్శనమయింది.

# అసెంబ్లీకి రాకుండా బయట విమర్శలు తగదు : విప్ యార్లగడ్డ

**హనూమాన్‌జంక్షన్(కృష్ణా), ఆగస్టు8, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న, సంక్షేమ, అభివృద్ధి, ఉద్యోగాల కల్పన, పెట్టుబడుల తదితర అంశాలపై వైసిపి శాసనసభ్యులు అసెంబ్లీ సమావేశాలకు హాజరు కాకుండా విమర్శలు, ఆరోపణలు చేయటం తగదని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ వైసిపి నాయకులకు హితవు పలికారు. కృష్ణాజిల్లా బాపులపాడు మండలం కానుమోలు గ్రామంలో శనివారం సాయంత్రం పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన అనంతరం 'రెండేళ్ళ నమ్మకం-అభివృద్ధిసంక్షేమం' కార్యక్రమంలో పాల్గొని గత రెండుళ్ళుగా ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలకు వివ రించారు. ఈసందర్భంగాయార్లగడ్డ మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న కార్యక్ర మాలపై ఏవిధమైన అనుమానాలు ఉన్నా అసెంబ్లీలో ప్రశ్నించే అధికారం ఎమ్మెల్యేలకు ఉందని, అటువంటి అవకాశాన్ని కాదని ప్రభు త్వంపై లేనిపోని విమర్శలు చేయటం దారుణ మన్నారు. వైసిపి ఎమ్మెల్యేలకు ప్రజాసమస్యల పట్ల చిత్తశుద్ధి ఉంటే ఈనెల 17నుండి జరు గబోయే అసెంబ్లీ సమావేశాలకు హాజ రయి ప్రజా సమస్యలను సభలో ప్రస్తావించాలని సూచించారు.




# అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత

### వాహనం సీజ్, కేసు నమోదు

**పొదలకూరు (నెల్లూరు), ఆగస్టు 8, ప్రభాతవార్త :** పొదలకూరు పంచాయతీ పరిధిలోని చిట్టెపల్లి నుండి రేషన్ బియ్యం అక్రమంగా తరలిస్తున్న అశోక్ లైలాండ్ బడా దోస్త్ వాహనాన్ని పోలీసులు పట్టుకున్నారు. నైట్ బీట్‌లో ఉన్న పోలీస్ సిబ్బంది వాహనం నెం. ఏపీ 39 డబ్ల్యూ ఏ 1446ను చెక్ చేసి, తదుపరి చర్యల నిమిత్తం సివిల్ సప్లైస్ అధికారులకు అప్పగించారు. అనంతరం జిల్లా పౌర సరఫరాల అధికారి ఐ.పుల్లయ్య, సివిల్ సప్లైస్ డిప్యూటీ తహసీల్దార్ ఐ.రవి వాహనాన్ని, స్టాక్‌ను తనిఖీ చేసి విచారణ జరిఏతారు. విచారణలో పామర్తికి చెందిన పెంచల నరసయ్య, పెంచలయ్య ఆటో సహాయంతో, పామర్తి బాబును డ్రైవర్‌గా పెట్టుకుని, పొదలకూరు గ్రామ చౌక ధరల దుకాణం నెం.53 డీలర్ ప్రవీణ్ ద్వారా 29 గన్నీ బ్యాగుల రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్నట్లు గుర్తించారు. ఈ మేరకు బాధ్యులపై 6ఏ కేసు నమోదు చేశారు. స్వాధీనం చేసుకున్న బియ్యం విలువ 59,450 రూపాయలు, వాహనం విలువ 3,00,000 రూపాయిలు అంచనా వేశారు. ఈ తనిఖీల్లో పొదలకూరు 4వ వీఆర్వో ఆర్. పోలిరెడ్డి పాల్గొన్నారు. బాధ్యులపై తగు చర్యల కోసం జాయింట్ కలెక్టర్‌కు నివేదిక సమర్పిస్తామని అధికారులు తెలిపారు.

# మానసిక ఒత్తిడి అదిగమించేందుకు చాగంటిచే అవగాహన

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రతినిధి, ఆగస్టు8,ప్రభాతవార్త:** వత్తిడులను అదిగమించేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీసు శాఖ ఆధ్వర్యంలో పోలీసులకు ప్రముఖ ఆధ్యాత్మికవేత్త, ప్రవచనకర్త బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తం గా శిక్షణ పొందుతున్న సుమారు 5,560 మంది ఎస్‌సీటీపీసీ కానిస్టేబుళ్లకు ఈ కార్యక్రమాన్ని చాగంటి కాకినాడ జిల్లా పోలీసు కార్యాలయం నుంచి నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు మాట్లాడుతూ పోలీసు విధుల్లో మానసిక ఒత్తిడి సహజమే అయినప్పటికీ, దానిని సమర్థవంతం గా అధిగమించే మార్గాలను అలవర్చుకోవాలని సూచించారు. నిజాయతీ, క్రమశిక్షణ, ఓర్పు అనే విలువలు ప్రతి పోలీసు అధికారి, సిబ్బందిని ఉన్నత స్థాయికి తీసుకెళ్తాయని పేర్కొన్నారు. ప్రజలు పోలీస్ స్టేషన్‌కు ఆశ్రయంగా వస్తారని, కష్టాల్లో ఉన్న వారి సమస్యలను ఓర్పుతో విని, సహానుభూతితో స్పందించడం ద్వారా "పోలీసు ఉన్నారనే భరోసా" ప్రతి పౌరుడిలో కల్పించగలమని అన్నారు. చిరాకు, ఆవేశం ప్రదర్శించడం వల్ల ఫిర్యాదుదారులు మరింత మనోవేదనకు గురవుతారని, అందువల్ల ప్రతి ఒక్కరితో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని సూచించారు. పోలీసు సిబ్బంది మానసిక ప్రశాంతతను పెంపొందించుకోవడానికి హాస్య రచనలు, మంచి పుస్తకాలు చదవడం అలవాటు చేసుకోవాలని సూచించిన ఆయన, ప్రముఖ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ గురవా రెడ్డి రచించిన "గురవాయణం" చిలకమర్తి లక్ష్మీ న్రసింహం హాస్య రచనలు, జంధ్యాల హాస్య రచనలు వంటి పుస్తకాలను చదవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో ట్రైనింగ్ ఐజీ అంబురాజన్, ఐపిఎస్, ఏ.ఐ.జి. ట్రైనింగ్ సత్తిబాబు, ఐపిఎస్ రాష్ట్రంలోని 21 పోలీసు శిక్షణా కళాశాలల ప్రిన్సిపాల్స్, కాకినాడ జిల్లా ఎస్పీ జి. బిందుమాధవ్, ఐపీఎస్,అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) డాక్టర్ వహంతి

# రూ.75లక్షల విలువచేసే వైద్యపరికరాలు అందచేత

**విజయవాడ, ఆగస్టు 8, ప్రభాతవార్త :** విజయవాడలోని సిద్దార్థవైద్యకళాశాల పూర్వవిద్యార్థులు కళాశాలలో రోగుల వైద్యచికిత్సకు అవసరమైన రూ.75లక్షల విలువచేసే 15 అత్యాధునిక వైద్య పరికరాలను అందచేసారు. శనివారం కళాశాల ఆవరణలో జరిగిన కార్యక్రమంలో ఎన్‌టిఆర్‌జిల్లా కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశా పాల్గొని పూర్వవిద్యార్థులు అందించిన వైద్య పరికరాలను పరిశీలించి పూర్వవిద్యార్థులను అభినందించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పూర్వవిద్యార్థులు అందచేసిన అత్యాధునిక పరికరాలు అందుబాటులోకి రావటం వల్ల రోగులకు నాణ్యమైన, సురక్షితమైన వైద్యసేవలు అందించేందుకు వీలుకలుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో వైద్యశాల సూపరింటిండెంట్ డాక్టర్ రఘునందన్, పూర్వవిద్యార్థుల సంఘం కార్యదర్శి డాక్టర్ అమ్మన్న, ట్రాన్స్‌ఫ్యూజన్ మెడిసిన్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ అనిత, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రంజిత తదితరులు పాల్గొన్నారు.

09-08pg10-f_09-08pg10-f.qxd 08/Aug/26 11:16 PM Page 1



ఆట

# కొరియా మాస్టర్స్‌లో ఫైనల్‌కు అష్మిత



**న్యూఢిల్లీ:** కొరియా మాస్టర్స్‌లో బిడబ్ల్యూఎఫ్ వరల్డ్ టూర్‌లో అష్మిత చాలిహా తొలి ఫైనల్‌కు చేరుకుంది. కొరియా మాస్టర్స్ సూపర్ 300లో తన పరుగును కొనసాగిస్తూ, శనివారం ఇక్కడ జరిగిన పోరులో తన తోటి టీనేజ్ క్రీడాకారిణి రక్షిత శ్రీ సంతోష్ రామ్‌రాజ్‌ను 48 నిమిషాల పోరులో 21-13, 16-21, 21-13 తేడాతో ఓడించి, అష్మిత చలిహా ఫైనల్‌కు అర్హత సాధించింది. 26 ఏళ్ల క్వార్టర్ ఫైనల్స్‌లో జపాన్‌కు చెందిన టాప్ సీడ్, ప్రపంచ 22వ ర్యాంకర్ అయిన హినా అకేచిని ఆశ్చర్యపరిచిన ఈ భారత క్రీడాకారిణి అష్మిత, దూకుడుగా ఆడి తొలి గేమ్‌లోనే 2-2 నుండి 6-2కు వేగంగా దూసుకెళ్లింది. ఆ తర్వాత ఆమె వరుసగా ఐదు పాయింట్లు సాధించి 13-6 ఆధిక్యాన్ని నెలకొల్పి, 21-13 తేడాతో ఆటను ముగించింది. క్వార్టర్ ఫైనల్స్‌లో ఒక గేమ్ వెనుకబడినప్పటికీ, మూడో సీడ్, స్వదేశీ క్రీడాకారిణి అయిన తన్వి శర్మను ఓడించిన రక్షిత, బలంగా పుంజుకుని 4-1 ఆధిక్యంతో దూసుకుపోయి, దానిని 12-6కు పెంచింది. ఆ తర్వాత అష్మిత వ్యూహాత్మకంగా వ్యవహరించి 13-12తో స్కోరును సమం చేసింది. కానీ రక్షిత తన సంయమనాన్ని కోల్పోకుండా 21-16తో నిర్ణయాత్మక సెట్‌కు దారితీసింది. అయితే, అష్మిత మూడవ గేమ్‌లో తిరిగి పట్టు సాధించి, 8-1 ఆధిక్యాన్ని సంపాదించి, ఆ ఆధిక్యాన్ని నిలబెట్టుకుని 21-13 తేడాతో మ్యాచ్‌ను కైవసం చేసుకుని, తన మొదటి బిడబ్ల్యూఎఫ్ వరల్డ్ టూర్ ఫైనల్‌కు అర్హత సాధించింది.

### వరల్డ్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో

# జావెలిన్ త్రోలో ఆశిష్‌కు రజతం

### మహిళ హై జంప్ ఫైనల్‌కు పూజా

**న్యూఢిల్లీ:** ప్రపంచ అథ్లెటిక్స్ అండర్20 ఛాంపియన్‌షిప్‌లో, పురుషుల జావెలిన్ త్రో ఈవెంట్‌లో భారత్ అథ్లెట్ ఆశిష్ యాదవ్ రజత పతకం గెలుచుకోగా, జాతీయ సీనియర్ రికార్డు హోల్డర్ పూజా సింగ్ మహిళల హైజంప్ ఫైనల్‌కు అర్హత సాధించారు. పురుషుల జావెలిన్ త్రో ఫైనల్స్‌లో యాదవ్ మూడవ రౌండ్‌లో 74.09 మీటర్ల త్రోతో రజత పతకాన్ని గెలుచుకోగా, బరిలో ఉన్న మరో భారతీయ క్రీడాకారుడు టి. ధరణిధరన్ 72.35 మీటర్లతో ఆరో స్థానంలో






నిలిచాడు. అలాగే మహిళల హై జంప్ ఈవెంట్‌లో, పూజ 1.79 మీటర్ల ఎత్తును అధిగమించి ఫైనల్ రౌండ్‌కు అర్హత సాధించింది. రెండు క్వాలిఫికేషన్ గ్రూపులలోని 14 మంది అథ్లెట్లలో, 1.79 మీటర్ల ఎత్తును అధిగమించగలిగిన వారందరికీ ఫైనల్‌లో స్థానాలు లభించాయి. 19 ఏళ్ల పూజ 1.93 మీటర్లతో జాతీయ సీనియర్ రికార్డును కలిగి ఉంది. పురుషుల లాంగ్ జంప్‌లో, క్వాలిఫికేషన్ రౌండ్ తర్వాత షానవాజ్ ఖాన్, జితిన్ అర్జున ఇద్దరూ ఫైనల్స్‌కు చేరుకున్నారు. షహనవాజ్ తన మూడవ మరియు చివరి ప్రయత్నంలో 7.73 మీటర్ల జంప్‌తో క్వాలిఫికేషన్ గ్రూప్ బిలో నాల్గవ స్థానంలో మరియు మొత్తంగా ఐదవ స్థానంలో నిలిచాడు. జితిన్ కూడా తన మూడవ మరియు చివరి ప్రయత్నంలో 7.57 మీటర్ల జంప్‌తో, మొత్తంగా 12వ స్థానంలో నిలిచి, అందుబాటులో ఉన్న చివరి స్థానాన్ని దక్కించుకుని ముందంజ వేశాడు.



## ఐస్ హాకీ ఛాలెంజర్స్ కప్.. ఛాంపియన్‌గా ఇండియన్ ఆర్మీ హాకీ జట్టు

**న్యూఢిల్లీ:** ఐస్ హాకీ ఛాలెంజర్స్ కప్ ఫైనల్‌లో లేహ్ కింగ్స్‌ను 6-5 తేడాతో ఓడించి ఇండియన్ ఆర్మీ హాకీ జట్టు తొలి ఛాంపియన్‌గా నిలిచింది. తీవ్ర ఉత్కంఠభరితంగా సాగిన ఈ టైటిల్ పోరులో లేహ్ కింగ్స్ జట్టు, భారత్ ఐస్ హాకీ జట్టుకు గట్టి పోటీ ఇచ్చి, చివరికి ఆఖరి నిమిషంలో నిర్ణయాత్మక గోల్‌ను సమర్పించుకుంది. ముస్తాక్ అహ్మద్ గిరి అందించిన కచ్చితమైన అసిస్ట్‌ను త్సేరింగ్ అంగ్‌చుక్ గోల్‌గా మలచడంతో కింగ్స్ బలంగా ప్రారంభించింది. ఆర్మీ ఐస్ హాకీ జట్టు స్టాన్జిన్ నమ్‌గైల్ సృష్టించిన ఒక కదలిక తర్వాత రిగ్జిన్ నోర్బూ గోల్ చేయడంతో, రెండవ అర్ధభాగం ప్రారంభంలో ఆర్మీ జట్టు తమ ఆధిక్యాన్ని మరింత పెంచుకుంది. అయితే, లేహ్ కింగ్స్ బలంగా పుంజుకుంది, స్టాన్జిన్ లోటస్, ముస్తాక్ అహ్మద్ గిరి అందించిన అసిస్ట్‌లతో స్టాన్జిన్ అంగ్‌చోక్ వెంటవెంటనే రెండు గోల్స్ చేసి స్కోరును 3-3తో సమం చేశాడు. రిగ్జిన్ నోర్బూ ఈ సాయంత్రం తన రెండవ గోల్‌తో ఆర్మీ జట్టుకు మళ్లీ ఆధిక్యాన్ని అందించాడు, కానీ కింగ్స్ త్సేరింగ్ అంగ్చుక్ అందించిన అసిస్ట్‌ను చంబా త్సేటాన్ గోల్‌గా మలచడంతో, చివరి పీరియడ్‌లోకి ప్రవేశించే ముందు స్కోరు 4-4తో సమమైంది. మూడవ పీరియడ్‌లో స్టాన్జిన్ ఆంగ్‌చోక్ హ్యాట్రిక్‌ను పూర్తి చేయడంతో, లేహ్ కింగ్స్ మరోసారి 5-4 ఆధిక్యాన్ని అందించింది. అయితే జిగ్మత్ కున్జాంగ్ తన రెండవ గోల్ చేసి స్కోరును సమం చేయగా, పద్మ నమ్‌గైల్ మ్యాచ్ గెలిపించే గోల్ చేసి 6-5 తేడాతో ఇండియన్ హాకీ జట్టుకు విజయాన్ని ఖాయం చేశారు.

# టి20 కెరీర్‌లో.. అత్యధిక రన్నింగ్ హీరోస్




### బౌలర్లకు చుక్కలే చుక్కలు

**న్యూఢిల్లీ:** టీ20ల్లో మ్యాచ్‌లు ఉత్కంఠంగా జరుగుతాయి. ఈ ఫార్మేట్‌లో పలువురు బ్యాటర్లు దుమ్మురేపారు. అంతేకాకుండా బౌలర్లకు సైతం చుక్కలు చూపించారు. ఈ విధంగా టీ20 ఫార్మేట్‌లో అత్యధిక పరుగులు సాధించిన టాప్ 5 బ్యాటర్లలో భారత్‌కు చెందిన ఒక్క ఆటగాడూ లేకపోవడం శోచనీయం. జోస్ బట్లర్ ఇటీవల టీ20 క్రికెట్ చరిత్రలోనే అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా రికార్డు సృష్టించాడు. ఈ నెల 5న, మెన్స్ హండ్రెడ్ 2026 సీజన్‌లోని 22వ మ్యాచ్‌లో ఈ ఘనత సాధించాడు. 17 ఏళ్ల సుదీర్ఘ కెరీర్‌లో, బట్లర్ తన కెరీర్‌కే నిర్వచనం ఇచ్చే ఇన్నింగ్స్‌లను ఆడాడు. ఫ్రాంచైజీ క్రికెట్, అంతర్జాతీయ క్రికెట్‌తో కలిపి అతను మొత్తం 522 మ్యాచ్‌లు ఆడిన రికార్డును కలిగి ఉన్నాడు. ఇంగ్లాండ్ క్రికెట్ జట్టు కాకుండా, ఐపీఎల్‌లో రాజస్థాన్ రాయల్స్, గుజరాత్ టైటాన్స్, ముంబై ఇండియన్స్, ది హండ్రెడ్ టోర్నమెంట్‌లో మాంచెస్టర్ సూపర్ జెయింట్స్, బిగ్ బాష్ లీగ్‌లో మెల్‌బోర్న్ రెనెగేడ్స్ వంటి కొన్ని జట్లకు ఆయన కోచ్‌గా వ్యవహరించారు. అతను ఇటీవల అన్ని జట్ల తరఫున ఆడి 14,833 పరుగులు సాధించి, టీ20 చరిత్రలోనే అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా రికార్డు సృష్టించాడు. అలాగే కీరన్ పొలార్డ్ 20 ఏళ్ల సుదీర్ఘ, విజయవంతమైన కెరీర్‌ను కలిగి ఉన్నాడు. అతను అంతర్జాతీయ మరియు ఫ్రాంచైజీ క్రికెట్‌లో 746 మ్యాచ్‌లు ఆడాడు. వెస్ట్ ఇండీస్‌తో పాటు, పొలార్డ్ వివిధ లీగ్‌లలోని అనేక జట్లకు కూడా ఆడాడు. ఐపీఎల్‌లో ముంబై ఇండియన్స్‌కు ముఖ్యమైన సహకారం అందించాడు. ది హండ్రెడ్‌లో లండన్ స్పిరిట్ తరఫున, బిగ్ బాష్ లీగ్‌లో మెల్బోర్న్ రెనెగేడ్స్ తరఫున కూడా ఆడాడు. యూనివర్స్ బాస్ గా కూడా పిలువబడే క్రిస్ గేల్ 17 ఏళ్ల సుదీర్ఘ క్రికెట్ కెరీర్‌ను ఆస్వాదించాడు. అతను టీ20 అంతర్జాతీయ, టీ20 ఫ్రాంచైజీ క్రికెట్‌లో 463 మ్యాచ్‌లు ఆడాడు. వెస్ట్ ఇండీస్ తరఫున ఆడటమే కాకుండా, గేల్ ప్రపంచవ్యాప్తంగా వివిధ లీగ్‌లలో అనేక జట్లకు కూడా ప్రాతినిధ్యం వహించాడు. ఐపీఎల్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, పంజాబ్ కింగ్స్, కోల్‌కతా నైట్ రైడర్స్, బిగ్ బాష్ లీగ్‌లో మెల్‌బోర్న్ రెనెగేడ్స్, సిడ్నీ థండర్ జట్ల తరఫున కూడా ఆడాడు. గేల్ క్రికెట్ యొక్క అతి చిన్న ఫార్మాట్‌లో 14,562 పరుగులు సాధించి ఒక పెద్ద మైలురాయిని చేరుకున్నాడు. వీరితో పాటు, అలెక్స్ హేల్స్ 528 మ్యాచ్‌లు ఆడగా, వాటిల్లో 14,449 పరుగులు, డేవిడ్ వార్నర్ 439 మ్యాచ్‌ల్లో 14,284 పరుగులు చేశారు.

# శ్రీలంక మ్యాచ్‌లో టీమిండియా 357 రన్స్

**న్యూఢిల్లీ:** శ్రీలంక క్రికెట్ ఎలెవన్ జట్టుకు టీమిండియా ధీటుగా బదులిస్తోంది. ప్రాక్టీస్ మ్యాచ్‌లో రెండో రోజు శనివారం ఆట ముగిసే సమయానికి ఆరు వికెట్లు నష్టానికి 357 పరుగులతో టీమిండియా పటిష్ట స్థితిలో నిలిచింది. బ్యాటింగ్‌కు దిగిన జడ్డూ 117 బతుల్లో 63 పరుగులు చేసి పెవిలియన్ చేరగా, మానవ్ 90 బంతుల్లో 41 పరుగులు చేవ్వాడు. అయితే అసంతక మనోజర్ బౌలింగ్‌లో లెగ్ బిఫోర్ వికెట్‌గా మానవ్ నిష్క్రమించాడు. తదుపరి కుల్దీప్ యాదవ్ 15 బంతుల్లో,






టీమిండియాకు ఆదిలోనే ఎదురుదెబ్బ తగిలింది. ఓపెనర్లలో యశస్వీ జైస్వాల్ డకౌట్ కాగా, కెప్టెన్ కెఎల్‌రాహుల్ 40 పరుగులతో రాణించాడు. వన్‌డౌన్‌లో వచిచన దేవదత్ పడిక్కల్ 121 బంతుల్లో శతకం పూర్తి చేసుకుని రిటైర్డ్ హార్ట్‌గా వెనుదిరిగాడు. ఈ క్రమంలో బ్యాటింగ్‌కు వచ్చిన వికెట్ కీపర్ బ్యాటర్లు రిషబ్ పంత్ (2), ధ్రువ్ జురెల్ (1) పూర్తిగా విఫలమయ్యారు. దీంతో నాల్గో స్థానంలో వచ్చిన స్పిన్ ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజాకు మరో స్పిన్ బౌలర్ మానవవ్ సుతార్ తోడయ్యాడు. మహ్మద్ సిరాజ్ 8 బంతుల్లో ఒక్కో పరుగు చేసి రిటైర్డ్ హార్ట్‌గా వెనుదిరగగా, 103 పరుగులతో మళ్లీ బ్యాటింగ్‌కు దిగిన పడిక్కల్ మొత్తంగా 164 బంతులతో 142 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు.

కొలంబోలో టాస్ గెలిచిన ఆతిధ్య జట్టు తొలుత బ్యాటింగ్ ఎంచుకోగా, భారత్ బౌలర్లు పెద్దగా ఆకట్టుకోలేకపోయారు. ఫలితంగా శ్రీలంక తొలి రోజు ఆటలో ఓవర్‌నైట్ స్కోరు 363 వద్దనే తొలి ఇన్నింగ్స్ డిక్లేర్ చేసింది.

## వాణిజ్యం




# ఇన్ఫోసిస్‌కు క్రాక్స్ నుంచి భారీ డీల్!

**ముంబయి,ఆగస్టు 8:** భారత ఐటీ రంగంలోని ప్రముఖ సంస్థ ఇన్ఫోసిస్‌కు మరో భారీ ఇంటర్నేషనల్ డీల్ దక్కింది. అమెరికాకు చెందిన ప్రముఖ ఫుట్‌వేర్ సంస్థ క్రాక్స్‌తో ఇన్ఫీ 10 సంవత్సరాల వ్యూహాత్మక ఒప్పందం కుదుర్చుకుంది. క్రాక్స్ వ్యాపార కార్యకలాపాలు, ఐటీ వ్యవస్థల్ని ఆధునికీకరించడంతో పాటుగా ఏఐ ఆధారిత టెక్నాలజీని విస్తృతంగా ఉపయోగించేందుకు ఈ భాగస్వామ్యం ఉపయోగపడనుంది. ఈ ఒప్పందం విలువ సుమారు 300 మిలియన్ డాలర్ల వరకు ఉండొచ్చని అంచనా. ఇది భారత కరెన్సీలో చూస్తే దాదాపు రూ. 2800 కోట్ల వరకు ఉంటుందని తెలుస్తోంది. ఒప్పందానికి సంబంధించిన అధికారిక ఆర్థిక వివరాల్ని ఇన్ఫోసిస్ వెల్లడించలేదు. సాధారణంగా 100 మిలియన్ డాలర్లు అంతకుమించిన ప్రాజెక్టుల్ని ఐటీ రంగంలో భారీ డీల్స్‌గా పేర్కొంటారు. ఈ భాగస్వామ్యంలో భాగంగా ఇన్ఫోసిస్ తన ఏఐ ఫస్ట్ ప్లాట్‌ఫామ్‌లు, ఆటోమేషన్ సామర్థ్యాల్ని ఉపయోగించనుంది. క్రాక్స్ ప్రధాన వ్యాపార వ్యవస్థలు, ఐటీ కార్యకలాపాల్ని మరింత సులభతరం చేయడం, నిర్వహణ ఖర్చుల్ని తగ్గించడం, భవిష్యత్తు విస్తరణకు అనుగుణంగా టెక్నాలజీ వ్యవస్థల్ని సిద్ధం చేయడమే లక్ష్యంగా పెట్టుకుంది. ఇందులో భాగంగా క్రాక్స్‌కు చెందిన వివిధ వ్యాపార విభాగాల్లో ఉన్న డేటాను ఒకే వ్యవస్థలోకి తీసుకురావడం ద్వారా నిర్ణయాలు తీసుకునే ప్రక్రియను వేగవంతం చేయాలని ఇన్ఫోసిస్ భావిస్తోంది. దీని వల్ల సంస్థకు రియల్ టైమ్ సమాచారంతో నిర్ణయాలు తీసుకునే అవకాశం లభించడంతో పాటు కార్యకలాపాల్లోనూ సామర్థ్యం పెరిగే అవకాశం ఉందని తెలుస్తోంది. క్రాక్స్ వేగంగా కొత్త ఉత్పత్తులు, సేవల్ని అభివృద్ధి చేయడం, కస్టమర్ల అభిరుచులకు తగ్గట్లుగా మరింత మెరుగుపరిచే అవకాశం ఉంటుంది. క్రాక్స్ చీఫ్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ టామ్ బ్రిట్ మాట్లాడుతూ "ఇన్ఫోసిస్ డెలివరీ ఫ్రేమ్‌వర్క్‌లు, ఆటోమేషన్ సామర్థ్యాల్ని ఉపయోగించి కార్యకలాపాల్ని మరింత సమర్థంగా నిర్వహిస్తామని తెలిపారు. ఖర్చుల్ని తగ్గించడంతో పాటు భవిష్యత్తు వృద్ధికి అవసరమైన టెక్నాలజీని ఏర్పాటు చేయడంపై దృష్టి పెడతామని చెప్పారు. ఇక రిటైల్ రంగంలో ఏఐ ఆధారిత డిజిటల్ మార్పులకు సంబంధించి కీలక దశలో ఉందన్నారు క్రాక్స్ గ్లోబల్ హెడ్ కర్మేష్ వాస్వానీ.

# రికార్డు స్థాయిలో ఎస్‌బిఐ లాభం

### రూ.21,121 కోట్లకు పెరిగిన నికర లాభం..

### 2 దశాబ్దాల్లో మెరుగైన ఆస్తుల నాణ్యత

**ముంబయి, ఆగస్టు 8:** దేశంలోనే అతిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) ప్రస్తుత ఆర్థిక సంవత్సరం జూన్ త్రైమాసికంలో అంచనాలను మించి అద్భుతమైన ఫలితాలను ప్రకటించింది. త్రైమాసిక నికర లాభం చరిత్రలోనే అత్యధికంగా నమోదుకాగా, ఆస్తుల నాణ్యత కూడా రెండు దశాబ్దాలకు పైగా కాలంలో ఎన్నడూ లేనంత మెరుగైన స్థాయికి చేరింది. ఇదే త్రైమాసికంలో బ్యాంకు మొత్తం వ్యాపారం రూ.110 లక్షల కోట్ల మైలురాయిని దాటింది. జూన్ త్రైమాసికంలో ఎస్‌బీఐ నికర లాభం వార్షిక ప్రాతిపదికన 10.23 శాతం పెరిగి రికార్డు స్థాయిలో రూ.21,121 కోట్లకు చేరింది. మెరుగైన మార్జిన్లు, రుణాల మంజూరులో 18.63 శాతం వృద్ధి ఇందుకు ప్రధాన కారణాలుగా నిలిచాయి. నిర్వహణ లాభం 9.77 శాతం పెరిగి రూ.33,529 కోట్లకు చేరగా, నికర వడ్డీ ఆదాయం 14.88 శాతం వృద్ధితో రూ.46,992 కోట్లుగా నమోదైంది. దేశీయ నికర వడ్డీ మార్జిన్ (ఎన్ఐఎం) 7 బేసిస్ పాయింట్లు పెరిగి 3 శాతానికి చేరింది. మొత్తం బ్యాంకు ఎన్ఐఎం కూడా 5 బేసిస్ పాయింట్లు మెరుగై 2.86 శాతంగా నమోదైంది. అయితే రిజర్వ్ బ్యాంక్ నియంత్రణలను కఠినతరం చేసిన నేపథ్యంలో ఎస్‌బీఐ తన భారీ నికర ఓపెన్ ఫారెక్స్ పొజిషన్‌ను తగ్గించుకోవడంతో ట్రెజరీ ఆదాయం 70 శాతం మేర తగ్గి సుమారు రూ.2,500 కోట్లకు పరిమితమైంది. బలమైన త్రైమాసిక ఫలితాల నేపథ్యంలో పూర్తి ఆర్థిక సంవత్సరానికి 3 శాతం ఎన్ఐఎం లక్ష్యాన్ని కొనసాగిస్తున్నట్లు ఎస్‌బీఐ ఛైర్మన్ సీఎస్ శెట్టి తెలిపారు. ఆర్‌బీఐ ప్రత్యేక స్వాప్ విండో ద్వారా ఎఫ్‌సీఎన్ఆర్(బి) డిపాజిట్ల రాక ప్రస్తుతం ఉన్న సుమారు 6 బిలియన్ డాలర్ల నుంచి 10 బిలియన్ డాలర్లకు మించి పెరుగుతుందని ఆయన అంచనా వేశారు.




ఈ నిధుల రాకతో అధిక వ్యయంతో కూడిన బల్క్ డిపాజిట్లను భర్తీ చేసుకోవడంతో పాటు బ్యాంకు నిధుల సమీకరణ వ్యయం తగ్గుతుందని ఆయన వివరించారు. రుణ వృద్ధి 14-15 శాతం, డిపాజిట్ వృద్ధి 10-11 శాతంగా ఉండొచ్చని శెట్టి అంచనా వేశారు. రూ.110 లక్షల కోట్లకు వ్యాపారంఎస్‌బీఐ మొత్తం వ్యాపారం రూ.110 లక్షల కోట్లను దాటింది. ఇందులో డిపాజిట్లు రూ.60 లక్షల కోట్లకు పైగా ఉండగా, రుణాలు రూ.50 లక్షల కోట్లను అధిగమించాయి. దేశీయ రుణాలు 18.15 శాతం వృద్ధి చెందాయి. రిటైల్ రుణాల్లో గోల్డ్ లోన్ల వాటా గణనీయంగా పెరిగిందని, అదనంగా మంజూరైన రిటైల్ రుణాల్లో దాదాపు మూడు వంతులు గోల్డ్ లోన్లేనని చెప్పారు. రూపాయి పరంగా విదేశీ రుణాలు 21.38 శాతం, డాలర్ పరంగా 9.97 శాతం పెరిగాయి. మౌలిక రంగాల నుంచి రుణ డిమాండ్‌కార్పొరేట్ రుణాలు 18.05 శాతం పెరిగాయి. పునరుత్పాదక ఇంధనం, డేటా సెంటర్ల వంటి మౌలిక రంగాల నుంచి పెరిగిన డిమాండ్ ఇందుకు కారణమని కార్పొరేట్ బ్యాంకింగ్ బాధ్యతలు నిర్వహిస్తున్న ఎండీ అశ్విని కుమార్ తివారీ తెలిపారు.

### తొలివారంలో రూ.12,291 కోట్ల

# ఎఫ్‌పిఐల పెట్టుబడులు

**న్యూఢిల్లీ,ఆగస్టు 8:** భారత మార్కెట్లలో విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లు (ఎఫ్‌పీఐలు) ఆగస్టు తొలి వారంలో భారీగా నిధులు పెట్టారు. ఆగస్టు 3 నుంచి 7 వరకు ఐదు ట్రేడింగ్ సెషన్లలో ఈక్విటీ, డెట్, హైబ్రిడ్, మ్యూచువల్ ఫండ్ విభాగాల్లో కలిపి రూ.12,290.68 కోట్ల నికర పెట్టుబడులు పెట్టినట్లు నేషనల్ సెక్యూరిటీస్ డిపాజిటరీ లిమిటెడ్ గణాంకాలు వెల్లడించాయి. ఇందులో ఈక్విటీ విభాగానికే అత్యధికంగా రూ.12,921.14 కోట్ల నికర పెట్టుబడులు వచ్చాయి. జూలైలో కొనసాగిన ఎఫ్‌పీఐల కొనుగోళ్ల జోరు ఆగస్టులోనూ కొనసాగినట్లు తెలుస్తోంది. ఈనెల 5న ఒక్కరోజే ఈక్విటీల్లో రూ.9,323.38 కోట్ల నికర పెట్టుబడులు వచ్చాయి. మూడోతేదీ రూ.1,351.02 కోట్లు, 4న రూ.1,431.45 కోట్ల చొప్పున



పెట్టుబడులు పెట్టారు. అయితే వారాంతానికి కొనుగోళ్ల వేగం తగ్గింది. ఆరవ తేదీ రూ.349 కోట్లు, 7న రూ.466.29 కోట్ల నికర పెట్టుబడులు మాత్రమే నమోదయ్యాయి. డెట్ విభాగంలో మిశ్రమ ధోరణి కనిపించింది. డెట్‌జనరల్ లిమిట్ కింద ఎఫ్‌పీఐలు రూ.621.69 కోట్ల నికర కొనుగోళ్లు చేయగా, డెట్‌వీఆర్ఆర్‌లో రూ.354.20 కోట్లు, డెట్ ఎఫ్ఏఆర్‌లో రూ.377 కోట్ల నికర ఉపసంహరణలు జరిగాయి. హైబ్రిడ్ సాధనాల నుంచి రూ.570.74 కోట్ల నికర నిధులను ఎఫ్‌పీఐలు వెనక్కి తీసుకున్నారు. మ్యూచువల్ ఫండ్ మార్గాల్లో మాత్రం రూ.49.79 కోట్ల స్వల్ప నికర పెట్టుబడులు వచ్చాయి. ప్రత్యామ్నాయ పెట్టుబడి నిధులు విభాగంలో ఈ వారంలో ఎలాంటి లావాదేవీలు నమోదు కాలేదు.




# ఫండ్స్‌లో క్లెయిమ్ చేయని డివిడెండ్లు రూ.2,689 కోట్లు

**ముంబయి,ఆగస్టు 8:** మ్యూచువల్ ఫండ్లలో క్లెయిమ్ చేయని డివిడెండ్ మొత్తంఆర్థికసంవత్సరం ముగిసే నాటికి 15.7% పెరిగి రూ.2,689 కోట్లకు చేరింది. సెబీ వార్షిక నివేదిక25-26లో ఈ వివరాలు వెల్లడించింది. 2425లో రూ.2,324 కోట్లుగా ఉన్న క్లెయిమ్ చేయని డివిడెండ్లు తాజాగా రూ.365 కోట్లు పెరిగాయి. మరోవైపు క్లెయిమ్ చేయని రిడెంప్షన్ మొత్తం స్వల్పంగా 0.5 శాతం తగ్గి రూ.1,122 కోట్లకు చేరింది. గత ఏడాది ఇది రూ.1,128 కోట్లుగా ఉంది. దీంతో 2026 మార్చి 31 నాటికి మ్యూచువల్ ఫండ్లలో క్లెయిమ్ చేయని డివిడెండ్లు, రిడెంప్షన్ మొత్తాలు కలిపి రూ.3,811 కోట్లకు చేరాయి. 2024-25 ముగింపులో ఈ మొత్తం రూ.3,452 కోట్లు. పెట్టుబడిదారులకు క్లెయిమ్ చేయని ఆస్తులను సులభంగా అందుబాటులోకి తీసుకురావడానికి సెబీ పలు చర్యలు చేపడుతోంది. డీమ్యాట్, మ్యూచువల్ ఫండ్ వివరాలను ఒకే చోట పొందేలా డిజిలాకర్‌తో హోల్డింగ్స్ అనుసంధానానికి అవకాశం కల్పించింది.




# ధూత్ ట్రాన్స్‌మిషన్ యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి రూ.918.27 కోట్లు

**ముంబయి, ఆగస్టు 8:** ఆటో కాంపోనెంట్స్ తయారీ సంస్థ ధూత్ ట్రాన్స్‌మిషన్ లిమిటెడ్ ఐపీఓకు ముందు యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి రూ.918.27 కోట్లను సమీకరించింది. యాంకర్ ఇన్వెస్టర్ రౌండ్‌లో 72 మంది ఇన్వెస్టర్లకు ఒక్కో షేరును రూ.871 చొప్పున కేటాయించింది. 1,05,42,657 ఈక్విటీ షేర్లను యాంకర్ ఇన్వెస్టర్లకు కేటాయించినట్లు సంస్థ స్టాక్ ఎక్స్ఛేంజీలకు తెలిపింది. వీటిలో 64,59,984 షేర్లు (61.27 ) ఎనిమిది దేశీయ మ్యూచువల్ ఫండ్లకు చెందిన 46 పథకాల ద్వారా కేటాయించారు. మరో 9,21,895 షేర్లు జీవిత బీమా సంస్థలు, పెన్షన్ ఫండ్లకు కేటాయించారు. యాంకర్ ఇష్యూలో ఎస్‌బీఐ మ్యూచువల్ ఫండ్, ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ మ్యూచువల్ ఫండ్, హెచ్‌డీఎఫ్‌సీ మ్యూచువల్ ఫండ్, బ్లాక్‌రాక్, వైట్‌ఓక్, అబుదాబి ఇన్వెస్ట్‌మెంట్ అథారిటీ, యాక్సిస్ మ్యూచువల్ ఫండ్, మిరే, నిప్పాన్ ఇండియా మ్యూచువల్ ఫండ్ తదితర ప్రముఖ సంస్థలు పాల్గొన్నాయి. ధూత్ ట్రాన్స్‌మిషన్ ఐపీఓలో రూ.1,400 కోట్ల విలువైన తాజా షేర్ల జారీతో పాటు, ప్రమోటర్లు 1.63 కోట్ల వరకు షేర్లను ఆఫర్ ఫర్ సేల్ ద్వారా విక్రయించనున్నారు. బీసీ ఏషియా ఇన్వెస్ట్‌మెంట్స్, మంగళం క్యాపిటల్ తమ వాటాలను విక్రయించనున్నాయి. కంపెనీ షేర్లు ఎన్ఎస్ఈ, బీఎస్ఈలో లిస్ట్ కానున్నాయి. ఐపీఓకు కోటక్ మహీంద్రా క్యాపిటల్, నోమురా ఫైనాన్షియల్ అడ్వైజరీ అండ్ సెక్యూరిటీస్, యాక్సిస్ క్యాపిటల్, జెఫరీస్ ఇండియా, ఎస్‌బీఐ క్యాపిటల్ మార్కెట్స్, 360 వన్ డబ్ల్యూఏఎం బుక్‌రన్నింగ్ లీడ్ మేనేజర్లుగా వ్యవహరిస్తున్నాయి. కేఫిన్ టెక్నాలజీస్ రిజిస్ట్రార్‌గా ఉంది. ఐపీఓ ద్వారా సమీకరించే నిధుల్లో రూ.494 కోట్లను రుణాల చెల్లింపు లేదా ముందస్తు చెల్లింపులకు వినియోగించనుంది. మరో రూ.272.59 కోట్లను అనుబంధ సంస్థల్లో పెట్టుబడులు పెట్టేందుకు కేటాయించనుంది.

# జి20 దేశాల్లోనే భారత్ ఆర్థికవృద్ధి భేష్!

### ఐఎంఎఫ్ జి20 దేశాల డేటా విడుదల

**న్యూయార్కు, ఆగస్టు 8:** అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్), ప్రపంచ బ్యాంక్ తాజా గణాంకాల ప్రకారం 2014-2026 కాలంలో జీ20 దేశాల్లోనే అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థికవ్యవస్థగా భారత్ చరిత్ర సృష్టించింది. కోవిడ్19 మహమ్మారి, గ్లోబల్ సరఫరా వ్యవస్థలో అంతరాయాలు, ద్రవ్యోల్బణం, అంతర్జాతీయ యుద్ధాల వంటి కఠినమైన సవాళ్లు ఉన్నప్పటికీ నామినల్ డాలర్ రూపంలో భారత్ సగటున 6.1 శాతం వార్షిక వృద్ధి రేటును నమోదు చేసింది. ఈ రేసులో చైనా 5.9 శాతం, అమెరికా 5.3 శాతంను




సైతం భారత్ దాటేసింది. సౌదీ అరేబియా 5.1 శాతం, టర్కీ 4.8 శాతం, ఇండోనేషియా 4.7 శాతం వృద్ధిని నమోదు చేశాయి. ఈ దశాబ్దకాలంలో భారత ఆర్థికవ్యవస్థ పరిమాణం ఏకంగా రెట్టింపు కంటే ఎక్కువ పెరిగి, ప్రస్తుతం 4.15 ట్రిలియన్ డాలర్లకు చేరింది. భారత్ వృద్ధికి మౌలిక సదుపాయాలపై పెరిగిన పెట్టుబడులు కూడా కీలకంగా మారాయి. దేశంలో విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం 248 గిగావాట్ల నుండి 532.74 గిగావాట్లకు పెరగడం, జాతీయ రహదారుల నెట్‌వర్క్ విస్తరణతో రవాణా, లాజిస్టిక్స్, వ్యాపార కార్యకలాపాలకు మద్దతు పెరిగింది. ఇదే సమయంలో తయారీ సామర్థ్యాన్ని పెంచడం, పెట్టుబడులను ఆకర్షించడం, భౌతికడిజిటల్ మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడం వంటి చర్యలు కొనసాగాయి. గత దశాబ్దంలో ఏడో స్థానంలో ఉన్న భారత్, ప్రపంచవ్యాప్తంగా వరుస అంతరాయాలు ఎదురైనప్పటికీ 2014-2026 కాలంలో జీ20లో టాప్‌కు చేరడం ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో భారత్ ప్రాధాన్యం పెరుగుతున్నదనే దానికి బలమైన సంకేతమని ఐఎంఎఫ్ పేర్కొంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14